Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అన్నంభట్ట రచిత

తర్కసంగ్రహము

ఆంధ్రబాలప్రియా సహితము

[భారతీయ తర్కశాస్త్ర పరిచయము]

పరిచయకర్త

డా. వంగీపురం రామానుజాచార్య M.A.Ph.D.

ప్రధానాచార్యులు

శ్రీ వేంకటేశ్వర వేదాంతవర్ధినీ సంస్కృత కళాశాల (T.T.D.)

హైదరాబాదు

1991

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

DONATION

అన్నంభట్ట రచిత

తర్కసంగ్రహము

ఆంధ్రబాలప్రియా సహితము

[భారతీయ తర్కశాస్త్ర పరిచయము]

8131

పరిచయకర్త

డా. వంగీపురం రామానుజాచార్య M.A.Ph.D.

ప్రధానాచార్యులు

శ్రీ వేంకటేశ్వర వేదాంతవర్ధినీ సంస్కృత కళాశాల (T.T.D.)

హైదరాబాదు

1991

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తర్కసంగ్రహము - ఆంధ్ర బాలప్రియా సహితము

[భారతీయ తర్కశాస్త్ర పరిచయము]

పరిచయకర్త, ప్రకాశకుడు

డా. వంగీపురం రామానుజాచార్య M.A.Ph.D.

13-1-1/53, సీతారాంబాగ్, హైదరాబాదు-1.

సర్వాధికారములు ప్రచురణకర్తవి.

ప్రథమ ముద్రణ - 1991

ప్రతులు వేయి

This book is published with the Financial Assistance of Tirumala Tirupati Devasthanams, under their scheme "AID TO PUBLISH RELIGIOUS BOOKS"

ప్రతులకు 1) Dr.వంగీపురం రామానుజాచార్య M.A.Ph.D.
13-1-1/53, సీతారాంబాగ్,
హైదరాబాదు - 1
2) శ్రీ జయలక్ష్మీ పబ్లికేషన్సు,
3-35, రామాలయంవద్ద, కూకట్‌పల్లి,
హైదరాబాదు - 500 872. ఫోన్:263298

ముద్రణ స్వామి గ్రాఫిక్స్, లకడికపూల్,
హైదరాబాద్ - 4

మూల్యము రూ. 35/-.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విదుషాం నివహై రిహైకమత్యాత్
యదదుష్టం నిరటఙ్కి యచ్చ దుష్టమ్,
మయి జల్పతి కల్పనాధినాథే
రఘునాథే మనుతాం తదన్యథైవ.

విద్వాంసు లందరూ కలసి 'ఇది నిర్దుష్టము' అని నిర్ణయించినదానిని దుష్టముగా, అలాగే 'ఇది దుష్టము' అని నిశ్చయించినదానిని నిర్దుష్టముగా నా వాదనపటిమతో నిరూపించగలను.

— రఘునాథ శిరోమణి

Forwarded free of cost and with the
Compliments of the Department of
Education Government of India.
NEW DELHI.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తొలిపలుకులు

భారతీయ దర్శనశాస్త్రములలో న్యాయవైశేషికముల కొక విశిష్టస్థానమే యున్నది. న్యాయవైశేషికములు పుట్టుకతో వేర్వేరే అయినా వికాసక్రమమున అవి ఒకదానితో ఒకటి పెనవేసుకొని గంగాయమునాస్రవంతుల వలె ఏకరూపము దాల్చి తర్కశాస్త్రముగా న్యాయశాస్త్రముగా ప్రసిద్ధి గాంచినవి.

సరైన ఆలోచన తర్కము. ప్రామాణిక విచారణ, పరిశీలన, సర్వేక్షణ న్యాయము. ఆలోచనలకు పదును పెట్టి, పరిశీలనలకు ప్రామాణికతను ఒనగూర్చి సరైన చర్చలతో, వాదోపవాదములతో పదార్థతత్త్వనిర్ణయమును నిర్దేశించి అనుశాసించునది తర్కశాస్త్రము.

ఏ శాస్త్రమైనా తమ తమ సిద్ధాంతములను కేవలము ప్రతిపాదించుటే కాక చక్కగా వాటిని నిరూపణ చేయాలి. అలా నిరూపణే తర్కపద్ధతి . కాగా ప్రతిశాస్త్రమూ తర్కబద్ధమూ, న్యాయసంగతమూ అవుతుంది. అందువలననే తర్కశాస్త్రము సర్వశాస్త్రోపకారకము అయినది.

బౌద్ధన్యాయము, జైనన్యాయము, మీమాంసాన్యాయము ఇలా దర్శనములన్నీ న్యాయములుగా పేర్కొనబడినవి. సైకాలజీ, బయాలజీ, ఫైలాలజీ మొదలగు విజ్ఞానశాస్త్రనామములలోని చివరి "లజీ" లాజిక్- తర్క-రూపమే. ఒక పదార్థమును, ఒక విషయమును, ఒక సంఘటననూ నలువైపులనుండి పలు దృక్కోణములతో పరిశీలించి, వాటి వివిధ స్వరూపస్వభావములను వివరించునది తర్కశాస్త్రము.

శ్రీరాముని రామాయణమంతా శ్రీరామునిగానే వాల్మీకి వ్యవహరించవచ్చును. కాని వివిధరూపాలతో దర్శించి, సహస్రనామములతో ఆ మహనీయుని వ్యవహరిస్తాడా మహర్షి. దానితో పాఠకుల హృదయాలలో శ్రీరాముని స్వరూపస్వభావములన్నీ సాక్షాత్కారమందును.

అలాగే వివిధపదార్థముల లక్షణపరిష్కారాదులు తర్కశాస్త్రప్రకారము వివిధరీతులలో సాగును. "రమణీయమైన అర్థమును బోధించు శబ్దము కావ్యము" అని జగన్నాథపండితుని తర్కానుమతమైన కావ్యలక్షణము. ఏ అర్థమును మాటిమాటికీ భావన చేయుట- స్మరించుట-వలన చమత్కారము కలుగునో అట్టి అర్థము రమణీయము. అటువంటి రమణీయార్థమును బోధించు శబ్దము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కావ్యము. కవి ప్రయోగించిన శబ్దమువలన అర్థము బోధింపబడును. దాని భావన పాఠకునికి చమత్కారమును- ఆనందానుభూతిని-కలిగించును. కాగా చమత్కారజనకమైన భావనకు విషయమైన అర్థమును బోధించు శబ్దము కావ్యమనీ, మరియు ఏ శబ్దము బోధించు అర్థమును విషయీకరించు భావన చమత్కారజనక మగునో అట్టి శబ్దము కావ్యమనీ, కావ్యలక్షణపరిష్కారము అటునుండి ఇటూ, ఇటునుండి అటూ ఇలా వివిధరీతులలో సాగును.

ఇలా ప్రతి పదార్థమునకూ లక్షణ పరిష్కార మొనరించి, పదార్థ స్వరూపస్వభావములను విశదీకరించుట తర్కశాస్త్రపద్ధతి. ఇది క్లిష్టముగా తోచినా చెప్పదలచుకున్న విషయాన్ని చెప్పేవాడు ఏయే హద్దులతో ఎలా చెప్పదలచుకున్నాడో, అటు ఇటు ఏ మాత్రము హద్దులు మీరకుండా సూటిగా దీనితో వినేవాడూ దాన్ని తెలుసుకోగలుగుతాడు.

వాదము అతిపవిత్రమైనదని, దానితో పదార్థతత్త్వనిర్ణయము జరగాలనీ తర్కశాస్త్రపు ముఖ్యసిద్ధాంతము. వాదప్రావీణ్యమునకై తర్కశాస్త్రమున గంగేశుడు ప్రారంభించిన విలక్షణవాదశైలితో అనేక వాదగ్రంథములు వెలసినవి. వాటిలో పదార్థపరిశీలనకన్న వాదశైలికి ప్రాధాన్యముండును. ఒక చిన్న విషయాన్ని ఎంతగా విపులీకరించి ప్రతిపాదించవచ్చునో వాదోపవాదాలతో దాన్ని ఎంతగా విస్తరించుటకు వీలున్నదో ఆ వాదగ్రంథములు నిరూపించును.

తెలిసినదానితో తెలియనిదాన్ని - ధూమాన్ని చూచి వహ్నిని వలె - ఊహించి నిశ్చయించుట అనుమానపద్ధతి. హేతువైన ధూమమునకు సాధ్యమైన వహ్నితో అవినాభావసంబంధ ముంటేనే ఆ ఊహ-అనుమితి-యథార్థ మగును. ఈ అవినాభావసంబంధ-వ్యాప్తి- మును నిర్వచించుటకు, కొన్ని ఉద్గ్రంథములే వెలసినవి.

హేతువున్న ప్రతిస్థలమునా సాధ్యముండాలి. హేత్వధికరణమున సాధ్యాభావ ముండరాదు. అచట ఉండే అభావములకు సాధ్యము ప్రతియోగి కాకూడదు. సాధ్యము లేని తావులలో హేతు వుండగూడదు. సాధ్యవత్తులు - సాధ్యము గలవి - కానివాటిలో హేతు వుండరాదు. మొత్తము మీద హేతు వున్నచోట సాధ్యమైనది తప్పక ఉండితీరాలన్నమాట. ఇలా వ్యాప్తిలక్షణము సాగుతుంది. అలాగే షక్షత, అవయవము, హేత్వాభాసములు, శక్తి,వ్యుత్పత్తి, ప్రామాణ్యము మొదలగువాటిని నిరూపించుటకొరకు ప్రత్యేకముగా ఉద్గ్రంథములే వెలసినవి. హేత్వాభాసములో చిట్టచివరిదగు "బాధ" దోషమును నిరూపించు బాధగ్రంథమువరకు చదివిన పండితుని బాధాంతతర్కపండితుడని పండితగౌరవము గలదు. మరీ వాదగ్రంథములకు టీకాటిప్పణులతో ఈ వాదసాహిత్యము తామరతంపరగా విస్తరించియున్నది. సాధారణపాఠకునికి అవి గజిబిజిగా తికమక పెట్టేవిగానే యుండును. శ్రమసాధ్యములే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అవి. సందేహము లేదు. కాని వాదప్రావీణ్యమును సంపాదించగోరువారికి అవి వరప్రసాదములే. ఇక్కడొకమాట.

సరైన శ్రమయే శక్తి వికాసమునకు అత్యుత్తమ సాధనము.

కళలలో, క్రీడలలో, బలప్రదర్శనలో వివిధశారీరక విచిత్రవిన్యాసములలో అత్యద్భుతనైపుణ్యమును ప్రదర్శించి, ప్రపంచరికార్డుల నధిగమించు అత్యుత్తమ కళాకారుల విజయములకు వారి నిరంతర సాధనలే, అలుపెరుగని శ్రమలే ప్రథమసోపానములు. వ్యాయామశాలల్లో, క్రీడాప్రాంగణాలలో వారొనరించు కసరత్తులు - ఒకేచోట నూర్లకొలది దండాలు, బస్కీలు, గమ్యము లేని పరుగులు మొదలగునవి - చూచే సాధారణపౌరులకు అవి నిరర్థకములు గానే నిష్ఫలములు గానే కనిపించినా, కళాకారుల కవే వరప్రదములు. గొంతుకు శ్రమ కలిగించనిచో సంగీతములో, చేతులకు వేళ్లకు శ్రమ కలిగించకున్నచో వాద్యములలో, కాళ్లకు శ్రమ కలిగించనిచో నృత్యములో, పరుగులలో ప్రావీణ్యము అసాధ్యము.

అలాగే వాదప్రతివాదములలో శక్తియుక్తులను సంపాదించుటకు మనస్సుకీ, మేదస్సుకీ శ్రమ కలిగించితీరాలి. అట్టి శ్రమను కలిగించుచు మనోదార్ఢ్యాన్నీ, బుద్ధికౌశలాన్నీ ప్రసాదించి, కవితార్కికసింహులను, వాదిమత్తేభులనూ, ప్రతివాదిభయంకరులనూ, వాదివృషభులనూ సిద్ధము చేయుటలో అసమానమైనవి వాదగ్రంథములు. మేధావుల కివి సాముగరిడీలు, వాదక్రీడాప్రాంగణములు, సమరభూములు. ఇట్టి విలక్షణవిధానము విశ్వసాహిత్యముననే అపూర్వము.

ఇలా మన ఆలోచనలకు పదును బెట్టి పరిశీలనావిధానమును తీర్చిదిద్ది, బుద్ధివికాసమునూ, వాదకౌశలాన్నీ ప్రసాదించు భారతీయ తర్కశాస్త్రముయొక్క స్వరూపస్వభావములను సులభముగా తెలుగుపాఠకులకు అందించవలయునని చిరకాలవాంఛ. తర్కమువంటి జటిలమైన శాస్త్రమును తెలుగులో పరిచయము గావించుటకు పూనుకొనుట సాహసకృత్యమే.

కాని, ఆంధ్రుడు, బహుశాస్త్రకోవిదుడూ అయిన అన్నంభట్టు పండితుడు తర్కశాస్త్రమహాసాగరాన్ని మథించి శాస్త్రాంశముల కాఠిన్యాన్ని తొలగించి, వాటిని ప్రతిపాదించు రీతిలోనూ ఎంతో జాగరూకతను వహించి, సంయమనంతో వాటిని పనసతొనల్లా, కొబ్బరిముక్కల్లా సులభముగా అర్థమయ్యేరీతిలో సంస్కృతమున బాలవిద్యార్థుల కందించాడు. ఆసేతుశీతాచలమూ భారతదేశమంతా తర్కశాస్త్రవిద్యార్థులకు ప్రీతిపాత్రమై బహుళప్రచారము నందిన ఆ తర్కసంగ్రహగ్రంథమునకు తెలుగులో టీక వ్రాసినచో నా సంకల్పము సగము పూర్తి అగునన్న తలంపుతో ఈ పనికి పూనుకున్నాను. "ఆంధ్రబాలప్రియ"

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అను పేర తర్కసంగ్రహమునకు తెలుగులో టీక వ్రాశాను. మూలవిషయము లకు సంబంధించి అదేమిటి ? ఎందుకు? అను ప్రశ్నలకు సమాధానములుగా తెలుసుకొనవలసిన విషయాలను అవసర మనుకున్నవాటిని "గమనిక" లలో వివరించాను. తర్కశాస్త్రపరిచయానికి కావలసిన విశేషవిషయాలను, తర్కసం గ్రహటీకాటిప్పణులలో, న్యాయవైశేషికసూత్రభాష్యాదులలో అక్కడక్కడా వివ రించినవాటిని సులభమైనవి, అవసరమైనవి అని భావించినవాటిని "టీకానుబం ధమున" వివరించినాను. పరిశిష్టమున కొన్ని పారిభాషికపదముల కర్థవివరణతో బాటు "ధర్మధర్మిభావము" మొదలగు పదార్థసంబంధములను మరియు కొన్ని అవసరములైన శాస్త్రనియమాలనూ వివరించాను.

ఇలా భారతీయతర్కశాస్త్ర స్వరూపస్వభావములను సులభముగా అవగాహన చేసుకొనుటకు కావలసిన విషయాలను ఈ తొలిపలుకులనుండియే చివరిదాకా సందర్భానుసారంగా - ఒకే విషయానికి సంబంధించిన వివిధ విషయాలను విడదీసి, అచ్చుటచ్చుట, పాదటిప్పణులలోనూ - శ్రమ కలుగని రీతిలో వివరించి "తర్కశాస్త్రపరిచయము"గా ఈ గ్రంథమును తెలుగు పాఠకుల కందించుచు న్నాను.

దీనితో ఆంధ్ర బాలవిద్యార్థినీవిద్యార్థులకూ, వయోజన విద్యార్థులకూ మన భారతీయతర్కశాస్త్రముతో తప్పక కొంతైనా పరిచయ మేర్పడునని భావించు చున్నాను.

- వంగీపురం రామానుజాచార్య.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కృతజ్ఞతాంజలి

శ్రీ వేంకటాచలనిలయుడూ, దేవాధిదేవుడూ, మా ఇలువేలుపూ, యజమానీ అయిన శ్రీ వేంకటేశ్వరస్వామి పాదారవిందములకు సాష్టాంగ ప్రణామములు భక్తిప్రపత్తులతో సమర్పించుకొనుచున్నాను. శ్రీవారి కళాశాలలో పనిచేయుచున్న నాకు ఈ సదవకాశము లభించినది.

మా కళాశాల సంస్థాపక ప్రధానాచార్యులు, విద్యాగురువులు శ్రీమాన్ కోయిల్ కందాడై అప్పన్ శఠకోపరామానుజాచార్యస్వామివారికి వినమ్రుడనై ప్రణామాంజలి ఘటించుచున్నాను.

అలాగే మా కళాశాల నిర్వాహకులు, వేదవిద్యలకు ఏడు కొండలై అండగా నిలచిన శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానము పాలకవర్గము వారందరికీ, ముఖ్యముగా మా కార్యనిర్వహణాధికారి శ్రీ M.V.S.ప్రసాద్ I.A.S. గారికి హృదయపూర్వక కృతజ్ఞతాంజలిని సమర్పించుచున్నాను. వారు నా యీ కృతినీ, కృషినీ ఆదరించి ముద్రణకై ఆర్థికసహాయ మొనరించినారు.

నా యీ కృతికి మహానందముతో అభినందన లందజేసి ప్రోత్సాహ మిచ్చిన మహనీయు లందరికీ హార్దికాభివందనములు తెలుపుకొనుచున్నాను.

విశ్వరహస్యాలను వెలికిదీసి, ప్రపంచపు రూపురేఖలనే మార్పు చేయుచూ, దానిని మహోజ్జ్వల మొనరించుచున్న సైన్సు, టెక్నాలజీల వంటి విద్యలు మన కెంత అవసరమో, వాటి పరిధిలోనికి రాని మానవ విలువలను - సత్యము, అహింస, త్యాగము, నీతి, పాపభీతి, క్షమ, ప్రేమ వంటివాటిని - పోషించి, ఆత్మశక్తిని పెంచుచూ మానవుని మహోన్నతునిగా తీర్చిదిద్దు విద్యలు నే డంతకన్నా అవసరములు.

అలాటి దర్శనశాస్త్రవిద్యలకు సంబంధించిన నా యీ కృతిని ఇదేదో సంస్కృతానికి సంబంధించిన శాస్త్రగ్రంథ మని పాఠకులు బెదరకుండా, మనమూ "చదువవచ్చును" అన్న నమ్మిక, "చదవాలి" అన్న అభిరుచి వారికి కలిగించుటకై ఆ మహనీయుల అభిప్రాయములను కొన్నింటిని దీనికి జతపరచినాను.

1. నారాయణుడు ద్రేపల్లెవాడలో వలె వెన్నెలవాడలో మొదట ప్రదర్శించినది ప్రణయరూపమే అయినా, కురుక్షేత్రంలో వలె విశ్వంభరలో విశ్వమోహనమైన తన విశ్వరూపమే దర్శింపజేసి మానవగీత నుపదేశించిన కవి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విశ్వంభరుడు, జ్ఞానపీఠాలంకారుడు ఆచార్య సి.నారాయణరెడ్డిగారు (వైస్ ఛాన్స లర్, తెలుగు విశ్వవిద్యాలయము, హైద్రాబాదు) అభిమానముతో అందరికన్న ముందర అభినందన ముద్ర వేశారు. తెలుగువారి నిలువెత్తు సంతకమైన వారి "అభిమానముద్రను" ఆంధ్రావళి ఆమోదముద్రగా సంభావించుకొనుచు న్నాను.

2. వేదాంత వ్యాకరణాలంకార గ్రంథముల నెన్నిటినో ఆంధ్రీకరించి మార్గదర్శన మొనరించిన సుప్రసిద్ధ సంస్కృత మహావిద్వాంసులు, రాష్ట్ర పతి శాశ్వతపురస్కారగ్రహీతలు ఆచార్య పుల్లెల శ్రీరామచంద్రుడు గారు (భూతపూర్వ సంస్కృత విభాగాధ్యక్షులు, ఉస్మానియా విశ్వవిద్యాలము, హైద్రాబాదు) సాధికారముగా నా గ్రంథసమీక్ష గావించి, మరిన్ని ఇలాటి రచ నలు గావించిన బాగుండునని ఆలోచించదగిన సూచన చేశారు.

3. సుప్రసిద్ధ సాహిత్య పరిశోధకులు, నిరంతర సాహితీ సమాలోచనైకశీ లురు ఆచార్య జి.వి.సుబ్రహ్మణ్యంగారు (ప్రొఫెసరు, ఆంధ్రసాహిత్యవిభాగము, సెంట్రల్ యూనివర్సిటీ, హైదరాబాదు) తమదైన విలక్షణశైలితో సముచిత సమీక్ష గావించి, నా కృషికీ, కృతికీ సరైన తూకముతో సరైన మూల్యాంకన మొనరించి, దీనిని విద్యార్థులే గాక, పరిశీలకులూ, పండితులూ తప్పక చదువ దగినదని తమ సమ్మతి తెలియజేసినారు. వారి సమీక్షలు, పరిశీలనలు సాహి త్యమునకు మంగళనీరాజనములు, సాహితీరస పిపాసువులకు మధుపూర్ణములైన హిరణ్యపాత్రికలు. పరిశీలన కొక చిన్న ఉదాహరణగా గూడ ఉపయోగపడు వారి ఈ సమీక్షకు ఫలము ద్విగుణీకృత మైనది.

4. శ్రద్ధగా దీక్షతో చదివినవీ, దేశవిదేశాలలో చదివించినవీ, నేడు చది వించుచున్నవీ ఆంగ్లభాషాశాస్త్ర సాహిత్యములే అయినా సంస్కృతాంధ్రభాషల రీతులను, తత్త్వములను విద్యార్థివలె ఆసక్తితో నిరంతరపరిశీలన గావించు సుప్రసి ద్ధాంగ్లభాషా శాస్త్రకోవిదులు ఆచార్య B.V.L.నారాయణరావుగారు (ప్రొఫెసర్, సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్, హైద రాబాదు) ఇంగ్లీషులో నా పుస్తక సమీక్ష గావించి, ఈ కృతితో తార్కిక వంశపరంపర తప్పక ఉత్తరోత్తరాభివృద్ధి కాంచగలదని తమ శుభాకాంక్షను తెలియజేశారు.

5. నాకన్న ముందున్న మా కళాశాల ప్రిన్సిపాల్ కెప్టెన్ జి.శ్రీరామ మూర్తిగారు "మీరంతా మహావిద్వాంసులే. కానీ ఏవైనా మంచి పుస్తకాలు వ్రాయాలి" అని పదే పదే ఉపాధ్యాయులకు ప్రోత్సాహమిచ్చేవారు.

ఇలా ప్రోత్సహించి తమ తమ అమూల్యాభిప్రాయములతో నా కృషికి తుష్టినీ, పుష్టినీ, పరిపూర్ణతనూ చేకూర్చిన మహనీయు లందరికి మరొక్క

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మారు కృతజ్ఞతాంజలి సమర్పించుచున్నాను.

గ్రంథరచనకన్న దాన్ని అందముగా ముద్రణ చేయించుకార్యము మరీ జటిలమైనది. ఆ కార్యభారమును సంతోషముగా స్వీకరించి, చక్కగా నిర్వహించిన నా సహోపాధ్యాయులు శ్రీమాన్ చలమచర్ల వేంకటశేషాచార్యులుగారికి, మరియు ఆలస్యమైనా అందముగా ముద్రించిన శ్రీ B.V. రామప్రసాద్ గారికి (ప్రసాద్ గ్రాఫిక్స్) సర్వదా కృతజ్ఞుడను.

శుద్ధప్రతి వ్రాయుట మొదలగు పనులు శ్రద్ధగా చేసి, సహాయ మొనరించిన నా విద్యార్థులు చి. K. వేణుగోపాల్, M.A. మొదలగు వారందరికీ నా శుభాకాంక్షలు తెలియజేయుచున్నాను.

ప్రజోత్పత్తి సంవత్సర విజయదశమి. వంగీపురం రామానుజాచార్య

18 అక్టోబరు 1991

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆచార్య సి.నారాయణరెడ్డి
పిహెచ్.డి. డి.లిట్.,
జ్ఞానపీఠ పురస్కార గ్రహీత

వైస్ ఛాన్సలర్,
తెలుగు విశ్వవిద్యాలయము,
హైదరాబాదు

అభినందన

కావ్యం హృదయస్పర్శి. శాస్త్రం మేధాదర్శి. అందుకే సగటుమనిషికి కావ్యం రుచించినంతగా శాస్త్రం రుచించదు.

శాస్త్రాల్లో తర్కశాస్త్రానిది కర్కశపాకం. అలాంటి తర్కశాస్త్రాన్ని అన్నం భట్టు 'తర్కసంగ్రహ' గ్రంథంగా పొందుపరచగా, దానిని చక్కని తెలుగులో వివరిస్తూ వ్రాసిన గ్రంథమిది. డా.వంగీపురం రామానుజాచార్యులుగారు సంస్కృతాంధ్రభాషల్లో కూలంకషవైదుష్యమున్న పండితులు ఈ రచన చేశారు. తర్కశాస్త్రానికి సంబంధించిన ఇతరనిగూఢ విషయాలను కూడా నియతశైలిలో, సరళరీతిలో విప్పిచెప్పారు. తర్కశాస్త్రస్వరూపస్వభావాలను అవగాహన చేసుకొనడానికి అత్యంతప్రయోజనకరంగా ఉన్న ఈ తర్కశాస్త్రపరిచయగ్రంథాన్ని తెలుగువారి కందిస్తున్న రామానుజాచార్యులు గారికి నా అభినందన.

15.8.1991

-సి. నారాయణరెడ్డి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆచార్య డా. పుల్లెల శ్రీరామచంద్రుడు,
రిటైర్డ్ ప్రొఫెసరు,
సంస్కృతవిభాగము, ఉస్మానియా విశ్వవిద్యాలయము
హైదరాబాదు.

చక్కని వ్యాఖ్యానం

షడ్దర్శనాలలో న్యాయవైశేషికదర్శనాలు చాలా దగ్గర సంబంధం ఉన్న దర్శనాలు. ప్రారంభంలో వేరు వేరు దర్శనాలుగా ఉన్నా, కాలాంతరంలో (ఉదయనాచార్యుని నుంచి) ఇవి ఒకే దర్శనంగా (శాస్త్రంగా) కలిసిపోయినవి. ఈ రెండింటినీ ఏకశాస్త్రంగా పరిగణించి రచించిన ప్రకరణగ్రంథాలలో ఒకటి "తర్కసంగ్రహం". తర్కశాస్త్రప్రవేశం కోరే ప్రతివారు యావద్భారతదేశంలో పఠించే గ్రంథం ఇది. విశేషించి దీని ప్రచారం దక్షిణభారతంలో అత్యధికంగా ఉంది. న్యాయ, వైశేషికశాస్త్రాల ప్రధానప్రతిపాద్యవిషయాలను తెలిసికొనడానికి ఉపయోగించే గ్రంథం అవడంచేతనే దీనికి అనేక వ్యాఖ్యానాలు వెలిసినాయి. తర్కసంగ్రహం రచించిన అన్నంభట్టే దీనికి 'తర్కసంగ్రహదీపిక' అనే వ్యాఖ్యానం రచించాడు.

సంస్కృతభాషలో ఉన్న ప్రాచీనగ్రంథాలలో ఏ శాస్త్రం తీసికొన్నా, కొద్దిగానో, గొప్పగానో తర్కశాస్త్రప్రవేశం లేనిదే కొరుకుడుపడదు. అందుచేతనే "కాణాదం పాణినీయం చ సర్వశాస్త్రోపకారకమ్' అనే ఉక్తి ప్రసిద్ధంగా ఉంది. ఒకవిధంగా ఆలోచిస్తే, పాణినీయం కంటే కూడా తర్కశాస్త్రానికే సర్వశాస్త్రోపకారకత్వం అధికంగా ఉన్నదని చెప్పాలి. కోశ, లోక ప్రయోగాదులచే శబ్దాల సాధుత్వాసాధుత్వాలను తెలుసుకోవచ్చు. కాని ఆ యా శాస్త్రాలలోని విషయాలు తెలుసుకోవాలంటే ఈ శాస్త్రంలో ప్రవేశం ఉండాలి.

ఈ శాస్త్రానికి అతిప్రాచీననామధేయం 'ఆన్వీక్షికి'. ఏదైనా ఒక విషయాన్ని ఎలా అను+ఈక్షణం=దగ్గరగా పరిశీలించడం ఎట్లా చెయ్యాలో చెప్పేది కాబట్టి దీనికి ఆ పేరు వచ్చింది. ప్రత్యక్షం అనే మానాన్ని అనుసరించిన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దవటం చేత 'అనుమానం' అన్నట్లు, ఈక్షణాన్ని అనుసరించి నడవడం చేత 'అన్వీక్షణం' 'ఆన్వీక్షికి' అన్నట్లు వాత్స్యాయనభాష్యం సూచిస్తూన్నది. ఇది అతిప్రాచీన కాలం నుంచీ ఉన్నది. వేదాలలో కూడా దీని బీజాలు కనబడతాయి. దీనికి న్యాయశాస్త్రం అనే పేరు తరువాతికాలంలో వచ్చింది. నిజానికి ఈ పేరు పూర్వమీమాంసకు చెందినది. ప్రాచీనస్మృతులలో ఈ పదం పూర్వమీమాంస అనే అర్థంలోనే వాడబడింది. "అధ్యాయన్యాయోద్యావ సంహారాశ్చ" (3.3.122) అనే సూత్రంలో పాణిని కూడా 'న్యాయ' శబ్దాన్ని 'నియన్తి (బహూనర్థాన్) అనేన ఇతి న్యాయః, అనే వ్యుత్పత్తిచేత "అనేకమైన అర్థాలను సంగ్రహించేది" అనే అర్థంలో ఉపయోగించినట్లు కనబడుతుంది. ఇది జైమినీయంలోని న్యాయాలకే తగిన పేరు. అందుచేతనే తరువాత వచ్చిన పూర్వమీమాంసాశాస్త్రగ్రంథకారులు తమగ్రంథాల పేర్లలో 'న్యాయ' శబ్దాన్ని చేర్చారు. ఉదాహరణకు-పార్థసారథిమిశ్రుని "న్యాయశాస్త్రరత్నాకరం', మాధవాచార్యుని "న్యాయమాలావిస్తరం," గాగాభట్టుని "న్యాయసుధ" మొదలైనవి. అయితే న్యాయదర్శనభాష్యంలో వాత్స్యాయనుడు "ప్రమాణైరర్థపరీక్షణం న్యాయః" (ప్రమాణములచేత ఒక విషయాన్ని పరీక్షించడం న్యాయం)" అనీ, పంచావయవవాక్యాలను గూర్చి వ్రాస్తూ, 'సోఽయం పరమో న్యాయ ఇతి' (ఇది అత్యుత్తమమైన న్యాయము అనీ) న్యాయదర్శనప్రథమసూత్రంలో 'న్యాయ' శబ్దానికి 'విషయపరీక్ష' అనే సామాన్య అర్థాన్నీ, "అనుమానప్రయోగము" అనే విశేషార్థాన్నీ సూచించారు. అనుమాన ప్రమాణనిరూపణానికి, అత్యధికప్రాధాన్యాన్ని ఇచ్చే ఈ శాస్త్రానికి, అనాదినుండీ 'న్యాయశాస్త్రం' అనే పేరు ప్రసిద్ధిలోనికి రావడంతో సహస్రన్యాయాత్మకమైన పూర్వమీమాంస ఆ పేరుతోనే సంతృప్తి పడవలసి వచ్చింది.

భారతీయన్యాయశాస్త్రాన్ని మూడు కాలాలలో విభజించడం ఉంది. (1) వైదికకాలంనుంచి వాత్స్యాయనుని న్యాయభాష్యం ఆవిర్భవించినంతవరకు క్రీ.శ. నాల్గవ శతాబ్దంవరకు (మొదటి) ప్రాచీనకాలం. క్రీ.పూ. 400 ప్రాంతం నాటికి కణాదుని వైశేషికసూత్రాలు, క్రీ.పూ. 300 ప్రాంతం నాటికి గౌతముని న్యాయసూత్రాలు రచింపబడి ఉండాలని పండితుల అభిప్రాయం. (2) క్రీ.శ. 400 నుండి 1200 వరకు, ఉదయనుని కాలాంతం వరకు మధ్యకాలం. (3) క్రీ.శ. 1200 తరువాత నవీనకాలం.

ఈ శాస్త్రానికి సంబంధించి అతివిస్తృతమూ, పరమగహనమూ అయిన వాఙ్మయం ఉంది. నిరీశ్వరవాదులైన బౌద్ధులకూ, సేశ్వరవాదులైన వైదికులకూ మధ్య జరిగిన వాదోపవాదాల ఫలితంగా అతివిస్తృతమైన శాస్త్రం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఏర్పడింది. ఎవరి మట్టుకు వారు నేను వ్రాసిన ఈ గ్రంథంతో ప్రతివాది ఇంక నోరు మూయవలసిందే అన్నట్లు ఉండేవారు. విక్రమశిలా విశ్వవిద్యాలయానికి సంబంధించిన జ్ఞానశ్రీ అనే బౌద్ధపండితుడు—

"దుర్నీతాశ్రమవేదికాద్దృఢతరస్తమ్భానమూన్ శఙ్కర
న్యాయాలంకరణత్రిలోచనవచస్పత్యాహ్వయాన్ హేలయా,
ఉన్మీల్య క్షణభఙ్గ ఏష విహితః....."

అని వాచస్పతివరకు ఉన్న 'దుర్వాదుల' గర్వాన్ని అణచి క్షణభంగ వాదం నిలిపానని వ్రాసుకుంటాడు. చెప్పకోదగిన బౌద్ధన్యాయశాస్త్రపండితులలో ఇతడే చివరివాడు. వైదికన్యాయశాస్త్రంలో అకుంఠితప్రజ్ఞాశాలియైన ఉదయనుడు ఈతని తరువాత వచ్చినవాడు, ఇతని గ్రంథం ఖండించాడు. ఉదయనాచార్యులు ఒకనాడు జగన్నాధస్వామిదర్శనం చేసుకోవడం కోసం పూరీ వెళ్ళినాడట. ఆయన దేవాలయప్రాంగణం చేరేసరికి, తలుపులు బంధించుకొని పోయినాయట. అప్పడాయన జగన్నాధస్వామిని ఉద్దేశించి—

"ఐశ్వర్యమదమత్తోऽసి మామవజ్ఞాయ వర్తసే,
ఉపస్థితేషు బౌద్ధేషు మదధీనా తవ స్థితిః".

"(బౌద్ధైర్వివాదే సంప్రాప్తే" అని మరొక పాఠం) అని అన్నాడట. నువ్వు ఐశ్వర్యమదంతో మత్తుడవై నన్ను అవమానిస్తున్నావు. బౌద్ధులతో వాదం వచ్చినపుడు నీ ఉనికి నామీదనే ఆధారపడి ఉంది." అని దాని అర్థం. అపుడు కవాటాలు తెరుచుకొన్నాయట.

ఈవిధంగా ప్రాచీన-మధ్యకాలాలలో భారతీయన్యాయశాస్త్రం బౌద్ధవైదికులమధ్య ఉన్న స్పర్ధకు ఫలితంగా, ప్రమేయప్రధానంగా, బహుముఖాలతో పెరిగింది. గంగేశోపాధ్యాయుని ఆవిర్భావంతో నవీనకాలంలో న్యాయశాస్త్రం ఒక క్రొత్తమార్గం త్రొక్కడం ప్రారంభించింది. ప్రమాణ-లక్షణాలకు ప్రాధాన్యం ఎక్కువగా ఇవ్వబడింది. ఈనాటికీ కూడా ఈ పద్ధతే ఆదరణీయంగా ఉంది.

సంస్కృతభాషలో అంత పరిచయం లేని విషయజిజ్ఞాసువుల కోసమై, ఎన్నో శాస్త్రగ్రంథాలను, అతిక్లిష్టమైనవాటిని కూడా, ఆ యా దేశ భాషల్లోకి అనువదించడం జరుగుతూన్నది. ఈ విషయంలో ఆంగ్లేయుల శ్రద్ధాసక్తులను మెచ్చుకోవాలి. ఏ మాత్రం ప్రాశస్త్యం ఉన్న శాస్త్రగ్రంథాన్నైనా వారు ఆంగ్లభాషలోకి అనువదించారు. కొంతవరకు హిందీలో అలాంటి ప్రయత్నం జరుగుతున్నది. ఈ విషయంలో మన తెలుగువారు చాలా వెనుకబడ్డారనే చెప్పాలి. "ఇది ఎవరికి కావాలి?" అనే దృక్పథం మార్చుకొని "ఏ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఒక్కరికి ఉపయోగించినా చాలు" అనే అభిప్రాయంతో శాస్త్రగ్రంథాలను అన్నింటినీ తెలుగులోకి తీసికొనిరావడం అవసరం. ఇలాంటివి లేకపోవడంచేత చాలామందికి మన శాస్త్రగ్రంథాల్లో ఏముందో తెలియకుండా పోతున్నది. పీఠికామాత్రజ్ఞానం ఉన్నవాళ్ళు పీఠా లెక్క కూర్చుంటున్నారు.

శ్రీమాన్ వంగీపురం రామానుజాచార్యులు గారు గురుకులక్లిష్టులై న్యాయ వేదాంతశాస్త్రాలలో ప్రగాఢమైన పాండిత్యాన్ని సంపాదించుకొన్న విద్వత్తల్లజులు. దానికి తోడు ఈ శాస్త్రాలను బోధించే సదవకాశం కూడా చాలా కాలం వారికి లభించడంచేత ప్రారంభదశలో ఉన్న జిజ్ఞాసువులకు, విద్యార్థులకు ఏది ఎంత అవసరమో వారికి బాగా తెలుసు. వారు తర్కసంగ్రహానికి ఆంధ్రభాషలో చక్కని వ్యాఖ్యానం (ఇది అనువాదం మాత్రం కాదు. అనువాదం అయితే మొత్తం 10-15 పేజీలలో పూర్తి అయిపోతుంది) రచించి తెలుగు వారికి, చాలా ఉపకారం చేసినారు.

వ్యాఖ్య దాదాపు 90 పేజీలలో మూలానుసారంగా, "నామూలం లిఖ్యతే కించి న్నానపేక్షిత ముచ్యతే" అన్న రీతిలో నడచింది. 'గమనిక' అనే శీర్షికతో ప్రతిచోటా అవసరమైన వివరణము స్పష్టంగా ఇవ్వబడింది. చాలావరకు తర్కసంగ్రహదీపికను అనుసరించి ఈ వ్యాఖ్యానం నడిచింది. చివర సుమారు 50 పేజీలలో తర్కసంగ్రహంలో చెప్పనివి, కాని, విద్యార్థులకు, విషయజిజ్ఞాసువులకు అవసరమైనవీ ఎన్నో విషయాలు, కొన్ని లక్షణాలు, దీపిక, న్యాయబోధిని మొదలైన వ్యాఖ్యానాలనుండి గ్రహించి విశదీకరింపబడినవి. మొదటి 20 పేజీలలోని ప్రస్తావన న్యాయశాస్త్ర స్వరూప, స్వభావ-ప్రయోజనాదులను గ్రంథకర్తను గూర్చిన అంశాలను విశదీకరించుచున్నది. ఈ విధంగా సర్వాంగ సుందరమైన ఈ తర్కసంగ్రహాన్ని ఆంధ్రపాఠకలోకానికి, అందించినందుకు, నాలుగు మాటలు వ్రాసే అవకాశం నా కిచ్చినందుకూ, శ్రీరామానుజాచార్యులు గారికి కృతజ్ఞత తెలుపుతూ, ఇలాంటి గ్రంథాలు ఇంకా కనీసం రెండు మూడైనా వెలువరించవలసిందిగా కోరుచున్నాను. ఎందుచేతనంటే ఇలా ప్రామాణికంగా వ్రాయగలిగిన వారి సంఖ్య నానాటికి తగ్గిపోతున్నది.

6.8.1991

పుల్లెల శ్రీరామచంద్రుడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

Dr. G.V. సుబ్రహ్మణ్యం
M.A.Ph.D.,
Professor of Telugu,

Dean, School of Humanities,
University of Hyderabad,
Hyderabad - 500 134.

అనుభవసారం

ఆధునికులు చెప్పే శాస్త్రీయతను భారతీయదార్శనిక విచారధారలో అనాదినుండీ పరిపోషించింది తర్కం. దానిని శాస్త్రంగా అధ్యయనం చేయటానికి వీలుగా ఆంధ్రుడైన అన్నంభట్టు 'బాలానాం సుఖబోధాయ క్రియతే తర్కసంగ్రహః' అని ఒక అపూర్వలక్షణగ్రంథాన్ని రచించాడు. నాటినుండి తరతరాలుగా సంస్కృతవిద్యార్థులు దానిని ప్రామాణికశిక్షాగ్రంథంగా పఠిస్తున్నారు. పండితులు ప్రామాణికసూత్ర శాస్త్రరచనగా పఠనపాఠనాదులలోనూ, చర్చలలోనూ, విమర్శలలోను గౌరవిస్తున్నారు.

తర్కసంగ్రహం భారతీయ శాస్త్రగ్రంథాలలో తత్కర్తలు పాటించే నిర్వచన , విశ్లేషణ, వివేచన, దర్శన పద్ధతులను ముంజేతికంకణంలా ప్రతిఫలించే శక్తిమంతమైన రచన. ఇది సంస్కృతం తెలిసిన విద్యార్థులకే కాక తెలుగు చదువుతున్నవారికి కూడా అర్థమయ్యేటట్లు వ్యాఖ్యానించి చెప్పే అవసరం ఎంతైనా ఉన్నదని డా. వంగీపురం రామానుజాచార్యులవారు గుర్తించి 'ఆంధ్ర బాలప్రియా' వ్యాఖ్యానాన్ని సంతరించి సాహితీలోకానికి ఒక గొప్ప ఉపకారం చేశారు.

నేడు సంస్కృతాంధ్రసాహిత్యాలను అధ్యయనం చేస్తున్న విద్యార్థులకు పట్టభద్రస్థాయిలో కాని, ఎం.ఏ. స్థాయిలో కాని తప్పక తర్కసంగ్రహగ్రంథం చదివే అవకాశాన్ని పాఠ్యప్రణాళికలలో పొందుపరచాలని నేను భావిస్తున్నాను. దానివలన కలిగే ప్రయోజనాలు ఎన్నో ఉన్నాయని విశ్వసిస్తున్నాను. నేటి విద్యార్థులకు సాహిత్యవిమర్శసూత్రాలను బోధిస్తున్నాం. కాని వాటి వెనుక వారికి అలవడవలసిన శాస్త్రీయమైన ఆలోచనవిధానాన్ని, తర్కపద్ధతిని మనం సురక్షితమైన పద్ధతిలో సువ్యవస్థితంగా అందించలేకపోతున్నాం. ఆ లోపం తీరాలంటే తర్కసంగ్రహాన్ని అవశ్యపఠనీయగ్రంథం చేస్తే ఎంతో ఉపకరిస్తుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇక పరిశోధన చేసే విద్యార్థులకు తర్కసంగ్రహగ్రంథపరిజ్ఞానం ప్రాతిపది కగా ఉంటుం దనటంలో అనుమానం లేదు. పరిశోధనలో తార్కిక అను మానం (హైపోథిసిస్) నుండి సిద్ధాంతవ్యాసం (థిసిస్) వరకు పయనం చేసే విద్వాంసులకు శాస్త్రీయమైన పరిశోధనవిధానాన్ని పాటించటంలోని ప్రాథమిక సూత్రాలన్నీ తర్కసంగ్రహం అందిస్తుంది. తర్కసంగ్రహం చదివిన విద్యార్థులు ఉత్తమవిమర్శకులే కాక, ఉత్తమపరిశోధకులు కూడ కాగలరని నా అనుభవం చెపుతున్నది.

శాస్త్రాన్ని ఆసక్తికరంగా, సుబోధకంగా బోధించే ఆచార్యులకు సాహిత్య క్షేత్రంలో మంచి గౌరవం ఉంటుంది. జటిలంగా చెప్పే పద్ధతి కంటే సరళం చేసి బోధించే పద్ధతి అన్నియుగాల్లోనూ, అన్ని తరాల్లోనూ గౌర వింపబడుతుంది. అలా బోధించే వారే అధ్యాపకులు కూడా. ఒక రకంగా అధ్యాపకులు శాస్త్రగ్రంథాలకు రమణీయవ్యాఖ్యాతలు. శ్రీమాన్ రామానుజా చార్యుల వారు ఉత్తమ అధ్యాపకులుగా వారు సాధించిన సరళవ్యాఖ్యాపద్ధతిని ఈ గ్రంథంగా రూపొందించి ఒక ఆదర్శమార్గానికి కూడా ఆచార్యులైనారు.

ఆచార్యులవారి తెలుగువ్యాఖ్యను గురించి ఒకటి రెండు మాటలు చెప్పాలి. ఇది పాతకాలపు పద్ధతిలో వ్రాసింది కాదు. ఆధునిక అవసరాలను గుర్తించి రచిం చింది. ఇది వివరణం కాదు; ఒక చక్కని సమన్వయం; తర్కశాస్త్ర విషయాలలోని శాస్త్రాంశాలను జటిలం చేసి పఠితలను జడిపించేది కాదు; శాస్త్రాంశాలను జీవితానుభవాలకు దగ్గరగా తీసికొని వచ్చి ఆసక్తిని పెంచేది. శాస్త్రవ్యాఖ్య విపులంగా ఉంటుందని, ఉండాలనీ మనకు కొన్ని ఊహలు న్నాయి. కాని, శాస్త్రం ఎంత సూత్రబద్ధంగా సంగ్రహంగా ఉంటుందో, వ్యాఖ్యకూడా అంత సరళ సుందరంగా, స్పష్టంగా, నాతివిపులంగా, నాతి జటిలంగా ఉండాలని ఈ గ్రంథం నిరూపిస్తున్నది. ఇటువంటి వ్యాఖ్యానం పండిన శాస్త్రానుభవం అందించిన జ్ఞానసారం. శాస్త్రాన్ని జీవితంలో జీర్ణింపచే సుకొన్న అనుభవరసికుడే సరళంగా దానిని లోకానికి అందింపగలడు. డాక్టర్ రామానుజాచార్యుల వారు తర్కశాస్త్రంలో అనుభవరసికులు, వారి వ్యాఖ్య ఒక అనుభవసారం.

హైదరాబాదు | జి.వి. సుబ్రహ్మణ్యం
27.8.1991.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

Dr.B.V.L.Narayanarao, Professor,
Department of Linguistics
and Contemporary English
CIEFL,
Hyderabad 500 007
September 14, 1991

INTRODUCTION

Man has been asking himself several questions such as: What am I? What is this world around me? Am I Matter or Spirit? Which is real? How do I know what I know? How can I be sure that I have acquired valid knowledge? What causes unhappiness? How do I gain true happiness? Among all the available arguementations and refutations, which do I trust?

Several scholars and spiritual leaders have endeavoured to provide possible answers to such questions in the east as well as the west. Indian scholars such as Kanāda of the Vaiseshika school and Gautama of the Nyāya school and the legendary linguist Pānini demonstrated the importance of logic and language as tools to investigate and understand Life and Light. Which is why, in the traditional Indian curriculum. Tarka and Vyākarana are considered foundation courses. Annambhattu's Tarka Samgraha and Varadarāja's Laghusiddhanta Kaumudī served satisfactorily the needs of students and teachers for generations.

2

8131

Garikapāti Annambhattu, (a possible contemporary of Shakespeare) a Sanskrit scholar from Andhra Pradesh, like all those scholars in those days, travelled to Benaras to get official recognition for his learning. Very soon he established himself as an authority on logic. Obviously, he found that the available texts were not satisfactory, the method of instruction was defective, and the men who taught the subject were not very competent. He took it upon himself, therefore, to prepare a manual of logic to serve as a basic textbook in precise and terse Sanskrit. He added to it an interpretive

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

gloss to draw the attention of the teacher and the student to the subtleties involved. He called it appropriately the Dīpikā to show that it illuminated the text. Very soon, there were more commentaries on the excellent text by scholar-teachers who endowed them with their own experience and insights. And there were other commentaries on these commentaries also.

Govardhana's Nyāyabodhinī is a simplified version of Tarkasamgraha, while Nīlakantha's Prakāsikā is a commentary on Annambhattu's own commentary Dīpikā. Laksmīnrsimha's Bhāskarodaya is a gloss on Prakāsikā. Godbole's Vākyavrtti, Jagannāthaśāstri's Nirukti and Pattābhirāmaśāstri's Vākyārthabodhinī are additional commentaries on Tarkasamgraha. Visvanātha Pañcānana's Kārikāvali, also known as Bhāsāpariccheda has the author's own commentary Muktāvali which inspired another commentary Dinakari.

Then there are translations of Tarkasamgraha into other languages. Athalye, Bodas, Parab, Kuppuswāmisāstri, Jīvānanda Vidyāsāgara and Swāmi Virūpakstānanda translated it into English, Von Hultzsch into German, Kedarnath Tripathi into Hindi and the great Kandukuri Veeresalingam into Telugu. Obviously, Indian logic has attracted global attention, thanks to scholars such as Annambhattu who blended the teaching Nyaya and Vaisesika systems of philosophy. One trained in this two systems finds it easy to appreciate the other equally difficult systems of philosophy such as Sāmkhya, Yōga, Mīmāmsā and Vedānta. Thus, Tarkasamgraha is acknowledged to be one of the best introductory texts.

3

It is by the method of logical reasoning, discussion and debate that Nyāya and Vaiśesika enabled a person to inquire into the nature of Matter. (Please note that the survival of any democracy precisely depends on citizens who are appreciative of these virtues.) Furthermore, it enabled him to emancipate himself from ignorance, the chief cause of misery. It helps him to distinguish the true from the false. It is through rigourous mental discipline alone that a person can achieve his goal of comprehending the real.

After rearranging the traditional grouping and regrouping of Categories, Annambhattu, assumes that there are

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

sapta padārthāh 'seven elements or constituents', nava dravyāni 'nine eternal realities', caturvimsati gunāh 'twenty-four distinctive features, pañca karmāni 'five kinds of action', dvividham sāmānyam 'two kinds of generality'. visesās tu anamtāh 'infinite particularities', samavāyas tu eka eva 'only one kind of samavāya', and abhāvah caturvidhāh 'four-fold non-existence'. His enumeration is complete and he maintains that this is the way the things are, just seven, not more, not less.

The sixteenth distinctive feature, buddhi 'cognition' is sarva vyavahāra hetu 'the cause of all types of communication', and is of two types: 1. smriti 'remembrance' and 2. anubhava: 'apprehension.' Anubhava is again of two types: one, yathārtha anubhava 'valid or true apprehension, right knowledge' also known as pramā, and two, a-yathārtha anubhava or a-pramā 'false apprehension, erroneous knowledge'. It is true apprehension when one sees silver in silver and it is false apprehension when one sees silver in non-silver misled by the context. This is the adhyāsa of Vedāntins.

4

What are the means to rely on, to acquire this right knowledge? There are four such means for the Naiyāyikas. First, Pratyaksa pramāna 'direct perception': second, anumāna pramāna 'logical inference': third, upamāna pramāna 'comparison' and four, sabda pramāna 'verbal testimony', that is, the statements of reliable sources such as well-wishers, and sacred texts.

When the senses are in direct contact with an object, it is direct perception. When the visible is used to posit the invisible, such speculation is inference. Consider the following conversation between A and B:

A: Look, There is fire on the hill.

B. How do you know it?

A: Because, you see, the hill is smoky.

B: Why should fire be present when there is smoke?

A: Like in the kitchen. if there is smoke, then there is fire.

B: What has the kitchen got to do with the hill?

A: You agree the smoke filled kitchen proves there is

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

fire in it. Similarly here, the smoke-filled hill proves there is bound to be fire on it.

Such inferential knowledge can be communicated to others by using a standardised paradigm or syllogism, which has five parts to it: 1. pratijñā 'proposition' 2. hetu 'reason' 3. udāharana 'example' 4. upanaya 'application' and 5. nigamana 'conclusion'. This can be compared with Aristotle's syllogism.

Nyāya syllogism

1.	Pratijñā	The hill is firy
2.	Hetu	(Because) it is full of smoke.
3.	Udāharana	If there is smoke, then there is fire, as in the kitchen.
4.	Upanaya	(In this case) this hill also is smoky.
5.	Nigamana	Therefore, this hill is firy.

Aristotle's syllogism:

1.	Major premise	All men are mortal.
2.	Minor premise	Socrates is a man.
3.	Conclusion	Therefore, Socrates is mortal.

This shows the method of inquiry into physical subjects. The same syllogistic method is used to inquire into metaphysical subjects also through uddesa 'enumeration', laksanā 'definition' and parīksā 'examination', what linguists describe as the emic and etic units are established.

Yet another means of acquiring knowledge is through upamāna 'comparison'. The unknown is shown to resemble the known. If an urbanite who has never seen the gavaya animal but is told by a forest-dweller that the animal resembles the cow, the urbanite will be able to recognize the gavaya when he sees one the next time.

According to Annambhattu, yet another means of acquiring right knowledge is śabda pramāna 'verbal testimony'. The statement of a reliable person, or from a sacred text is authentic.

A statement or a sentence is a group of words. The relationship between a word and its meaning is Sakti 'force' and is of divine origin, since there is no known source assuming there is a human one sufficiently smart and powerful, to do it. The meaning of a sentence is communicated to us through

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

three factors: ākānksā 'Desire'. 2. yogyatā 'compatibility' and 3. sannidhi 'non-delaying'. Expectancy answers such questions as 'who, what, when,' and so on. Compatibility is non-violation of selectional restrictions. Non-delaying is uttering the sequence of phones and morph without making undue delay. Sentences are said to be of two kinds laukika 'secular' and vaidika 'sacred'.

These topics discussed with extraordinary rigour interested me as a linguist. But there are many more insights when dealing with some other topics. Annambhattu establishes that there are only seven padārthas, not more and not less.The range is amazing and the insights of tarka are available to any person interested in it. There are no barriers of sex and caste, of region and religion, and of ideology and nationality, and of language.

5

Dr. Vangipuram Ramanujacharya edited, translated, and also provided a commentary on Tarkasamgraha that is indicative of his wide and deep learning. In a sense, it is intended for the young student who wants to study tarka to meet the demands of school education. In another sense, it shows the reader the goal of Nyāya to be nothing short of emancipation through right knowledge of one's self. The self is subject to erroneous apprehension, ignorance and the consequent misery. Eternal happiness is guaranted through this science. What more can one ask for?

We are all greatly beholden to Dr. Ramanujacharya for his lucid exposition of the text and the extremely useful appendices, and the glossary. These aids help the reader enormously. This book is a testimony to the abilities of a very senior scholar and teacher. We look forward to his next publication.

In earlier days specialization in tarka was considered such a severe handicap that no one would marry a tārkika. I hope that this is no longer so and that the tribe of logicians would increase.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కృతిసమర్పణ



నను గన్న తల్లిదండ్రులకు

ప్రేమతో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సంకేతములు

అ.కో.	అమరకోశః
ఉ.	ఉదాహరణము
ఉప.	వైశేషికదర్శనమ్. ఉపస్కారః
కారి.	కారికావళీ
	కారికా
క్రీ.పూ.	క్రీస్తుపూర్వము
క్రీ.శ.	క్రీస్తుశకము
టీ	టీకా
త.దీ.హిం.	తర్కసంగ్రహము. హిందీటీకాసహితము - డా. దయానంద భార్గవ్
త.భా.	తర్కభాషా
త.సం.	తర్కసంగ్రహసర్వస్వమ్
దిన.	దినకరీ
దీ.	దీపికాసర్వస్వమ్
న్యా.ద.	న్యాయదర్శనమ్
న్యా.పరి.	న్యాయపరిచయః
న్యా.బో.ప.కృ.	న్యాయబోధినీ,పదకృత్యమ్. న్యాయబోధినీకలావ్యాఖ్యాద్వయోపేతః పదకృత్యసహితశ్చ తర్కసంగ్రహః. శ్రీకేదారనాథసంపాదితః
ప	పద్యమ్
పృ	పృష్ఠమ్
భా.ద.	భారతీయదర్శన్
ముక్తా.	ముక్తావళీ
మూ.	మూలమ్
వి.ద.	విశ్వదర్శనము
వై.ద.	వైశేషికదర్శనమ్
స.ఆ.	సరిగా ఆలోచించటం
సూ.	సూత్రము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విషయ సూచిక

1. ప్రస్తావన **పుటసంఖ్య - 23**

తర్కశాస్త్రము 1. ఆన్వీక్షికి, న్యాయప్రయోగము 2. తత్త్వజ్ఞానము తర్కవిజ్ఞానము 3. వైశేషికదర్శనము 5. న్యాయదర్శనము 6. నవ్యన్యాయము 7. తత్త్వవిజ్ఞానము మరియు తత్త్వదర్శనములు 9-13. తర్కప్రకరణ గ్రంథములు, తర్కసంగ్రహము 14. అన్నంభట్టు 15. అన్నంభట్టు విశ్వనాథుని అనుకరించెనా?16. అన్నంభట్టు రచనలు 18. తర్కసంగ్రహదీపికలపై టీకలు. 19. ప్రస్తావన పాదటిప్పణి 21-23

2. తర్కసంగ్రహః ఆంధ్రబాలప్రియాసమలంకృతః
ప్రత్యక్షపరిచ్ఛేదః **24-56**

మంగళాచరణము 24. అనుబంధచతుష్టయము, పదార్థములు 25. ద్రవ్యములు- పృథివి, లక్ష్యలక్షణములు 27. పరమాణువు 28. జలము, తేజస్సు 29. వాయువు, లక్షణదోషములు, పార్థివాదిశరీరములు, ఆకాశము 32. కాలము 33. దిక్కు, ఆత్మ 34. జీవాత్మ,పరమాత్మ, మనస్సు 35. గుణములు - రూపము 36. రసము, గంధము 37. స్పర్శ 38. పాకము, సంఖ్య 39. పరిమాణము, పృథక్త్వము 40. సంయోగము, సంయోగము అవ్యాప్యవృత్తి, విభాగము 41 పరత్వాపరత్వములు, గురుత్వము. పతన క్రియకు ప్రతిబంధకములు 42. ద్రవత్వము, స్నేహము, శబ్దము 43. బుద్ధి, స్మృతి, సంస్కారము 44. అనుభవము, యథార్థము 45. అయథార్థము 46. కరణము, కారణము, కార్యము 47. సమవాయికారణము 48. అసమవాయికారణము 49. నిమిత్తకారణము, ప్రత్యక్షము 50. నిర్వికల్పకము, సవికల్పకము, ఇంద్రియార్థసన్నికర్ష 52. సంయోగము, సంయుక్తసమవాయము, సంయుక్తసమవేతసమవాయము 53. సమవాయము, సమవేతసమవాయము, విశేషణవిశేష్యభావము, ప్రత్యక్షక్రమము 54. ఇంద్రియము ప్రత్యక్షప్రమాణము 55. ప్రమకు కారణము గుణము 56.

3. అనుమానపరిచ్ఛేదః **57-71**

అవతారిక, అనుమానము, అనుమితి 57. పరామర్శ, వ్యాప్తి, పక్షధర్మత, వ్యాప్యవ్యాపకములు 58. స్వార్థానుమానము 59. పరార్థానుమానము, పంచావయవములు 60. ప్రతిజ్ఞాహేతూదాహరణోపనయ నిగమనములు 61. అన్వయవ్యతిరేకి, కేవలాన్వయి 62. కేవలవ్యతిరేకి 63. పక్ష సపక్ష విపక్షములు 64. సద్ధేతువు. 65. హేత్వాభాసములు, సవ్యభిచారము 66. అసాధారణము, అనుపసంహారి, విరుద్ధము 67. సత్ప్రతిపక్షము 68. అసిద్ధము, స్వరూపాసిద్ధము 69. వ్యాప్యత్వాసిద్ధము, ఉపాధి 70. బాధితము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

71.

4. ఉపమానపరిచ్ఛేదః 73-74

సాదృశ్యముతో బాటు అసాధారణధర్మవైధర్మ్యములు గూడ ఉపమితికరణములు 74.

5. శబ్దపరిచ్ఛేదః 75-78

అవతారిక, శబ్దప్రమాణము, ఆప్తుడు, వాక్యము, పదము 75. ఆకాంక్ష 76. యోగ్యత, సన్నిధి, ఆకాంక్షాదులు లేని వాక్యము ప్రమాణము గాదు. 77. వాక్యము వైదికలౌకికభేదముతో రెండు విధములు 78.

6. అవశిష్టపరిచ్ఛేదః 79-90

అయథార్థానుభవము, సంశయము 79. భ్రమకు ప్రధానకారణము దోషము, విపర్యయము, తర్కము 80. స్మృతి, సుఖము, దుఃఖము, ఇచ్ఛ, ద్వేషము, ప్రయత్నము 81. కృతి క్రియ గాదు. ధర్మము, అధర్మము, సంస్కారము, వేగము 82. భావనాఖ్యసంస్కారము 83. స్థితిస్థాపకము, కర్మ 84. కర్మవిభాగములు 85. సామాన్యము, ఆకాశత్వాదులు జాతులు కావు 86. విశేషము, సమవాయము 87. అయుతసిద్ధములు, అభావము 88. సంసర్గాభావము మూడు విధములుగా సంభవించును. అన్యోన్యాభావము 89. పదార్థములు ఏడు విధములే. ఉపసంహారము 90.

7. తర్కసంగ్రహటీకా పాదటిప్పణి 91-93

8. టీకానుబంధము 94-125

మంగళము, పదార్థవిభాగము 94. అరిస్టాటిల్ పదార్థవిభాగము, శరీరము. తర్కసంగ్రహమున శరీరేంద్రియవిషయవిభాగము 95. వాయువు ప్రత్యక్ష విషయమా? సృష్టిప్రళయములు 96. శరీరాదులు పాంచభౌతికములా? పరమాణువులతో సృష్టి. కణాదుని పరమాణువులు, గ్రీకుదార్శనికుల పరమాణువులు 97. ఇంద్రియములకన్న ఆత్మ వేరు. పూర్వజన్మసంస్కారము 98. పరమాత్మ 99. తమస్సు 100.సంస్కారోద్బోధ. అనన్యథాసిద్ధమైనదే కారణము 101. కార్యలక్షణమున ప్రాగభావము, గురుత్వలక్షణసమన్వయము 102. అరిస్టాటిల్ కారణ విభాగము, సవికల్పకజ్ఞానము, మనోవేగము 103. అలౌకికసన్నికర్ష, సామాన్యలక్షణ 104. జ్ఞానలక్షణ, యోగజలక్షణ 105. పక్షత 106. ఇతరదార్శనికుల న్యాయప్రయోగరీతులు, పాశ్చాత్య దార్శనికుల న్యాయప్రయోగము 107. ఆగమనతర్కము 108. శక్తిభేదములు, శక్తిగ్రాహకములు 109. లక్షణావృత్తి 110. శాబ్దబోధప్రకారము, ప్రమాణములు 111. అనుపలబ్ధి, సంభవము, ఐతిహ్యము, అభినయము, చేష్ట, సంయోగసమవాయ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సంబంధములు 112. సుఖదుఃఖములు 113. అదృష్టము =పుణ్యపాపములు, గుణములు వాటి విశేషాలు 114. విశేషగుణములు 115. సామాన్యగుణములు, అభావము, శక్తి 116. సాదృశ్యము, న్యాయవైశేషికములు - వాటి ప్రత్యేకత 117. న్యాయశాస్త్రము పరిశీలించు షోడశపదార్థములు - ప్రమాణము, ప్రమేయము, ఆత్మ, శరీరము 118. ఇంద్రియములు, అర్థములు, బుద్ధి, మనస్సు, దోషములు, ప్రేత్యభావము, ఫలము, దుఃఖము, అపవర్గము, సంశయము, ప్రయోజనము, దృష్టాంతము 119. సిద్ధాంతము, అవయవము, తర్కము 120. ఆత్మాశ్రయము, అన్యోన్యాశ్రయము 121. చక్రకము, అనవస్థ, ప్రథమోపస్థితత్వము, వినిగమనావిరహము, లాఘవగౌరవములు 122. వాదము, జల్పము, వితండ, హేత్వాభాసము, ఛలము, జాతి, నిగ్రహస్థానము 123. వితండాదులు తత్త్వార్థసంరక్షణకై నిరూపింపబడినవి. తర్కవిద్య అధ్యాత్మవిద్యయే 124. పరమాత్మోపాసనతో మోక్షము 125.

9. టీకానుబంధము-పాదటిప్పణి 126-129

10. పరిశిష్టము 130-145

వస్తువు, నిత్యము, మూర్తద్రవ్యము, విభువు, పంచభూతములు, బాహ్యేంద్రియములు 130. అంతరింద్రియము, కర్మేంద్రియములు, పాకము, భావనాఖ్యసంస్కారము 131. యథార్థజ్ఞానము, అనుభవము, స్మృతి, ప్రత్యభిజ్ఞ 132. కారణము, సంగతి, ప్రత్యక్షప్రమాణము, ప్రత్యక్షజ్ఞానము 133. అనుమానప్రమాణము, అనుమితి, సాధ్యము, వ్యాప్తి, హేతువు, హేతుకారణముల భేదము, పక్షము 134. సపక్షము, విపక్షము, న్యాయము, అవయవము, సద్ధేతువు, హేత్వాభాసము, శబ్దప్రమాణము 135 . స్వప్నము, నిశ్చయము, స్వత్వము, దానము, ఆస్తికుడు 136. నాస్తికుడు, అయుతసిద్ధములు, విశేషము, అత్యంతాభావము 137. అన్యోన్యాభావము, సాదృశ్యము, శక్తి, ధర్మధర్మిభావము 138. ఆధారాధేయభావము, కార్యకారణభావము, విశేషణవిశేష్యభావము, విషయవిషయిభావము, ప్రతిబధ్యప్రతిబంధక భావము 139. నిరూప్యనిరూపకభావము, అవచ్ఛేద్యావచ్ఛేదకభావము 140.

11. నియమములు 141.144

1. ప్రతీతివ్యవహారాభ్యా మర్థసిద్ధిః.
2. న హి దృష్టాంతేనార్థసిద్ధిః. 141
3. ప్రకృత్యర్థే ప్రకారీభూతధర్మః భావప్రత్యయార్థః
4. యో గుణో యదింద్రియగ్రాహ్యః, తన్నిష్ఠా జాతిః, తదభావశ్చ తేనేంద్రియేణ గృహ్యతే.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

5. నానుపలబ్ధే న నిర్ణీతే న్యాయః ప్రవర్తతే, కింతు సంశయితే.
6. యద్ధర్మవిశిష్టం లక్ష్యం స ధర్మో లక్ష్యతావచ్ఛేదకః, యో యస్యావచ్ఛేదకః స తద్ధర్మావచ్ఛిన్నః. 142
7. ఏకసత్త్వేఽపి ద్వయం నాస్తి.
8. ఏకదేశవికృత మనన్యవత్. ఛిన్నేపుచ్ఛే శ్వా శ్వైవ, నాశ్వో న గర్దభః.
9. విశిష్టం శుద్ధాన్నాతిరిచ్యతే.
10. విశేషణాభావాత్, విశేష్యాభావాత్, ఉభయాభావాద్వా విశిష్టాభావః.
11. తదభావం ప్రతి తత్ ప్రతియోగి. 143
12. ఏకసంబంధిజ్ఞానం అపరసంబంధిస్మారకమ్.
13. సంబంధమాత్రస్య కించిత్ప్రతియోగికత్వమ్, కించిదనుయోగికత్వమ్.
14. న హి విశేషాతిరిక్తం సామాన్యమ్.
15. సర్వాధారః కాలః 144.
16. ప్రత్యక్షపరికలితమప్యర్థ మనుమానేన బుభుత్సంతే తర్కరసికాః.

12. ఉపసంహారము **145**

13. సహాయక గ్రంథములు **146.147**

14. తప్పొప్పుల పట్టిక **148**

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రస్తావన

ఏమిటి? ఎందుకు? ఎలా? అను జిజ్ఞాస దార్శనికవిచారధార లన్నిటికీ మూలస్రోతస్సు. ధర్మజిజ్ఞాసతో జైమిని, బ్రహ్మజిజ్ఞాసతో బాదరాయణుడు తమ దర్శనాలు ప్రారంభించారు. మానవుడు కళ్ళు తెరిచి చూడగానే కలిగిన ఈ ప్రశ్నలకు ఇంకా సమాధానాలు ఆలోచిస్తూనే ఉన్నాడు, అన్వేషిస్తూనే ఉన్నాడు, తోటివారితో పెద్దలతో తర్కిస్తూనే ఉన్నాడు. నిరంతరంగా సాగుతున్న ఆలోచనల, అన్వేషణల, విచారముల విభిన్నరూపాలే దర్శనాలు. 1.సాంఖ్యము 2.యోగము 3.న్యాయము 4.వైశేషికము 5.పూర్వమీమాంస 6.ఉత్తరమీమాంస = వేదాంతము ఇవి ఆరు ఆస్తికదర్శనములు. జైనబౌద్ధాదులు నాస్తికదర్శనములు.

తర్కశాస్త్రము

అనాదిగా వేదకాలమునుండి జరుగుచున్న ఆలోచనలకు, చర్చలకు, నిర్ణయాలకు ముఖ్యంగా హేతువాదములకు ఊపు నిచ్చి, వాటిని వెన్ను తట్టి, నిలబెట్టి దార్శనికభూమికను కల్పించినది తర్కశాస్త్రము.

కన్ను, చెవి, ముక్కు, నాలుక, చర్మం వీటి సహాయముతో ప్రపంచాన్ని కొంత తెలుసుకొనుట, ఇతరుల మాటలతో-తోటివారు, పెద్దలు, పుస్తకాలు, పత్రికలు, మొదలగు వాటితో - కొంత అవగాహన చేసుకొనుట, అంతమాత్రమే గాక అలా తెలిసిన వాటి నాధారం చేసుకొని వాటి సహాయముతో ఎన్నో మరెన్నో తెలుసుకొనుట జరుగుచున్నది. ఈ చివరిది "అనుమానపద్ధతి" లేక "తర్కపద్ధతి". ఈ పద్ధతిచే తెలిసినది కచ్చితముగా సత్యమే యథార్థమే కావాలన్నప్పుడు ఈ పద్ధతి ఎంతో నిర్దుష్టమై సరైనదిగా ఉండాలి. ఈ అనుమానపద్ధతిని, దానికి కావలసిన సరంజామాను సూక్ష్మాతిసూక్ష్మంగా పరిశీలించి, విచారించి, నిర్దుష్టంగా తీర్చిదిద్ది సుస్థిరమొనర్చునది తర్కశాస్త్రము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆన్వీక్షికి

ఈ శాస్త్రమును మొదట ఆన్వీక్షికి అన్నారు. ప్రత్యక్షముగా గాని, శాస్త్రాదులతోగాని తెలిసినదాన్ని అనుమానప్రమాణముతో నిర్ధారణ చేసుకొనుట అన్వీక్ష; దానితో ప్రవర్తించు శాస్త్రము ఆన్వీక్షికి. ఇదే తర్కవిద్య యని [1]అమరసింహుని నిర్వచనము.

సరిగా తెలియని విషయములో సంశయనివృత్తికై "ఈ కారణముచే ఇది కావచ్చును; ఈ ప్రమాణము దీని కనుకూలముగా నున్నట్లున్నది" అను ఊహ [2]తర్కము. అలాగే ఏ విషయములో నైనా సంశయ మేర్పడినప్పుడు ప్రమాణములతో దానిని పరీక్షించుట [3]న్యాయము.

సరిగా తెలియనిదానిని తెలుసుకోవలయునను కోరిక=జిజ్ఞాస మొదట, కలుగును. తర్వాత అదా? ఇదా? అను సంశయము, ఆ తర్వాత ప్రమాణోపపత్తి ఈ విషయమున ఉన్నట్లున్నది అను ఊహ=తర్కము, తర్వాత ప్రమాణములతో దాన్ని పరీక్షించుట న్యాయము, దానితో నిజనిర్ధారణ=నిర్ణయము, ఇదీ విచారపద్ధతి. దీనిని పరిశీలించుటవలన ఆన్వీక్షికి=తర్కశాస్త్రము న్యాయశాస్త్రము అయినది.

న్యాయప్రయోగము

విషయమును ప్రమాణములచే పరీక్షించు పద్ధతిలో ఉపయోగించు వాక్య సముదాయమునకు గూడ న్యాయ మని వ్యవహారము. ఈ విచారపద్ధతిని జైనబౌద్ధాది నాస్తికదర్శనములు, మీమాంసాది ఆస్తికదర్శనములు అన్నీ స్వీకరించును. అందుకే వాటన్నిటికీ న్యాయము లను వ్యవహారము గలదు.

తనకు తెలిసినదాన్ని, నమ్మినదాన్ని ఇతరునికి తెలిపి, నమ్మిక కలిగించు విధానములో న్యాయశాస్త్రమున న్యాయప్రయోగపద్ధతి అతిప్రధానమైనది. న్యాయప్రయోగములో ఉపయోగింపబడు ఐదు వాక్యములకు క్రమముగా 1.ప్రతిజ్ఞ 2.హేతువు 3.ఉదాహరణము 4.ఉపనయము 5.నిగమనము అని పేర్లు. మొదట చెప్పదలచుకొన్న దాన్ని కచ్చితముగా చెప్పు వాక్యము ప్రతిజ్ఞ. దానికి హేతువును తెలుపునది రెండవది. ఉదాహరణాన్ని చూపునది మూడవది. ఇలా అయిదు వాక్యములు ప్రయోగింపబడును.

తనకు పర్వతమున వహ్ని యున్నదని కచ్చితముగా తెలిసినవాడు, ప్రక్కనున్న మిత్రునికి తెలుపుటకై క్రమముగా--

1."పర్వతమున వహ్ని యున్నది, 2.ధూమమున్నందున, 3.ధూమ మున్న చోట - వంటింట్లో మాదిరి - వహ్ని యుండితీరును, 4.మహానసమునందువలె

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పర్వతములోనూ వహ్నితోపాటే ఉండు ధూమమున్నది, 5.అలాంటి ధూమ మున్నందున పర్వతములోనూ వహ్ని యుండితీరును." ఇదీ న్యాయప్రయోగపద్ధతి.

ఇలా ధూమాన్ని చూచి వహ్నిని ఊహించుకొను విధానము వేదాల్లోనూ కానవస్తుంది. ఉదాహరణకు "[4]శకమయం ధూమమారాదపశ్యం" అను ఋగ్వే-దమంత్రములో దేవతలు యజ్ఞపాకమునకై పిడుకలతో నిప్పు రాజేశారు. పొగ బాగా వస్తున్నది. దూరాన్నుంచి ఆ ధూమాన్ని చూచిన యజమానుడు, "దానితో సహా ఉండే వహ్నినీ తెలుసుకున్నాను" అంటాడు.

ఇలా వేదములోనూ ప్రస్తావింపబడినదీ, అన్ని హంగులూ గలదీ, సుప్రసిద్ధమూ అయిన ఈ న్యాయప్రయోగాన్ని ఇంచుమించు అందరు తార్కికులూ ఉదాహరిస్తారు. [5]ఈ న్యాయప్రయోగమున ప్రతిజ్ఞ ఆగమరూపము, హేతువు అనుమానప్రమాణరూపము, ఉదాహరణము ప్రత్యక్షరూపము, ఉపనయము ఉపమానప్రమాణరూపము, ఈ వాక్యప్రయోగము శబ్దప్రమాణరూపము. ఇలా అన్నిప్రమాణములతో ఒక విషయాన్ని నిర్ణయించు సామర్థ్యమును చూపునది చిట్టచివరి నిగమనము. కాగా సర్వప్రమాణములచే పరీక్షించు ఈ వాక్యప్రయోగమూ పరమన్యాయమే అగును.

తత్త్వజ్ఞానము

ఈ పద్ధతితో ప్రపంచములోని పదార్థము లన్నిటినీ నిర్దుష్టముగా కచ్చితముగా పరిశీలించి విచారించి వాటి "తత్త్వమును" నిర్ధారించుటే న్యాయశాస్త్రవిధానము.

తత్=అది=ప్రపంచములోని ప్రతిపదార్థము, దాని ధర్మము=తత్త్వము. పదార్థము ఏ రూపముతో ఏ స్వభావముతో ఎచట ఎలా ఉన్నదో, కచ్చితముగా ఉన్నదున్నట్లు - అద్దములో బింబమువలె - కలుగు జ్ఞానము తత్త్వజ్ఞానము. దీనికి విపరీతమైనది మిథ్యాజ్ఞానము.

ఈ విచిత్రవిశాలప్రపంచాన్ని మనము ఉన్నదున్నట్లు తెలుసుకోవాలనీ, తప్పుగా అర్థము చేసుకోగూడదనీ విశ్వప్రయత్నము చేసినదీ, చేయుచున్నదీ తర్కశాస్త్రము.

ఈ తత్త్వజ్ఞానముతో - ఇందులో ప్రపంచముతోపాటు ఆత్మపరమాత్మలూ ఉన్నందున - అపవర్గమూ సిద్ధించునని తర్కశాస్త్రసిద్ధాంతము.

తర్కవిజ్ఞానము

తర్కశాస్త్రము ప్రత్యక్షాదిప్రమాణములతో ముఖ్యముగ అనుమాన ప్రమాణముతో = హేతుబద్ధమైన సరైన ఆలోచనవిధానములతో పరిశీలనాపద్ధతిని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నిర్దేశించును. అలా తర్కశాస్త్రము నేర్పు మొట్టమొదటి పాఠము సరైన ఆలోచనావిధానము.

అలాగే ఉపాధ్యాయులు మొదలగు పెద్దల ఉపదేశములేగాక సందేహనివృత్తికై వారితో జరుపు చర్చలతో, తోటివారితో జరుపు న్యాయబద్ధములైన వాదప్రతివాదములతోనూ తర్కశాస్త్రము తత్త్వనిర్ణయవిధానమును నిర్దేశించును.

అలాగే ఏ పని చేయాలన్నా ముందుగా "ఆ పని చేయాలా? వద్దా? చేస్తే ఎలా చేయాలి? ఇలాగా? అలాగా?, మరియు ఏది ముందు? ఏది తర్వాత? అను సందేహాలు మనసును ముసురుకొనుట సహజము. అట్టి సమయాలలో తనకు తానుగా తీసుకున్న నిర్ణయాలపైననే కార్యసాఫల్యవైఫల్యములు ఆధారపడును.

సరైన ఆలోచనతో సరైన సమయములో తీసుకున్న సరైన నిర్ణయము విజయసోపానము. ఈ స్వయంనిర్ణయశక్తిని కలుగజేయునది తర్కవిజ్ఞానము.

మంచివాటిలో చెడ్డవి వచ్చి చేరుచుండుట ప్రకృతిసహజము. ఏది మూఢాంధ విశ్వాసము? ఏది సరైనది? - అన్నిటినీ నమ్ముటగాని నిరాకరించుటగానీ అవివేకముగద. అలాగే — ఏది మంచి మార్గము? ఏది దుర్మార్గము? అని మంచిచెడులను స్వయముగ నిర్ధారించుకోగల వివేకమును ప్రసాదించునది తర్కవిజ్ఞానము.

వ్యాకరణము వాక్యప్రయోగాన్ని వలె తర్కశాస్త్రము ఆలోచననూ, పరిశీలననూ శాసిస్తుంది, నిర్మాణాత్మకముగా వాటిని తీర్చిదిద్దుతుంది. సరైన ఆలోచన సరైన జ్ఞానానికి సాధనము.

అందుకే "సకలవిద్యలూ శాస్త్రాలూ తానై వాటిని ప్రకాశింపజేయునదీ, సమస్తకర్మలనూ సమర్థముగా సఫలముగా నిర్వహించుకొను శక్తియుక్తులను ప్రసాదించునదీ, ఇలా సర్వధర్మముల కాధారభూతమైనదీ తర్కశాస్త్రమనీ",

[6]"ప్రదీప స్సర్వవిద్యానా ముపాయ స్సర్వకర్మణామ్,
ఆశ్రయ స్సర్వధర్మాణాం సేయ మాన్వీక్షికీ మతా"

అని కౌటిల్యునివంటి అర్థశాస్త్రనిపుణుడు ప్రస్తుతించగా, వాత్స్యాయనుడంతటి న్యాయశాస్త్రనిర్మాత దాన్ని సమర్థించాడు.

[7]అంతేకాదు, ధర్మములుగా = కర్తవ్యములుగా శాస్త్రములు నిర్ణయించిన విషయాలనైనా గుడ్డిగా అనుసరించక ఎవడు తర్కముతో - తన పరిశీలనతో- దేశ కాల పరిస్థితుల కనుగుణముగా సమన్వయపరచి ధర్మాధర్మనిర్ణయము చేయజాలునో వాడే నిజమైన ధర్మజ్ఞుడని మనుధర్మశాస్త్రనిర్ణయము. ఇలా ధర్మనిర్ణయమున శాస్త్రముకన్న తర్కమునకు ప్రాధాన్య మివ్వబడినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నిజముగా తర్కవిజ్ఞానపరిపుష్టములైన విద్యలే జ్ఞానవిజ్ఞానములతో ఆత్మను శక్తివంత మొనర్చుటకు సమర్థములు.

ఒంటినిండా బట్ట, కడుపునిండా తిండి, కంటినిండా నిద్ర ప్రధానముగ కావలసినది శరీరానికైతే, ఆటపాటలతో వినోదము ముఖ్యముగా కావలసినది మనస్సుకైతే, మరి ఆత్మకు కావలసినవి జ్ఞానవిజ్ఞానములు. ఆత్మకు జ్ఞానము లక్షణము. "శరీరము, మనస్సు, ఆత్మ" ఈ మూడింటి సమావేశమే మనిషి. మూడింటి రోగాలు చికిత్సలు వేర్వేరుగా నున్నట్లు వాటి అవసరాలు ఆరోగ్యల క్షణాలు వేర్వేరైనవి. తర్కవిజ్ఞానంతో పరిపూర్ణములైన శాస్త్రములు, కళలు, వృత్తివిద్యలు మొదలగునవి దేనిలోనైనా చక్కని విజ్ఞానముతో విలసిల్లు ఆత్మ, పరిపూర్ణమై భాసించును. దానితో ఆత్మవిశ్వాసము ఆత్మశక్తి పెంపొందును.

ఈ తార్కికవిజ్ఞానము = "పదార్థపరిశీలన, వివేచన, విమర్శ" ఏ ఒక్క దేశానికో కాలానికో మాత్రమే సంబంధించినది కాదు; విశ్వమానవు లందరి సొత్తు. ఇది మానవుడు పుట్టినది మొదలు నేటిదాకా అవిచ్ఛిన్నముగా ప్రవహించుచున్న పవిత్ర విజ్ఞానవాహిని; ప్రకాశించుచున్న విజ్ఞానజ్యోతి.

వైశేషికదర్శనము

వేదాలలో ముఖ్యముగా ఉపనిషత్తులలో యాజ్ఞవల్క్యుడు, జనకుడు మొదలగు మేధావుల న్యాయపూర్ణములైన తార్కికచర్చలు కానవచ్చును. అప్పటినుండి తన కాలము వరకు వచ్చిన న్యాయపరిశీలనారీతులను మొట్టమొదట సూత్రబద్ధము చేసినవాడు మహర్షి కణాదుడు. ఇతడు బుద్ధుని కన్నా పూర్వపువాడు. భారతీయదార్శనికులలో మొట్టమొదట పరమాణువాదమును ప్రవర్తింపజేసి పరమాణువులతో సృష్టిక్రమాన్ని ప్రతిపాదించిన ఘనత కణాదునిది.

ఇతని మతప్రకారము పృథివీజలతేజోవాయువుల పరమాణువులు అనంతములు, నిత్యములు, అవిభాజ్యములు. అలాగే, ఆకాశకాలదిగాత్మమనస్సులు నిత్యద్రవ్యములు. జీవాత్మల పుణ్యపాపానుసారముగా కలిగిన ఈశ్వరసంకల్పముతో పరమాణువులలో క్రియ ఏర్పడగా సృష్టి, అలా విభాగ మేర్పడగా ప్రళయము సంభవించును.

తొమ్మిది ద్రవ్యములు, వాటిలో నుండు గుణకర్మలు, ఆ మూటిలో నుండు జాతులు, నిత్యద్రవ్యములలో నుండు విశేషములు, పైవాటి సంబంధము సమవాయము, ఇవీ ఆరు భావపదార్థములు. వీటి అభావముతో గలిసి మొత్తము ఏడు పదార్థములు. ఈ పదార్థముల తత్త్వజ్ఞానము అపవర్గసాధనము.

కణాదుని సూత్రములపై ప్రశస్తపాదుని (క్రీ.పూ. 200) "భాష్యము",

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దానిపై ఉదయనుని "కిరణావళి", శ్రీధరుని "న్యాయకందళి" సుప్రసిద్ధటీకలు. శంకరమిశ్రుడు (15 వ శ.) వైశేషికసూత్రములపై "ఉపస్కారము", భాష్యముపై "కణాదరహస్యము" అను టీకలు వ్రాశాడు.

న్యాయదర్శనము

వైశేషికదర్శనముపై జైనబౌద్ధుల ఆక్షేపములను నిరాకరిస్తూ అక్షపాద గౌతముడు (క్రీ.పూ. 4 వ శ.) న్యాయసూత్రములు రచించెను. ఇతడు "ప్రమాణములు ప్రమేయములు" వీటితోబాటు న్యాయపూర్వోత్తరాంగములు = సంశయప్రయోజన దృష్టాంతసిద్ధాంతములు, తర్కనిర్ణయములు, వాదభేదములు, హేత్వాభాసాది జయపరాజయ హేతువులు, ఇలా మొత్తం పదహారు పదార్థములు నిరూపించెను. న్యాయపరిశీలనను అజేయశక్తిగా తీర్చిదిద్ది ఇతడు సరైన పరిశీలనతో సప్రమాణముగ ఆత్మనుండి అపవర్గమువరకు ప్రమేయనిరూపణ చేసి తత్త్వపరిశీలనమార్గాన్ని సుగమము చేసెను.

ఇది న్యాయదర్శనముగా ప్రసిద్ధమైనది. వైశేషికదర్శనము పదార్థవిచారప్రధానము. న్యాయదర్శనము ప్రమాణవిచారప్రధానము. ఈ రెంటి సమాహారమే తర్కశాస్త్రము = తర్కవిద్య.

ఈ న్యాయసూత్రములపై జైనబౌద్ధాదుల ఆక్షేపములకు సమాధానరూపములై వెలసినవి వాత్స్యాయనుని (క్రీ.పూ. 1 శ.) భాష్యము, ఉద్ద్యోతకరుని (6 వ శ.) వార్తికము, దీనిపై వాచస్పతిమిశ్రుని (9 వ శ.) "తాత్పర్యటీక", దీనిపై ఉదయనుని (10 శ.) "తాత్పర్యపరిశుద్ధి." ఇలా సుమారు వెయ్యి సంవత్సరాల కాలము న్యాయసిద్ధాంతములపై ఖండనలు మండనలు జరుగుచునే యున్నవి.

ఇంతటి పాండిత్యపరిపూర్ణచర్చలకు మూలమైన గ్రంథము అపూర్వము. ఇంతటి మహావిమర్శనల్లో చర్చలలో వాదోపవాదాలలోనూ స్వతంత్రతర్కవిజ్ఞాన విలసితములూ, న్యాయబద్ధములూ అయిన తమ తమ యుక్తిప్రతియుక్తులే గాని "మరొకరేమో ఇలా చెప్పారని ప్రమాణవచనోపన్యాసము లంతగా కానరావు. ఇలాటివే నిజమైన న్యాయచర్చలు. వీటిలో పాల్గొన్న దిఙ్నాగుడు సుప్రసిద్ధబౌద్ధన్యాయవేత్త, "వాదివృషభ" బిరుదు కలవాడు. న్యాయసూత్ర భాష్యములపై ఇతని ఆక్షేపములను పరిహరించుకొరకై "కుతార్కికాజ్ఞాననివృత్తి హేతుః కరిష్యతే తస్య మయా నిబంధః" అని ఉద్ద్యోతకరుడు భాష్యవార్తికము వ్రాశాడు. మరి దానిపై వచ్చిన కువిమర్శలకు దీటుగా తిరిగి అలాటి విమర్శలకు అవకాశమే లేకుండా, వాచస్పతిమిశ్రుడు న్యాయవార్తికతాత్పర్యటీక వ్రాసి న్యాయశాస్త్రమును కాపాడి మహోపకారమే చేశాడు, "తాత్పర్యాచార్యుడు"గా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రసిద్ధి బడసినాడు, వైశేషికమునకు తప్ప తక్కిన దర్శనములన్నిటికీ ప్రామాణికటీకలు వెలయించాడు. ఇతడు సర్వతంత్రస్వతంత్రుడు, సరసహృదయుడైన విమర్శకుడు, ఉద్దండపండితుడు, మహామేధావి కూడా.

ఈ తాత్పర్యటీకపై తాత్పర్యపరిశుద్ధిని వ్రాసిన ఆచార్య ఉదయనుడు ఆ యుగానికి ప్రతినిధియైన న్యాయశాస్త్రమహావిద్వాంసుడు. తన శేముషీ వైభవముతో అపూర్వన్యాయచర్చలతో పరమాత్మను సాధించుటకై వ్రాసిన "న్యాయకుసుమాంజలి", మరియు బౌద్ధుల క్షణభంగవాదమును, శూన్యవాదమునూ ఖండించుచూ ఆత్మతత్త్వమును నిరూపించుటకై వ్రాసిన "ఆత్మతత్త్వవివేకము" (బౌద్ధధిక్కారముగా ప్రసిద్ధము) ఈ రెండూ స్వతంత్రగ్రంథాలు. ఇవి న్యాయవిద్యను నిజముగా అధ్యాత్మవిద్యగా తీర్చిదిద్దినవి. ఈ రెంటిపై తర్వాతిపండితులు కోకొల్లలుగా టీకలు వెలయించారు. "కిరణావళి" ప్రశస్తపాదభాష్యముపై ఇతడు వ్రాసిన విద్వత్తాపూర్ణమైన టీక. ఈ మూడు ఉదయనుని కృతులు న్యాయవిద్యకు అమూల్యాభరణాలు.

నవ్యన్యాయము

ఉదయనుని తర్వాత న్యాయచర్చలకు క్రొంగ్రొత్త ఊపును స్ఫూర్తిని ప్రసాదించి న్యాయశాస్త్రమున నవ్యయుగాన్ని ప్రారంభించిన యుగపురుషుడు గంగేశోపాధ్యాయుడు. ఇతడు మిథిలానివాసి, 13వ శతకంవాడు. "ప్రత్యక్షానుమానోపమానశబ్దాః ప్రమాణాని" అను గౌతముని న్యాయసూత్రాన్ని ఆధారం చేసుకుని "తత్త్వచింతామణి"ని రచించాడు గంగేశుడు. ఇది నిజంగా నైయాయికులకు చింతామణే. దీనికి, "చింతామణి" "మణి" అనికూడా పండితవ్యవహారము. గంగేశుడు ప్రమాణములను ముఖ్యముగా అనుమానప్రమాణమును సానబట్టి మెరుగులు దిద్ది అజేయశక్తిగా రూపొందించినాడు.

ఇతడు సూక్ష్మాతిసూక్ష్మవిషయములనుగూడ చక్కగా విస్పష్టముగా పరిశీలించుట కనువుగా, తనదైన ఓ క్రొత్తశైలిని రూపొందించాడు. "అవచ్ఛేదకము-అవచ్ఛిన్నము, విషయము - విషయి, ప్రతియోగి- అనుయోగి, నిరూప్యము-నిరూపకము మొదలైన పదజాలమును వాడి చెప్పేవాడు, విషయమును ఏ హద్దులో ఎంతవరకు ప్రతిపాదించుచున్నాడో, వినేవాడు కూడా, అదే హద్దులో అంతవరకే- వెంట్రుకవాసి తేడా లేకుండా- అర్థము చేసుకొనుటకు చక్కని రాచబాట వేశాడు. సాంకేతికపదాల అర్థాలు తెలిస్తే చాలు, విషయము అద్దంలో చూచినట్లు, స్పష్టముగా కండ్లకు కట్టినట్టు తెలియును. ఈ శైలిచే వాదిప్రతివాదులచర్చలలో ఏ మాత్రం హద్దుమీరని మంచి కట్టుబాటు, అసందిగ్ధత (స్పష్టత) ఏర్పడినది. నిర్దుష్టము, ప్రామాణికము అయిన ఈ నవ్యన్యాయశైలి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అన్ని దర్శనములనూ శాస్త్రములనూ సుసంపన్నములు, విమతదుర్నిరీక్ష్యములు, స్వయంసమృద్ధములు అగునట్లు తీర్చిదిద్దినది. జగన్నాథపండితరాయలవంటి న్యాయకుశలురైన ఆలంకారికులు- "[8]యత్ప్రతిపాదితార్థవిషయకభావనాత్వం చమత్కారజనకతావచ్ఛేదకం తత్త్వమ్" అని కావ్యలక్షణముతో ప్రారంభించి అలంకారాదుల లక్షణపరిష్కారముల నొనర్చి అలంకారశాస్త్రమునకూ ఇతరశాస్త్రపీఠముల సరసన సుస్థిరస్థానమే ఏర్పరిచారు.

గంగేశోపాధ్యాయుని "తత్త్వచింతామణి" ఎంత గొప్పది? అంటే తర్వాతి తార్కికులు దానిపై వ్యాఖ్యలు, వాటిపై టీకలు, వాటిపై మరీ టీకలు, టిప్పణులు వెలయించి పండితగోష్ఠులలో తమ శేముషీవైభవాన్ని ప్రదర్శించుట పరిపాటి అయిపోయినది. హెచ్చుతగ్గులుగా నుండు వారి పాండిత్యస్వర్ణరేఖల బాగోగులను నిర్ణయించుట కది గీటురాయే అయినది దానిలోని రెండే రెండు వాక్యములు గూడా సంపూర్ణములైన ఉద్గ్రంథములకు మూలములైనవి. దాని వ్యాఖ్యలపై టీకలే న్యాయవిద్యార్థులకు నేటికీ పాఠ్యాంశములుగా నున్నవి.

క్రీ.శ. 13-17 శతకములలో, మిథిల మరియు నవద్వీపమహావిద్వాంసులు గంగేశపుత్రుడు= వర్ధమానుడు, జయదేవుడు, రఘునాథశిరోమణి, మథురానాథుడు మొదలగు వారెందరో చింతామణిపై ప్రౌఢవ్యాఖ్యలు వ్రాయగా వాటిపై జగదీశుడు, గంగాధరుడు, మథురానాథుడు మొదలగు మహావిద్వాంసు లెందరో టీకాగ్రంథములు వెలయించారు. గంగేశుడు వెలిగించిన దీపము మహాజ్యోతియై మొత్తము భారతదేశానికే వెలుగును ప్రసాదించినది. న్యాయచరిత్రలో ఇది స్వర్ణయుగము.

న్యాయవైశేషికదర్శనములు, సూత్రములు, వాటిపై వెలసిన భాష్యవార్తికటీకాదులు, ఆచార్య ఉదయనుని స్వతంత్రరచనలు, వాటిపై టీకాదులు ఇవి ప్రాచీన న్యాయము. గంగేశుని చింతామణి, దానిపై అసంఖ్యాకముగ వెలువడిన వ్యాఖ్యాటీకాదు లన్నీ నవీనన్యాయము. ఈవిధముగా న్యాయశాస్త్రము సర్వాంగపూర్ణమై పదార్థపరిశీలనకు ప్రామాణికమైన సాధనముగ మేధావుల మన్ననల నందుకొన్నది.

న్యాయశాస్త్రము బాహ్యప్రపంచముతో బాటు ఆత్మ, పరమాత్మ, పుణ్యపాపములు, పునర్జన్మ వంటి వైదికవిషయములను ప్రామాణికములుగ స్వీకరించి, వాటిపై జైనబౌద్ధాది నాస్తికదర్శనము లొనర్చు పాండిత్యపూర్ణములైన పూర్వపక్షములను సమర్థముగా పటిష్ఠముగా ఖండించి సిద్ధాంతీకరించినది. దీనితో తత్త్వపరిశీలనమార్గములు సుగమములైనవి.

తత్త్వాన్వేషణలో నిమగ్నమైన భారతీయవేదాంతదర్శనమునకు, దాని సాంప్రదాయికరీతులకు, న్యాయవిద్య బలాన్ని, పుష్టినీ కలిగించింది. భారతీయ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తత్త్వవిజ్ఞానము వివిధరీతుల విస్తరించుటకూ ప్రకాశించుటకూ తర్కవిజ్ఞానము బాసటగా నిలిచి శ్లాఘ్యమైన కృషి సలిపినది.

తర్కవిజ్ఞానము మరియు తత్త్వదర్శనములు

సుప్రసిద్ధన్యాయశాస్త్రనిర్మాత రఘునాథశిరోమణి—

"[9]విదుషాం నివహైరిహైకమత్యాత్ యదదుష్టం నిరటఙ్కి యచ్చ దుష్టమ్,
మయి జల్పతి కల్పనాధినాథే రఘునాథే మనుతాం తదన్యథైవ".

పండితులందరూ కలిసి నిర్దుష్టమని నిరూపించిన విషయమును దుష్టముగా, వారు దుష్టమని నిరూపించిన దాన్ని నిర్దుష్టముగా నిరూపించగలను" అని ప్రతిజ్ఞ చేశాడు. ఎదుటివారి వాదనను ఖండించుటకు జయేచ్ఛతో చేయు వాదము జల్పము. దాని శక్తిని ఆ మేధావి ఇలా మన కెరుకపరిచాడు.

ఈ ప్రతిజ్ఞలో పరస్పరవిరుద్ధములుగా తోచు అనంతతథ్యాలతో ఏకోన్ముఖమై ముందుకు సాగుచున్న ప్రపంచపు స్వరూపము మరియు అట్టి విభిన్నదర్శన సంప్రదాయములతో మానవజాతి శాంతికై శాశ్వతానందప్రాప్తికై అనాదిగా సాగించుచున్న సత్యాన్వేషణసరళి గోచరిస్తుంది, గమనించండి.

ప్రపంచమునకు "ఇది దుష్టము; ఇది- అదుష్టము" అని గానీ "ఇది విరుద్ధము; ఇది అవిరుద్ధము" అని గానీ ఏవీ ఉండవు. దాని కన్నీ సమానమే, అన్నీ అవసరమే.

జంతుజాలమునకు దుష్టమైనది వృక్షలతాదులకు అదుష్టము, ఉపాదేయము. ఒకదానికి మలినములు మరొకదానికి బలవర్ధకములు. ఇలా మానవజాతి, పశు పక్ష్యాదులు, వృక్షసంతతి, జడప్రకృతి వీటిలో ఒకదానికి దుష్టము, త్యాజ్యము, శుద్ధము గానిది, మరొకదానికి అదుష్టము, ఉపాదేయము, పరిశుద్ధము. ఇలా వాటి సమతౌల్యాన్ని కాపాడుకొనుచు ప్రపంచము సాగుచున్నది.

అలాగే నిప్పు, నీరు వంటి విరుద్ధవస్తువులు ఒక పాకక్రియకు అనుకూల ములు. దారాన్ని తెంపుటకు దాన్ని పట్టుకున్న రెండుచేతులూ విరుద్ధదిశగానే దాన్ని లాగాలి. ఒకే వస్తువు దేశకాలభేదములతో విరుద్ధఫలితాల నిచ్చుచున్నది. అన్నము అంటే తినబడునది, కాని "[10]ఒకప్పు డది తినేవాడినే తినేస్తుందని" వేదనిర్వచనము.

ఒక్కోసారి అదే వస్తువు పూర్తిగా తనకు వ్యతిరేకముగా విరుద్ధముగా మారుచున్నది.

కావున దోషము విరోధము అనునవి సాపేక్షములు- అవసరములు, దేశ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కాలపరిస్థితులు వీటితో ఏర్పడునవి- గాని వస్తుధర్మములు గావు.

అందుకే "[11]పైకి వెళ్లేదారి క్రిందికి దిగివచ్చే దారి ఒకటే, అలాగే మంచీ చెడూ ఒకే వస్తువున కున్న బొమ్మా బోరుసూ లాంటివే, ఒకటి లేకుంటే మరొకటి లేదు, కాగా రెండూ ఒకటే" అంటాడు ఒక ప్రఖ్యాతగ్రీకుతత్త్వవేత్త .

"[12]ప్రకృతి-మన చుట్టూ ఉన్న సర్వస్వం, మనం కూడ అందులో భాగమే- యావత్తూ క్రమబద్ధమూ, ఏకమైనదీ, సామ్యం గలది" అని నేటి విజ్ఞానశాస్త్రపు మూల సూత్రము.

వివిధతథ్యాలతో-విరుద్ధములైనా సరే - సమత్వమును సాధించుకొనుచు ఏకోన్ముఖంగా సాగుట ప్రకృతిస్వభావము.

మానవులు, జంతువులు, పశుపక్ష్యాదులు, పూలూ పండ్లు మొదలగునవి అన్నీ వివిధరూపాలతో గుణాదులతో గాకుండా ఒకే మోస్తరుగా ఉండి యుంటే నిజంగా బ్రతుకే దుర్భరమయ్యేది గద.

ప్రకృతి మానవునకు-శరీరము మనస్సు ఆత్మలకు- ప్రసాదించు పోషణవినోదజ్ఞానవిజ్ఞానసాధనములు అన్నీ ప్రకృతివలెనే, వివిధములు అనంతరూపములూను. అయినా అవి తమ తమ కార్యములు నిర్వహించుటలో ఏకోన్ముఖములే అగుచున్నవి.

ప్రధానముగ శరీరావసరము తీర్చు పాకములు పాకశాస్త్రవిధానములు-ప్రకృతి ప్రసాదించిన వివిధరసాదుల కలయికతో భోజ్యచోష్యాదులు, మరి వాటి నిర్మాణవిధానములు - దేశకాలభేదములతో అనంతరూపాలు.

అలాగే ఆరోగ్యప్రదములైన ఔషధాలు, చికిత్సావిధానాలు - ప్రకృతి అనుగ్రహించిన ఓషధులు, వాటితో చికిత్సాపద్ధతులు - ఆయుర్వేదము, అలోపతి మొదలగునవి — వివిధరూపములుగా విభిన్నములుగానే యున్నవి. ఇలా ఆటలు వ్యాయామాదిరీతులు విభిన్నములే గద. ఇలా అవి భిన్నములే అయినా ఆకలిదప్పులు తీర్చి ఆరోగ్యము నిచ్చి ఏకరూపములే అగుచున్నవి.

అలాగే ముఖ్యముగా మనోవినోదసాధనములైన లలితకళలూ అలాంటివే గమనించండి. [13]ప్రకృతిదత్తములైన స్వరములు, వాటితో రాగాలు, గీతాలు, మరి వాటితో సంగీత సంప్రదాయాలు, కర్ణాటక హిందూస్తానీ పాశ్చాత్యాదిరీతులతో విభిన్నములు. అవి ఒకరివి మరొకరికి పిల్లికూతలు, కాకుల అరుపుల్లాగ అనిపించినా ఎవరివి వారికి ఆనందసాగరములే.

అలాగే నృత్యము, భరత, కూచిపూడి, కథక్, డిస్కో, ఆదిరీతులుగా మరియు శిల్పము, చిత్రలేఖనము మొదలగు కళారూపాలన్నీ ప్రకృతి ఆలంబనముతో విలసిల్లి, వివిధములై వివిధమానవాళిమనస్సుల రంజింపజేయుచునే యున్నవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అలాగే ఆత్మకు జ్ఞానశక్తిని ప్రసాదించు భాషలు, శాస్త్రములు, విద్యలు మరియు సుఖశాంతులను ప్రసాదించు తత్త్వదర్శనసంప్రదాయములు - పరస్పర విరుద్ధముగా వివిధములుగా నున్ననూ - మానవుని నాగరికునిగా మహోన్నతునిగా జేసి దేవతామూర్తిగా మలచి శాశ్వతానందము నందుకొనుటకై సత్యమార్గమున నడుపుచున్నవి. ఇలా వంటావార్పులు, చికిత్సలు, ఆటపాటలు లలితకళలు, దర్శనసంప్రదాయములు అనంతరూపాలుగా పరస్పరవిరుద్ధములే అయినా విభిన్నములుగా నుండవలయుననే ప్రకృతి, మానవప్రకృతి కోరుచున్నవి.

ప్రపంచదర్శనములన్నీ సాంసారికదుఃఖనివృత్తికై శాశ్వతానందప్రాప్తికై వెలసినవే. అజ్ఞానం, దారిద్ర్యం, రోగాలు రొష్టులు, ముసలితనము, మృత్యువు మొదలగు సాంసారికదుఃఖములు నివృత్తి, మరియు ఆకలిదప్పులతో అలమటించువేళ నాలుకపై బడ్డ ఓ కబలము, ఇన్ని నీళ్ళు, అలాగే ఓ సుందరదృశ్యము మధురగీతము [14]ప్రియసమాగమము వంటివి కలిగించు క్షణికమహానందమును శాశ్వతంగా పొందుట, వీటికై మానవజాతి యొనరించు నిరంతరశ్రమఫలితములే తత్త్వదర్శనములు. దుఃఖ సంతప్తములైన నాటి మానవాళుల అంతరంగములే విశ్వదర్శనాలకు జన్మస్థానములు.

మానవజాతి పుట్టుకతోనే ఈ తత్త్వజిజ్ఞాస ప్రారంభమైనది.

పాప పుట్టగానే తల్లిపాలకై - ఆహారాన్వేషణకై - ఆ ప్రాకులాట, ప్రక్కవారందరినీ అదరగొట్టు - దుఃఖనివృత్తికై - ఆ రోదనకళ, మరియు చూచేవారిని మంత్రముగ్ధుల నొనరించు - ఆనందానుభూతితో - ఆ బోసినవ్వులు, వీటిలో తత్త్వదర్శనబీజములు నిహితములై లేవా?

శంకరరామానుజమధ్వాది భారతీయవైదికదర్శనసంప్రదాయము లన్నిటికీ మూలములు వేదములు, బ్రహ్మసూత్రములు, భగవద్గీత.

వాటిలో వేదములు అఖండశిలాసదృశములైన తథ్యాలను బోధించుటలేదు. బ్రహ్మర్షులూ, రాజర్షులూ చేసిన న్యాయపూర్ణచర్చల ఫలితాంశములనే అవి ప్రతిపాదించుచున్నవి. ప్రకృతికీ మానవప్రకృతికీ అనుగుణముగా దుఃఖనివృత్తికీ, ఆనందప్రాప్తికీ విభిన్నమార్గములనే అవి నిర్దేశించుచున్నవి. సత్యదర్శనమునకు కావలసిన అన్ని రకాల విచారములకు, చర్చలకు అవి స్వాగతమే పలుకుచున్నవి.

ఇచట ఇలాంటి భేదాలు రాకూడదను పట్టుదలతో "ఒకే ఒక దేవుడు, నిరాకారుడు - పూజానైవేద్యా లుండవు - ఒకే విధమైన ప్రార్థనాదులు" ఇలా ఎన్నో కట్టుబాట్లతో ఏర్పడిన సంప్రదాయాలూ, ఏవో చిన్ని చిన్ని కారణాలతో తర్వాత విభిన్నములే అయిన విషయము గమనార్హము.

అలా వేదములే గాక బ్రహ్మసూత్రములూ, భగవద్గీత [15]న్యాయచర్చా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రూపాలే. ఇలా వీటి ఆలంబనముతో వెలసిన ద్వైతాద్వైత విశిష్టాద్వైత శైవ వీరశైవాది సంప్రదాయములు శంకరరామానుజాదినామములతో ప్రసిద్ధములైనా వారు ప్రారంభించినవి కావు, పోషించినవే. వీటన్నిటికీ గురుపరంపర ప్రాచీనయుగాలనుండి విస్తరించి యున్నది.

ఈ దర్శనములలో తత్త్వముల - పరమాత్మ, జీవకోటి, జడప్రకృతి, మోక్ష స్వరూపము మొదలగు - విషయములో అనేకవిభేదాలు, "బ్రహ్మ మాత్రమే సత్యము అనీ, బ్రహ్మ, జీవకోటి, ప్రపంచము మూడూ సత్యములే అనీ, మరియు ప్రపంచము శూన్యమనీ, మిథ్య యనీ, సత్య మనీ, " ఇలా ఎన్నో విరోధా లున్నవి. విడ్డూరములైన ఇలాంటి విభేదా లున్న సంప్రదాయము లను ప్రవచించుటలో మరియు వాటిని సమర్థించుటలోనూ తర్కశాస్త్రపు సమస్తశక్తియుక్తులూ ఉపయోగింపబడినవి.

వాటిని ప్రతిపాదించిన ప్రవక్త లందరూ మహామేధావులు, తర్కవిద్యాపారం గతులు. అలాగే తర్క-వ్యాయామ - పాఠశాలల్లో, న్యాయ - శస్త్రాస్త్రవిద్యా - కళాశాలల్లో సుశిక్షితులైన మండనమిశ్ర వాచస్పతిమిశ్ర విద్యారణ్యాదులు శంకరప్రవచనములను, సుదర్శనసూరి, 'కవితార్కికసింహ' వేదాంతదేశికుడు వంటివారు రామానుజసిద్ధాంతములనూ, జయతీర్థ వ్యాసతీర్థప్రభృతి న్యాయ మూర్తులు మధ్వసాంప్రదాయాలనూ, ఇలా వైదికసంప్రదాయము లన్నిటినీ, న్యాయశాస్త్రనిష్ణాతులే సర్వసేనాధ్యక్షులై పరిరక్షించుచున్నారు.

అలాగే జైనబౌద్ధాదిదర్శనములనూ ఉమాస్వాతి, సమంతభద్రుడు, నాగా ర్జునుడు, 'వాదివృషభ' దిఙ్నాగుడు, ధర్మకీర్తి వంటి తర్కవిద్యాకుశలురే సమర్థించి సంరక్షించుచున్నారు.

ఈ నేపథ్యమున పై న్యాయశాస్త్రనిపుణులకు ప్రతినిధిగా రఘునాథశిరో మణి యొనరించిన ప్రతిజ్ఞ నొకసారి మననం చేసుకొంటే దానిలోని సత్యము అవగతమగును.

ఇలా వైదికదర్శనము లన్నీ అనంతజనజీవితములతో పెనవేసుకొని అనాదిగా మానవాళికి అలౌకికమానసికాధ్యాత్మికశక్తులను ప్రసాదించి, ఆత్మశాంతిసంధా యకములై యలరారుచున్నవి.

నరేంద్రుని వివేకానందు నొనరించిన రామకృష్ణపరమహంస యోగశక్తి, సత్యాహింసామార్గములతోనే మనకు స్వాతంత్ర్యమును సంపాదించిపెట్టిన మహా త్ముని ఆత్మశక్తి ఇలా ఎన్నో చారిత్రికసత్యాలు, ఈ సంప్రదాయములు సత్యములని చాటుచున్నవి.

ఒకసారి ఏడుకొండలవాడి దర్శనార్థమై వచ్చి బారులు దీరిన ఆ భక్తశ్రేణిని దర్శించండి. అందులో ఎన్నో సంప్రదాయాలవా రగుపిస్తారు. వేల సంవత్సరాల

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నుండి వారందరి కోర్కెలు తీర్చుచూ వారి జీవితాలను పావనము చేయుచున్నాడా దేవదేవుడు. స్వామిని దర్శించు ఆ శుభవేళ వారి కనులలోని ఆ వెలుగులు, హృదయమునుండి కనుకొలుకులలోనికి చిమ్మిన ఆ యానందబాష్పములు, గుండెలో నిండిన ప్రశాంతి ఇవి చాలు ఆ దర్శనములు సత్యము లనుటకు.

విశ్వరూపమే ధరించి ప్రపంచానికి ఎన్నో మరెన్నో సాధించి పెట్టుచున్న విజ్ఞానశాస్త్రము ఎన్నడూ సాధించజాలని సుఖశాంతులను ఇలా సాధించిపెట్టిన దర్శనసంప్రదాయములు సత్యములు, సఫలములూ, సార్థకములూను.

ఇలా విశ్వదర్శనము లన్నీ మార్గములు వేర్వేరే అయినా - ఓ ఇంటికి గానీ, ఊరికి గానీ ఒకే ఒక త్రోవ, ఒకే రకమైన ప్రయాణసాధనము ప్రకృతివిరుద్ధము. మార్గములు, ప్రయాణసాధనాలు వివిధములుగా నుండాలనియే ప్రకృతి కోరిక - సత్యము, అహింస, కరుణ, క్షమ, ప్రేమానురాగములవంటి - సైన్స్ పరిధిలోకి రాని - గుణముల నలవరచి మానవుడు సత్యమార్గమునుండి తప్పకోకుండా అతడి నడవడికను అదుపు జేయుచు శాశ్వతానందమార్గమును చూపుచున్నవి.

సంగీతాదులవలె తమలో తమకు ఎన్ని విభేదాలు, విరోధాలు ఉన్నా విశ్వదర్శనము లిలా ఏకోన్ముఖములే అగుచున్నవి.

దేవాలయములు, చర్చీలు మొదలగునవి ఎన్ని విధాల అవి వేరైనా వాటి శిఖరాగ్రములు మానవాళికి సంకేత మొనర్చునది ఒక - ఈశుని - వైపే గద.

అలా ఆ పాకవైద్యాదివిధానములు, ఆ సంగీతాదిసంప్రదాయములు, ఆ తత్త్వదర్శనములు సత్యములేనా సరైనవేనా నిర్ణయించవలసినది అది తెలిసి, వాటి ననుసరించు మానవాళులే గాని మరొకరు కాజాలరు. తల్లియొడిలో, పాపకు గాని, తల్లికిగానీ ఆ శిశుపరిష్వంగమున సుఖ మున్నదా? ప్రశాంతి యున్నదా? అను విషయమున ఆ తల్లిపాపలే ప్రమాణము గాని ఏమీ తెలియని వంధ్యలుకాదు గద. అలా తమ తమ పనులు సక్రమముగా నిర్వర్తించునంతకాలము అవన్నీ సత్యములే, యథార్థములే, కాని నాడు అవి వాటంతట అవే కాలగర్భమున కలిసిపోవును.

మానవాళి అనాదిగా శ్రమతో తపస్సుతో సాధించుకున్న ఆ జ్ఞానజ్యోతులు ఆరిపోకుండా, ఆ పవిత్రగంగాస్రోతస్సులు ఇంకిపోకుండా- అలా ఎన్నో మంత్రతంత్ర శక్తులు, శస్త్రాస్త్రవిద్యలు మూఢవిశ్వాసముల పేర ఇదివరకే అంతరించినవి - ప్రతీపశక్తులనుండి కాపాడుకొని, సరైన పరిశీలనతో నిజజీవితంలో అన్వయించుకొని వాటి మహత్త్వమును సంరక్షించవలసిన బాధ్యత నేటి భారతీయయువతపై ఎంతగానో యున్నది.

తత్త్వవిజ్ఞానప్రకాశములో మూలశక్తి యైనది తర్కవిజ్ఞానమే. అందుకే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

న్యాయశాస్త్ర ప్రవీణులే వేదాంతదర్శనాన్ని సరైనరీతిలో అవగతము చేసుకోగలుగుతారు. వేదాంత విద్యార్థులకు, నేటికీ తప్పనిసరి పాఠ్యభాగము న్యాయశాస్త్రము. అన్ని శాస్త్రముల విద్యార్థులకు న్యాయవ్యాకరణ ప్రకరణ గ్రంథాలు విధిగా చదువవలసిన పాఠ్యభాగములు.

తర్కప్రకరణ గ్రంథములు

తర్కశాస్త్రమున ప్రకరణగ్రంథాలు క్రీ. 10వ శతకము నుండే ప్రారంభమైనవి. శివాదిత్యుని "సప్తపదార్థి", జయంతభట్టు "న్యాయమంజరి", కేశవమిశ్రుని "తర్కభాష" సుప్రసిద్ధప్రకరణములు. విశ్వనాథన్యాయపంచాననుని (17వ శ.) "కారికావళి" 168 కారికలతో న్యాయవైశేషికముల సమన్వయంతో సంగ్రహముగా సమగ్రముగా వెలువడిన ప్రకరణము. దానిపై "ముక్తావళి" వ్యాఖ్య నవ్యన్యాయశైలిలో విశ్వనాథుడే వ్రాశాడు. దానిపై మహాదేవభట్టు ప్రకాశవ్యాఖ్యను, అతని కుమారుడు దినకరుడు పూరించగా అది "దినకరి"గా ప్రసిద్ధి గాంచినది. పై విద్యార్థులకు "ముక్తావళి", ఆపైవారికి "దినకరి" ఇలా నేటికీ సంస్కృతవిద్యార్థు లందరికీ పాఠ్యాంశములుగా అన్ని యూనివర్సిటీలు వానిని గౌరవించుచున్నవి.

ఇలా తర్కశాస్త్రప్రవేశము కోరు విద్యార్థులకు ఉపయోగపడుటకై ఎందరో ప్రకరణగ్రంథాలు వ్రాశారు. కాని వాటి పరిష్కారశైలి, వాటిపై వ్యాఖ్యలు, వీటితో అవి ప్రాథమికవిద్యార్థు లందుకోలేనంతగా పెరిగినవి.

తర్కసంగ్రహము

శాస్త్రవిషయాలను శాస్త్రీయపద్ధతిలో చెప్పకుంటే పండితు లభినందించరు. అలా చెప్పితే "అన్నప్రాశనంలో ఆవకాయవలె" బాలురకు ఘాటుగానే ఉండును. ఈ స్థితి నధిగమించి న్యాయశాస్త్రమును మథించి శాస్త్రసారమును నూటిగా బాలల కందించినవాడు గరికపాటి అన్నంభట్టు. "బాలానాం సుఖబోధాయ"= "పిల్లలకు సులభముగా తర్కవిషయములన్నీ తెలియుట" అను ప్రధానలక్ష్యముతో ఆయన తర్కసంగ్రహము వ్రాసి, తర్కశాస్త్రమునకు మహోపకారము చేశాడు. "సరళమైన భాష, అందమైనశైలి శాస్త్రవిషయములన్నింటినీ - ఏ చిన్న విషయాన్నీ విడవక - సమగ్రముగా ప్రతిపాదించుట" ఇవి తర్కసంగ్రహము లోకప్రియ మగుటకు ముఖ్యకారణములు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అన్నంభట్టు

[16]ఆంధ్రులు గర్వించదగిన మహాపండితుడు "అన్నంభట్టు". ఇతడు తర్క వ్యాకరణ వేదాంతాదిశాస్త్రములలో మహావిద్వాంసుడే గాక ఆ యా శాస్త్రములలోని ఉద్గ్రంథములకు ప్రామాణికటీకలు వెలయించెను. ఇతని పూర్వులు గూడ మహావిద్వాంసులే. వంశకర్త రాఘవసోమయాజి. తండ్రి తిరుమలభట్టు లేక తిరుమలాచార్యుడు, సంధ్యావందనభాష్యకర్త. వీరు తెలగాణ్యశాఖకు చెందినవారు. వీరింటిపేరు మొదట మామిళ్లపల్లి. తర్వాత గరికపాడు. మామిళ్లపల్లి మహబూబ్ నగర్ జిల్లా, అచ్చంపేట తాలూకాలో ఉన్నది. వీరి పూర్వనివాసమది. తర్వాత వీరు గరికపాడు వలస వెళ్లియుండవచ్చును. "ఇతి శ్రీమహామహోపాధ్యాయాద్వైతవిద్యాచార్య రాఘవ సోమయాజికులావతంస శ్రీతిరుమలాచార్యవర్యస్య సూనోరన్నంభట్టస్య కృతిషుభాష్యప్రదీపోద్యోతనే" అను పుష్పికలో తనను పరిచయం చేసుకొన్నాడు అన్నంభట్టు. మహావిద్వాంసుడైన అన్నంభట్టుకు అళియరామరాజు గరికపాడును దాన మొసగినట్లు శాసనమువలన తెలియుచున్నది.

మొదట విద్యాశూన్యుడై, తండ్రి యాగ్రహమువలన ఇల్లు విడిచి, అచ్చటచ్చట విద్యాభ్యాసముచేసి, చివరకు కాశీ వెళ్ళి, మహావిద్వాంసుడై తిరిగివచ్చి, కొండవీడులో పాఠశాల స్థాపించెననీ, తన తర్కసంగ్రహముతో ప్రారంభించి ఎందరికో తర్కశాస్త్రమును బోధించెననీ ఐతిహ్యము. "కాశీగమనమాత్రేణ నాన్నంభట్టాయతే ద్విజః"- కాశికి వెళ్లినంత మాత్రాన ప్రతివాడూ అన్నంభట్టు కాలేడు - అని నానుడి.

[17]అన్నంభట్టు రచించిన దీపికా వ్రాతప్రతి ఒకదానిలో చివర "శకే 1634" - 1712 క్రీ.శ.- అని వ్రాయబడినందున అంతకుముందువాడని డా. హాల్ పేర్కొన్నాడు.

[18]వెబర్ బెర్లిన్ కాటలాగ్‌లో తర్కసంగ్రహ - M.S.నం. 683- వ్రాతప్రతి వివరణ గలదు. దాని చివర.

"తపోమాస్యసితే కృష్ణే చంద్రనాగాద్రిచంద్రకైః,
వారాణస్యాం మితే వర్షే స్వార్థమిందుర్లిలేఖ వై"

అని 1481 - 1425 AD - వర్షము పేర్కొనబడినందున అన్నంభట్టు 14వ శతకంలో నివసించెనని కొందరి యూహ.

[19]"భారతఖండాచా ఐతిహాసిక కోశ్" అను తన మహారాష్ట్రగ్రంథమున శ్రీ గోడ్‌బోలే మహాశయుడు, అన్నంభట్టు 15వ శతకములో గరికపాడు గ్రామమున నివసించెనని వ్రాసెను. కాని "గదాధరవిశ్వనాథులకన్న అర్వాచీనుడు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అన్నంభట్టు 18వ శతకం ప్రారంభములో నున్నా"డని "శ్రీమహాదేవ రాజా రామబొడాస్" మహాశయుడు నిరూపించెను.

"కాంచ్యాం త్రిభువనతిలకో భూపతి రాస్తే" అని దీపికలో పేర్కొన్న మహారాజు ఎవరో తెలిస్తే అన్నంభట్టు సమయము సరిగా నిర్ధారణ అయ్యేది కాని అది ఇంతవరకూ నిరూపితము కాలేదు.

[20]"క్రీ.శ. 1724 లో నున్న తత్పదుపాఖ్య వైద్యనాధుడు అన్నంభట్టు గ్రంథమును వ్యాఖ్యానించెను. ......విశ్వనాథన్యాయపంచాననుని అన్నంభట్టు అనుకరించుటచే........17వ శతకము ఉత్తరభాగము అన్నంభట్టు సమయ మని" శ్రీ జమ్ములమడక మాధవరామశర్మగా రభిప్రాయపడిరి. అందువలన అన్నంభట్టు సమయము క్రీ.శ. 1650-1700 అని చెప్పవచ్చును.

అన్నంభట్టు విశ్వనాథుని అనుకరించెనా?

కాని విశ్వనాథుని ముక్తావళికి తర్కసంగ్రహము అనుకరణము కాదేమో. ఎందుకంటే విశ్వనాథుని ముక్తావళి పదార్థనిరూపణక్రమము, శైలి వీటికన్న, తర్కసంగ్రహమునకు సూత్రములు, భాష్యములు, ముఖ్యముగా కేశవమిశ్రుని తర్కభాష, శంకరమిశ్రుని ఉపస్కారము ఇవేచాల దగ్గరివిగా తోచును. గమనించండి.

విశ్వనాథుడు మొదట ద్రవ్యాది పదార్థము లేడింటిని చెప్పి, కర్మసామాన్యవిశేష సమవాయాభావముల లక్షణవిభాగాదులను పూర్తిచేసి, తర్వాత ద్రవ్యము, దాని విభాగములు, గుణములు వాటి విభాగముల నిరూపణంతో గ్రంథసమాప్తి చేశాడు. అన్నంభట్టు ద్రవ్యముతో మొదలుపెట్టి, చివరి అభావపదార్థమును నిరూపించుటతో గ్రంథసమాప్తి చేశాడు.

1."పృథివ్యాపస్తేజోవాయురాకాశం కాలో దిగాత్మా మన ఇతి ద్రవ్యాణి"[21] అను వైశేషిక సూత్రమునకు "ఇతికారోఽవధారణార్థః; తేన నవైవ ద్రవ్యాణి" అని శంకరమిశ్రుని ఉపస్కారటీక.

"తత్ర ద్రవ్యాణి, పృథివ్యప్తేజోవాయ్వాకాశకాలదిగాత్మమనాంసి నవైవ" అని తర్కసంగ్రహమున అన్నంభట్టు. "క్షిత్యప్తేజోమరుద్వ్యోమకాలదిగ్దేహినో మనః ద్రవ్యాణి" అని విశ్వనాథుని కారిక.

2.పృథివీలక్షణమున [22]"వ్యవస్థితః పృథివ్యాం గంధః" ఈ సూత్రమునకు వివరణలో "పృథివీ గంధవత్యేవ" అని శంకరమిశ్రటీక.

"గంధవతీ పృథివీ" అన్నంభట్టు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"తత్ర క్షితిర్గంధహేతుః" విశ్వనాథుడు.

3. ఇలాగే [23]"అప్సు శీతతా" అని వైశేషికసూత్రము జలమునకు లక్షణము చెప్పగా, "శీతస్పర్శవత్య ఆపః" అని జలమునకు అన్నంభట్టు లక్షణము. "వర్ణః శుక్లో రసస్పర్శౌ జలే మధురశీతలౌ" అని దానికి విశ్వనాథలక్షణము.

4. పృథివ్యాదుల విషయముల నిరూపణలో శంకరమిశ్రోపస్కారముతో తర్కసంగ్రహ మెంత దగ్గరగా ఉన్నదో చూడండి.

[24]1. "విషయస్తు పార్థివో మృత్పాషాణస్థావరలక్షణః" ఉప.

"విషయో మృత్పాషాణాదిః" త.సం.

2. "విషయాః సరిత్సముద్రహిమకరకాదయః" ఉప.

"విషయస్సరిత్సముద్రాదిః" త.సం.

3. తేజసస్తు విషయో భౌమదివ్యోదర్యాకరజభేదాత్ చతుర్విధః. ఉప .

విషయశ్చతుర్విధః. భౌమదివ్యోదర్యాకరజభేదాత్. త.సం.

4. భౌమం కాష్ఠేంధన ప్రభవం, దివ్యమబింధనం విద్యుదాది, ఆకరజం చ హిరణ్యాది. ఉప.

భౌమం వహ్న్యాది, దివ్యమబింధనం విద్యుదాది, ఆకరజం సువర్ణాది . త.సం.

5. అలాగే కేశవమిశ్రుని తర్కభాషతో అన్నంభట్టు తర్కసంగ్రహము ఎన్నో విషయాలలో సమంగా కానవచ్చును. ప్రకరణగ్రంథముగా అతడు తర్కభాష చదివే ఉంటాడు. మరి చూడండి.

[25]త.భా. 1.గంధః ఘ్రాణగ్రాహ్యో విశేషగుణః; పృథివీమాత్రవృత్తిః; అనిత్య ఏవ. స ద్వివిధః సురభిరసురభిశ్చ.

త.సం.1.ఘ్రాణగ్రాహ్యో గుణో గంధః, స ద్వివిధః, సురభిరసురభిశ్చేతి.

త.భా.2.స్పర్శః త్వగింద్రియమాత్రగ్రాహ్యో విశేషగుణః. పృథివ్యాదిచతుష్టయవృత్తిః. స చ త్రివిధః శీతోష్ణానుష్ణాశీతభేదాత్. శీతః పయసి. ఉష్ణః తేజసి. అనుష్ణాశీతః పృథివీవాయ్వోః.

త.సం.2.త్వగింద్రియమాత్రగ్రాహ్యో గుణః స్పర్శః. స త్రివిధః శీతోష్ణానుష్ణాశీతభేదాత్. పృథివ్యప్తేజోవాయువృత్తిః. తత్ర శీతో జలే, ఉష్ణస్తేజసి, అనుష్ణాశీతః పృథివీవాయ్వోః.

ఇలా మధురములైన తర్కఫలాలను తాజావే కావాలని మరెక్కడికీ వెళ్లక నేరుగా పళ్లతోటకే వెళ్లి, మంచి మంచి వేఱి తెచ్చి, బాలుర కందించాడు అన్నంభట్టు. అందువల్ల "విశ్వనాథుని అనుకరించుట" అన్నంభట్టు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సమయమును నిర్ణయించుటకు హేతువు కాజాలదు.

కాశీనుండి స్వగ్రామము చేరిన అన్నంభట్టు అనేకశాస్త్రరచనలు చేశాడు.

అన్నంభట్టు రచనలు:

1. ఆలోకసిద్ధాంజనము - పక్షధరమిశ్రుని మణ్యాలోకవ్యాఖ్యపై టీక.
2. సుబుద్ధిమనోహరము - రఘునాథశిరోమణి దీధితిపై టీక.
3. రాణకోజ్జీవిని - భట్టసోమనాథుని రాణకమునకు టీక - మీమాంస.
4. మితాక్షర - బ్రహ్మసూత్రములకు టీక.
5. వ్యాకరణమితాక్షర - అష్టాధ్యాయి టీక.
6. ప్రదీపోద్యోతనము - వ్యాకరణభాష్యముపై కైయటుని ప్రదీపవాఖ్యకు టీక.
7. స్వరలక్షణము - వైదికస్వరవిచారము.
8. తర్కసంగ్రహము మరియు దానికి టీక "దీపిక".
9. న్యాయపరిశిష్టప్రకాశము.

తర్కసంగ్రహమున న్యాయవైశేషికదర్శనములకు చక్కని సమన్వయము కలదు. దీనిని బాగుగా అధ్యయనము చేసిన విద్యార్థులకు ఆ రెండు దర్శనములలోని విషయములన్నీ కరతలామలకములే అగును. నిరాడంబరమూ, సరళమూ అయిన ప్రతిపాదనశైలివలన పిల్లలకు సులభముగా విషయములు అర్థమగును. ఇంకా సరళము చేయుటకు అన్నంభట్టే స్వయముగా దీనికి "టీకాం శిశుహితాం కుర్వే" అని దీపికాటీక వ్రాశాడు.

తర్కసంగ్రహముపై 30 వరకు **టీకలు**, దీపికపై 15 టీకలు, మహాపండితులు వ్రాశారు. అలాగే వీటికి హిందీ, ఇంగ్లీషు మొదలగు అనేకభాషలలో టీకలు అనువాదములు వెలువడి**నవి, ఇంకా** ఇలా వెలువడుచూనే యున్నవిగూడ. దేశమంతటా కాశ్మీర్‌లోనూ ఆ యా లిపులతో దీని వ్రాతప్రతు లున్నవి.

తర్కసంగ్రహమును భారతదేశంలోని విశ్వవిద్యాలయములు, సంస్కృతకళాశాలలు పలుతరగతులకు - "ఎం.ఏ"**కు** గూడ - పాఠ్యాంశముగా నిర్ణయించుకొని గౌరవించుచున్నవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వీటిపై టీకలు;

తర్కసంగ్రహమునకు

1.దీపిక - స్వయముగా అన్నంభట్టు రచించినది.

2.న్యాయబోధిని - గోవర్ధనపండితుడు వ్రాసినది.

దీనిలో అవసరమైన ఇతరతర్కవిషయములు గూడ వివరింపబడినవి. బీహారు ఉత్కలవంగప్రాంతములలో ఇది సంస్కృతవిద్యార్థులకు పాఠ్యవిషయముగా నున్నది.

3.వాక్యవృత్తి - మేరుశాస్త్రి గోడ్‌బోలె మహారాష్ట్రపండితుని రచన.

4.నిరుక్తి - జగన్నాథశాస్త్రి విరచితము. ఇతడు రాయనరసింహశాస్త్రి శిష్యుడు, దాక్షిణాత్యుడైన ప్రసిద్ధన్యాయశాస్త్రకోవిదుడు.

5.పట్టాభిరామటిప్పణి - పట్టాభిరామశాస్త్రిరచితము.

దీపికకు

1.రామరుద్రీయము - కర్త రామరుద్రభట్టు. ఇతడు దినకరికి కూడ "రామరుద్రీయ" టీక వ్రాశాడు, మహాతార్కికుడు, వంగీయుడు.

2.నృసింహప్రకాశిక - రచయిత రాయనరసింహశాస్త్రి, సుప్రసిద్ధదాక్షిణాత్యన్యాయవిద్వాంసుడు.

3.పట్టాభిరామటిప్పణి - పట్టాభిరామశాస్త్రిప్రణీతము.

4.నీలకంఠప్రకాశిక - దీని కర్త నీలకంఠశాస్త్రి ఆంధ్రుడు, కౌండిన్యసగోత్రుడు, పాణ్యము ను ఇంటి పేరు గలవాడు. ఇతడు "దీధితి" పై "మణిప్రభ" టీకను గూడ రచించెను. "దినకరశితికంఠౌ యస్య కంఠే లుఠంతౌ స జయతి శితికంఠం కంఠశోషం వినైవ"= దినకరి, ప్రకాశికలను చక్కగ అభ్యసించినవారు ఈశ్వరు డంతటి పండితుడినైనా సులభముగా జయించవచ్చును" అని పండితుల విశ్వాసము.

ఈ తొమ్మిది టీకాటిప్పణులతో తర్కసంగ్రహమును చౌఖంబా బనారస్ వారు 1976లో రెండవసారి ప్రచురించారు.

ఈ నీలకంఠప్రకాశికకు నీలకంఠుని కుమారుడు లక్ష్మీనృసింహభట్టు "భాస్కరోదయ" టీక వ్రాశాడు. భాస్కరోదయప్రకాశికాదీపికలతో తర్కసంగ్రహమును బొంబాయి నిర్ణయసాగర ప్రెస్ వారు 1915లో ప్రచురించారు.

శ్రీ కురుగంటి శ్రీరామశాస్త్రిగారు తర్కసంగ్రహమునకూ మరియు దీపికకూ వేర్వేరుగా లక్షణపరిష్కారాత్మకములైన సంస్కృతటీకలు పారిభా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

షికపదార్థవివరణములతో సహ వ్రాసి తర్కసంగ్రహసర్వస్వముగా శ్రీశారదాభాండారముద్రాశాల, విజయవాడ నుండి 1924 లోనూ, మరియు దీపికాసర్వస్వమను పేర హిందీ ప్రచార ముద్రాశాల, మద్రాసు నుండి 1928లోనూ ప్రకాశింపజేశారు.

అలాగే, న్యాయబోధినీనిరుక్తులతో తర్కసంగ్రహమును, ప్రకాశికతో దీపికను, వేర్వేరుగా ఒకే పుస్తకరూపంలో వావిళ్ల వారు తెలుగులిపిలో ప్రచురించారు.

తర్కసంగ్రహమునకు హిందీ అనువాదము, న్యాయబోధినికి "కలా" అను పేరుతో సంస్కృతహిందీభాషలలో రెండు టీకలు, అలాగే చంద్రజసింహుడు తర్కసంగ్రహమునకు వ్రాసిన పదకృత్యసంస్కృతటీకకు హిందీ టీక, శ్రీ కేదారనాథ త్రిపాఠి గారి ఈ రచనలతో తర్కసంగ్రహాన్ని - మోతీలాల్ బనారసీదాస్, వారాణసీ వారు 1985లో ప్రచురించారు.

ఇలా తర్కసంగ్రహము, దాని ప్రశస్తి వామనుడు త్రివిక్రముడైన భంగి, క్రమముగా పెరుగుచునే యున్నది.

తర్కవిద్యామతల్లికి తర్కసంగ్రహ మొక అమూల్యాభరణము. మన మహర్షులూ, మేధావులూ తపస్సుతో శ్రమతో మనకై ఆర్జించి పెట్టిన మహత్తరమైన ఆ భారతీయ తర్కవిజ్ఞానముతో ఆంధ్రబాలబాలికలకూ, - విద్యార్థులు, వయోజనవిద్యార్థులూ వీరందరికీ - పరిచయము కలిగించవలెనన్న సంకల్పముతో అన్నంభట్టపండితుని తర్కసంగ్రహమునకు ఇలా తెలుగులో టీక ఆంధ్రబాలప్రియ = తర్కశాస్త్రపరిచయము వ్రాయబడినది. దీనిలో తర్కసంగ్రహటీకలలో ముఖ్యముగా దీపిక, న్యాయబోధిని వంటి ప్రసిద్ధటీకలలో వివరించిన విషయములూ, తర్కశాస్త్రపరిచయానికి అనుగుణములైన సూత్రభాష్యాదుల విషయాలూ - ఇలా ప్రస్తావన, టీక, టీకానుబంధము, పరిశిష్టము వీటన్నిటిలోనూ - సందర్భానుసారముగ వివరించబడినవి. పదవ్యుత్పత్తులు, లక్షణపరిష్కారములు, దశప్రయోజనములు, శాబ్దబోధప్రకారము మొదలగునవి తర్కశాస్త్రమును అధ్యయనము చేయగోరువారికి అవసరములే అయినా ఇలా కేవలము దానితో పరిచయముకొఱకు అవి అంతగా అవసరములు కావని ఇచట వాటి జోలికి వెళ్లలేదు.

ముఖ్యముగ "భారతీయతర్కశాస్త్రము దాని సిద్ధాంతములు ప్రయోజనములు" ఇలా సౌమ్యమైన దాని స్వరూపముతో సామాన్యపాఠకునికి పరిచయము కలిగించవలెననియే ఈ ప్రయత్నము.

ఈ ముందు మాటలోగాని, మరియు ముందు చెప్పబోయే మాటలలో గానీ "చెప్పిన విషయాలనే మరీ చెప్పినచో" అవి బాలలు ఎలాగైనా తప్పక తెలుసుకోవలసినవనీ, "చెప్పక విడిచినవి" వారి కంతగా అవసరమైనవి కావనీ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భావించాలి.

ఇలా ఈ రచనకు ప్రధానముగా ఉపయోగపడిన తర్కసంగ్రహమునకూ, దాని రచయిత శ్రీ అన్నంభట్ట పండితునకూ, సదా భక్తితో ప్రణామాంజలి, అలా ఉపయోగపడిన ఇతర రచనలకూ, వాటి రచయితలకూ సర్వదా కృతజ్ఞతాంజలి ఘటించుచున్నాను.

ప్రస్తావన - పాదటిప్పణి

1. అ.కో. 1-6-5. "ఆన్వీక్షికీ దండనీతిస్తర్కవిద్యార్థశాస్త్రయోః". ఆన్వీక్షికి = తర్కవిద్య, దండనీతి = అర్థశాస్త్రము.
2. న్యా.ద. 1-1-40. "అవిజ్ఞాతతత్త్వేఽర్థే కారణోపపత్తిత స్తత్త్వజ్ఞానార్థ మూహస్తర్కః".
3. న్యా.భా. 1-1-1. ప్రమాణై రర్థపరీక్షణం న్యాయః.
4. న్యా.భా. ఉపోద్ఘాతము.
   ఋగర్థదీపిక. 1-164-43 మంత్రము - "శకమయం ధూమ మారాదపశ్యం విషూవతా పర ఏనావరేణ, ఉక్షాణం పృశ్నిమపచన్త వీరా స్తాని ధర్మాణి ప్రథమాన్యాసన్."
5. న్యా.భా. 1-1-1. "ఆగమః ప్రతిజ్ఞా,........సోఽయం పరమో న్యాయః."
6. కౌటిల్యార్థశాస్త్రము. ఉద్దేశప్రకరణము 1-2-1,8.
   న్యా.భా. 1-1-1.
7. మనుస్మృతి 12-106.
   ఆర్షం ధర్మోపదేశం చ వేదశాస్త్రావిరోధినా,
   యస్తర్కేణానుసంధత్తే స ధర్మం వేద నేతరః.
   వేదశాస్త్రవిరుద్ధముగాని తర్కముతో = ఊహతో న్యాయబద్ధ మైన విచారణతోనూ, వైదికధర్మాన్ని సరిగా అవగాహన చేసుకొన్నవాడే ధర్మజ్ఞుడు. శాస్త్రములలో చెప్పబడు "సత్యము పలుకుము" వంటివి ధర్మోపదేశములు. అవి ఆచరణకు ముడిసరుకులు. వాటిని ఉన్నవిఉన్నట్లు తెలుసుకొనుటే గాకుండా, దేశకాల పరిస్థితుల కనుగుణంగా శాస్త్రవిరోధము లేకుండా వాటిని సమన్వయపరిచి చక్కగా తెలుసుకొన్నవాడు ధర్మజ్ఞుడు. అతని మాటలు ఆచరణములు - ధర్మజ్ఞసమయము - ధర్మవిషయమున ప్రమాణమగును. అలా ఓ పెళ్లివంటి ఘనకార్యము చెడిపోకుండా నిలబడునంటే దానికై ఆడిన ఓ చిన్ని అబద్ధము అధర్మము గాదు,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ధర్మమే యగుచున్నది.

8. రసగంగాధరమున కావ్యలక్షణపరిష్కారము.

9. తత్త్వచింతామణి వ్యాఖ్య దీధితి. ఈశ్వరానుమానము చివర.

10. తైత్తిరీయోపనిషత్తు ఆనందవల్లి-
"అద్యతే ऽత్తి చ భూతాని తస్మాదన్నం తదుచ్యత ఇతి".

11. వి.ద. పు.49. గ్రీకుతత్త్వవేత్త హెరాక్లిటస్ సూక్తులు.

12. స.ఆ. పు. 115.

13. అ.కో. నాట్యవర్గు. 1. "సప్త, తంత్రీకంఠోత్థితాః స్వరాః". వీణాతంత్రులు సప్తస్వరాలు పలుకును.
మరియు "షడ్జం మయూరో వదతి" ఇత్యాది.
మయూరము షడ్జమును, గోవులు ఋషభమును, మేకలు గొర్రెలు గాంధారమును, క్రౌంచపక్షి మధ్యమమును, కోకిల పంచమస్వరాన్ని, అశ్వము ధైవతమును, గజము నిషాదస్వరమును పలుకుచున్నవి. ఇలా ప్రకృతి మానవునికి సప్తస్వరా లందించినది.

14. బృహదారణ్యకోపనిషత్తు. 4-3-21.
"తద్యథా ప్రియయా స్త్రియా సంపరిష్వక్తో న బాహ్యం కించన వేద నాంతరమ్, ఏవమేవాయం పురుషః ప్రాజ్ఞేనాత్మనా సంపరిష్వక్తో న బాహ్యం కించన వేద నాంతరమ్" ఇత్యాది.
ప్రియురాలి కౌగిలిలో పురుషుడు బాహ్యప్రపంచమునేగాక తనలోపలి విషయాలనూ మరిచి ఆనందపరవశుడైన విధమున, పరమాత్మతో గలిసిన జీవుడూ సర్వమూ మరిచి బ్రహ్మానందభరితుడే యగును.

15. భగవద్గీత 13-4.
ఋషిభిర్బహుధా గీతం ఛందోభిర్వివిధైః పృథక్,
బ్రహ్మసూత్రపదైశ్చైవ హేతుమద్భిర్వినిశ్చితైః.
మహర్షులు, వేదములు, న్యాయనిర్ణయరూపములైన బ్రహ్మసూత్రములు గూడ ఆత్మతత్త్వమును పలురకాలుగా వేర్వేరుగానే చెప్పుచున్నవి.

16. సంగ్రహ ఆంధ్ర **విజ్ఞానకోశము, 1. సంపుటము.** పు. 197, 198.

17. అన్నంభట్టాస్ తర్కసంగ్రహ – ఆంగ్లము.
(శ్రీ. కె.సి. మహేండలే) ఉపోద్ఘాతము.

18. అదే ఉపోద్ఘాతము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

19. నవవ్యాఖ్యాసహిత తర్కసంగ్రహము, ఉపోద్ఘాతము.
20. విజ్ఞానసర్వస్వము. 4వ సంపుటము. పు. 713.
21. వై.సూ.ఉ. 1-1-5.
22. అదే. 2-2-2.
23. అదే. 2-2-5.
24. అదే. 4-2-11.
25. త.భా.పు. 264.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

Forwarded free of cost and with the
Compliments of the Department of
Education Government of India.
NEW DELHI.

శ్రీరామచంద్రపరబ్రహ్మణే నమః
శ్రీకృష్ణపరమాత్మనే నమః
శ్రీమదన్నంభట్టవిరచితః

తర్కసంగ్రహః

ఆంధ్రబాలప్రియాసమలంకృతః

ప్రత్యక్షపరిచ్ఛేదః

మూలము. శ్లో. నిధాయ హృది విశ్వేశం విధాయ గురువందనమ్,
బాలానాం సుఖబోధాయ క్రియతే తర్కసంగ్రహః.

టీక — ఓన్నమః కణాదగౌతమవాత్స్యాయనాదిభ్యః, అర్థవిద్యాసంప్రదాయ ప్రవర్తకేభ్యో మునిభ్యో మహద్భ్యో గురుభ్యః.

శ్రీవిశ్వనాథుని హృదయమున నిలుపుకొని = ధ్యానించి, గురువులకు వందన మాచరించి, బాలురు తర్కశాస్త్రవిషయములను సులభముగా తెలుసుకొనుటకొఱకు, "తర్కసంగ్రహము" నాచేత రచింపబడుచున్నది. [1]తర్కములు అనగా ద్రవ్యాది పదార్థములు. వాని స్వరూపస్వభావాదులను సంక్షేపముగా వివరించు గ్రంథము తర్కసంగ్రహము.

ఇది గ్రంథాదిలో మంగళశ్లోకము. "మంగళాచరణమువలన గ్రంథము నిర్విఘ్నముగా పరిసమాప్తినొందుటే గాక, దానిని చదువువారికి కూడ శుభము లొనగూరు" నను సంప్రదాయము ననుసరించి అన్నంభట్టు ఇలా "ఇష్టదేవతాధ్యానము, గురువందనము" అను మంగళ మాచరించి, తన గ్రంథమును ప్రారంభించుచున్నాడు. మరియు శాస్త్రారంభమున గ్రంథకర్త అవశ్యముగా తెలియజేయవలసిన అనుబంధచతుష్టయమును కూడ ఇచట తెలియపరచుచున్నాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనుబంధచతుష్టయ మనగా—

(1) గ్రంథమున ప్రతిపాదించదలచుకొన్న విషయము.

(2) దాని ప్రయోజనము.

(3) గ్రంథమునకు విషయమునకు ఉన్న సంబంధము.

(4) మరియు అధికారి అనగా ఎవరికొఱ కీ గ్రంథము వ్రాయబడుచున్నది?

ఇవి అనుబంధచతుష్టయము. ప్రకృతమున—

(1) 'ద్రవ్యాది పదార్థములు' ప్రతిపాదింపబడు విషయములు.

(2) పదార్థతత్త్వజ్ఞానము ప్రయోజనము.

(3) గ్రంథమునకు విషయమునకు ప్రతిపాద్యప్రతిపాదకభావము - అనగా గ్రంథము ప్రతిపాదించును. విషయము ప్రతిపాదింపబడును — సంబంధము.

(4) బాలురు దీని కధికారులు.

ఇలా అనుబంధచతుష్టయము మంగళశ్లోకముననే ప్రతిపాదింపబడినది. ఇచట [2]బాలురనగా చెప్పిన విషయములను చక్కగా గ్రహించి మనసున ధరించు నేర్పుగలవారే గాని పసివారు కారు.

పదార్థములు—

ద్రవ్య గుణ కర్మ సామాన్య విశేష సమవాయాభావాః సప్త పదార్థాః.

1.ద్రవ్యము 2.గుణము 3.కర్మ 4.సామాన్యము. 5.విశేషము 6.సమవాయము. 7.అభావము అని పదార్థములు ఏడు విధములు.

[3]పదస్య అర్థః = పదార్థః అను వ్యుత్పత్తిచే పదమునకు అర్థమైనది పదార్థము. ప్రపంచములోని ప్రతివస్తువూ పదార్థమే. ప్రతివస్తువును బోధించుటకు పదములున్నవి. అట్టి పదములకు ఆ యా వస్తువులు అర్థము లగును. కావున పదమున కర్థమైన ప్రతివస్తువూ పదార్థమగును. అభిధేయత్వము = పదమున కర్థమగుట పదార్థసామాన్యలక్షణము.

ప్రపంచములోని పదార్థములన్నీ ఏడు విధాలుగా విభజింపబడినవి. ప్రతివస్తువూ ఈ ఏడువిభాగములలో ఏదో ఒక దానిలో తప్పక చేరును.

తత్ర ద్రవ్యాణి, పృథివ్యప్తేజోవాయ్వాకాశకాలదిగాత్మమనాంసి నవైవ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పై ఏడింటిలో ద్రవ్యములు 1.పృథివి 2.జలము 3.తేజస్సు 4.వాయువు 5.ఆకాశము 6.కాలము 7.దిక్కు 8.ఆత్మ 9.మనస్సు అని తొమ్మిది విధములు.

గుణవత్త్వము ద్రవ్యసామాన్యలక్షణము. "తద్వత్త్వం చ తదేవ" అని నియమము. తత్ =ఏదో ఒక విశేషణము. అది గలది తద్వత్తు. దాని ధర్మము తద్వత్త్వము. అది తత్తే =ఆ విశేషణమే యగును. ఆ విశేషణము గలదాని ధర్మము = అ విశేషణమే యగునని భావము. ఈ నియమముచే గుణవత్త్వము = గుణము, బుద్ధిమత్త్వము = బుద్ధి, బుద్ధిమంతతనము = బుద్ధి, గంధవత్త్వము = గంధము అగును. కాగా గుణము ద్రవ్యమునకు లక్షణము. రూపరసాదిగుణములు గలది ద్రవ్యమని భావము.

రూపరసగంధస్పర్శసంఖ్యాపరిమాణపృథక్త్వ సంయోగ విభాగ పరత్వా పరత్వ గురుత్వ ద్రవత్వ స్నేహ శబ్ద బుద్ధి సుఖదుఃఖేచ్ఛాద్వేష ప్రయత్న ధర్మాధర్మ సంస్కారాశ్చతుర్వింశతిర్గుణాః.

1.రూపము 2.రసము 3.గంధము 4.స్పర్శ 5.సంఖ్య 6.పరిమాణము 7.పృథక్త్వము 8.సంయోగము 9.విభాగము 10.పరత్వము 11.అపరత్వము 12.గురుత్వము 13.ద్రవత్వము 14.స్నేహము 15.శబ్దము 16.బుద్ధి 17.సుఖము 18.దుఃఖము 19.ఇచ్ఛ 20.ద్వేషము 21.ప్రయత్నము 22.ధర్మము 23.అధర్మము 24.సంస్కారము అని గుణములు ఇరవైనాలుగు విధములు.

ఉత్క్షేపణాపక్షేపణాకుంచనప్రసారణగమనాని పంచ కర్మాణి.

1.ఉత్క్షేపణము 2.అపక్షేపణము 3.ఆకుంచనము 4.ప్రసారణము 5.గమనము అని కర్మలు = క్రియలు అయిదు విధములు.

పరమపరం చేతి ద్వివిధం సామాన్యమ్. నిత్యద్రవ్యవృత్తయో విశేషాస్త్వనంతా ఏవ. సమవాయస్త్వేక ఏవ. అభావశ్చతుర్విధః, ప్రాగభావః ప్రధ్వంసాభావోऽత్యంతాభావోऽన్యోన్యాభావశ్చేతి.

ఇత్యుద్దేశగ్రంథః.

సామాన్యమనగా జాతి. అది 1. పరము 2. అపరము అని రెండు విధములు. నిత్యద్రవ్యములయందు ఒక్కొక్కదానియందు ఒక్కొక్క విశేషముండును. నిత్యద్రవ్యములు అనంతములు కావున విశేషములు గూడ అనంతములే. సమవాయము ఏకవిధమే. దానికి అవాంతరవిభాగములు లేవు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అభావము 1. ప్రాగభావము 2. ప్రధ్వంసాభావము 3. అత్యంతాభావము 4. అన్యోన్యాభావము అని నాలుగు విధములు.

ఇది ఉద్దేశగ్రంథము.

గమనిక:- పేర్లుపెట్టి పదార్థములను నిర్దేశించుట ఉద్దేశము. "ఉద్దేశో లక్షణం పరీక్షా చ" = మొదట పదార్థములను పేర్లతో నిర్దేశించుట, తర్వాత వాటి లక్షణములు చెప్పుట, ఆ లక్షణములు సరిపోయినవా? లేవా? అని పరీక్షించుట. అలా పదార్థ తత్త్వపరిశీలన గావించుట తర్కశాస్త్రపద్ధతి.

ఇంతవరకు ఇది పదార్థనిర్దేశము. ఇకపై ఉద్దేశక్రమము ననుసరించి, పదార్థములలో మొదటిదైన ద్రవ్యముతో - దానిలో మొదటిదైన పృథివితో - ప్రారంభించి, చివరిదైన అభావము - దాని చిట్టచివరివిభాగము అన్యోన్యాభావము - వరకు ఒక్కొక్కదాని లక్షణవిభాగాదులు నిరూపింపబడును.

1. ద్రవ్యములు

తత్ర గంధవతీ పృథివీ.

ఆ తొమ్మిది ద్రవ్యములలో గంధగుణము గలది పృథివి. గంధవత్త్వము అనగా గంధము పృథివికి లక్షణము.

లక్షణమనగా అసాధారణధర్మము. దేనికి అది లక్షణముగా చెప్పబడునో అది లక్ష్యము. లక్షణము లక్ష్యములన్నిటా ఉండవలెను, మరియు లక్ష్యముకాని వాటిలో ఎక్కడా ఉండరాదు. అట్టి [4]అసాధారణధర్మమే సరియైన లక్షణము.

ఇచట గంధము పృథివికి లక్షణము. దానికి పృథివి లక్ష్యము. జలము వాయువు మొ. వాటిలో గంధము గల పృథివీభాగములు కలిసినందుననే గంధమున్నట్లు అనిపించునేగాని వాస్తవముగా జలాదులలో గంధముండదు.

పృథివిలో రూపరసాదులు మరెన్నో ఉన్నవి, కాని అవి అసాధారణగుణములు గావు. కావున గంధము పృథివికి – అసాధారణగుణము - లక్షణముగా చెప్పబడినది.

ఇలా ప్రతిపదార్థమునకు చెప్పిన లక్షణమువలన ఆ పదార్థమును ఇతరములనుండి వేరుగా గుర్తించి వ్యవహరించుటకు వీలు కలుగును. ప్రస్తుతము గంధ మను లక్షణముతో పృథివిని జలాదులనుండి వేరుగా గుర్తించి, "ఇది పృథివి" యని వ్యవహరించుటకు వీలు కలుగుచున్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సా ద్వివిధా, నిత్యా అనిత్యా చేతి. నిత్యా పరమాణురూపా, అనిత్యా కార్యరూపా.

పృథివి నిత్యపృథివి యని, అనిత్యపృథివి యని రెండు విధములు. పరమాణు రూపమైనది నిత్యపృథివి. ద్వ్యణుకము మొదలుకొని జన్యమైనదంతయూ అనిత్యపృథివి.

పరమాణువు

"[5]జాలసూర్యమరీచిస్థం త్రసరేణురితి స్మృతమ్" = ఇంటి పైకప్పు రంధ్రము నుండి వచ్చిన సన్నని సూర్యకాంతిలో తిరుగాడువాటిలో అత్యంతసూక్ష్మమైనది త్రసరేణువు = త్ర్యణుకము. దీనిని మూడుగా విడగొడితే వచ్చే భాగము ద్వ్యణుకము. దీనిని రెండుగా విడగొడితే వచ్చు భాగమే పరమాణువు. అనగా రెండు పరమాణువులు కలిసిన ద్వ్యణుకము, మూడు ద్వ్యణుకములు కలిసిన త్ర్యణుకము అగునని భావము. ఇదే క్రమములో చతురణుకాదులతో పెద్ద పెద్ద పార్థివాదివస్తువు లేర్పడును. పరమాణువునకు ఉత్పత్తినాశములు లేవు కావున అది నిత్యము. ద్వ్యణుకాదు లన్నీ ఉత్పత్తినాశములు గలవి = అనిత్యములు.

పునస్త్రివిధా, శరీరేంద్రియవిషయభేదాత్. శరీరమస్మదాదీనామ్. ఇంద్రియం గంధగ్రాహకం ఘ్రాణమ్. తచ్చ నాసాగ్రవర్తి. విషయో మృత్పాషాణాదిః.

1. శరీరము 2. ఇంద్రియము 3. విషయము అని పృథివి మరి మూడు విధములు.

1. ఈ లోకమున ఉన్న మనందరి శరీరములు పృథివికి సంబంధించినవి. 2. గంధమును గ్రహించు = గంధజ్ఞానమును కల్గించు, ఘ్రాణేంద్రియము పార్థివము. అది నాసాగ్రభాగమున ఉండును. ఘ్రాణము పృథివికి అసాధారణమైన గంధమును గ్రహించును.

3. శరీరేంద్రియములకన్న వేరైన పార్థివములన్నీ - మట్టి, రాయి, రప్ప మొదలగునవి– పార్థివవిషయములు.

గంధముగల శరీరము పార్థివశరీరము. గంధము గల ఇంద్రియము పార్థివేంద్రియము. గంధము గల విషయము పార్థివవిషయము అని భావము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శీతస్పర్శవత్య ఆపః

శీతస్పర్శ = చల్లని స్పర్శ. అది గలది జలము. శీతస్పర్శవత్త్వము = శీతస్పర్శ, జలమున కసాధారణగుణము. పృథివి మరియు వాయువు జలభాగములతో కలిసియున్నపుడే చల్లని దనిపించును, కాని వాటిలో సహజముగా శీతస్పర్శ యుండదు. అందువలన శీతస్పర్శ జలమునకు అసాధారణమైన గుణము లక్షణముగా చెప్పబడినది.

తా ద్వివిధాః, నిత్యా అనిత్యాశ్చ. నిత్యాః పరమాణురూపాః. అనిత్యాః కార్యరూపాః.

పునస్త్రివిధాః, శరీరేంద్రియవిషయభేదాత్. శరీరం వరుణలోకే. ఇంద్రియం రసగ్రాహకం రసనమ్. తచ్చ జిహ్వాగ్రవర్తి. విషయస్సరిత్ సముద్రాదిః

జలము నిత్యము, అనిత్యము అని రెండు విధములైనది. పరమాణురూపజలము నిత్యము. ఇతరమైన ద్వ్యణుకాదిజలము అనిత్యము. శరీరేంద్రియ విషయభేదమువలన జలము మరి మూడు విధములు. 1. వరుణలోకమున నుండు శరీరము, జలశరీరము 2. రసజ్ఞానమును గలిగించు రసనేంద్రియము జలీయము. "ఇది తియ్యన" "ఇది పుల్లన" అను జ్ఞానము రసనేంద్రియమువలన కలుగును. ఇది నాలుక పైభాగమున నుండును. 3. శరీరేంద్రియములకన్న ఇతరమైన నదీసముద్రాదిజలము విషయము.

ఉష్ణస్పర్శవత్తేజః

ఉష్ణస్పర్శ = వెచ్చదనము గలది తేజస్సు. పృథివ్యాదులలో తేజోభాగములు కలిసి యున్నపుడే అవి వేడి యనిపించును గాని ఉష్ణస్పర్శ తేజస్సుకే అసాధారణమైన గుణము. అందువలన అది తేజస్సుకు లక్షణమైనది.

తత్ ద్వివిధం, నిత్యం అనిత్యం చ. నిత్యం పరమాణురూపమ్, అనిత్యం కార్యరూపమ్. పునస్త్రివిధం, శరీరేంద్రియవిషయభేదాత్. శరీరమాదిత్యలోకే. ఇంద్రియం రూపగ్రాహకం చక్షుః. తచ్చ కృష్ణతారాగ్రవర్తి.

ఆ తేజస్సు నిత్యమని అనిత్యమని రెండు విధములైనది. పరమాణురూపమైన తేజస్సు నిత్యము. తదితరమైన ద్వ్యణుకాదిరూపతేజస్సు అనిత్యము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1.శరీరము 2.ఇంద్రియము 3.విషయము అని తేజస్సు మరి మూడు విధములు.

1. శరీరము సూర్యలోకమున ప్రసిద్ధము.

2. రూపజ్ఞానమును గల్గించు చక్షురింద్రియము తేజస్సంబంధి. ఇది తెల్లన, ఇది నల్లన అను రూపజ్ఞానము చక్షురింద్రియమువలన కలుగును. అది కనుపాపపై నుండును.

మూ:- విషయశ్చతుర్విధః, భౌమదివ్యోదర్యాకరజభేదాత్. భౌమం వహ్న్యాది. దివ్యమబింధనం విద్యుదాది భుక్తస్య పరిణామ హేతురుదర్యమ్. ఆకరజం సువర్ణాది.

3.తేజోవిషయము 1.భౌమము 2.దివ్యము 3.ఉదర్యము 4.ఆకరజము అని నాలుగు విధములు.

1. భూమికి సంబంధించిన అగ్ని మొదలగునది భౌమవిషయము.

2. ఆకాశమునకు సంబంధించిన మెరుపు మొదలైనది దివ్యవిషయము. ఈ దివ్యతేజస్సునకు జలమే ఇంధనము = దీప్తిసాధనము అగును.

3. భుజించిన ఆహారమును జీర్ణింపజేయు జఠరాగ్ని ఉదర్యము.

4. బంగారము, వెండి మొదలగు గనులలో పుట్టునట్టి తేజస్సు ఆకరజము. [6] వీటిలో పార్థివభాగము మిళితమై యున్నందున ఉష్ణస్పర్శ మొ. తేజోగుణములు అభిభూతములై - ప్రత్యక్షయోగ్యములు గాక - ఉన్నవి. ప్రకాశించు భాగము తేజస్సు.

రూపరహితస్పర్శవాన్ వాయుః

రూపములేనిదై స్పర్శగలది వాయువు. రూపరహితత్వము =రూపాభావవత్త్వము అనగా రూపాభావము, మరియు స్పర్శవత్త్వము = స్పర్శ, ఇవి రెండూ కలిసి వాయులక్షణము.

లక్షణదోషములు

[7]అతివ్యాప్తి, అవ్యాప్తి, అసంభవము ఇవి లక్షణదోషములు. అసాధారణధర్మము లక్షణము. లక్ష్యము లన్నింటిలో ఉండి ఇతరత్రా ఉండనిది సరైన లక్షణము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1. లక్షణము లక్ష్యము లన్నింటిలో ఉంటూ ఇతరమైనచోట్లగూడ నుండినచో అతివ్యాప్తిదోషము.

ఉదా:- గోవునకు "శృంగిత్వము" లక్షణము చెప్పినచో – కొమ్ములు గలది గోవు అని యన్నచో - గేదెలు మొదలగువాటికి గూడా కొమ్ము లున్నందున అతివ్యాప్తిదోషము కలుగును.

2. లక్షణము లక్ష్యములలో కొన్నింటిలో ఉండి మరికొన్నింటిలో లేకున్నచో అవ్యాప్తిదోషము.

ఉదా:- గోవునకు నీలగోత్వము - నల్లనిది గోవు అని - లక్షణము చెప్పినచో తెల్లని గోవులలో నల్లదనము లేనందున అవ్యాప్తిదోషము గలుగును.

3. లక్ష్యములలో ఎక్కడా లక్షణము ఉండనిచో అసంభవము లక్షణదోషము.

ఉదా: గోవునకు "ఏకశఫవత్త్వము"- 'కాలికి ఒకే డెక్క గలది గోవు' అని లక్షణము చెప్పినచో - గోవు లన్నింటికీ డెక్కలు చీలి రెండుగా నుండును గాని అశ్వాదులకు వలె ఒకటిగా నుండవు - అది గోవుల్లో దేనికీ ఉండనందున అసంభవము లక్షణదోషము.

పై మూడు దోషములు లేని ధర్మమే అసాధారణము. అదే సరైన లక్షణము. ఏ ఒక్క దోష మున్ననూ అది సరైన లక్షణము కాదని భావము.

ప్రస్తుతము వాయువునకు కేవలరూపాభావమే లక్షణముగా చెప్పినచో ఆకాశములో కూడ రూపాభావ మున్నందున - రూపము లేనందున- అతివ్యాప్తిదోషము గలుగును. అలాగే కేవలము "స్పర్శగలది వాయువు" అని చెప్పినచో పృథివ్యాదులలోనూ స్పర్శ యున్నందున అతివ్యాప్తిదోషము గలుగును. కావున 'రూపము లేనిదై, స్పర్శ గలది వాయువు' అను వాయులక్షణము దోషములు లేని విశుద్ధలక్షణము.

స ద్వివిధః, నిత్యోఽనిత్యశ్చ. నిత్యః పరమాణురూపః. అనిత్యః కార్యరూపః. పునస్త్రివిధః, శరీరేంద్రియవిషయభేదాత్. శరీరం వాయులోకే. ఇంద్రియం స్పర్శగ్రాహకం త్వక్, సర్వశరీరవృత్తిః.

వాయువు నిత్యమని, అనిత్యమని రెండు విధములు. పరమాణురూపవాయువు నిత్యము. తదితరమైన కార్యరూపవాయువు అనిత్యము.

1.శరీరము 2.ఇంద్రియము 3.విషయము అను భేదమువలన వాయువు మరి మూడు విధములు.

1.శరీరము వాయులోకమున ప్రసిద్ధము. 2.స్పర్శజ్ఞానము గలిగిం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

త్వగింద్రియము వాయుసంబంధమైనది. "ఇది చల్లనిది" "ఇది వేడిగా నున్నది" అను జ్ఞానము త్వగింద్రియముతో కలుగును. త్వగింద్రియము శరీరమంతా వ్యాపించియుండును.

విషయో వృక్షాదికంపనహేతుః. శరీరాంతస్సంచారీ వాయుః ప్రాణశ్చ. స చైకోఽప్యుపాధిభేదాత్ ప్రాణాపానాదిసంజ్ఞాం లభతే.

3. వృక్షాదుల కదలికకు కారణమైనది విషయవాయువు. మరియు, ప్రతిశరీరములోనూ, సంచరించు ప్రాణము గూడ విషయవాయువే. వస్తుతః ప్రాణవాయువు ఒకటే యైననూ స్థానభేదముచే ప్రాణాపానాదిసంజ్ఞాభేదము గలిగియున్నది. [8] 1.హృదయమున ప్రాణము, 2.గుదస్థానమున అపానము, 3.నాభియందు సమానము, 4.కంఠమున ఉదానము, 5. శరీరమంతట సంచరించునది వ్యానము అని ప్రాణమునకు అయిదు సంజ్ఞలు. శ్వాసోచ్ఛ్వాస రూపమున ముఖనాసికామార్గములద్వారా ప్రవేశనిర్గమనములు గలది ప్రాణము. భుజించిన అన్నాదులను క్రిందుగా తీసుకొని వెళ్లి తానూ గుదమార్గము ద్వారా అవతలికి వెళ్లునది అపానము. జఠరాగ్నిని ఉద్దీపింపజేయునది సమానము. అన్నాదులను ఊర్ధ్వముగా తీసుకొని వెళ్లునది ఉదానము. నాడీముఖములను కదిలించుచూ శరీరంలో అంతా తిరుగునది వ్యానము. ఇలా స్థానభేదముతో పాటు కార్యములు గూడ వీటికి వేర్వేరుగా నుండును.

పార్థివాదిశరీరములు

పృథివీజలతేజోవాయ్వాకాశములు పంచభూతములు. ఆకాశమున దప్ప మిగత భూతములలో శరీరాదివిభాగ మున్నది. అచట, పార్థివశరీరమునకు పార్థివపరమాణువులే మూలకములు. జలాదిశరీరములకు జలాదిపరమాణువులే మూలకములు. ఇతరభూతములు ఉపష్టంభకములు- సహాయకములు- మాత్రమే గాని మూలకములు గావు. అందుకే అవి పృథివ్యాదివిభాగములలోనే చేరును.

శరీరములు యోనిజములు అయోనిజములని రెండు విధములు. మనుష్య పశుపక్ష్యాదిశరీరములు యోనిజములు. స్వేదాదులవలన బుట్టు క్రిమికీటా దిశరీరములు అయోనిజములు. అలాగే [9]జలతేజోవాయుశరీరములు గూడ అయోనిజములే.

శబ్దగుణక మాకాశమ్. తచ్చైకం విభు నిత్యం చ.

శబ్ద మను గుణము గలది ఆకాశము. శబ్దవత్త్వము =శబ్దము, ఆకాశ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లక్షణము. ఆకాశము ఒకటే. దీనిలో అవాంతరవిభాగములు లేవు. ఇది విభువు, నిత్యము. మూర్తద్రవ్యములతో అనగా చలనము గల పృథివీ జల తేజో వాయువులు మరియు మనస్సు, వీటన్నిటితో, సదా కలిసియుండునది విభువు. ఆకాశము సదా సర్వత్ర వీటన్నిటితో గలిసి యుండును గాన విభువు. మరియు ఉత్పత్తివినాశములు లేనందున అది నిత్యము

శ్రవణేంద్రియము. ఆకాశమున శరీరాదివిభాగములు లేకున్ననూ శ్రవణేంద్రియము ఆకాశమునకు సంబంధించినది. [10]కర్ణవివరమునందున్న ఆకాశమే శ్రవణేంద్రియము. కర్ణవివరములు ప్రతివ్యక్తికీ భిన్నభిన్నములుగా నున్నందున శ్రవణేంద్రియములు వేర్వేరు. కాని ఆకాశమునకు భేదము లేనందున అది ఒకటియే.

అతీతాదివ్యవహారహేతుః కాలః. స చైకో విభుర్నిత్యశ్చ.

వ్యవహార మనగా శబ్దప్రయోగము = మాట్లాడుట. "అయం అతీతః" ఇత్యాది వ్యవహారములు, అనగా "ఇది జరిగినది; ఇది జరుగబోవును; ఇది జరుగుచున్నది" అను వ్యవహారములు. వీటికి కారణమైనది కాలము.

"ప్రతీతివ్యవహారాభ్యామర్థసిద్ధిః"=వస్తుజ్ఞానము మరియు దాన్ని గురించిన లోక వ్యవహారము వీటితో పదార్థనిశ్చయము జరుగును, అను న్యాయముచే "ప్రత్యయహేతుత్వము", "వ్యవహారహేతుత్వము" పదార్థలక్షణములుగా చెప్ప బడును. కాలమున నుండు గుణములు సంఖ్యా పరిమాణ పృథక్త్వ సంయోగ విభాగములు అయిదు. అవి సర్వద్రవ్యసాధారణములు. అందువల్ల వ్యవహారహేతుత్వము లక్షణముగా దానికి చెప్పబడినది.

కాలమున అవాంతరవిభాగములు లేనందున, అది ఒకటి=అఖండము, మరియు సర్వవ్యాపి, నిత్యము.

సూర్యపరిస్పందము కనురెప్పపాటు మొ. కాలమానములతో - గడియారం ముల్లు కదలికతో వలె - నిమేషము, దాని ఆధారముతో క్షణ దిన మాసాదులు, మరియు భూతభవిష్యద్వర్తమానములు మొదలగునవి వ్యవహారముకొరకు కల్పితములేగాని కాలము అఖండమే.

"నేడు" అనునది నేటికి వర్తమానమే యైనా రేపటి కది భూతము, నిన్నటికి భవిష్యత్తు అగును. ఇలా ఒకే కాలము భూతభవిష్యద్వర్తమానములుగా సందర్భానుసారము వ్యవహరింపబడుచున్నది. ఆ యా సమయములలో జరుగు "క్రియలు", జన్యవస్తువులు ఇవే భూతభవిష్యద్వర్తమానములు. వాటి సంబంధముతో కాలమునకు భూతాదివ్యవహారములు. గడియారంలోని అంకెలు,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గీతలు, గడియారమునకే సంబంధించినట్లు క్షణత్వభూతత్వాదులు కాలవిభాజకములైన సూర్యపరిస్పందాదుల - ఉపాధుల - ధర్మములే గాని కాలమునకు సంబంధించినవి గావు. కావున కాలము అఖండము ఏకము. కాలము సర్వకార్యములకు వస్తువులకు ఆధారము మరియు అన్ని కార్యములకు నిమిత్తకారణము. వయస్సును బట్టి చిన్న పెద్ద అను పరాపర జ్ఞానములకు గూడ కాలమే కారణము.

ప్రాచ్యాదివ్యవహారహేతుర్దిక్ · సా చైకా విభ్వీ నిత్యా చ.

"అయం ప్రాచ్యః"= వీడు తూర్పున నున్నవాడు, "అయం దాక్షిణాత్యః" =వీడు దక్షిణదిక్కులో నున్నవాడు, ఇత్యాది వ్యవహారములకు కారణమైనది దిక్కు. దిక్కులో నున్న సంఖ్యాదిగుణపంచకము సర్వద్రవ్యసాధారణము. కావున ఇలా వ్యవహారహేతుత్వము దీనికి లక్షణము చెప్పబడినది. దిక్కు మూర్తద్రవ్యములకు సంబంధించినది. "ఇది దూరమున ఉన్నది, ఇది దగ్గరగా నున్నది" అను జ్ఞానమునకు గూడ కారణము దిక్కు.

తూర్పు, దక్షిణము మొదలగు దిక్కులు ప్రసిద్ధములు. వస్తువునకు ఉదయాద్రివైపుగా నున్న దిక్కు తూర్పు, అస్తాద్రివైపున్నది పడమర, మేరు పర్వతము వైపున్నది ఉత్తరము, దానికి తనతో వ్యవహిత మైనది దక్షిణము. మరియు తూర్పు దక్షిణములకు మధ్య దిక్కు ఆగ్నేయము. దక్షిణపశ్చిమాలకు మధ్య నైరుతి. పశ్చిమోత్తరములకు మధ్య వాయవ్యము. ఉత్తరమునకు తూర్పునకు మధ్య ఈశాన్యము. ఇవి అష్టదిక్కులు. పై, క్రింది దిక్కులతో మొత్తము పది దిక్కులు.

ఒకటే దిక్కు తూర్పున నున్నవారికి పడమరగ, పడమట నున్న వారికి తూర్పుగా ఇలా వివిధములుగా వ్యవహరింపబడుచున్నది. కావున తూర్పు పడమర అనునవి సాపేక్షములైన వస్తుధర్మములే గాని, దిక్కు మాత్రము అఖండము, ఏకము మరియు విభువు, నిత్యము.

జ్ఞానాధికరణమాత్మా.

జ్ఞానమునకు ఆశ్రయమైనది ఆత్మ. చక్షురాదులైన ఇంద్రియముల ద్వారా గానీ, మరియు ఏ ఇతరవిధములతోగానీ, గలుగు విభిన్నజ్ఞానములకు ఆత్మయే కేంద్రస్థానము. కాగా జ్ఞానాశ్రయత్వము= జ్ఞానము ఆత్మలక్షణము. సుఖాదులు గూడ ఆత్మలక్షణములే.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

స ద్వివిధః, పరమాత్మా జీవాత్మా చేతి. తత్రేశ్వరః సర్వజ్ఞః పరమాత్మా ఏక ఏవ.

పరమాత్మ యని, జీవాత్మ యని ఆత్మలు రెండు విధములు. సమస్తప్రపంచమునకు శాసకుడు, సమస్తమూ తెలిసినవాడు పరమాత్మ ఒకడే. మన చుట్టూ ఉన్న క్రమబద్ధమూ, సువ్యవస్థితమూ, చిత్రవిచిత్రమూ, గ్రహనక్షత్రాదిపరివేష్టితమూ అయిన ప్రపంచముయొక్క రచనకు కావలసిన సార్వభౌమబుద్ధిశక్త్యాదులు గల సృష్టికర్త పరమాత్మ ఒకడే అని భావము.

జీవస్తు ప్రతిశరీరం భిన్నో విభుర్నిత్యశ్చ.

జీవాత్మ ప్రతిశరీరములోనూ వేర్వేరుగా ఉండును, సర్వవ్యాపి మరియు నిత్యము. "నా ఇల్లు" వలె, "నా శరీరము", "నా ఇంద్రియములు", "నా మనస్సు" అను వ్యవహారములవలన శరీరేంద్రియమనస్సుల కన్న ఆత్మ వేరైనదిగా తెలియును. [11]అపుడే పుట్టిన బిడ్డ, లేగ మొదలగునవి ఎవరి సహాయమూ, ప్రేరణా లేకున్ననూ, తల్లిపాలకై అటు మూతులు చాచును. ఇంతవరకు తల్లిపాల సంగతే తెలియని పాపకు తల్లిపాలు త్రాగితేనె ఆకలి తీరునన్న తెలివి పూర్వజన్మసంస్కారముతోనే కలుగును. ఇలా మరెన్నో హేతువులు, ఆత్మ నిత్య మని తెలుపుచున్నవి. మరియు సుఖదుఃఖానుభవము ఎవరిది వారికిగా వేర్వేరుగా నున్నందున ప్రతిశరీరములోనూ ఆత్మలు వేరువేరుగా నుండునని తర్కశాస్త్రసిద్ధాంతము.

సుఖాద్యుపలబ్ధిసాధనమింద్రియం మనః. తచ్చ ప్రత్యాత్మనియతత్వాదనన్తం పరమాణురూపం నిత్యం చ.

సుఖదుఃఖాదుల ప్రత్యక్షమునకు కారణమైన ఇంద్రియము మనస్సు. బాహ్యములైన రూపాదుల ప్రత్యక్షము చక్షురాదీంద్రియములచే గలిగినట్లు అంతరములైన సుఖదుఃఖాదుల ప్రత్యక్షము మనస్సుచే గలుగును. అందుకే మనస్సు అంతరింద్రియము. చక్షురాదులు బాహ్యేంద్రియములు.

[12] కన్నులు చూస్తున్నా ఒక్కొసారి వస్తువులు కనబడవు. చెవులు వింటున్నా మాటలు వినబడవు. అలాగే మిగతా ఇంద్రియములు ఒక్కొసారి పనిచేయవు. దానికి కారణము మనస్సు ఎక్కడో ఉండుట. అందుకే చక్షురాదులకన్న మనస్సు వేరు.

విషయములకు ఇంద్రియములకు సంబంధము సరిగానే యున్నా ఏది

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సావధానమైతేనే ప్రత్యక్షము గలుగునో, ఏది సావధానము గాకున్నచో ప్రత్యక్షము గలుగదో అదే మనస్సు.

"సుఖాద్యుపలబ్ధిసాధనత్వే సతి ఇంద్రియత్వం=సుఖాదుల ప్రత్యక్షమునకు సాధనమై ఇంద్రియమైనది" అని మనస్సునకు లక్షణము చెప్పబడినది. ఇచట "ఇంద్రియము మనస్సు" అని మాత్రమే లక్షణము చెప్పినచో చక్షురాదులు కూడ ఇంద్రియములైనందున నచట అతివ్యాప్తిదోషము కలుగును.

అనంతములైన యాత్మలకు ప్రత్యేకముగా ఒక్కొక్క మనస్సు ఉండును. కావున మనస్సులూ అనంతములు మరియు పరమాణుస్వరూపములు.

ఇంతవరకు పృథివి మొదలు తొమ్మిది ద్రవ్యములు నిరూపింపబడినవి.

2. గుణములు

చక్షుర్మాత్రగ్రాహ్యో గుణో రూపమ్.

చక్షురింద్రియముచేతనే గ్రహింపదగిన గుణము రూపము. మాత్రపదము ఇతరవ్యావర్తకము. గ్రాహ్యము అనగా జ్ఞానవిషయము.

జ్ఞానమున విషయముండును. విషయములేని జ్ఞానముండదు. "తెలిసినది" అన్నప్పుడు ఏమి తెలిసినది?" అనే ప్రశ్న తప్పక కలుగును. ఏది తెలిసినదో అదే జ్ఞానవిషయము. ఘటము తెలిసినది అనునప్పుడు ఘటము జ్ఞానవిషయము. ఆ జ్ఞానము ఘటవిషయక మగును. అలాగే ఇచ్ఛ, ద్వేషము, ప్రయత్నము, భావనాఖ్యసంస్కారము అనునవి గూడా సవిషయకములే.

కాగా చక్షుర్గ్రాహ్యమై=చక్షురింద్రియముతో గలుగు జ్ఞానమునకు విషయమై, చక్షుర్భిన్నేంద్రియాగ్రాహ్యమైన=చక్షుస్సుకన్న వేరు ఇంద్రియముతో గలుగు జ్ఞానమునకు విషయముగాని, గుణము రూపము అని రూపలక్షణము. శుక్లాదిరూపములు కంటికి మాత్రమే తెలియు గుణములు. అవి ఇతరేంద్రియములతో వేటితోనూ తెలియబడవు. కావున శుక్లాదిరూపములందు లక్షణసమన్వయము.

ఇచట కేవలము "గుణమే రూపము" అని లక్షణము చెప్పినచో రసాదులు గూడ గుణములు గావున అతివ్యాప్తిదోషము. "చక్షురింద్రియగ్రాహ్యమైన గుణము రూపము" అని చెప్పినచో "సంఖ్య" అను గుణము గూడ కంటికి తెలియునదే గావున అతివ్యాప్తి యగును. అందువలన ఇతరేంద్రియగ్రాహ్యము గాని చక్షుర్గ్రాహ్యమైన గుణము అని రూపలక్షణపరిష్కారము. "సంఖ్యను" చూచి తెలుసుకొన్నట్లు చేతితోకూడ లెక్కించి తెలుసుకోవచ్చును గావున అది చక్షుర్మాత్రగ్రాహ్యము గాదు. అట్టిది రూపమే యగును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తచ్చ శుక్ల నీల పీత రక్త హరిత కపిశ చిత్రభేదాత్ సప్తవిధమ్. పృథివీజలతేజోవృత్తి. తత్ర పృథివ్యాం సప్తవిధమ్. అభాస్వరశుక్లం జలే. భాస్వరశుక్లం తేజసి.

రూపము 1.శుక్లము=తెలుపు, 2.నీలము=నలుపు, 3.పీతము=పసుపుపచ్చ, 4.రక్తము=ఎరుపు, 5.హరితము=ఆకుపచ్చ, 6.కపిశము=పసుపు మీరిన ఎరుపు, 7.చిత్రము=ఇంద్రధనుస్సులో మాదిరి వివిధరూపముల కలగలుపు రూపము అని ఏడు విధములు. ఇది పృథ్వీజలతేజస్సులలో నుండును.

పృథివిలో ఏడు విధములైన రూపము లుండును. జలములో అభాస్వరశుక్లము=మెరయని తెలుపు; తేజస్సులో భాస్వరశుక్లరూపము =బాగా మెరయునట్టి తెలుపు ఉండును.

రసనగ్రాహ్యో గుణో రసః. స చ మధురామ్లలవణకటుకషాయతిక్త భేదాత్ షడ్విధః, పృథివీజలవృత్తిః. తత్ర పృథివ్యాం షడ్విధః. జలే మధుర ఏవ.

రసనేంద్రియముచే తెలియదగు గుణము రసము అని రసలక్షణము. తీపి, చేదు మొదలగు రసములు నాలుకతో - నాలుకపై నుండు రసనేంద్రియముతో- తెలియదగిన గుణములు.

1.మధురము=తీపి, 2.అమ్లము=పులుపు, 3.లవణము=ఉప్పు, 4.కటు=కారము, 5.కషాయము=వగరు, 6.తిక్తము=చేదు. అని రసములు ఆరు విధములు. రసము పృథివీజలములలోనే ఉండును.

పృథివిలో ఆరు రసములు, జలమున కేవలము మధురరసమే ఉండును. ఉప్పు, చేదు, వగరు, మొదలగు గుణములు గల పార్థివభాగములు జలముతో మిళితములై యున్నప్పుడు జలముగూడ ఉప్పగా చేదుగాం వగరుగా అనిపించును. శుద్ధజలములో మాధుర్యమే యుండును.

ఘ్రాణగ్రాహ్యో గుణో గంధః స ద్వివిధః సురభి రసురభి శ్చేతి, పృథివీమాత్రవృత్తిః.

ముక్కుతో - ఘ్రాణేంద్రియముతో - తెలియదగు గుణము గంధము. "ఇది సుగంధము" "ఇది దుర్గంధము" అను జ్ఞానము ఘ్రాణేంద్రియముతోనే గలుగును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సుగంధము, దుర్గంధమని గంధము రెండు విధములు. గంధము కేవలము పృథివిలోనే యుండు గుణము. గంధముగల పార్థివభాగములు జలవాయువులతో కలిసి యున్నప్పుడు వాటిలోనూ గంధమున్నట్లు అనిపించును గాని శుద్ధ జలాదులలో గంధముండదు. అందువలననే గంధము పృథివీలక్షణము.

త్వగింద్రియమాత్రగ్రాహ్యో గుణః స్పర్శః.

ఇచట మాత్రపదము ఇతరవ్యావర్తకము.

త్వగింద్రియముచేతనే గ్రహింపదగు గుణము స్పర్శ. త్వగింద్రియముకన్న వేరైన చక్షురాదులతో గ్రహింపరానిదై త్వగింద్రియముచేతనే తెలియదగు గుణము స్పర్శ అని లక్షణార్థము.

చల్లని స్పర్శగాని, వెచ్చని స్పర్శగాని కేవలము త్వగింద్రియముచేతనే తెలియును గాని వేరే మరే ఇంద్రియముతోనూ తెలియరాదు. సంఖ్యయందతివ్యాప్తివారణకై ఈ లక్షణమున మాత్రపదము.

స త్రివిధః శీతోష్ణానుష్ణాశీతభేదాత్. పృథివీజలతేజోవాయువృత్తిః. తత్ర శీతం జలే. ఉష్ణస్తేజసి. అనుష్ణాశీతః పృథివీవాయ్వోః.

శీతస్పర్శ= చల్లదనము, ఉష్ణస్పర్శ = వేడి, అనుష్ణాశీతము = అంతచల్లనా అంతవేడీకాని సమస్పర్శ అని స్పర్శ మూడు విధములు. ఇది పృథివి, జలము, తేజస్సు, వాయువు అను నాలుగింటిలో నుండును. చల్లని స్పర్శ జలమునందు, ఉష్ణస్పర్శ తేజస్సునందు, సమస్పర్శ పృథివిలో మరియు వాయువులోనూ ఉండును. పృథివీవాయువులలో శీతస్పర్శ, అట్టి జలముతో సంబంధమున్నప్పుడు, మరియు ఉష్ణస్పర్శ, అట్టి తేజస్సుతో సంబంధమున్నప్పుడే గాని సహజముగా నుండవు.

రూపాదిచతుష్టయం పృథివ్యాం పాకజమనిత్యం చ. అన్యత్రాపాకజం నిత్యమనిత్యం చ. నిత్యగతం నిత్యమ్. అనిత్యగతమనిత్యమ్.

ఇంతవరకు గుణములలో రూపరసగంధస్పర్శలు నాలుగు వివరింపబడినవి. 1.పృథివిలో రూపరసగంధస్పర్శలు 2.జలమున రూపరసస్పర్శలు 3.తేజస్సున రూపస్పర్శలు 4.వాయువులో స్పర్శమాత్రము ఉండును. ఇవి పృథివిలో పాకము- తేజస్సంయోగము - వలన పుట్టును, మరియు అనిత్యములు. జలతేజోవాయువులలో పాకమువలన పుట్టవు, మరియు నిత్యము లని, అనిత్యములని ఇవి రెండువిధములు. నిత్యములైన జలాదిపరమాణువులలో నుండునవి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నిత్యములు, అనిత్యజలాదులలో నుండునవి అనిత్యములు.

పాకము:-[13]విజాతీయతేజస్సంయోగః పాకః = విలక్షణతేజస్సంబంధము పాకము. పృథివిలోని ప్రతివస్తువూ తేజస్సంయోగముతో పరిణామము చెందు చుండును. అలా పరిణామము చెందినదాన్ని "పక్వము" అంటారు.

తేజస్సంయోగము ఆ యా వస్తుస్వరూపస్వభావముల ననుసరించి వేర్వే రుగా ఉండును. చెట్టుమీది కాయలు సూర్యరశ్మితో, గడ్డిలో మాగబెట్టిన కాయలు గడ్డివేడితో, పొయ్యిమీద బియ్యము, పప్పులు పొయ్యిలోని అగ్నితో, తిన్న ఆహారము జఠరాగ్నితో ఇలా ఏదో విధముగా తేజస్సుతో సంబంధము కలిగినప్పుడే అవి పరిణామము చెంది పక్వము లగుచుండును. గడ్డిలో మాగబె ట్టిన మామిడికాయలు కొన్నిటిలో రూపరసగంధస్పర్శలు పూర్తిగా మారును. మరికొన్నిటిలో కొన్నే మారును. కావున రూపాదిపరిణామములకు కారణమైన పాకములు దేనికదేగా విలక్షణములు. ఒకేవిధమైన తేజస్సంయోగముతో అన్నీ మారవని భావము.

ఏకాదివ్యవహారహేతుస్సంఖ్యా. సా నవద్రవ్యవృత్తిః. ఏకత్వాదిపరార్థ పర్యంతా. ఏకత్వం ద్వివిధం, నిత్యమనిత్యం చేతి. నిత్యగతం నిత్యమ్. అనిత్యగతమనిత్యమ్. ద్విత్వాదికం తు సర్వత్రానిత్యమేవ.

"అయమేకః" = ఇది యొకటి, "ఇమౌ ద్వౌ" = ఇవి రెండు ఇత్యాది గణనావ్యవహారములకు అసాధారణకారణమైనది సంఖ్య.

[14]సంఖ్యాదిలక్షణములలో హేతుపదమునకు దిక్కాలాదిసాధారణహేతువుల యందు అతివ్యాప్తినివారణకై అసాధారణకారణమని యర్థము. సంఖ్య పృథివి మొదలగు తొమ్మిది ద్రవ్యములలోను ఉండును. ఇది ఒకటినుండి పరార్థమువ రకు లెక్కింపబడును. ఆ తర్వాత మళ్లీ ఒకటినుండి లెక్క.

గమనిక:- సంఖ్యలలో అతి పెద్దది పరార్థము.

[15]1 ఏకము, 2. దశ, 3. శతము, 4. సహస్రము, 5. అయుతము, 6. లక్ష, 7. నియుతము, 8. కోటి, 9. అర్బుదము, 10. బృందము, 11. ఖర్వము, 12. నిఖర్వము, 13. శంఖము, 14. పద్మము, 15. సాగరము, 16. అన్త్యము, 17. మధ్యము, 18. పరార్థము అని దశోత్తరవృద్ధిగా - ఒకటి నుండి పరార్థమువరకు సంఖ్యావ్యవహారము భారతీయగణితశాస్త్రప్రసిద్ధము.

"లక్ష x లక్ష x కోటి, అనగా ఒకటి క్రింద పదిహేడు సున్నాలు = పరార్థము."

ఏకత్వము నిత్యమనీ, అనిత్యమనీ రెండు విధములు. నిత్యములైన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆకాశాదులలో నుండు ఏకత్వము నిత్యము. అనిత్యములైన ఘటపటాదులలో నుండునది అనిత్యము. ద్విత్వము మొదలగు సంఖ్యలన్నీ ఎక్కడ ఉన్ననూ అనిత్యములే.

మానవ్యవహారాసాధారణకారణం పరిమాణమ్. నవద్రవ్యవృత్తి. తచ్చ తుర్విధమ్, అణు మహద్దీర్ఘం హ్రస్వం చేతి.

మానవ్యవహార మనగా ఘనద్రవాదిపదార్థముల తూనికలూ కొలతలకు సంబంధించిన వ్యవహారము. దీనికి అసాధారణకారణము పరిమాణము.

గమనిక:- కార్యమైన ప్రతిదానికీ కావలసిన కారణములు:-

ఈశ్వరుడు, అదృష్టము, దేశము, కాలము అనునవి కార్యసామాన్యమునకు సాధారణకారణములు.

ఆ యా ప్రత్యేకకార్యమునకు మాత్రమే కారణములు దానికి అసాధారణ కారణములు.

ఉ:- ఘటమునకు ఈశ్వరాదులు సాధారణకారణములు,

మట్టి, దండము, చక్రము, కుమ్మరి అసాధారణకారణములు.

అలాగే కొలతలకు సంబంధించిన వ్యవహారములకు-"తవ్వెడు", "మానెడు", "జేనెడు", "మూరెడు" "సోలెడు" "ముంతెడు" "వీసమెత్తు", "టంకమెత్తు" అని ధాన్యములు, వస్త్రములు, నూనెలు, బెల్లం మొదలగువాటి కొలతలకూ, తూనికలకూ, సంబంధించిన వ్యవహారములకు - అసాధారణ కారణమైనది కొలత = పరిమాణము.

పరిమాణము తొమ్మిది ద్రవ్యములలో నుండును. అణుత్వము, మహత్త్వము, దీర్ఘత్వము, హ్రస్వత్వము అని పరిమాణములు నాలుగు విధములు. ఈ పరిమాణము గల ద్రవ్యములు క్రమముగా అణువు, మహత్తు, దీర్ఘము, హ్రస్వము అని చెప్పబడును.

పృథగ్వ్యవహారాసాధారణకారణం పృథక్త్వమ్, సర్వద్రవ్యవృత్తి.

పృథగ్వ్యవహార మనగా ఇదం అస్మాత్ పృథక్ = ఈ వస్తువు ఆవస్తువు కన్నా వేరు అను వ్యవహారము. దీనికి ముఖ్యకారణము పృథక్త్వగుణము. ఇదియును అన్ని ద్రవ్యములలో ఉండును.

[16]పృథక్త్వము అన్యోన్యాభావము కన్నా వేరు. పృథక్త్వము గుణము. అన్యోన్యాభావము = భేదము అభావపదార్థము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మొదట నల్లగా ఉన్న కుండ కాలి ఎర్రనగును. దాన్ని చూచి "ఇది మొదటిదే గాని దానికన్నా ఇది వేరైనది కాదు." అనునప్పుడు "వేరు" అనునది పృథక్త్వము. "కాదు" అనునది భేదము. ఇచట దాని కన్న వేరు అని పంచమీవిభక్తితో పృథక్త్వము, "ఇది అది కాదు" అని ప్రథమావిభక్తితో భేదము చెప్పబడినది.

సంయుక్త వ్యవహార హేతుస్సంయోగః, సర్వద్రవ్యవృత్తిః.

సంయుక్తవ్యవహారము అనగా "ఇవి కలిసి యున్నవి" అని వ్యవహరించుట. దానికి, అసాధారణ హేతువైనది సంయోగము. వేరుగా నున్న వస్తువులు కలియుట సంయోగము. సంయోగసంబంధముతో కలిసినవి సంయుక్తములు. సంయోగము ద్రవ్యములకే పరస్పరసంబంధము కాని ఇతరములకు కాదు. ఇది అన్ని ద్రవ్యములలో ఉండును.

గమనిక:- సంయోగము అభిఘాతము, నోదనము అని రెండు విధములు. శబ్దమును పుట్టించు సంయోగము అభిఘాతము = కొట్టుట. శబ్దజనకము గాని సంయోగము నోదనము = ఒత్తుట.

సంయోగము అవ్యాప్యవృత్తి.

నువ్వులలో నూనె వ్యాప్యవృత్తి = వ్యాపించి యుండును. కాని సంయోగము అవ్యాప్యవృత్తి అనగా అది ఉండు ప్రదేశమునంతా వ్యాపించి యుండదు. వృక్షమున నుండు కపిసంయోగము వృక్షమంతా వ్యాపించి యుండదు, ఏదో కొమ్మపై నుండును. కాని వృక్షః కపిసంయోగీ = వృక్షము కపిసంయోగము గలది అని వ్యవహారము.

సంయోగనాశకో గుణో విభాగః, సర్వద్రవ్యవృత్తిః.

సంయోగమును నశింపజేయు గుణము విభాగము. ఏదైనా ఒక వస్తువులో కదలిక ఏర్పడగానే దానికి అంతవరకున్న ప్రదేశాదులతో విభాగము కలుగును. విభాగముతో దానికి పూర్వమున్న సంయోగము నశించును, మరియు మరొక దేశముతో సంబంధము పుట్టును. ఇలా క్రియవలన వస్తువులో 1.విభాగము 2.పూర్వ సంయోగనాశము, 3.ఉత్తర సంయోగోత్పత్తి అనునవి క్రమముగా అతిసూక్ష్మసమయములోనే జరిగిపోవును. ఇలా విభాగము వస్తువుల కంతవరకున్న సంయోగాన్ని నశింపజేయును. ఇది సకల ద్రవ్యములలో నుండు గుణము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పరాపరవ్యవహారాసాధారణకారణే పరత్వాపరత్వే, పృథివ్యాదిచతుష్టయమనోవృత్తినీ. తే ద్వివిధే, దిక్కృతే కాలకృతే చేతి. దూరస్థే దిక్కృతం పరత్వమ్. సమీపస్థే దిక్కృతమపరత్వమ్. జ్యేష్ఠే కాలకృతం పరత్వమ్. కనిష్ఠే కాలకృత మపరత్వమ్.

పరవ్యవహారము అనగా "ఇది పరము = దూరముగా ఉన్నది, వీడు పరుడు = పెద్దవాడు" అను వ్యవహారము. దీనికి అసాధారణకారణమైనది పరత్వము. అపరవ్యవహారము అనగా "ఇది అపరము = దగ్గరలో ఉన్నది, వీడు అపరుడు = చిన్నవాడు" అను వ్యవహారము. దీనికి ముఖ్యకారణమైనది అపరత్వము. ఇవి పృథివీజలతేజోవాయువులు మరియు మనస్సు వీటిలో నుండును. నుండును.

దేశకాలముల ననుసరించి అవి ఒక్కొక్కటి రెండువిధములు. దేశము ననుసరించి దూరముగా నున్నది పరము. దానిలో పరత్వగుణము ఉండును. కాలము ననుసరించి వయసులో పెద్దవాడు పరుడు. వానిలో పరత్వగుణ ముండును. అలాగే దేశము ననుసరించి సమీపములో నున్నది అపరము. దాని యందు అపరత్వము ఉండును. కాలము ననుసరించి వయసులో చిన్నవాడు అపరుడు. వానియందు అపరత్వము ఉండును. ఇవి సాపేక్షములు. "దీని కన్న అది దూరము, వీని కన్న వాడు పెద్ద" ఇలా పరత్వాపరత్వములు వ్యవహరింపబడును.

ఆద్యపతనాసమవాయికారణం గురుత్వమ్, పృథివీజలవృత్తి.

మొట్టమొదటి పతనమునకు అసమవాయికారణము గురుత్వము. చెట్టు నుండి జారిన పండు క్రిందపడును. అలా క్రిందపడుటే పతనము. అది చెట్టునుండి భూమివరకు అనేకపతనక్రియలయొక్క పరంపర. వాటిలో మొట్టమొదటి పతనక్రియ కలుగుటకు పండులోని గురుత్వగుణము = బరువు కారణము. గురుత్వము పృథివీజలములలోనే యుండును. ఉల్క, నిప్పురవ్వ మొదలగునవి క్రిందపడుటకు తేజస్సుతో కలిసియున్న పార్థివభాగములోని గురుత్వము కారణము.

[17]పతనక్రియకు 1.సంయోగము 2.వేగము, 3.ప్రయత్నము ఇవి ప్రతిబంధకములు.

1. పండులో పతనకారణమైన గురుత్వము మొదటినుండే యుండును. కాని పండుకు తొడిమతోటి సంయోగము అచట పతనప్రతిబంధకమై యున్నది. గాలితో, పక్షులతో, కర్రతో కొట్టుటతో, ఆ సంయోగము నశించినవెంటనే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గురుత్వము పతనక్రియను కలిగించును.

2. ధనుస్సునుండి ప్రయోగించబడిన బాణములో పుట్టిన వేగము ఉన్నంతవరకు బాణము క్రిందపడదు. అచట వేగము పతనప్రతిబంధకము. వేగము తగ్గగానే గురుత్వమువలన అది క్రిందపడును.

3. పక్షులు రెక్కలతో ప్రయత్నించినందున క్రిందపడవు. వాటి ప్రయత్నము పతన ప్రతిబంధకము.

ఆద్యస్యందనాసమవాయికారణం ద్రవత్వమ్, పృథివీజలతేజోవృత్తి.

మొట్టమొదటి స్యందనమునకు అనగా స్రవించుటకు అసమవాయికారణము ద్రవత్వగుణము. జలము మొదలగు ద్రవపదార్థములు స్రవించును. మొట్టమొదటగా అవి స్రవించుటకు కారణము ద్రవత్వగుణము. ఇది పృథివి, జలము, తేజస్సు అను ద్రవ్యములలో నుండును.

తద్ద్వివిధం, సాంసిద్ధికం నైమిత్తికం చేతి. సాంసిద్ధికం జలే, నైమిత్తికం పృథివీతేజసోః. పృథివ్యాం ఘృతాదావగ్నిసంయోగజం ద్రవత్వమ్, తేజసి సువర్ణాదౌ.

1. సాంసిద్ధికము 2. నైమిత్తికము అని ద్రవత్వము రెండు విధములు. సాంసిద్ధికమైన ద్రవత్వము, జలమునం దుండును. నైమిత్తికము = అగ్నిసంయోగము వలన గలిగిన ద్రవత్వము, పృథివీతేజస్సులం దుండును. పృథివియందు - నెయ్యి, లక్క మొదలగువాటియందు - అగ్నిసంయోగముతో ద్రవత్వము పుట్టును. తేజస్సున సువర్ణాదిధాతువులలో అగ్నిసంయోగమువలన ద్రవత్వము పుట్టును.

చూర్ణాదిపిండీభావహేతుర్గుణః స్నేహః, జలమాత్రవృత్తిః.

చూర్ణాదిపిండీభావము అనగా పిండి మొదలగునవి ముద్దయగుట. దీనికి ముఖ్యకారణము స్నేహగుణము. ఇది కేవలము జలమునందే యుండును. తైలాదులలోనూ జలసంబంధమువలననే స్నేహముండును.

శ్రోత్రగ్రాహ్యో గుణశ్శబ్దః, ఆకాశమాత్రవృత్తిః. స ద్వివిధః ధ్వన్యాత్మకో వర్ణాత్మకశ్చేతి. తత్ర ధ్వన్యాత్మకో భేర్యాదౌ. వర్ణాత్మకః సంస్కృతభాషాదిరూపః.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శ్రవణేంద్రియముచే తెలియదగు గుణము శబ్దము. ఇది కేవలము ఆకాశ ములోనే యుండు గుణము. ధ్వని, వర్ణము అని శబ్దము రెండు విధములు. భేరీ మృదంగాదిశబ్దము ధ్వనిరూపము. సంస్కృతాదిభాషారూపమైనది వర్ణాత్మకశబ్దము.

[18]శబ్దము సంయోగముతో విభాగముతో మరియు శబ్దముతోనూ పుట్టును. భేరీ దండాదుల అభిఘాతసంయోగము, కంఠతాల్వాదుల అభిఘాతసంయోగము వీటితో క్రమముగ ధ్వనివర్ణాత్మకశబ్దములు పుట్టును. వెదురు మొదలగువాటిని విరుచునప్పుడు ఆ విభాగముతో శబ్దము పుట్టును. శబ్దము పుట్టిన ప్రదేశము నుండి శబ్దముతో శబ్దము, దానితో మరొక శబ్దము ఇలా తరంగరూపమున శబ్దపరంపర కలుగును. అచట రెండవ శబ్దము మొదలు అన్ని శబ్దములు శబ్దజములు.

సర్వవ్యవహారహేతుః జ్ఞానం బుద్ధిః. సా ద్వివిధా, స్మృతి రనుభవ శ్చేతి.

టీ:- 'అర్థం బుద్ధ్వా శబ్దరచనా' అను న్యాయముచే ఏ విషయము అయినా మొదట తెలిస్తేనే దాన్ని గురించి వ్యవహరించుట =మాట్లాడుట కుదురును. పదార్థ జ్ఞానము పదార్థవ్యవహారమునకు కారణమగును. కాగా అన్నిరకములైన వ్యవహారములకు కారణమైనది జ్ఞానము = బుద్ధి. అది స్మృతి, అనుభవము అని రెండు విధములు.

సంస్కారమాత్రజన్యం జ్ఞానం స్మృతిః.

ఇచట మాత్రపదమునకు "సంస్కారేతరాజన్యము అని యర్థము. సంస్కారమునకన్న వేరేదానితో కలుగని, సంస్కారముతో కలుగునట్టి జ్ఞానము స్మృతి = స్మరణ, అని స్మృతిలక్షణము."

గమనిక:- మొదట ఒక వస్తువును ప్రత్యక్షాదిప్రమాణములతో చూచి, విని, రుచి చూచి ఇలా తెలుసుకొనుట అనుభవము. [19]ఉపేక్షాత్మకము గాని - అనగా సరిగా మనసుపెట్టక, అశ్రద్ధతో ఏదో అలా అని గాక, శ్రద్ధగా కలిగిన,- అనుభవముతో ఆత్మయందు సంస్కారము ముద్రవలె ఏర్పడును. దానితో కాలాంతరమున ఆ వస్తుస్మరణ = తలంపు కలుగును. ఆత్మలో ఆ సంస్కార మున్నంతవరకే ఆ వస్తుస్మృతి గలుగును. మాటిమాటికి చూచుట, వినుట, స్మరించుట మొదలగు వాటివలన, సంస్కారము దృఢమై త్వరగా స్మృతి కలుగును. పాఠములను శ్రద్ధగా వినుట, వల్లించుట, చింతన చేయుట, వీటితో సంస్కారము గట్టిపడును. ఒకసారి కలిగిన అనుభవము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గూడ ఒక్కొక్కపుడు దృఢతరసంస్కారమును కలిగించును. అందువలననే చిన్నతనంలో జరిగిన సంఘటనలు కొన్ని ఎంతోకాలమువరకూ స్మరణకు వచ్చుచుండును. స్మరణకు = జ్ఞాపకము చెసుకొనుటకు, కావలసినది సంస్కారము. అనుభవము లేకున్ననూ, కలిగిన సంస్కారము మాసిపోయిననూ స్మృతి కలుగదు.

ఇదివరకు చూచినదాన్ని మళ్లీ చూచినప్పుడు "వాడే వీడు, అదే ఇది" అని గుర్తింపు = ప్రత్యభిజ్ఞ కలుగును.

దీనికీ సంస్కారము కారణమే. కాని దానితోబాటు "మళ్లీ చూచుట" అవసరమైనందువల్ల ఇంద్రియములు కూడ కారణములే. కాగా, ప్రత్యభిజ్ఞ సంస్కారమాత్రజన్యము గాదు. కావున స్మృతిలక్షణమునకు అచట అతివ్యాప్తి లేదు.

తద్భిన్నం జ్ఞానమనుభవః. స ద్వివిధః యథార్థోఽ యథార్థశ్చేతి.

స్మృతికన్న వేరైన జ్ఞానము అనుభవము. ఇది యథార్థమనీ, అయథార్థమనీ, రెండువిధములు.

గమనిక:- ప్రతివస్తువులో దాని ప్రత్యేకధర్మము విశేషణమై యుండును. ఆ ధర్మమునకు ఆ వస్తువు విశేష్యమగును. ఉదా:- మానవునిలో మానవత్వము విశేషణ ధర్మము. దానికి మానవుడు విశేష్యము. మానవత్వము గలవాడు మానవుడు. అలాగే ఘటత్వము గలది ఘటము, పటత్వము గలది పటము. ఇలా ప్రతి వస్తువూ ఒక ప్రత్యేకధర్మము గలదిగా నుండును.

మరియు ఒక వస్తువు మరొకదానికి విశేషణమై యుండును. "దండము గలవాడు పురుషుడు" అనునపుడు దండము విశేషణము; పురుషుడు విశేష్యము. ఇలా ధర్మములుగాని, వస్తువులుగాని, మరొకదానిలో=విశేష్యమున విశేషణములై యుండుట వస్తుస్థితి.

జ్ఞానమునకు విషయముండును గదా. ఆ విషయము విశేష్యము, విశేషణము, సంబంధము అని మూడు విధములు. వస్తుస్థితిలో విశేష్యమున, ఏది విశేషణమై యుండునో, దాని జ్ఞానములోనూ, విశేష్యమున అదే విశేషణముగా, అద్దములో బింబమువలె భాసించినచో ఆ జ్ఞానము యథార్థమగును.

తద్వతి తత్ప్రకారకోఽనుభవో యథార్థః. స ఏవ ప్రమేత్యుచ్యతే. యథా రజతే ఇదం రజతమితి.

ఉన్నది ఉన్నట్లుగా, లేనిది లేనట్లుగా కలిగిన జ్ఞానము యథార్థము. ఇదియే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రమ యనబడును.

తత్= విశేషణము, అది గల విశేష్యము తద్వత్తు. తద్వతి= అట్టి విశేష్యమున, తత్ప్రకారకః = అవిశేషణము ప్రకారముగా భాసించిన అనుభవము యథార్థము.

ఉదా:- ఎదురుగా రజతము = వెండి ఉన్నది. అనగా, రజతత్వమను విశేషణముగల రజతమను విశేష్యమున్నది. దానిని చూచినపుడు ఇది రజతము = ఇది రజతత్వము గలది అను జ్ఞానము కలిగినచో అది యథార్థము. అనగా ఆ జ్ఞానమున, రజతము విశేష్యమై అచట రజతత్వము విశేషణమై భాసించినచో అది యథార్థానుభవ మగును.

వస్తుతః = వస్తుస్థితి ననుసరించి, - వస్తువు ఎలా ఉంటే అలా — అర్థానుసారియైన జ్ఞానము యథార్థమని భావము. దండమును ధరించిన పురుషుణ్ణి చూచినపుడు కలిగిన, "దండముగలవాడు పురుషుడు" అను జ్ఞానము యథార్థము.

తదభావవతి తత్ప్రకారకోఽనుభవోఽయథార్థః. సైవాప్రమే త్యుచ్యతే, యథా శుక్తౌ ఇదం రజతమితి.

ఎదురుగా ఉన్న దొకటైతే మరొకటిగా, మరియు "అది లేనిచోట అది ఉన్నట్లుగా" కలిగిన జ్ఞానము అయథార్థము. ఈ జ్ఞానమున తదభావవత్తు = అది లేనిది విశేష్యముగా, తత్తు = అది ప్రకారముగా భాసించును. తదభావవతి = వస్తుతః ఆ విశేషణములేని విశేష్యమున, తత్ప్రకారకః = ఆ విశేషణము ప్రకారముగా భాసించిన అనుభవము అయథార్థము. అర్థానుసారి కాని జ్ఞానము ఇది. ఇదే అప్రమ అనగా భ్రమ.

ఉ:- శుక్తిని = ముత్యపుచిప్పను చూచితే "ఇది రజతము" అను జ్ఞానము కలిగినచో అది అయథార్థము. శుక్తియందు శుక్తిత్వధర్మ ముండును, రజతత్వ ముండదు. కాని "ఇది రజతము" అను జ్ఞానములో రజతత్వము లేని శుక్తి విశేష్యముగా, రజతత్వము ప్రకారముగా భాసించినది. కావున ఆ జ్ఞానము అయథార్థానుభవము.

యథార్థానుభవశ్చతుర్విధః, ప్రత్యక్షానుమిత్యుపమితిశాబ్దభేదాత్. తత్కరణమపి చతుర్విధమ్, ప్రత్యక్షానుమానోపమానశబ్దభేదాత్.

యథార్థానుభవము, 1.ప్రత్యక్షము, 2.అనుమితి, 3.ఉపమితి, 4.శాబ్దము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అని నాలుగు విధములు. ఆ అనుభవమునకు కరణములు క్రమముగా 1.ప్రత్యక్షము, 2.అనుమానము, 3.ఉపమానము, 4.శబ్దము అని నాలుగు విధములు.

యథార్థానుభవము ప్రమ. అట్టి ప్రమకు కరణమైనది ప్రమాణము. ప్రమాకరణత్వము ప్రమాణలక్షణము. కాగా పైనాలుగు ప్రమాణము లగును.

అసాధారణం కారణం కరణమ్.

కార్యసామాన్యమునకు కారణమైనది సాధారణకారణము. [20]ఈశ్వరాదృష్టదేశకాలములు సాధారణకారణములు. ఈశ్వరేచ్ఛ లేనిదే ఏ కార్యమును కలుగదు. కావున ప్రతికార్యమునకు ఈశ్వరుడు కారణము. జీవకోటిపుణ్యాపాపముల ననుసరించియే ప్రతికార్యము సృజింపబడుచున్నది. కావున పుణ్యాపాపరూపమైన అదృష్టము గూడ కార్యసామాన్యమునకు కారణము. అలాగే, ప్రతి వస్తువూ ఎక్కడ బడితే అక్కడ, ఎప్పుడు బడితే అప్పుడూ పుట్టదు. దానికి నిర్దిష్టమైన చోటనే, అలాటి సమయముననే అది పుట్టును. కావున దేశము, కాలము ప్రతి కార్యమునకు కారణములు. ఇవి కార్యసామాన్యమునకు సాధారణకారణములు. ఇవికాక ఆ యా ప్రత్యేకకార్యమునకు మాత్రమే అవసరమైన కారణములు ఆ యా కార్యమునకు అసాధారణకారణము లగును.

అట్టి అసాధారణకారణములలో ముఖ్యవ్యాపారమును నిర్వహించు కారణము కరణము.

కార్యనియతపూర్వవృత్తి కారణమ్. యథా ఘటాదికం ప్రతి దండాది.

"కార్యోత్పత్తికి పూర్వము తప్పక ఉండునది కారణము. కారణమైనది కార్యమునకన్న పూర్వము నియతముగా - తప్పక - ఉండవలె.

ఉ:- ఘటమునకు మట్టి, చక్రము, దండము, కుమ్మరి మొదలగునవి కారణములు. ఇవి ఘటమునకే కారణము లైనందున అసాధారణకారణములు. వీటిలో చక్రభ్రమణ మను వ్యాపారమును నిర్వహించు దండము ఘటమునకు కరణ మగును. దీనికి ఈశ్వరాదృష్టాదులు సాధారణకారణము లగును.

ఇలాగే ప్రతికార్యమునకూ సాధారణకారణములు, అసాధారణకారణము లుండును. వీటిలో వ్యాపారముగలది కరణమగును.

కార్యం ప్రాగభావప్రతియోగి.

టీ:- ప్రాగభావమునకు ప్రతియోగియైనది కార్యము అని కార్యలక్షణము. ప్రాక్ = వస్తువు పుట్టక ముందు ఉండు దాని అభావము ప్రాగభావము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రతి అభావమునకు ప్రతియోగి యుండును. "లేదు" అనునది అభావము. ఏది లేదో అది ఆ భావమునకు ప్రతియోగి అని నియమము. కాగా ఇంతవరకు లేనిది ఇపుడు పుట్టబోయేది ప్రాగభావమునకు ప్రతియోగి యగును. అదే కార్యము.

కారణం త్రివిధం సమవాయ్యసమవాయినిమిత్తభేదాత్.

1.సమవాయికారణము 2.అసమవాయికారణము. 3.నిమిత్తకారణము అని కారణములు మూడువిధములు.

యత్సమవేతం కార్య ముత్పద్యతే తత్సమవాయికారణమ్. యథా తంతవః పటస్య. పటశ్చ స్వగతరూపాదేః.

గమనిక:- ధర్మములుగాని, వస్తువులుగాని, ఒకచోట ఏదో ఒక సంబంధముతో నుండును. ఉన్న వస్తువు ఆధేయము, అది ఎచట నున్నదో అది ఆధారము. వాటి సంబంధములు 1. సంయోగము 2. సమవాయము. 3. స్వరూపము అనునవి ముఖ్యములు.

1. ద్రవ్యము మరొక ద్రవ్యములో సంయోగసంబంధముతో నుండును.

ఉ:- ఘటములో జలము సంయోగసంబంధముతో నుండును.

2. గుణములు, క్రియలు, గోత్వాదిజాతులు తమ తమ ఆశ్రయములలో, అవయవి తన అవయవములలో సమవాయసంబంధముతో నుండును. అలా సమవాయసంబంధముతో నుండునది = సమవేతము.

3. అభావము స్వరూపసంబంధముతో తన ఆశ్రయమున నుండును.

కార్యము ఏ కారణమున సమవాయసంబంధముతో ఉంటూ పుట్టునో ఆ కారణము దానికి సమవాయికారణమగును.

ఉ:- తంతువులు = దారములు, వస్త్రమునకు సమవాయికారణము. వస్త్రమునకు దారములు, కండె, మగ్గము మొదలగునవి కారణములు. వీటిలో తంతువులందు వస్త్రము సమవాయసంబంధముతో పుట్టును. (వస్త్రము అవయవి. అది అవయవములైన తంతువులలో సమవాయముతో నుండును.) కాగా వస్త్రమునకు తంతువులు సమవాయికారణము. వస్త్రరూపమునకు వస్త్రము సమవాయికారణము. రూపము గుణము. అది వస్త్రమున సమవాయముతో ఉంటూ పుట్టును. ఇలాగే గుణక్రియలన్నింటికీ ఆశ్రయద్రవ్యము, అవయవికి అవయవములు, సమవాయికారణ మగును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కార్యేణ కారణేన వా సహైకస్మిన్నర్థే సమవేతం సత్ కారణ మస మవాయి కారణమ్. యథా తంతుసంయోగః పటస్య. తంతురూపం పటరూపస్య చ.

1. కార్యేణ సహైకస్మిన్నర్థే సమవేతం సత్ కారణం అసమవాయి కారణమ్.

2. "కారణేన సహైకస్మిన్నర్థే సమవేతం సత్ కారణం అసమవాయికార ణమ్" అని అసమవాయికారణమునకు లక్షణములు రెండు.

తన కార్యముతో సహ ఒకేచోట సమవాయసంబంధముతో నుండు కారణము అసమవాయికారణము. కార్యకారణములు రెండూ మరోచోట సమవాయముతో నుండినచో ఆ కారణము ఆ కార్యమునకు అసమవాయికారణ మగునని భావము.

ఉ:- వస్త్రమునకు తంతుసంయోగము - మగ్గముతో దారములు ఒకదా నితో మరొకటిగా కలియుట - అసమవాయికారణము. వస్త్రము అవయవి గావున అవయవములైన తంతువులతో సమవాయముతో నుండును. తంతు సంయోగము గుణముగాన తంతువులలో సమవాయముతో నుండును. కాగా తంతుసంయోగము పటమునకు అసమవాయికారణ మగును.

2. కారణముతో అనగా తనకార్యముయొక్క సమవాయికారణముతో సహ ఒకేచోట సమవాయముతో నుండు కారణము ఆ కార్యమునకు అసమవాయి కారణ మగును. కారణము మరియు దాని కార్యమునకు సమవాయికారణము రెండూ ఒకచోట సమవాయసంబంధముతో ఉండవలెను.

ఉ:- పటరూపమునకు తంతురూపము అసమవాయికారణము. కారణమైన తంతు రూపము, తనకార్యమైన పటరూపముయొక్క సమవాయికారణమైన పటముతో సహ, ఒకే చోట = తంతువులలో, సమవాయసంబంధముతో నుండును. తంతురూపము గుణము గావున తంతువులలో సమవాయముతో నుండును. పటము అవయవి గావున, అవయవములైన తంతువులలో సమవాయముతో నుండును. కారణమైన తంతురూపము, మరియు దాని కార్యమైన పటరూపమునకు సమవాయికారణము = పటము, ఒకే చోట = తంతువులలో సమవాయముతో నుండును..

1. ఈ విధంగా ద్రవ్యసామాన్యమునకు అవయవములు సమవాయికారణ మైతే అవయవసంయోగము మొదటి లక్షణము ననుసరించి అసమవాయికారణ మగును.

2. అవయవిగుణములైన రూపాదులకు అవయవగుణములైన రూపాదులు రెండవ లక్షణము ననుసరించి అసమవాయికారణ మగును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తదుభయభిన్నం కారణం నిమిత్తకారణమ్. యథా తురీవేమాదికం పటస్య.

సమవాయికారణము, అసమవాయికారణము వీటికన్న ఇతరములైన కారణము లన్నీ ఆ కార్యమునకు నిమిత్తకారణములు. ప్రతికార్యముయొక్క కారణసామగ్రిలో ఒకటి సమవాయికారణము, మరొకటి అసమవాయికారణము, మిగతావి నిమిత్తకారణము లగును.

ఉ:- పటమునకు సమవాయికారణము = తంతువులు, అసమవాయికారణము తంతుసంయోగము, తదితరములు = కండె, వాయదండము, నేయువాడు, నిమిత్తకారణములు.

తదేతత్త్రివిధకారణమధ్యే యదసాధారణకారణం తదేవ కరణమ్.

పైమూడు విధములైన కారణములలో ఏది కార్యోత్పత్తికి, కావలసిన, వ్యాపారముగల అసాధారణకారణమో అదే కరణము. కరణము ఒక పని చేయుచూ తద్వారా కార్యమును పుట్టించునని భావము.

ఉ:- దండము చక్రమును త్రిప్పుచూ తద్వారా ఘటమును ఉత్పత్తిజేయును. అలా కారణము కలిగించిన చక్రభ్రమణాదులు - "ద్వారా" అని చెప్పబడునవి-వ్యాపారములు.

కాగా పుట్టునది కార్యము. కార్యోత్పత్తికి కావలసినవి కారణములు. ఆ యా ప్రత్యేకకార్యమునకు కావలసిన అసాధారణకారణములలో ఏది వ్యాపారముగలదో అది కరణము. ప్రమకు అలా కరణమైనది ప్రమాణము అని ప్రకారణార్థము.

తత్ర ప్రత్యక్షజ్ఞానకరణం ప్రత్యక్షమ్.

పై నాలుగు ప్రమాణములలో, ప్రత్యక్షజ్ఞానమునకు కరణమైనది ప్రత్యక్ష ప్రమాణము.

గమనిక:- ప్రత్యక్షమని, జ్ఞానమునకూ కరణమునకూ ఒకే పేరు.

ఇంద్రియార్థసన్నికర్షజన్యం జ్ఞానం ప్రత్యక్షమ్.

ఇంద్రియములకూ వాటి విషయములైన అర్థములకూ ఏర్పడిన సంబంధముతో కలుగు జ్ఞానము ప్రత్యక్షజ్ఞానము.

గమనిక:- 1.ఘ్రాణము, 2.జిహ్వ, 3.చక్షుస్సు, 4.త్వక్, 5.శ్రోత్రము మరియు 6.మనస్సు ఇవి ఆరు జ్ఞానేంద్రియములు. గంధాదులు వీటి యర్థములు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇంద్రియములకు అర్థములకు సంబంధము = సన్నికర్ష ఏర్పడినపుడు గలిగిన జ్ఞానము ప్రత్యక్షము.

1. ఘ్రాణము	--	పృథివికి	సంబంధించినది	గంధమును గ్రహించును.
2. జిహ్వ	—	జలమునకు	"	రసమును గ్రహించును.
3. చక్షుస్సు	--	తేజస్సుకు	"	రూపమును గ్రహించును.
4. త్వక్	—	వాయువుకు	"	స్పర్శను గ్రహించును.
5. శ్రోత్రము	—	ఆకాశమునకు	"	శబ్దమును గ్రహించును.
6. మనస్సు	—	స్వతంత్రద్రవ్యము	"	బుద్ధి సుఖదుఃఖేచ్ఛాద్వేష యత్నములను గ్రహించును.

కాగా ఈ ఆరు ఇంద్రియములతో గలుగు గంధాదిజ్ఞానము ప్రత్యక్షము. చక్షు రింద్రియముతో ద్రవ్యప్రత్యక్షము గూడ కలుగును. ఆ ద్రవ్యమున రూపము, మహత్త్వము, ఆలోకసంయోగము అనగా వెలుతురుతో సంబంధము ఉండాలి. అపుడే చక్షురింద్రియము అట్టి ద్రవ్యమును గ్రహించజాలును, మరియు అట్టి ద్రవ్యమున నుండు సంఖ్యా పరిమాణ పృథక్త్వ సంయోగ విభాగ పరత్వాపరత్వ ద్రవత్వ స్నేహములనే గుణములను, క్రియలను, గ్రహించజాలును. మహత్త్వములేని పరమాణువులను, అలాగే వెలుతురు తగలనివాటినీ చక్షుస్సు గ్రహించజాలదు.

త్వగింద్రియము గూడ ఒక్క రూపాన్ని విడిచి, చక్షురింద్రియము గ్రహించువాటన్నిటినీ, మరియు స్పర్శను, స్పర్శగల ద్రవ్యాన్నీ గ్రహించును. మనస్సు జ్ఞానము, ఇచ్ఛ మొదలగు గుణములను, వాటి సంబంధముతో "అహం జ్ఞానీ, అహం సుఖీ" అనురీతిని ఆత్మప్రత్యక్షమునూ కలిగించును.

కాని వాయువు, ఆత్మ ఇవి అనుమానగమ్యములేగాని ప్రత్యక్షములు కావనీ, ఒక్క చక్షురింద్రియము తప్ప మిగతా ఇంద్రియములు ద్రవ్యగ్రాహకములు కావనీ ప్రాచీన సంప్రదాయము. ఈ ఇంద్రియములలో చక్షురింద్రియము మాత్రము తేజస్సంబంధి యైనందున కన్ను తెరువగానే - స్విచ్చు నొక్కగానే టార్చ్‌లైట్ నుండి వెలువడిన కాంతివలె - సుదూరమున నున్న ద్రవ్యములతోనూ అతివేగంగా కలియజాలును. నీటియడుగున నున్న చేప మొదలగు వాటితోనూ అది కలియజాలును.

మిగత ఇంద్రియములు తమదగ్గరికి వచ్చిన వాటితోనే కలియజాలును. వాయువుతో తన దగ్గరకు వచ్చిన గంధమును ఘ్రాణము, నాలుకపై వేసుకొన్న భక్ష్యాదుల రుచిని జిహ్వ, శరీరమునకు తగిలిన వస్తువుల స్పర్శను త్వగింద్రియము, శబ్దోత్పత్తిదేశము నుండి తరంగములుగా పుట్టుచు చెవిలో పుట్టిన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శబ్దమును శ్రవణేంద్రియము, ఆత్మయందు బుట్టిన సుఖదుఃఖాదులను మనస్సు గ్రహించును.ఇలా ఇంద్రియములతో ఏదో విధముగా సంబంధము కలిసినప్పుడే, అర్థముల ప్రత్యక్షము గలుగును.

తద్ద్వివిధం నిర్వికల్పకం, సవికల్పకం చేతి. తత్ర నిష్ప్రకారకం జ్ఞానం నిర్వికల్పకం, కించిదిదమితి వస్తుమాత్రావగాహి. సప్రకారకం జ్ఞానం సవికల్పకమ్. యథా డిత్థోఽయం బ్రాహ్మణోఽయం శ్యామోఽ యం పాచకోఽయమితి.

టీ:- 1. నిర్వికల్పకము, 2. సవికల్పకము అని ప్రత్యక్షము రెండు విధములు. వికల్పము = విశేషణము.

1. వస్తువును చూడగానే అదేమిటో అదెక్కడున్నదో స్పష్టంగా తెలియక "ఇదేదో ఒకటి" అను వస్తుమాత్రప్రత్యక్షము నిర్వికల్పకము. ఈ జ్ఞానములో "ఇది విశేషణము, ఇది విశేష్యము" అన్న ఆకళింపు ఉండదు. అందుకే నిష్ప్రకారకమైన - విశేషణము నవగాహించని - జ్ఞానమిది.

2. సప్రకారకము = విశేషణమును అవగాహించు ప్రత్యక్షజ్ఞానము సవికల్పకము. విశేష్యముంటేనే విశేషణముండేది. ఆ రెండుంటే వాటికి సంబంధము గూడ నుండును. కాగా విశేషణవిశేష్యసంబంధముల నవగాహించు ప్రత్యక్షజ్ఞానము సవికల్పకమని తాత్పర్యము. మొదటి జ్ఞానము "ఏదో యొకటి" అను నిర్వికల్పకము. తర్వాత అదేమిటో ఎక్కడ నున్నదో తెలిసి "ఇది ఘటము", "ఘటము భూతలముపై నున్నది" అను రీతిగా సవికల్పకజ్ఞానము గలుగును.

ఉ:- ఇతడు డిత్థుడు = డిత్థనామము గలవాడు, ఇతడు బ్రాహ్మణుడు = బ్రాహ్మణత్వజాతి గలవాడు, ఇతడు శ్యాముడు = నల్లని రూపము - గుణము - కలవాడు, ఇతడు పాచకుడు = వంట - క్రియకల - వాడు అను, క్రమముగా. సంజ్ఞా జాతి గుణ క్రియలు విశేషణములుగా గల ప్రత్యక్షములు సవికల్పములు అగును.

ప్రత్యక్షజ్ఞానహేతురింద్రియార్థసన్నికర్షః షడ్విధః.

సంయోగః, సంయుక్తసమవాయః, సంయుక్తసమవేతసమవాయః, సమవాయః, సమవేతసమవాయః, విశేషణవిశేష్యభావశ్చేతి.

ఇంద్రియములకూ అర్థములకూ ఉన్న సంబంధము = సన్నికర్ష ఆరు విధములు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1. సంయోగము. ఇంద్రియములన్నీ ద్రవ్యములే అయినందున అవి గ్రహించు విషయములు గూడ ద్రవ్యములైనప్పుడు ఆ రెంటి సంబంధము సంయోగమగును.

2. సంయుక్తసమవాయము. అట్టి ద్రవ్యములలో నుండు గుణాదులకు ఇంద్రియములతోటి సంబంధము సంయుక్తసమవాయము.

3. అట్టి గుణాదులలో సమవాయముతో నున్న జాతి మొదలగు వాటికి, ఇంద్రియములతో సంయుక్తసమవేతసమవాయము సంబంధము.

4. ఇంద్రియములకూ తనయందు సమవాయముతో నుండు గుణాదులకూ సన్నికర్ష సమవాయము.

5. ఆ గుణములలో సమవాయముతో నుండు జాతులకు ఇంద్రియములతో సమవేత సమవాయము సన్నికర్ష.

6. అభావప్రత్యక్షమున విశేషణత లేదా విశేష్యత సంబంధము.

చక్షుషా ఘటప్రత్యక్షజననే సంయోగః సన్నికర్షః.

ఘటరూపప్రత్యక్షే సంయుక్తసమవాయః, చక్షుస్సంయుక్తే ఘటే రూపస్య సమవాయాత్.

రూపత్వసామాన్యప్రత్యక్షే సంయుక్తసమవేతసమవాయః సన్నికర్షః. చక్షుస్సంయుక్తే ఘటే రూపం సమవేతం, తత్ర రూపత్వస్య సమవాయాత్.

1. చక్షురింద్రియముతో ఘటము ప్రత్యక్షమగునపుడు సంయోగము సన్నికర్ష. చక్షురింద్రియము తేజోద్రవ్యము, ఘటము పృథివీద్రవ్యము, ద్రవ్యములకు సంబంధము సంయోగము. కావున నిట ఇంద్రియార్థసన్నికర్ష సంయోగమగును.

2. అట్టి ఘటమునందుండు రూపము యొక్క ప్రత్యక్షమున సంయుక్త సమవాయము సన్నికర్ష. చక్షురింద్రియఘటములకు సంయోగము సంబంధము. కావున ఘటము చక్షుస్సంయుక్తమైనది. అట్టి ఘటమునందు రూపము గుణమైనందున సమవాయసంబంధముతో నుండును. కాగా చక్షుస్సునకు ఘటరూపమ్మునకు ఉండు సంబంధము సంయుక్త సమవాయము.

3. అట్టి రూపమునందుండు రూపత్వజాతి ప్రత్యక్షమున సంయుక్త సమవేత సమవాయము సన్నికర్ష. చక్షుస్సంయుక్తమైన ఘటమునందు సమవాయముతో నుండు రూపము సంయుక్తసమవేత మగును. అక్కడ రూపత్వము జాతి గావున సమవాయముతో నుండును. కాగా చక్షుస్సుకు రూపత్వమునకు పరంపరాసంబంధము సంయుక్తసమవేతవాయము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శ్రోత్రేణ శబ్దసాక్షాత్కారే సమవాయః సన్నికర్షః. కర్ణవివరవృత్త్యాకాశస్య శ్రోత్రత్వాత్, శబ్దస్యాకాశగుణత్వాత్, గుణగుణినో స్సమవాయాత్. శబ్దత్వసాక్షాత్కారే సమవేతసమవాయః సన్నికర్షః, శ్రోత్రసమవేతే శబ్దే శబ్దత్వస్య సమవాయాత్.

4. శ్రవణేంద్రియముచే శబ్దము ప్రత్యక్షమగునపుడు, శ్రవణేంద్రియశబ్దములకు సమవాయము సన్నికర్ష. కర్ణవివరమునం దున్న ఆకాశమే శ్రవణేంద్రియము. శబ్దము ఆకాశగుణము. గుణము తన ఆశ్రయమున సమవాయసంబంధముతో నుండును. కావున ఆ రెంటి సంబంధము సమవాయము.

5. అట్టి శబ్దమున నుండు శబ్దత్వజాతియొక్క ప్రత్యక్షమున సమవేత సమవాయము ఇంద్రియార్థసన్నికర్ష. శ్రవణేంద్రియసమవేతమైన శబ్దమునందు శబ్దత్వము జాతి గావున సమవాయములో నుండును.

అభావప్రత్యక్షే విశేషణవిశేష్యభావః సన్నికర్షః. "భూతలం ఘటాభావవత్" ఇత్యత్ర చక్షుస్సంయుక్తే భూతలే ఘటాభావస్య విశేషణత్వాత్.

6. ఘటాద్యభావములు ప్రత్యక్షమగునపుడు చక్షురాదీంద్రియములకు అభావములకు విశేషణవిశేష్యభావము సన్నికర్ష. ఇచట విశేషణవిశేష్యభావము అనగా విశేషణభావము = విశేషణత్వము, విశేష్యభావము =విశేష్యత్వము అని విడివిడిగా గ్రహించవలె.

ఉ:- చక్షురింద్రియముతో "భూతలము ఘటాభావము గలది" అను ప్రత్యక్షమున చక్షురింద్రియమునకు భూతలముతో సంయోగము కలుగగా, అచట విశేషణమైన ఘటాభావము సంయుక్తవిశేషణతాసన్నికర్షతో ప్రత్యక్షమగును. చక్షుస్సంయుక్తమైన భూతలమునం, విశేషణమైన అభావమునకు చక్షుస్సుతో సంయుక్తవిశేషణత సన్నికర్ష.

గమనిక:-

"ఆత్మా మనసా సంయుజ్యతే, మనః ఇంద్రియేణ, ఇంద్రియ మర్థేన, తతః ప్రత్యక్షమ్" అని ప్రత్యక్షక్రమము. అనగా జ్ఞానములన్నిటికీ ఆత్మయే అధికరణము. ఏ జ్ఞానమైనా ఆత్మకే గలుగును. ఆత్మ మనస్సుతో, మనస్సు ఇంద్రియముతో, ఇంద్రియము అర్థముతోటీ సక్రమముగా కలిసినప్పుడు, స్విచ్ వేయగానే బల్బు వెలిగినట్లు ఆత్మలో జ్ఞానజ్యోతి ప్రకాశించును. ఏ ఒక్క

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కలయిక సరిగా లేకున్ననూ- స్విచ్ మొదలగు భాగములు ఏవి కలువకున్నా బల్బు వెలగనట్లు - ఆత్మకు జ్ఞానప్రకాశము కలుగదు. అపుడు చూస్తున్నా వస్తువు కనబడదు, వింటున్నా మాట వినబడదు, తింటున్నా రుచి తెలియదు.

బాహ్యప్రత్యక్షము, మానసప్రత్యక్ష మని ప్రత్యక్షము రెండు విధములు.

ఆత్మ	+	మనస్సు	+	ఇంద్రియము	+	అర్థము	=	ప్రత్యక్షము
"	+	"	+	ఘ్రాణము	+	గంధము	=	ఘ్రాణప్రత్యక్షము
"	+	"	+	జిహ్వ	+	రసము	=	రసప్రత్యక్షము
"	+	"	+	చక్షువు	+	రూపాదులు	=	రూపాదిప్రత్యక్షము
"	+	"	+	త్వక్కు	+	స్పర్శాదులు	=	స్పర్శాదిప్రత్యక్షము
"	+	"	+	శ్రోత్రము	+	శబ్దము	=	శబ్దప్రత్యక్షము

- ఇది బాహ్యప్రత్యక్షము.

మనస్సు+ఆత్మ+సుఖాదులు=సుఖాదిప్రత్యక్షము, మరియు సుఖాదుల సంబంధముతో "నేను సుఖవంతుడను" అని ఆత్మప్రత్యక్షము కలుగును.

- ఇది మానసప్రత్యక్షము.

మనస్సు ఇంద్రియము మరియు స్వతంత్రద్రవ్యమూ అయినది. ఇది ఇతరేంద్రియములతో కలిసి బాహ్యప్రత్యక్షమును, స్వయముగా సుఖాదుల మానసప్రత్యక్షమునూ కలుగజేయును.

ఏవం సన్నికర్షషట్కజన్యం జ్ఞానం ప్రత్యక్షమ్. తత్కరణ మింద్రియమ్. తస్మాదింద్రియం ప్రత్యక్షప్రమాణమితి సిద్ధమ్.

ఇతి తర్కసంగ్రహే ప్రత్యక్షపరిచ్ఛేదః.

ఈ విధముగా ఆరు విధములైన సన్నికర్షలతో కలుగు జ్ఞానము ప్రత్యక్షము. దీనికి అసాధారణకారణము ఇంద్రియము. కావున ఇంద్రియము ప్రత్యక్షప్రమాణమని నిశ్చితము.

గమనిక:-

కారణసామగ్రి సరిగా అమరినచో కార్యము సిద్ధించును. కారణములలో లోపము గాని దోషముగాని యున్నచో కార్యమూ సరిగా సిద్ధించదు, సిద్ధించినా దుష్టమే యగును. అలాగే జ్ఞానమునకు కరణములైన ప్రత్యక్షాదులు సరైనవిగా నిర్దుష్టములై అమరినచో అది యథార్థమగును. అలా కానిచో అయథార్థమగును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రమకు దాని ప్రత్యేకకారణములతో బాటు గుణము=కారణసామగ్రి నిర్దుష్టమై సరైనరీతిలో అమరుట ప్రధానకారణము.

1. ప్రత్యక్షప్రమకు ఇంద్రియపటుత్వము, వస్తువు ఇంద్రియమునకు దూరం గాగాక అందుబాటులో నుండుట, ముఖ్యముగా సరైన విషయముతో సరైన సన్నికర్ష గుణము.

2. అనుమితి - ప్రమ - కి సాధ్యము గల పక్షమున వ్యాప్యమైన హేతువు యొక్క జ్ఞానము, మరియు దాని సామగ్రిలో దోషము లేకుండుట, గుణము.

3. ఉపమితి - ప్రమ - కి యథార్థసాదృశ్యజ్ఞానము గుణము.

4. శాబ్దప్రమకు సరైన యోగ్యత - అర్థముల పొందిక - యొక్క జ్ఞానము గుణము.

దాని ప్రత్యేకకారణసామగ్రితో బాటు ఇలా గుణము తోడైనప్పుడే జ్ఞానము ప్రమ - యథార్థము - అగును.

ఇతి న్యాయవేదాన్తవిదుషః శ్రీనరసింహాచార్యస్య తనూభవేన
డా. వంగీపురం రామానుజాచార్యేణ విరచితాయాం తర్కసంగ్రహటీకాయా
ఆన్ధ్రబాలప్రియాయాం ప్రత్యక్షపరిచ్ఛేదః

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

Forwarded free of cost and with the Compliments of the Department of Education Government of India. NEW DELHI.

అనుమానపరిచ్ఛేదః

అవతారిక:-

నాలుగు విధములైన యథార్థానుభవములలో రెండవది అనుమితి.

ప్రత్యక్షముగా అనగా మూర్కొని, చవి చూచి, కని, తాకి, విని ఇలా వివిధరీతులతో విషయములను తెలుసుకొనుట ప్రపంచమును తెలుసుకొనుటలో తొలిమెట్టు మాత్రమే. ఆ తర్వాత అలా తెలిసిన వాటి రంగు, రుచి, వాసన, స్పర్శ, ధ్వని మొ. వాటితో, వాటికి సంబంధించిన మరెన్నిటినో నిశ్చయించుకొనుట జరుగుచున్నది. మాట విని, మాట్లాడే దెవరో చూడకున్నా నిశ్చయించుకొనుట, ధ్వనులతో మరెన్నిటినో పసిగట్టుట జరుగుచున్నది. ఇలా ప్రత్యక్షమైన వాటి ఆధారముతో దగ్గరివాటినే గాక సుదూరదేశాంతరకాలాంతరవిషయముల నెన్నిటినో నిశ్చయించుకొనుట ప్రపంచమును తెలియుటలో రెండవమెట్టు. ఆ నిశ్చయమే అనుమితి. దానిని కలిగించు ప్రమాణమే అనుమానము.

అనుమితి ఎలా కలుగుచున్నది? అలా కలుగుటకు కారణమేమి? కలిగినది యథార్థమేనా? ఎందుకు? ఇలాటి విస్తృతచర్చ న్యాయశాస్త్రమున ప్రధానవిషయము. అనుమితి, దాని సామగ్రి - వ్యాప్తి, పక్షధర్మత, పరామర్శ, పక్ష సపక్ష విపక్షములు మరియు హేత్వాభాసములు - ఈ ప్రకరణమున వివరింపబడును.

అనుమితికరణం అనుమానమ్. పరామర్శజన్యం జ్ఞానం అనుమితిః.

అనుమితి యను యథార్థానుభవమునకు అసాధారణకారణ మైనది అనుమానము. పరామర్శవలన గలుగు జ్ఞానము అనుమితి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వ్యాప్తివిశిష్టపక్షధర్మతాజ్ఞానం పరామర్శః. యథా వహ్నివ్యాప్యధూమవానయం పర్వత ఇతి జ్ఞానం పరామర్శః. తజ్జన్యం పర్వతో వహ్నిమానితి జ్ఞానమనుమితిః.

గమనిక:-

తెలిసినదానితో తెలియని మరొక దాని నిశ్చయమే అనుమితి.

ఇచట ఊహింపబడునది సాధ్యము. దేనితో ఊహింపబడునో అది హేతువు. ఎచట ఊహింపబడునో అది పక్షము. హేతువునకు సాధ్యముతో అవినాభావ

సంబంధ మున్నపుడే ఇది కుదురును. అట్టి అవినాభావసంబంధమే వ్యాప్తి. వ్యాప్తిగల హేతువు వ్యాప్యము. అట్టి హేతువు పక్షమున నున్నదను జ్ఞానము=పరామర్శ. దీనితో = సాధ్యముతో అవినాభావ సంబంధము గల హేతువు పక్షమున నున్నదను పరామర్శతో, పక్షమున సాధ్యముండి తీరునను నిశ్చయము = అనుమితి గలుగును.

ఉ:- వహ్నితో వ్యాప్తిగల ధూమము పర్వతమున నున్నదను జ్ఞానము పరామర్శ. దానితో గలిగిన "పర్వతము వహ్నిగలది" అనుజ్ఞానము అనుమితి.

యత్ర యత్ర ధూమస్తత్ర తత్రాగ్నిరితి సాహచర్యనియమో వ్యాప్తిః. వ్యాప్యస్య పర్వతాదివృత్తిత్వం పక్షధర్మతా.

"ఎక్కడెక్కడ ధూమముండునో అక్కడక్కడ అగ్ని యుండును." అను విధముగా హేతువునకు సాధ్యముతోటి గల సాహచర్యనియమము అనగా అవినాభావసంబంధము =సాధ్యములేనిచోట నుండకపోవుట వ్యాప్తి. హేతువు పక్షమున నుండుట పక్షమున - ధూమము పర్వతమున నుండుట-పక్షధర్మత.

గమనిక:-

వ్యాప్తిగల హేతువు వ్యాప్యము. దానికి సాధ్యము వ్యాపకమగును. ఆ రెంటికి వ్యాప్యవ్యాపకభావము బంధుత్వము.

1. వ్యాప్యము =వ్యాపకము లేనిచోట నుండనిది, వ్యాపకము ఉండేచోటనే యుండునది.

వ్యాపకము=వ్యాప్యముండే చోట తప్పక ఉండునది. వ్యాప్యములేని తావుల్లో వ్యాపకమైనది ఉన్ననూ ఉండవచ్చును, కాని వ్యాప్యమున్నదగ్గర

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మాత్రము తప్పక ఉండి తీరాలి.

2. వ్యాప్యము తక్కువ ప్రదేశములలో నుండును. వ్యాపకము ఎక్కువ ప్రదేశములలో ఉన్నా ఉండవచ్చును. వహ్ని ధూమమున్న తావుల్లో నుండును, ధూమము లేని మండుచున్న అగ్నికణిక మొ. వాటిలోనూ ఉండును.

3. మరియు "ఎక్కడెక్కడ" అని వాటికి సాహచర్యమును చెప్పునప్పుడు మొదట వ్యాప్యమునే చెప్పవలె, తర్వాతనే "అక్కడక్కడ" అని వ్యాపకమును చెప్పవలె.

కాగా-

1. హేతువునకు సాధ్యముతోనున్న అవినాభావసంబంధము వ్యాప్తి. అలా సంబంధ మున్నదను జ్ఞానము- వహ్నివ్యాప్యో ధూమః =వహ్నితో వ్యాప్తి గలది ధూమము, అనునది - వ్యాప్తిజ్ఞానము.

2. హేతువు పక్షమున నుండుట పక్షధర్మత. అలా ఉన్నదను జ్ఞానము - "ధూమవాన్ పర్వతః"=ధూమముగలది పర్వతము అనేది- పక్షధర్మతాజ్ఞానము,

3. ఆ రెండూ కలిసిన జ్ఞానము=సాధ్యముతో వ్యాప్తిగల హేతువు పక్షమున నున్నదను జ్ఞానము। పరామర్శ. "వహ్నివ్యాప్యధూమవానయం పర్వతః" = వహ్నివ్యాప్యమైన ధూమముగలది పర్వతము అను జ్ఞానము పరామర్శ.

4. ఈ పరామర్శవలన గలుగు "పక్షము సాధ్యముగలది" అను జ్ఞానము - "పర్వతో వహ్నిమాన్" పర్వతము వహ్నిగలది అను జ్ఞానము - అనుమితి.

సాధ్యముతో అవినాభావసంబంధము గల హేతువు పక్షమున నున్నదను జ్ఞానముతో పక్షమున సాధ్యమున్న దను నిశ్చయము = అనుమితి గలుగునని భావము. ఇట్టి అనుమితికి సాధనమైనది అనుమానప్రమాణము.

అనుమానం ద్వివిధం, స్వార్థం పరార్థం చేతి. స్వార్థం స్వానుమితి హేతుః. తథాహి;

స్వయమేవ భూయోదర్శనేన "యత్ర యత్ర ధూమస్తత్ర తత్రాగ్నిరితి" మహానసాదౌ ధూమే వహ్నివ్యాప్తిం గృహీత్వా, పర్వతసమీపం గతః, తద్గతే చాగ్నౌ సందిహానః, పర్వతే ధూమం పశ్యన్ వ్యాప్తిం స్మరతి "యత్ర ధూమస్తత్రాగ్నిరితి." తదనంతరం "వహ్నివ్యాప్యధూమవానయం పర్వత" ఇతి జ్ఞానముత్పద్యతే. అయమేవ లింగపరామర్శ ఇత్యుచ్యతే. తస్మాత్ పర్వతో వహ్నిమానిత్యనుమితిరుత్పద్యతే. తదేతత్ స్వార్థానుమానమ్.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

స్వార్థానుమానమనీ పరార్థానుమానమనీ అనుమానము రెండు విధములు. తనకు స్వయముగా గలుగు అనుమితికి కరణమైన అనుమానము స్వార్థానుమానము.

అదెలా గనగా — వంటిల్లు మొ. ప్రదేశములలో మాటి మాటికీ చూచి ఎక్కడెక్కడ ధూమముండునో అక్కడక్కడంతా అగ్ని యుండునని వహ్నితో ధూమమునకు గల వ్యాప్తిని తెలుసుకున్నవాడు, ఒకానొక సమయమున పర్వతము దగ్గరగా వెళ్ళుచూ, "అక్కడ వహ్నియుండునా" అని సందేహము గలవాడై అటువైపు చూడగా దానిపై ధూమ మగుపడినది. అలా అగుపడగానే ధూమమున్నచోట వహ్నియుండునని ధూమమునకు వహ్నితో గల వ్యాప్తిని స్మరించుకొనును. తరువాత "వహ్నితో వ్యాప్తిగల ధూమము పర్వతమున నున్నదను" పరామర్శ గలుగును. ఇదియే లింగపరామర్శ. ఈ పరామర్శవలన అతనికి "పర్వతము వహ్నిగలది" అను నిశ్చయము = అనుమితి గలుగును. ఇది స్వార్థానుమానము.

యత్తు స్వయం ధూమాదగ్నిమనుమాయ పరప్రతిపత్త్యర్థం పంచావయవ వాక్యం ప్రయుంక్తే తత్పరార్థానుమానమ్. యథా పర్వతో వహ్నిమాన్, ధూమవత్త్వాత్, యో యో ధూమవాన్ స స వహ్నిమాన్ యథా మహానసం, తథా చాయం, తస్మాత్తథేతి. అనేన ప్రతిపాదితాల్లింగాత్ పరోక్ష్యగ్నిం ప్రతిపద్యతే.

పై విధముగా స్వయముగా ధూమమువలన పర్వతమున అగ్నిని నిశ్చయించుకొనినవాడు తన వెంటనున్న మిత్రునికీ ఆ నిశ్చయము కలిగించుకొరకై పంచావ యవ వాక్యమును - అయిదుభాగములు గల మహావాక్యమును-ప్రయోగించును. ఇది పరార్థానుమానము.

ఈ అయిదు చిన్న వాక్యములు ఎదుటివానికి కలిగేవీలున్న సందేహాలను తీర్చుచూ క్రమముగ ప్రయోగింపబడును.

ఉ:-1.పర్వతము వహ్నిగలది. (ఎందువలన?)

2.అచట ధూమమున్నందున. (ధూమముంటే వహ్ని ఎందుకుండాలి?)

3.ఏదేది ధూమము కలదో అదల్లా వంటిల్లువలె వహ్నిగలది. (దానికి - దీనికి ఏమిటి సంబంధము?)

4.వంటిల్లువలె ఈ పర్వతముగూడ వహ్నివ్యాప్యధూమముకలది. (అయితే ఏమిటి?)

5.వహ్నివ్యాప్యధూమ మున్నందున పర్వతము కూడ వహ్నిగలదే. ఫెరా మారుఇట్టి వాక్యముల వలన మిత్రునికి కూడ పరామర్శ కలిగి అనుమితి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కలుగును. అతనికి కూడ పర్వతమున వహ్ని యున్నదను నిశ్చయ మేర్పడునని భావము. ఈ అయిదు చిన్న వాక్యముల సముదాయము "న్యాయము". దానికి ఆ అయిదు వాక్యములు అవయవములు.

ప్రతిజ్ఞా హేతూదాహరణోపనయనిగమనాని పంచావయవాః. పర్వతో వహ్నిమానితి ప్రతిజ్ఞా. ధూమవత్త్వాదితి హేతుః. యో యో ధూమవాన్ స స వహ్నిమాన్ యథా మహానసమ్ ఇత్యుదాహరణమ్. తథా చాయమిత్యుపనయః. తస్మాత్తథేతి నిగమనమ్.

1.ప్రతిజ్ఞ 2.హేతువు 3.ఉదాహరణము 4.ఉపనయము 5.నిగమనము అని పంచావయవములకు పేర్లు.

1. "పర్వతము వహ్ని గలది" అని ప్రతిజ్ఞావాక్యము.
2. "ధూమము కలది కావున" అనునది హేతువు.
3. "ఏదేది ధూమము కలదో అదల్లా వహ్ని గలది, వంటిల్లు వలె" అని ఉదాహరణము.
4. "అలాగే ఇది కూడ"

   = వంటిల్లువలె పర్వతము గూడ వహ్నివ్యాప్యధూమము కలది. ఇది ఉపనయవాక్యము.
5. "అందువలన అలాగే".

   = వహ్నివ్యాప్యధూమము కలది కావున పర్వతమూ వహ్ని గలదే. ఇది నిగమన వాక్యము.

స్వార్థానుమితి పరార్థానుమిత్యోః లింగపరామర్శ ఏవ కరణమ్. తస్మాల్లింగపరామర్శో ఽనుమానమ్.

స్వార్థానుమితి, పరార్థానుమితులకు పరామర్శయే కరణము. కాగా అనుమితికి, అసాధారణకారణములైన వ్యాప్తిజ్ఞానము, పక్షధర్మతాజ్ఞానము, పరామర్శ అను వాటిలో అనుమితికి కరణము పరామర్శయే అయినందున, అదే అనుమానప్రమాణము.

వ్యాప్తిజ్ఞానము పరామర్శ - వ్యాపారము - ద్వారా అనుమితికి కరణమనీ, కావున వ్యాప్తిజ్ఞానమే అనుమానప్రమాణమని ప్రాచీనసంప్రదాయము.

లింగం త్రివిధం, అన్వయవ్యతిరేకి, కేవలాన్వయి, కేవలవ్యతిరేకి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చేతి. అన్వయేన వ్యతిరేకేణ చ వ్యాప్తిమదన్వయవ్యతిరేకి. యథా వహ్నౌ సాధ్యే ధూమవత్త్వమ్. యత్ర ధూమస్తత్రాగ్నిర్యథా మహానసమిత్యన్వయవ్యాప్తిః. యత్ర వహ్నిర్నాస్తి తత్ర ధూమోऽపి నాస్తి; యథా మహాహ్రద ఇతి వ్యతిరేకవ్యాప్తిః.

1.అన్వయవ్యతిరేకి, 2.కేవలాన్వయి, 3.కేవలవ్యతిరేకి అని లింగము అనగా హేతువు మూడు విధములు.

అన్వయవ్యాప్తి =భావముఖముగా సాహచర్యము.

వ్యతిరేకవ్యాప్తి =అభావముఖముగా సాహచర్యము. ఈ రెండువిధాల వ్యాప్తులు గల హేతువు అన్వయవ్యతిరేకి. వహ్నిని సాధించు ధూమము అన్వయవ్యతిరేకి.

ఇచట ధూమమునకు "ఎక్కడ ధూమముండునో అక్కడ వహ్నియుండును మహానసము వలె" అని భావముఖముగా, "ఎచట వహ్ని యుండదో అచట ధూమముండదు మహాహ్రదము వలె" అని అభావముఖముగా గూడ వహ్నిసాహచర్యము ఉన్నది. కావున ఇచట ధూమహేతువు అన్వయవ్యతిరేకి.

గమనిక:- 'ఇది ఉన్నచోట అది యుండును' అనునది అన్వయసాహచర్యము=అన్వయవ్యాప్తి. అది లేని చోట ఇది యుండదు అనునది వ్యతిరేకసాహచర్యము=వ్యతిరేకవ్యాప్తి. రమ్మన్నా, రాకపోయేవన్నా, రమ్మనే అర్థము గదా! కాని రెండవదానిలో 'తప్పక' అనే అర్థముండును. అలాగే హేతువున్న చోట సాధ్యముండునన్నా, సాధ్యములేనిచోట హేతువుండదన్నా, హేతువు సాధ్యమున్న చోటనే యుండునని భావము.

హేతువుకు సాధ్యముతో సాహచర్యమును పైవిధముగా రెండు రకాల చెప్పవచ్చును. (అన్వయవ్యాప్తిలో 'ఎచట హేతువు ఉండునో అచట సాధ్యముండును' అని హేతువును మొదట పేర్కొనవలె. వ్యతిరేకవ్యాప్తిలో: 'ఎచట సాధ్యాభావముండునో అచట హేత్వభావముండును' అని సాధ్యాభావమును మొదట పేర్కొనవలె.) ఇలా రెండువిధములైన వ్యాప్తులు గల హేతువు అన్వయవ్యతిరేకి.

అన్వయమాత్రవ్యాప్తికం కేవలాన్వయి. యథా ఘటోऽభిధేయః ప్రమేయత్వాత్ పటవత్. అత్ర ప్రమేయత్వాభిధేయత్వయోః వ్యతిరేకవ్యాప్తిర్నాస్తి, సర్వస్యాపి ప్రమేయత్వాదభిధేయత్వాచ్చ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఏ హేతువునకు అన్వయవ్యాప్తి మాత్రముండునో, వ్యతిరేకవ్యాప్తి యుండదో ఆ హేతువు కేవలాన్వయి. హేతువునకు గాని సాధ్యమునకు గాని అభావమే యుండనిచో, అనగా అవి సర్వత్ర ఉండేవైనచో వాటికి వ్యతిరేకవ్యాప్తి చెప్పరాదు. కేవలము అన్వయవ్యాప్తియే చెప్పవలసియున్నందున ఆ హేతువు కేవలాన్వయి అగును.

ఉ:- "ఘటము అభిధేయము = పదమున కర్థము, ప్రమేయ మైనందున=ఈశ్వరజ్ఞాన విషయమైనందున, అను న్యాయప్రయోగముతో ఘటమునందు ప్రమేయత్వహేతువుచే అభిధేయత్వము సాధింపబడుచున్నది. పదమునకు అర్థముగానిది, జ్ఞానమునకు విషయముగానిదీ, ఏదీ లేదు. కావున అభిధేయత్వప్రమేయత్వాభావములు అప్రసిద్ధములు. కాగా "యత్ర అభిధేయత్వాభావః తత్ర ప్రమేయత్వాభావః" అని వ్యతిరేక వ్యాప్తి చెప్పరాదు. "యత్ర ప్రమేయత్వం తత్రాభిధేయత్వమ్" అని అన్వయవ్యాప్తియే చెప్పవలె. అందువల్ల ప్రమేయత్వహేతువు కేవలాన్వయి అగును.

మరియు ఏది సర్వత్ర యుండునో - దేని అభావము ఎక్కడా ఉండదో - అదియునూ కేవలాన్వయి. ఆ విధముగ అభిధేయత్వప్రమేయత్వాదులు గూడ కేవలాన్వయు లగును. అలా సాధ్యము కేవలాన్వయి యైనా దానిని సాధించు హేతువూ కేవలాన్వయి యగును.

వ్యతిరేకమాత్రవ్యాప్తికం కేవలవ్యతిరేకి. యథా పృథివీ ఇతరేభ్యో భిద్యతే గంధవత్త్వాత్. యదితరేభ్యో న భిద్యతే న తత్ గంధవత్, యథా జలం, న చేయం తథా, తస్మాన్న తథేతి.

అత్ర యద్గంధవత్ తదితరభిన్న మిత్యన్వయ దృష్టాంతో నాస్తి, పృథివీమాత్రస్య పక్షత్వాత్.

ఏ హేతువునకు వ్యతిరేకవ్యాప్తియే ఉండునో అన్వయవ్యాప్తి ఉండదో అది కేవలవ్యతిరేకిహేతువు.

ఉ:- "పృథివి తనకన్న ఇతరములైన జలాదుల కన్న వేరైనది, గంధమున్నందున" అను న్యాయప్రయోగముతో పృథివిలో గంధహేతువుచే, ఇతరభేదము సాధింపబడుచున్నది. "ఎచట గంధముండునో అచట ఇతరభేద ముండును." అని చెప్పవలసిన అన్వయవ్యాప్తికి ఉదాహరణము లేదు. పృథివి మొత్తము పక్షమైనందున ఏదీ ఉదాహరణముగ జూపరాదు. ఇతరత్ర జలాదులలో గంధము లేనందున అవి ఉదాహరణములు కాజాలవు. ఉదాహరణము లేక వ్యాప్తి కుదరదు. కాగా ఇచటి గంధహేతువునకు అన్వయవ్యాప్తి చెప్పరాదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"ఎచట ఇతరభేదము లేదో, అచట జలాదులలో గంధహేతువు లేదు" అని సాధ్యాభావహేత్వభావములకు వ్యతిరేకవ్యాప్తి చెప్పవచ్చును. అందువలన ఇచట గంధహేతువు కేవలవ్యతిరేకి అయినది.

గమనిక:- వ్యతిరేకవ్యాప్తిస్థలమున పంచావయవములలో "న చేయం తథా= ఈ పృథివి జలాదులవలె గంధాభావము గలదికాదు=గంధము కలది" అని ఉపనయవాక్యము, తస్మాన్న తథా=అలా గంధము కలదైనందున జలాదులవలె ఇతరభేదాభావము కలది కాదు =ఇతరభేదము కలది అని నిగమనవాక్య ముండును.

1. "పృథివీ ఇతరేభ్యో భిద్యతే" ప్రతిజ్ఞ.
2. "గంధవత్త్వాత్" హేతువు.
3. "యదితరేభ్యో న భిద్యతే న తత్ గంధవత్. యథా జలమ్" ఉదాహరణము.
4. "న చేయం తథా" ఉపనయము.
5. "తస్మాన్న తథా" నిగమనము.

ఈ విధముగ వ్యతిరేకవ్యాప్తిస్థలమున ఉదాహరణమునుండి వ్యతిరేకరూపముగ అవయవములు మారును.

[28]ఇలా ప్రతిపదార్థమును ఇతరములనుండి వేరుగా గుర్తించి దాని తత్త్వమును తెలుసుకొనుటే న్యాయశాస్త్రపద్ధతి. దీనికొఱకే "ఉద్దేశము, లక్షణము, పరీక్ష" అనురీతిలో పదార్థపరిశీలన జరుగును. ఉద్దేశముతో పక్షజ్ఞానము కలుగును. లక్షణము హేతువుగా అచట ఇతరభేదజ్ఞానమును కలిగించును. పరీక్షవలన హేతుదోషనివారణ జరుగును. ఇదీ న్యాయశాస్త్రవిచారపద్ధతి.

సందిగ్ధసాధ్యవాన్ పక్షః. యథా ధూమవత్త్వే హేతౌ పర్వతః.
నిశ్చితసాధ్యవాన్ సపక్షః. యథా తత్రైవ మహానసమ్.
నిశ్చితసాధ్యాభావవాన్ విపక్షః. యథా తత్రైవ మహాహ్రదః.

1. సందేహింపబడిన సాధ్యము కలది, అనగా ఎచట "సాధ్య మున్నదా లేదా" అను సందేహము కలుగునో అది పక్షము.

ధూమముతో వహ్నిని సాధించునపుడు పర్వతము పక్షము. అచట వహ్నిసంశయము కలిగినందున అది పక్షమైనది.

2. నిశ్చయింపబడిన సాధ్యముగలది, అనగా ఎచట సాధ్యనిశ్చయము ఉండునో అది సపక్షము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉ:- పై స్థలమున మహానసము సపక్షము. అచట వహ్ని యున్నదను నిశ్చయము మొదటినుండియే యున్నది. అందువలన అది సపక్షమైనది.

3. నిశ్చయింపబడిన సాధ్యాభావముగలది విపక్షము. "సాధ్యము లేదను నిశ్చయ మెచట నుండునో అది విపక్షము".

ఉ:- పూర్వస్థలమున మహాహ్రదము=నీటికొలను విపక్షము. అచట సాధ్యమైన వహ్ని లేదను నిశ్చయము మొదటినుండియే యున్నది. కావున అది విపక్షమైనది.

గమనిక:- 1.సాధ్యసంశయము గలది పక్షము. అందువలననే అచట హేతువుతో సాధ్యము సాధింపబడును.

2.సాధ్యనిశ్చయము గలది సపక్షము. అందువలన అది అన్వయవ్యాప్తికి ఉదాహరణ మగును.

3.సాధ్యాభావనిశ్చయము గలది విపక్షము. అందువలన అది వ్యతిరేకవ్యాప్తికి ఉదాహరణ మగును.

సాధ్యము ననుసరించి పక్ష సపక్ష విపక్షములు మారును.

సద్ధేతువు:- ఇంతవరకు అనుమితికి కావలసిన సామగ్రి నిరూపింపబడినది. ఈ అనుమానప్రక్రియలో అతిముఖ్యమైనది హేతువు. సాధ్యముతో సరైన వ్యాప్తిగలది మరియు దోషరహితమైనది సద్ధేతువు.

1. పక్షసత్త్వము 2. సపక్షసత్త్వము 3. విపక్షాసత్త్వము 4. అసత్ప్రతిపక్షితత్వము 5. అబాధితత్వము ఇవి సద్ధేతువున కుండవలసిన ముఖ్యలక్షణములు. ఈ ధర్మములు కొన్ని లేనందుననే హేతువు ఆభాసమగును.

కేవలాన్వయిహేతువునకు విపక్షము ఉండదు. అందువల్ల విపక్షాసత్త్వము దానికి ఉండదు. అలాగే కేవలవ్యతిరేకిహేతువునకు సపక్ష ముండనందున, దానికి సపక్షసత్త్వము చెప్పరాదు. కావున వాటికి మిగతా నాలుగు ధర్మములే చాలును.

1. పక్షసత్త్వము=పక్షమున నుండుట.
2. సపక్షసత్త్వము=సాధ్యనిశ్చయముగల సపక్షము లన్నింట నుండుట.
3. విపక్షాసత్త్వము=సాధ్యములేని విపక్షములలో ఎక్కడా ఉండకపోవుట.
4. అసత్ప్రతిపక్షితత్వము=ప్రతిపక్షము అనగా హేతువునకు విరుద్ధముగా పక్షమున సాధ్యము లేదని నిరూపించు ప్రతిహేతువు, అది లేకపోవుట.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

5. అబాధితత్త్వము=బాధదోషము లేకుండుట. హేతువు సాధించు సాధ్యము తీరా పక్షమున లేకున్నచో బాధ దోషము, ఆ దోషము లేకుండుట అబాధితత్వము. ఇవి సద్ధేతులక్షణములు.

ఉ:- పర్వతమున వహ్నిని సాధించు ధూమము సద్ధేతువు.

1. ఇది పక్షమైన పర్వతమున నున్నది, 2. సపక్షములైన మహానసాదులలో నుండును, 3. విపక్షములైన హ్రదాదులలో నుండదు. 4. దీనికి విరుద్ధముగా పర్వతమున వహ్న్యభావమును సాధించు ప్రతిహేతువు లేదు. 5.మరియు సాధ్యమైన వహ్ని పర్వతమున నున్నందున బాధదోషమూ లేదు. కావున నిట ధూమము సద్ధేతువు.

సవ్యభిచార విరుద్ధ సత్ప్రతిపక్షాసిద్ధబాధితాః పంచ హేత్వాభాసాః.

1. సవ్యభిచారము 2. విరుద్ధము 3. సత్ప్రతిపక్షము 4. అసిద్ధము 5. బాధితము అని హేత్వాభాసములు= దుష్టహేతువులు అయిదు విధములు.

1. వ్యభిచారము 2. విరోధము 3. సత్ప్రతిపక్షము 4. అసిద్ధి, బాధము ఇవి హేతుదోషములు. 1 వ్యభిచారదోషము గలది సవ్యభిచారము 2. విరోధదోషముగలది విరుద్ధము 3. సత్ప్రతిపక్షదోషముగలది సత్ప్రతిపక్షము 4. అసిద్ధిదోషము గలది అసిద్ధము 5. బాధదోషము గలది బాధితము.

పై దోషములలో ఏ ఒక్క దోషము హేతువున నున్నదని తెలిసినా, అనుమితి లేదా దానికి కారణములైన వ్యాప్తి, పక్షధర్మత, పరామర్శ వీటిలో నేదైనా ప్రతిబంధింపబడును. కాగా అనుమితి కలుగదని భావము.

సవ్యభిచారోऽనైకాంతికః. స త్రివిధః-సాధారణాసాధారణానుపసంహారి భేదాత్. తత్ర సాధ్యాభావవద్వృత్తి స్సాధారణోऽనైకాంతికః. యథా పర్వతో వహ్నిమాన్ ప్రమేయత్వాదితి; ప్రమేయత్వస్య వహ్న్యభావవతి హ్రదే విద్యమానత్వాత్.

సవ్యభిచార మనగా అనైకాంతికము. ఒకే దానితో ఎల్లప్పుడూ కలిసి యుండునది ఏకాంతికము. ఇతరమైన వాటితోగూడ కలిసియున్నచో అది అనైకాంతికము=వ్యభిచారి యగును.

అది 1. సాధారణము 2. అసాధారణము 3. అనుపసంహారి యని మూడు విధములు.

వాటిలో 1. సాధ్యము లేనిచోట నుండునది సాధారణము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉ:- "పర్వతము వహ్నిగలది ప్రమేయత్వమున్నందున = ప్రమేయ మైనందున" అను అనుమానమున ప్రమేయత్వహేతువు సాధారణము. ఇచట "యత్ర ప్రమేయత్వం, తత్ర వహ్నిః" అని వ్యాప్తి చెప్పరాదు. ప్రమేయత్వము = జ్ఞానవిషయత్వము హ్రదమున గూడ నుండును. కాని అచట వహ్ని యుండదు. అనగా వహ్ని యను సాధ్యములేని హ్రదమున గూడ ప్రమేయత్వముండును; కాగా ప్రమేయత్వహేతువు సాధారణ మగును.

అలాగే "ఇతనెప్పుడూ మౌనంగా ఉంటాడు, మహాజ్ఞాని కావచ్చు" "ఈ సినిమాకు కలెక్షన్లు సరిగా లేవు, ఉత్తమచిత్రము కాబోలు". నేను నీకు బాకీ (అప్పు) ఉంటే ఇంతకాలము నుండి నీకెందు కివ్వను? నాదగ్గర డబ్బులు లేవా?" అనుచోట్ల హేతువులు సాధారణదుష్టములు.

సర్వసపక్షవిపక్షవ్యావృత్తోఽసాధారణః. యథా శబ్దో నిత్యః శబ్దత్వాదితి. అత్ర శబ్దత్వం సర్వేభ్యో నిత్యేభ్యో నిత్యేభ్యశ్చ వ్యావృత్తం శబ్దమాత్రవృత్తి.

2. సపక్షములలో విపక్షములలో ఎక్కడా ఉండనిది అసాధారణము.

ఉ:- "శబ్దము నిత్యము=నిత్యత్వముగలది, శబ్దత్వ మున్నందున= శబ్దమైనందున" అను అనుమానమున శబ్దత్వహేతువు అసాధారణము.

ఇచట నిత్యత్వమను సాధ్యముగల =నిత్యములైన ఆకాశాదులు సపక్షములు. నిత్యత్వములేని =అనిత్యములైన ఘటపటాదులు విపక్షములు. శబ్దత్వము ఆకాశాదులలోనూ ఘటాదులలోనూ ఉండదు, కేవలము శబ్దములోనే యుండును. కావున నిట శబ్దత్వహేతువు అసాధారణము.

అన్వయ వ్యతిరేక దృష్టాంతరహితోఽనుపసంహారీ. యథా సర్వమనిత్యం ప్రమేయత్వాదితి. అత్ర సర్వస్యాపి పక్షత్వాత్ దృష్టాంతో నాస్తి.

3. అన్వయదృష్టాంతము గానీ వ్యతిరేకదృష్టాంతముగానీ ఏదీ లేని హేతువు అనుపసంహారి.

ఉ:- "సర్వము అనిత్యము = అనిత్యత్వము గలది, ప్రమేయత్వమున్నందున = ప్రమేయ మైనందున" అనుచోట సమస్తమూ పక్షమే గావున దానికన్న వేరైన దృష్టాంతము లేదు. అందువల్ల ప్రమేయత్వహేతువు అనుపసంహారి యగును.

సాధ్యాభావవ్యాప్తో హేతుర్విరుద్ధః. యథా - శబ్దో నిత్యః కార్య

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

త్వాత్ ఘటవత్ ఇతి. అత్ర కార్యత్వం నిత్యత్వాభావేనాऽనిత్యత్వేన వ్యాప్తమ్

సాధ్యాభావముతో వ్యాప్తి=సాహచర్యము గల హేతువు విరుద్ధము.

ఉ:- "శబ్దము నిత్యము =నిత్యత్వముగలది; కార్యత్వహేతు వున్నందున - ఘటమువలె" అనుచోట కార్యత్వహేతువు విరుద్ధము. నిత్యత్వమను సాధ్యముయొక్క అభావము = అనిత్యత్వము. దానితోటే కార్యత్వహేతువునకు సాహచర్యము=వ్యాప్తియుండును. అనగా అనిత్యములైన ఘటాదులలోనే కార్యత్వముండును. కాగా కార్యత్వము విరుద్ధహేతువు. అది అనిత్యత్వమునే సాధించును గాని నిత్యత్వమును సాధంచదని భావము. అలాగే "అన్నమెందుకు మాడిందంటే కట్టెలు సరిగా మండలేదు" వంటి సమాధానములోనూ విరుద్ధహేతు వున్నది.

యస్య సాధ్యాభావసాధకం హేత్వంతరం విద్యతే స సత్ప్రతిపక్షః. యథా - "శబ్దో నిత్యః శ్రావణత్వాత్ శబ్దత్వవత్. శబ్దోऽనిత్యః కార్యత్వాత్ ఘటవదితి".

ఒక సాధ్యమును సాధించుటకై ఉపయోగించిన హేతువునకు ప్రతిగా ఆ సాధ్యముయొక్క అభావమును సాధించుటకు మరొకహేతువు ప్రయోగింపబడినచో మొదటిహేతువు సత్ప్రతిపక్షమగును.

ఉ:- శబ్దము నిత్యము శ్రావణమైనందున =శ్రవణేంద్రియముతో ప్రత్యక్షమగుటవలన, శబ్దత్వమువలె అని అనుమానము.

"యో గుణః" అను న్యాయముచే శబ్దము, శబ్దత్వము రెండూ చెవితోనే తెలియును. అట్టి శబ్దత్వము నిత్యమైనపుడు శబ్దమూ నిత్యమే యని అనుమానము.

కాని హేతువునకు ప్రతిగా "శబ్దము అనిత్యము; కార్యమైనందున; ఘటమువలె" అని కార్యత్వహేతువు ప్రయోగింపబడినది. కాగా మొదటిశ్రావణత్వహేతువు సత్ప్రతిపక్షమైనది.

గమనిక:- అసలు వాదమన్నది ఇలాగే ప్రారంభమగును. ఒకడు "అది ఔను" అని ఒక హేతువు చెప్పితే, మరొకడు "అది కాదు" అని మరొకహేతువును చెప్పును. కాని ఆ రెండు హేతువులలో ఏదో ఒకటి సద్ధేతువు, రెండవది సత్ప్రతిపక్షమగును. శబ్దము, శబ్దత్వము రెండూ చెవితోనే తెలియును. కాని "శబ్దత్వము" జాతి గావున నిత్యము. దాన్ని ఉదాహరణముగా చూపి వినబడు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శబ్దత్వము నిత్యమైనపుడు అలా వినబడే శబ్దముగూడ నిత్యమే" అని మొదటి అనుమానము చెప్పగా, రెండవది "శబ్దము పుట్టును గావున అనిత్య"మని నిరూపించును.

శబ్దము విశ్వమంతా వ్యాపించి యున్న బ్రహ్మస్వరూపము. చెకుముకిలో నున్న అగ్ని ఘర్షణతో వ్యక్తమైనట్లు, విసనకర్రతో విసిరినప్పుడు ఉన్న వాయువే వ్యక్తమైనట్లు, భేరీదండాదులు మరియు కంఠతాల్వాదులు వీటి అభిఘాతసంయోగము వలన ఉన్న శబ్దమే వ్యక్తమగుననీ కొత్తగా పుట్టదనీ, వైయాకరణుల వాదన. కాని పై కారణములవలన "కొత్తగానే శబ్దము పుట్టునని" తార్కికసిద్ధాంతము.

అసిద్ధస్త్రివిధః, ఆశ్రయాసిద్ధః స్వరూపాసిద్ధో వ్యాప్యత్వాసిద్ధశ్చేతి. ఆశ్రయాసిద్ధో యథా :- "గగనారవిందం సురభి; అరవిందత్వాత్, సరోజారవిందవత్". అత్ర గగనారవిందమాశ్రయః స చ నాస్త్యేవ.

1. ఆశ్రయాసిద్ధము 2. స్వరూపాసిద్ధము 3. వ్యాప్యత్వాసిద్ధము అని అసిద్ధము మూడు విధములు.

1. ఆశ్రయాసిద్ధమున కుదాహరణము:-

"ఆకాశకమలము మంచి వాసన కలది, అరవింద మైనందున, కొలనులోని కమలము వలె " అను అనుమానమున సాధ్యమున కాశ్రయము =పక్షము ఆకాశకమలము. అది యుండదు గద. కావున అరవిందత్వహేతువు ఆశ్రయాసిద్ధమైనది.

గమనిక:- ఈ అనుమానప్రక్రియలో హేతువే అంతకూ మూలాధారముగద. అందువలననే అనుమితి దాని సామగ్రిలో ఎక్కడ దోషమున్నా, అది హేతుదోషముగానే భావింపబడి హేతువే ఆభాసముగ నెంచబడును. ఆశ్రయాసిద్ధమున పక్షదోషమువలనే హేతువు ఆభాసమైనది. ఇలాగే సాధ్యాదులలో నున్నదోషమువలన గూడ హేతువే హేత్వాభాస మగును.

స్వరూపాసిద్ధో యథా:- శబ్దో గుణః చాక్షుషత్వాత్ రూపవత్. అత్ర చాక్షుషత్వం శబ్దే నాస్తి, శబ్దస్య శ్రావణత్వాత్.

పక్షమున హేతువు లేనిచో స్వరూపాసిద్ధము. ఉ:- "శబ్దము గుణము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చాక్షుషము - కంటికి అగపడునది - అయినందున; రూపమువలె" అను అనుమానమున చాక్షుషత్వము = కంటి కగుపడుట అను హేతువు, పక్షమైన శబ్దమున లేనందున స్వరూపాసిద్ధము. శబ్దము వినబడునుగాని కనబడదుగద. పక్షమున నుండుట =పక్షసత్త్వము హేతువుయొక్క మొదటి స్వరూపము. అదిలేని హేతువు స్వరూపాసిద్ధమగును.

సోపాధికో హేతుర్వ్యాప్యత్వాసిద్ధః. సాధ్యవ్యాపకత్వే సతి సాధనా వ్యాపక ఉపాధిః. సాధ్యసమానాధికరణాత్యంతాభావాప్రతియోగిత్వం సాధ్యవ్యాపకత్వమ్. సాధనవన్నిష్ఠాత్యంతాభావప్రతియోగిత్వం సాధనా వ్యాపకత్వమ్.

ఉపాధితో కూడిన హేతువు వ్యాప్యత్వాసిద్ధము. వ్యాప్యత్వమనగా వ్యాప్తి. ఉపాధితో గూడినందున వ్యాప్తిలేదని తెలిసిన హేతువు వ్యాప్యత్వాసిద్ధమగును.

ఉపాధి యనగా:- సాధ్యమునకు వ్యాపకమై సాధనమునకు వ్యాపకము గానిది ఉపాధి. సాధ్యవ్యాపక మనగా సాధ్యమున్నచోట తప్పక ఉండునది. సాధనావ్యాపకమనగా సాధన మున్నచోట అలా ఉండనిది. కాగా సాధ్యమున్న చోట తప్పక ఉండేది, సాధన మున్నచోట ఉండనిది ఉపాధి. అట్టి ఉపాధి యున్నచో హేతువు వ్యాప్యత్వాసిద్ధమగును.

సాధనము వ్యాప్యము, తక్కువ ప్రదేశమున నుండును. సాధ్యము వ్యాపకము, ఎక్కువ ప్రదేశమున నుండును. అట్టి సాధ్యమునకు వ్యాపకమైనది - దానికన్న ఎక్కువ ప్రదేశమున నుండునది - విధిగా సాధనమునకూ వ్యాపకమే - ఎక్కువదేశముననుండేదే - కావాలి.

ఒకటి కన్న రెండు పెద్దసంఖ్య. దీనికన్న పెద్దదైన మూడు, ఒకటికన్నా పెద్దదే యగునుగద. అలాగే సాధనము కన్న పెద్దది వ్యాపకము సాధ్యము, దానికన్న పెద్దదైన ఉపాధి, సాధనమునకూ - వ్యాపకమే - పెద్దదే కావాలి. కాని ప్రస్తుతము ఉపాధి సాధ్యమునకు వ్యాపకమైనది గాని, సాధనమునకు అవ్యాపకమైనది= తక్కువదైనది.

దీనితో సాధనమునకు సాధ్యము నిజముగా వ్యాపకము కాదని తెలుసు. కాగా సాధ్యసాధనములకు వ్యాప్తి ఉండుటకు వీలులేదు. అలా ఉపాధి సాధ్యసాధనములలోని లోపాన్ని తెలిపి హేతువు దుష్టమని నిరూపించును. అందుచేత సోపాధికమైన హేతువు వ్యాప్యత్వాసిద్ధదుష్టమగును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పర్వతో ధూమవాన్ వహ్నేరిత్యత్ర ఆర్ద్రేంధనసంయోగ ఉపాధిః. తథాహి - యత్ర ధూమస్తత్రార్ద్రేంధనసంయోగ ఇతి సాధ్యవ్యాపకతా. యత్ర వహ్నిః తత్రార్ద్రేంధనసంయోగో నాస్తి, అయోగోలకే ఆర్ద్రేంధనసంయోగాభావాదితి సాధనావ్యాపకతా. ఏవం సాధ్యవ్యాపకత్వే సతి సాధనావ్యాపకత్వాదార్ద్రేంధనసంయోగ ఉపాధిః. సోపాధికత్వాత్ వహ్నిమత్త్వం వ్యాప్యత్వాసిద్ధమ్.

"పర్వతము ధూమము గలది, వహ్ని యున్నందున" అనే అనుమానమున, తడిగల ఇంధనపు సంయోగము (వహ్నితో) ఉపాధి. ఎచట ధూమ ముండునో అచట తప్పక వహ్నితో తడిగల ఇంధనము కలిసి యుండును. కాన ఆర్ద్రేంధన సంయోగము సాధ్యమైన ధూమమునకు వ్యాపకమైనది. ఎచట వహ్ని యుండునో అచటంతా, ఆర్ద్రేంధనసంయోగము - కొలిమిలో మండుతున్న ఇనుపగుండు మొదలగు వాటిలో - లేదు. కాన, అది సాధనమైన వహ్నికి అవ్యాపకమైనది. ఇట్టి ఉపాధితో కూడుకున్న వహ్నిమత్త్వహేతువు ఇచట వ్యాప్యత్వాసిద్ధమైనది.

గమనిక:- రాము గోపీలలో ఎవరు పెద్ద? అను సందేహము వచ్చినప్పుడు, ఒకడు "రాముకన్న గోపిపెద్ద" అన్నాడు. కాని గోపికన్న నిజంగా పెద్దవాడొకడు రాముకన్న చిన్న అని విచారణలో తేలినప్పుడు, గోపి రాము కన్న పెద్ద కాజాలడు. అలాగే వహ్నికి ధూమము వ్యాపకమైతే, ధూమానికి వ్యాపకమైన ఆర్ద్రేంధనసంయోగమూ వహ్నికి వ్యాపకమే కావలె. కాని అలా కాలేదు. అందువల్ల వహ్నికి ధూమము వ్యాపకము కాదని తేలును. వ్యాపకము కాని ధూమముతో వ్యాప్తి లేనందున వహ్ని ఇచట వ్యాప్యత్వాసిద్ధమగును.

యస్య సాధ్యాభావః ప్రమాణాంతరేణ నిశ్చితః స బాధితః. యథా- వహ్నిరనుష్ణః పదార్థత్వాత్ జలవత్. అత్రానుష్ణత్వం సాధ్యం, తదభావ ఉష్ణత్వం త్వాచప్రత్యక్షేణ గృహ్యతే ఇతి.

ఇత్యనుమానపరిచ్ఛేదః

ఏ హేతువు సాధించు సాధ్యము "పక్షమున నుండదు" అని బలవత్తరమగు ప్రమాణముచే నిశ్చయమగునో ఆ హేతువు బాధితము. ఇచట పక్షమున సాధ్యము లేకపోవుట పక్షదోషమో సాధ్యదోషమో కావాలి. కాని అలా లేనిచోట సాధించుటకు ప్రయోగింపబడినందున హేతువే హేత్వాభాసమగుచున్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉ:- "వహ్ని, ఉష్ణత్వాభావముగలది, పదార్థమైనందున, జలమువలె" అను అనుమానముతో వహ్నిలో ఉష్ణత్వాభావము సాధింపబడుచున్నది. కాని అట్టి సాధ్య మక్కడ లేదని - ఉష్ణత్వాభావము లేదని, = ఉష్ణత్వ మున్నదని - త్వాచప్రత్యక్షముతో నిశ్చితమైనది. కాగా పదార్థత్వహేతువు బాధితమైనది.

ఇతి న్యాయవేదాన్తవిదుషః శ్రీనరసింహాచార్యస్య తనూభవేన
డా. వంగీపురం రామానుజాచార్యేణ విరచితాయాం, తర్కసంగ్రహటీకాయాం
ఆంధ్రబాలప్రియాయాం అనుమానపరిచ్ఛేదః.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉపమానపరిచ్ఛేదః.

అవతారిక:- పదార్థతత్త్వజ్ఞానసాధనమైన మఱొక ప్రమాణము ఉపమానము. తెలిసిన వస్తుసాదృశ్యముతో మరొక వస్తువును తెలుపు ప్రమాణ మిది.

ఉపమితికరణముపమానమ్. సంజ్ఞాసంజ్ఞిసంబంధజ్ఞానముపమితిః. తత్కరణం సాదృశ్యజ్ఞానమ్. అతిదేశవాక్యార్థస్మరణం వ్యాపారః.

ఉపమితి అను ప్రమకు కరణమైనది ఉపమానప్రమాణము. సంజ్ఞ = పేరు, పదము. సంజ్ఞి = పేరుగలది, అర్థము. ఈరెంటి సంబంధజ్ఞానము ఉపమితి. ఇట్టి ఉపమితికి కరణమైనది సాదృశ్యజ్ఞానము. "దీనివంటి దది" అనునది అతిదేశవాక్యము. సదృశవస్తువును చూచినపుడు కలిగిన సాదృశ్యజ్ఞానము ఉపమానప్రమాణము. అప్పుడు కలిగిన అతిదేశవాక్యార్థముయొక్క స్మరణము వ్యాపారము.

తథాహి - కశ్చిత్ గవయపదార్థ మజానన్, కుతశ్చిదారణ్యకపురుషాత్ "గోసదృశో గవయ" ఇతి శ్రుత్వా వనం గతో వాక్యార్థం స్మరన్, గోసదృశపిండం పశ్యతి. "తదనంతరం అయం గవయపదవాచ్య" ఇత్యుపమితి రుత్పద్యతే.

ఇత్యుపమానపరిచ్ఛేదః

అది ఎలాగనగా -

గవయమృగమును తెలియనివా డొకడు ఒకసారి ఆటవికునివలన "గోవువలె ఉండునది గవయము" అని తెలుసుకొనెను. అతడు అడవికి వెళ్లినపుడు ఆటవికుడు చెప్పిన మాటను జ్ఞాపకము చేసుకొనుచూ గోవువలెనున్న దాన్ని చూచినప్పుడు 'ఇది గవయము' అను ఉపమితి గలుగును.

ఇచట గవయపదము సంజ్ఞ. గవయమృగము సంజ్ఞి. ఈ రెంటి సంబంధ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జ్ఞానము = గవయపదమునకు గవయమృగము అర్థము అను జ్ఞానము ఉపమితి. అరణ్యకపురుషుడు చెప్పిన "గోవువంటిది గవయము" అను వాక్యము అతిదేశ వాక్యము. అరణ్యమున గవయమును చూచినప్పుడు కలిగిన గోసాదృశ్యజ్ఞానము ఉపమితికరణము =ఉపమానప్రమాణము. ఆరణ్యకపురుషుడు చెప్పిన "గోవువంటిది గవయము" అను మాటలను జ్ఞాపకము చేసుకొనుట అనగా తదర్థస్మృతి వ్యాపారము. దీనితో ఇలాటి గవయములన్నీ గవయపదార్థములు అను ఉపమితి కలుగును.

గమనిక:- [30]ఇలా సాదృశ్యముతో బాటు అసాధారణధర్మముతో గూడ ఉపమితి గలుగును. "ఏనుగువలె నుండి నాసికాగ్రభాగమున కొమ్ముగలది ఖడ్గమృగము" అను అతిదేశవాక్యమువలన కలిగిన ఉపమితికి గజసాదృశ్యముతో పాటు "నాసాగ్ర శృంగము" అను అసాధారణధర్మముయొక్క జ్ఞానము గూడ కారణమగును.

అలాగే వైధర్మ్యజ్ఞానము గూడ ఉపమితిని కలిగించును. "అశ్వాదులవలె సమంగా నుండని - ఎత్తుపల్లములుగా నున్న - పృష్ఠాదులు గలది, వాటివలె హ్రస్వముగాలేని - అతిదీర్ఘమైన - మెడగలది ఒంటె" అను వాక్యముచే గలుగు ఉపమితికి వైధర్మ్య జ్ఞానము కారణమగును.

ఇతి న్యాయవేదాన్తవిదుషః శ్రీనరసింహాచార్యస్య తనూభవేన
డా. వంగీపురం రామానుజాచార్యేణ విరచితాయాం తర్కసంగ్రహటీకాయాం
ఆంధ్రబాలప్రియాయాం ఉపమానపరిచ్ఛేదః.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

౩ శబ్దపరిచ్ఛేదః

అవతారిక:- మనసులోని భావాన్ని ఎదుటివానికి తెలుపుటకు సాధనముగా వచ్చిన శబ్దము, తొలిరోజులలో చెవికి మాత్రము తెలిసి ఆ క్షణకాలము వినువానికి ఉపయోగ పడుచుండేది. తర్వాత సహాయముగా వచ్చిన లిపితో కంటి కగుపించు స్థిరమైన రూపమును ధరించిన శబ్దము, దృశ్యశ్రవ్య రూపములతో దేశకాలపరిమితుల నధిగమించి భావాభివ్యక్తికి సర్వోత్తమసాధనమే అయింది. అది "ఈ శబ్దజ్యోతియే నిజముగా లేకుంటే ముల్లోకములూ అంధ కారబంధురములే అయ్యేవి" అని సంభావించునంత మహిమోపేతమే అయింది.

ఇట్టి శబ్దము పదార్థతత్త్వజ్ఞానసాధనములైన ప్రమాణములలో నాల్గవదీ, చివరదీ అయినట్టి ప్రమాణము.

ప్రతిదినమూ లోకవ్యవహారములలో వినబడు శబ్దములు, పెద్దల వచనములు, ఉపాధ్యాయుల పాఠప్రవచనములు మరియు పుస్తకాలు, వార్తాపత్రికలు, రేడియోలు, టీ.వి.లు మొదలగు దృశ్యశ్రవణసాధనములతో తెలిసిన శబ్దములు ఇలాటివన్నీ ఇందులో చేరును.

పదము, పదశక్తి, వాక్యము, శాబ్దబోధప్రకారము, దాని హేతువులు మొదలగునవి ఈ ప్రకరణమున వివరింపబడును.

ఆప్తవాక్యం శబ్దః. ఆప్తస్తు యథార్థవక్తా. వాక్యం పదసమూహః, యథాగామానయేతి.

ఆప్తుని మాట శబ్దప్రమాణము. ఉన్నది ఉన్నట్లు మాట్లాడువాడు ఆప్తుడు. పదముల కూర్పు 'గోవును తెమ్ము' వంటిది వాక్యము.

శక్తం పదమ్. అస్మాత్పదా దయమర్థో బోద్ధవ్య ఇతీశ్వరసంకేతః శక్తిః.

అర్థమును బోధించు శక్తిగలది పదము. "ఈ పదమువలన ఈ అర్థము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బోధింపబడవలె" అను ఈశ్వరుని సంకేతము = కట్టడి అనగా ఈశ్వరేచ్ఛ పదశక్తి.

గమనిక:- సృష్టికర్త పదార్థములను సృజించి వాటిని బోధించుకొరకు పదజాలము నేర్పరచినాడు. అలా ఏర్పరచిన ఈశ్వరుని ఆ సంకేతమే పదమునకూ అర్థమునకూ మధ్యనున్న సంబంధము. ఈ పదపదార్థసంబంధమే పదశక్తి. ఇది ప్రాచీన సంప్రదాయము.

పుట్టిన పిల్లలకూ, ఈశ్వరుడు సృజించిన వాటితో - మన్ను, రాయి, రప్ప, నీరు, ధాన్యాదులతో - సృజించు వస్తువులకూ పెట్టుకొను పేర్లు, వైజ్ఞానికు లావిష్కరించు విమానములు, రైళ్లు వగైరా వాటికి సంబంధించిన పదజాలము మొ.వాటికి ఏదోవిధముగ పరంపరాసంబంధముతో ఈశ్వరేచ్ఛ శక్తి యనుటకన్న, తల్లిదండ్రులు, వైజ్ఞానికులు మొదలగు ఆధునికుల సంకేతము శక్తి యనుట సముచితమనీ, కాగా, ఇచ్ఛ = కొన్నింటికి ఈశ్వరేచ్ఛ, మిగతావాటికి ఆధునికేచ్ఛ, పదశక్తి యని నవీనసిద్ధాంతము.

పదములను వినగానే అర్థోపస్థితి =ఆ యా అర్థముల స్మరణ కలుగును. అలా అర్థస్మరణ గల్గించు పదపదార్థసంబంధమే పదశక్తి. ఈ సంబంధము వహ్నికి దాహకత్వశక్తివలె సహజము కాదు, కల్పితము, సాంకేతికమూ అయినది.

ఆకాఙ్క్షా యోగ్యతా సన్నిధిశ్చ వాక్యార్థజ్ఞానహేతుః.

పదస్య పదాంతరవ్యతిరేకప్రయుక్తాన్వయాననుభావకత్వమాకాఙ్క్షా.

ఆకాంక్ష, యోగ్యత, సన్నిధి ఇవి వాక్యములోని పదములకు, వాటి అర్థములకు తప్పక ఉండవలసిన లక్షణాలు. వీటి జ్ఞానము ఒక వాక్యమువలన పూర్ణార్థబోధ కలుగుటకు కారణము లగును.

వాక్యములోని పదము లన్నింటికీ ఆకాంక్షాదు లుండవలె. ఏ ఒకటి లేకున్ననూ అది సరైన వాక్యము కాజాలదు.

ఆకాంక్ష యనగా ఎందుకు? ఏమిటి? మొదలగు జిజ్ఞాస. వాక్యములోని ప్రతిపదము ఈ ఆకాంక్షను తీర్చు అర్థములను బోధించునదై యుండాలి.

"ఒక పదము ప్రక్కన ఏ పదము లేకుంటే అభిమతార్థమును బోధింపజాలదో ఆ పదమునకు ఆ ప్రక్కనున్న పదముతో ఆకాంక్ష యున్నదని నిర్ధారణ కలుగును. ఇది వ్యతిరేకముఖముగా ఆకాంక్షకు లక్షణము. ఏ ఒక్క పదమూ సంపూర్ణార్థమును తెలుపజాలదు. "గోవును తెమ్ము" అను

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వాక్యమున "గోవును" అను పదముప్రక్కన "తెమ్ము" అను పద ముండితీరాలి. అలాగే "తెమ్ము"కు పూర్వము "గోవును" అను పదముండి తీరాలి. వీటిలో ఏ ఒక్కటి లేకున్ననూ పూర్ణార్థబోధ జరుగదు. దీనివల్ల పై అర్థమును తెలుపుటకు ఆ రెండు పదములకు ఆకాంక్ష యున్నదని నిశ్చయము. అలాగే గోవు+ను అను ప్రకృతిప్రత్యయములకూ పరస్పరము ఆకాంక్ష యుండును.

అర్థాబాధో యోగ్యతా.

వాక్యములోని పదముల అర్థములు ఒకదానితో మరొకటి అన్వయించుకొనుటకు అనువైనవిగా నుండవలె. అర్థములు పరస్పరము అన్వయించుకొనుటకు వీలులేకుండుట "బాధ". అట్టి బాధ లేకుండుట యోగ్యత.

పదానామవిలంబేనోచ్చారణం సన్నిధిః.

వాక్యములోని పదముల నుచ్చరించుటలో అనవసరమైన విలంబ ముండగూడదు. సాధ్యమైనంత త్వరగా పదముల నుచ్చరింపవలె. అలా విలంబములేకుండా పదముల నుచ్చరించుటే సన్నిధి.

ఆకాంక్షాదులతోబాటు తాత్పర్యజ్ఞానము గూడ శాబ్దబోధకు కారణము. మాట్లాడేవాని ఉద్దేశ్యము తాత్పర్యము. అనేకార్థములు గల పదమునకు దాని ప్రకారమే అర్థము చెప్పుకోవలె. భోజనము చేయుచున్నవాడు, "సైంధవమానయ" అన్నప్పుడు (సైంధవమంటే గుఱ్ఱము, ఉప్పు అని రెండర్థాలు) "ఉప్పు" తెమ్మనే అర్థము.

ఇలా పకడ్బందీగా ఏర్చి కూర్చబడిన పదముల సముదాయము వాక్యము. ఆప్తుడు చెప్పినదైనచో అది ప్రమాణశబ్దము.

ఆకాంక్షాదిరహితం వాక్యం న ప్రమాణమ్. యథాగౌరశ్వః పురుషో హస్తీతి వాక్యం న ప్రమాణం, ఆకాంక్షావిరహాత్. "అగ్నినా సించతీ"తి వాక్యం న ప్రమాణం, యోగ్యతావిరహాత్. ప్రహరే ప్రహరే అసహోచ్చరితాని గామానయేత్యాదీని పదాని న ప్రమాణం, సాన్నిధ్యాభావాత్.

ఆకాంక్షాదులు లేని వాక్యము ప్రమాణము గాదు.

ఉ:- "గోవు, అశ్వము, పురుషుడు, ఏనుగు" ఇలాటి వాక్యము ఆకాంక్ష లేనందున ప్రమాణము గాదు. "అగ్నితో తడుపుచున్నాడు" అను వాక్యము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యోగ్యత - అగ్నితో తడుపుట కుదరదు - లేనందున ప్రమాణము గాదు.

అలాగే జాము కొకటిగా ఉచ్చరింపబడిన "గోవును...తెమ్ము" అను పదములకు, సాన్నిధ్యము లేనందున ఆ వాక్యము ప్రమాణము గాదు. కాగా ఆకాంక్షాదులు గల "గోవును తెమ్ము" వంటి వాక్యము ప్రమాణము. దానితోనే సరైన శాబ్దబోధ కలుగునని తాత్పర్యము.

గమనిక:- ఒక వాక్యమువలన పూర్ణార్థబోధ కలుగునప్పుడు మొట్టమొదట పదము వినగానే, దానికి ఏ అర్థమును బోధించుశక్తి యున్నదో తెలియవలె దానితో ఆ పదమునకున్న అర్థము స్మరణకు వచ్చును. అలా స్మరణకు వచ్చిన పదార్థములన్నీ ఒకదానితో ఒకటి కర్తగా, కర్మగా అలా సమన్వయము చెందగా సంపూర్ణవాక్యార్థబోధ కలుగును.

"పదజ్ఞానము, శక్తిజ్ఞానము, వాటితో పదార్థస్మరణ = పదార్థోపస్థితి, ఆ తర్వాత శాబ్దబోధ" ఇది క్రమము.

వాక్యం ద్వివిధం, వైదికం లౌకికం చేతి. వైదిక మీశ్వరోక్తత్వాత్ సర్వమపి ప్రమాణమ్. లౌకికం తు ఆప్తోక్తం ప్రమాణమ్. అన్యదప్రమాణమ్.

వైదికము, లౌకికము అని వాక్యము రెండు విధములు. వైదికవాక్యము (వేదరూపమైనది) ఈశ్వరోక్త మైనందున సర్వమూ ప్రమాణము. లౌకక వాక్యములలో ఆప్తవాక్యమే ప్రమాణము. భ్రాంతులు = తమకే స్వయంగా సరిగా తెలియనివారు, వంచకులు, = తమకు సరిగా తెలిసినా ఎదుటి వారిని మోసగించువారు, మొదలగువారి మాటలు ప్రమాణములు గావు. వాటిచే ఉన్నదున్నట్లు తెలియదని భావము.

వాక్యార్థజ్ఞానం శాబ్దజ్ఞానమ్. తత్కారణం శబ్దః.

ఏవం యథార్థానుభవో నిరూపితః.

ఇతి శబ్దపరిచ్ఛేదః.

వాక్యమువలన కలిగిన, పూర్ణవాక్యార్థజ్ఞానమే శాబ్దజ్ఞానము = శాబ్దబోధ. అట్టి శాబ్దబోధకు కరణమైనది శబ్దప్రమాణము.

ఇంతవరకు రెండువిధములైన అనుభవములలో యథార్థానుభవము నిరూపింపబడినది.

ఇతి న్యాయవేదాన్త విదుషః శ్రీనరసింహాచార్యస్య తనూభవేన
డా. వంగీపురం రామానుజాచార్యేణ విరచితాయాం తర్కసంగ్రహటీకాయాం
ఆంధ్రబాలప్రియాయాం ఉపమానపరిచ్ఛేదః.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అవశిష్టపరిచ్ఛేదః

అవతారిక:

ఇంతవరకు ద్రవ్యాదిసప్తపదార్థములలో తొమ్మిది ద్రవ్యములు, శబ్దము వరకు గుణములు, బుద్ధిభేదములైన స్మృత్యనుభవములలో అనుభవముయొక్క విభేదము యథార్థానుభవము నిరూపింపబడినవి.

ఈ పరిచ్ఛేదమున తక్కిన బుద్ధిభేదాలు - అయథార్థానుభవము, స్మృతి - మిగిలిన సుఖాదిగుణములు మరియు అభావమువరకు ఇతరపదార్థములు నిరూపింపబడును.

అయథార్థానుభవస్త్రివిధః, సంశయవిపర్యయతర్కభేదాత్. ఏకస్మిన్ ధర్మిణి విరుద్ధనానాధర్మవైశిష్ట్యావగాహి జ్ఞానం సంశయః. యథా స్థాణుర్వా పురుషో వేతి.

1. సంశయము 2. విపర్యయము 3. తర్కము అని అయథార్థానుభవము మూడు విధములు.

1. ఒక విశేష్యమున విరుద్ధములైన అనేకవిశేషణముల నవగాహించు జ్ఞానము సంశయము.

గమనిక:- ఒక విశేష్యమున విరుద్ధములుగాని విశేషణములు ఎన్నైనా ఉండవచ్చును. "నల్లనివాడు పద్మనయనమ్ములవాడు కృపారసంబు పైజల్లెడువాడు, మౌళిపరిసర్పితపింఛమువాడు నవ్వు రాజిల్లెడు మోమువాడు" అని శ్రీకృష్ణపరమాత్మకు ఎన్ని విశేషణములైనా ఉండవచ్చును. కాని విరుద్ధములైన ధర్మములు ఒక విశేష్యమున ఏ రెండైనా ఉండవు. ఒకచోట అలా ఉన్నవి, విరుద్ధములు కావు. ఒకచోట ఉండకపోవుటే ధర్మములకు విరోధము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కాని జ్ఞానము కలుగునప్పుడు ఆ నియమము ఉండదు. ఎదురుగా ఉన్న దాకలైతే మరోవిధముగా జ్ఞానము కలుగవచ్చును. ఎక్కడో ఉన్నవి, ఇదివరకు తెలిసినవి, ఎదురుగా ఉన్నట్లు జ్ఞానము కలుగును. ఎదురుగా ఉన్నది తాడైతే పామనీ, మెరిసేది బంగారమనీ వెండియనీ, జ్ఞానము=భ్రమ కలుగును. [35]ముఖ్యముగా అప్రమకు = అయథార్థజ్ఞానమునకు దోషము ప్రధానకారణము. వస్తువు దూరంగా ఉండుట, మెరుస్తుండుట, వెలుతురు సరిగా లేకపోవుట, ఇంద్రియములు పటుత్వము తప్పుట, పిత్తాదిదోషములు, ఇటువంటి దోషములతో ప్రత్యక్షము, హేతుదోషములతో అనుమితి, తప్పుడు సామ్యముతో ఉపమితి, తప్పుడు మాటలతో శాబ్దజ్ఞానము అయథార్థముగా కలుగును.

ఆ విధముగా ఒక విశేష్యమున విరుద్ధములైన రెండు విశేషణములు భాసించినచో అట్టి జ్ఞానము సంశయము. ఆ విశేష్యమునకు విరుద్ధములైన ఆ రెంటితో సామ్యముండుట సంశయకారణము. ఎదురుగా ఓ ఎత్తైన వస్తువును దూరం నుండి చూచి "ఇది స్థాణువా - మొద్దా - లేక పురుషుడా" అనుకున్నప్పుడు ఆ జ్ఞానము సంశయము. ఆ జ్ఞానమున ఎదురుగా ఉన్న వస్తువు విశేష్యముగా, స్థాణుత్వ పురుషత్వములు విరుద్ధములు ప్రకారములుగా భాసించినవి. అందువలన ఆ జ్ఞానము సంశయము. ఎదురుగానున్నదానిలో ఎత్తుగా నుండుట వంటి స్థాణుపురుషోభయసమానధర్మము లుండుటవలన అలా సంశయము కలిగినది.

మిథ్యాజ్ఞానం విపర్యయః. యథా శుక్తౌ ఇదం రజతమితి.

2. మిథ్యాజ్ఞానము=ఉన్నది లేనట్లు, లేనిది ఉన్నట్లు, ఒక విధముగా నున్నది మరొక విధముగా ఇలా కలిగిన జ్ఞానము, విపర్యయము. ఇదే భ్రమ.

ఉ:- శుక్తిని=ముత్యపుచిప్పను చూచి, వెండి యను జ్ఞానము కలిగినచో అది విపర్యయము. ఎండలో మెరుస్తున్న శుక్తిని చూచినప్పుడు "ఇది రజతము = రజతత్వము కలది" అను జ్ఞానము కలిగినది. కావున అది విపర్యయము.

వ్యాప్యారోపేణ వ్యాపకారోపస్తర్కః. యథా యది వహ్నిర్న స్యాత్ తర్హి ధూమోఽపి న స్యాదితి.

3. వ్యాప్యమున్నచోట వ్యాపక ముండి తీరును. ఇది నియమము. ఆ రెండూ లేవని తెలిసీ, "వ్యాప్యముంటే వ్యాపకమూ ఉండేది అను ఆరోపము తర్కము. లేదని తెలిసీ ఉన్న దనుకొనుట ఆరోపము. ఇదే, ఆహార్యజ్ఞానము. చదువలేదు ప్యాసు కాలేదు. అది తెలిసికూడ "బాగా చదివితే నేను ప్యాసు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అయ్యేవాణ్ణే" అను ఆరోపము తర్కము.

ఉ:- పర్వతమున ధూమముతో వహ్నిని సాధించునపుడు "పర్వతమున ధూమముంటే ఉండనీ; దానితో బాటు వహ్నికూడ ఉండాలని ఏమున్నది? వహ్ని లేక పోతే ఏమి?" అను ప్రయోజకశంక కలిగినచో దానిని "పర్వతమున వహ్ని లేకుంటే ధూమమూ ఉండేది కాదు, ధూమానికి వహ్ని కారణము గద" అను తర్కము నివారించును.

36 వస్తుతః పర్వతమున వహ్నిధూమములు రెండూ ఉన్నందున పైది ఆరోపజ్ఞాన మై తర్కమైనది. ఇది ఉన్నది లేనట్లు కలిగిన జ్ఞానమైనందున విపర్యయమే.

కాని ప్రమాణానుగ్రాహక మైనందున ప్రత్యేకముగా చెప్పబడినది.

37 స్వప్నము మానసవిపర్యయ మైనందున ప్రత్యేకముగ పరిగణింపబడలేదు.

స్మృతిరపి ద్వివిధా, యథార్థా అయథార్థా చేతి. ప్రమాజన్యా యథార్థా, అప్రమాజన్యా అయథార్థా.

స్మృతి = స్మరణము గూడ యథార్థమనీ అయథార్థమనీ రెండు విధములు. ప్రమతో=యథార్థానుభవముతో గలుగుస్మృతి యథార్థము. అప్రమతో = అయథార్థానుభవముతో గలుగునది అయథార్థము. అనుభవముతో సంస్కారము గలిగి తద్వారా స్మృతి గలుగును గద. అనుభవము యథార్థమైతే స్మృతీ యథార్థమగును. అది అయథార్థమైతే స్మృతీ అయథార్థమే యగును.

సర్వేషామనుకూలతయా వేదనీయం సుఖమ్. సర్వేషాం ప్రతికూలతయా వేదనీయం దుఃఖమ్.

అందరూ తమకు అనుకూలముగా భావించునది సుఖము. అందరూ కోరుకొనేది, అందరికీ ఇష్టమైనది సుఖమని భావము. సుఖకారణములు వేర్వేరుగా నున్నా ఆ కలిగే సుఖము మాత్రము అందరూ కోరేది అని భావము. అలాగే అందరూ ప్రతికూలముగా భావించునది దుఃఖము. అందరూ వద్దనుకొనేది, అందరికీ ఇష్టముకానిది దుఃఖము. దుఃఖకారణము లేవైనా ఆ కలిగే దుఖమును మాత్రము అందరూ ద్వేషింతురని భావము.

ఇచ్ఛా కామః. క్రోధో ద్వేషః. కృతిః ప్రయత్నః.

= ఇచ్ఛ=కామము, కోరిక. ద్వేషము=క్రోధము. కృతి=ప్రయత్నము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇచట కృతి క్రియకాదు. కృతివలన క్రియ కలుగును. ఆ యా పనులు నిర్వర్తించుటకు ముందు ఆ పని ఏవిధంగా చేయాలి? అని లోలోన విచారించుకొని మానసికముగా ఉద్యుక్తుడగుట కృతి. మూగవాడు మాట్లాడుటకు ప్రయత్నించును, కాని మాట్లాడలేడు. ప్రయత్నమున్నది గాని, అచట క్రియ లేదు. కావున కృతి వేరు; క్రియ వేరు.

జానాతి, ఇచ్ఛతి, యతతే, కరోతి =తెలుసుకొనును, ఇష్టపడును, ప్రయత్నించును, పనిచేయును. ఇలా క్రియకు పూర్వము ప్రయత్నము, ప్రయత్నమునకు పూర్వము ఇచ్ఛ, దానికి పూర్వము జ్ఞానము విధిగా ఉండి తీరుతుంది. జ్ఞానము లేనిది ఇచ్ఛ, ఇచ్ఛ లేక ప్రయత్నము, అది లేకుంటే పని జరుగదని భావము. ఏ పని చేయాలన్నా మొదట దాని పరిజ్ఞానము, జ్ఞానముతో ఆ పని చేయాలన్న కోరిక, దానితో తదనుకూలమైన యత్నము కలిగిన తర్వాతనే పని ప్రారంభమగును.

విహితకర్మజన్యో ధర్మః. నిషిద్ధకర్మజన్యోऽధర్మః.

వేదాదులచే కర్తవ్యములుగా ఉపదేశింపబడిన కర్మలను ఆచరించినందువల్ల గలుగు పుణ్యము ధర్మము.

అలాగే వేదాదులచే, చేయుగూడదని నిషేధింపబడిన కర్మలను చేసినచో గలుగు పాపము అధర్మము.

ధర్మాధర్మములను కలిపిన పేరు అదృష్టము. ఇది ఇంద్రియగోచరము కాదు = అతీంద్రియము.

బుద్ధ్యాదయోऽష్టావాత్మమాత్రగుణాః. బుద్ధీచ్ఛాప్రయత్నాః ద్వివిధాః నిత్యా అనిత్యాశ్చ. నిత్యా ఈశ్వరస్య, అనిత్యా జీవస్య.

బుద్ధి మొదలు ఎనిమిది గుణములు = బుద్ధిసుఖదుఃఖేచ్ఛాద్వేషప్రయత్న ధర్మా ధర్మములు ఆత్మయందే యుండును. బుద్ధి, ఇచ్ఛ, ప్రయత్నము, అను గుణములు నిత్యములని అనిత్యములని రెండు విధములు. ఈశ్వరుని బుద్ధీచ్ఛాప్రయత్నములు నిత్యములు. జీవునియం దుండునవి అనిత్యములు.

సంస్కారస్త్రివిధః వేగో భావనా స్థితిస్థాపకశ్చేతి. వేగః పృథివ్యాదిచతుష్టయమనోవృత్తిః.

వేగము, భావన, స్థితిస్థాపకము అని సంస్కారము మూడు విధములు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వేగము పృధివీజలతేజోవాయువులు మరియు మనస్సు వీటిలో నుండును.

గమనిక:- వృక్షమునుండి జారిన పండులో గురుత్వమువలన మొదటి పతనక్రియ కలుగును. దానితో వేగసంస్కారము పండున జనించును. అది రెండవపతనమును, అది వేగమును, మరీ అది పతనాన్ని ఇలా భూమివరకు పతనవేగముల పరంపర గలుగును.

అలాగే ధానుష్కుని ధనుస్సునుండి నెట్టబడిన బాణమున ఆ నోదనక్రియ - నెట్టుట - తో వేగము పుట్టును. జలాదులలో ద్రవత్వమువలన గలిగిన ఆద్యస్పందనక్రియతో వేగము పుట్టును.

38 ఇలా ఆద్యక్రియతో పుట్టిన వేగము ఒకటే చివరివరకు అనువర్తించును గాని అనేకవేగములపరంపర కలుగదని వైశేషికుల సంప్రదాయము. నైయాయికులు అలా క్రియలతో బాటు వేగపరంపరనూ స్వీకరించారు.

అనుభవజన్యా స్మృతిహేతుర్భావనా ఆత్మమాత్రవృత్తిః.

చూచుట, వినుట, తినుట, మొదలగు వాటితో గలిగిన ఆ యా వస్తువుల ప్రత్యక్షాద్యనుభవములతో పుట్టి, వాటి స్మృతికి కారణమైనది భావనాఖ్యసంస్కారము. ఇది కేవలము ఆత్మయందే యుండును. మరియు అతీంద్రియము = ఇంద్రియములతో తెలుసుకోరానిది.

శ్రద్ధగా మనసుబెట్టి చూచుట, చదువుట మొదలగువాటివలన గలుగు నిశ్చయాత్మకజ్ఞానముతో ఆత్మయందు సంస్కారము - ముద్రవలె - ఏర్పడును. అది స్మృతికి కారణమగును. మాటిమాటికి కలుగు అనుభవములతో స్మరణలతో ఆ సంస్కారము దృఢమైనచో త్వరగా స్మృతి గలుగును.

పాఠములను శ్రద్ధగా వినుట, వల్లెవేయుట, చింతన చేయుట, సంస్కార దార్ఢ్యముకొఱకే. అనుభవమే లేకున్నా, శ్రద్ధతో మనసు పెట్టి చూడకున్నా, వినకున్నా చదువకున్నా సంస్కారము కలుగదు. సంస్కారము రోగాదులతో మాసిపోయినా స్మృతి కలుగదు.

39 ఈ సంస్కారము అనుభవముతో ఒకేసారి గలిగినది, తర్వాత మరి అనుభవస్మరణాదులతో దృఢమగును. కాని స్మరణములవలన మళ్లీ మళ్లీ సంస్కారము పుట్టదనీ, కాగా అనుభవమే సంస్కారముద్వారా స్మృతికి కారణమగును గాని స్మృతి అలా స్మృతికి కారణము కాదని వైశేషికుల సంప్రదాయము.

40 అనుభవమువలె స్మృతిగూడ వేర్వేరు సంస్కారములను కలిగించి స్మృతికి కారణమగునని న్యాయసిద్ధాంతము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అన్యథాకృతస్య పునస్తదవస్థాపాదకః స్థితిస్థాపకః. కటాదిపృథివీమాత్రవృత్తిః. ఇతి గుణాః.

ఒక వస్తువుయొక్క ప్రస్తుతము ఉన్న స్థితిని ఎంత మార్చినా దాన్ని మళ్ళీ మొదటి స్థితికి తెచ్చుగుణము స్థితిస్థాపకము. ఇది చాప మొదలగు పార్థివద్రవ్యములలోనే యుండును. చాపచుట్టను గాని, కాగితపు చుట్టను గాని ఎంత సరిచేసినా అది మళ్లీ యథాప్రకారముగ చుట్టుకొని పోవునట్లు చేయు గుణము స్థితిస్థాపకము. చెట్టుకొమ్మను క్రిందికి లాగి విడిచినప్పుడు అది మళ్ళీ పూర్వస్థితికి వెళ్ళునట్లు చేయు గుణమూ ఇదే. ఇది అతీంద్రియము.

గురుత్వము, ధర్మాధర్మములు, భావనాఖ్యసంస్కారము, స్థితిస్థాపకము ఇవి అతీంద్రియ = ఇంద్రియములతో తెలియరాని గుణములు.

గమనిక:- లఘుత్వమృదుత్వకఠినత్వాదులు వేరే స్వతంత్రగుణములు గావు. లఘుత్వము, గురుత్వాభావరూపము గుణము గాదు. మృదుత్వకఠినత్వములు అవయవ సంయోగవిశేషములు, సంయోగరూపములే గాని వేరే గుణములు కావు.

పరత్వాపరత్వములు ఒకదాని అభావము మరొకటి కాదు, పరత్వము కానిది అపరత్వముగాని, పరత్వాభావము గాదు.

వయసులో పెద్దతనము పరత్వము, చిన్నతనము అపరత్వము. దేశమున దూరమున నుండుట పరత్వము, దగ్గరగా నుండుట అపరత్వము. అలాగే ధర్మాధర్మములు. ధర్మాభావము అధర్మముకాదు, ధర్మము కానిది అధర్మము. ధర్మము=పుణ్యము, అధర్మము=పాపము. కాగాఇవి పరస్పరవ్యతిరేకములైన స్వతంత్రగుణములు.

సుఖదుఃఖములు గూడ అలా పరస్పరవ్యతిరేకములు స్వతంత్రములు. మరియు పరత్వాపరత్వములు ధర్మాధర్మములు సుఖదుఃఖములు పరస్పరము వ్యతిరేకములే గాని విరుద్ధములు గావు. అనగా ఒకే దగ్గర ఈ జంట లుండవచ్చును.

కాగా అపరత్వము అధర్మము అనునవి స్వతంత్రగుణములు.

ఇంతవరకు ఇరువదినాలుగు గుణములు నిరూపింపబడినవి.

3. కర్మ.

చలనాత్మకం కర్మ.

ఊర్ధ్వదేశసంయోగహేతురుత్క్షేపణమ్.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అధోదేశసంయోగహేతురపక్షేపణమ్.

శరీరసన్నికృష్టసంయోగహేతురాకుంచనమ్.

శరీరవిప్రకృష్టసంయోగహేతుః ప్రసారణమ్.

అన్యత్సర్వం గమనమ్.

చలనము= కదలిక కర్మ. ఉత్క్షేపణాపక్షేపణాకుంచనప్రసారణగమనములు అయిదు కర్మలు మొదట పేర్కొనబడినవి.

1. ఉత్క్షేపణ మనగా పైకెత్తుట. ఈ క్రియచే ఒక వస్తువునకు పై ప్రదేశముతో సంయోగ మేర్పడును. ఇలా ఒక వస్తువునకు పై ప్రదేశముతో సంయోగమును గలిగించు క్రియ ఉత్క్షేపణము.

2. అపక్షేపణమనగా క్రిందికి దించుట. ఈ క్రియచే ఒక వస్తువునకు క్రింది ప్రదేశముతో సంయోగ మేర్పడును. ఇలా ఒక వస్తువునకు క్రిందిదేశముతో సంయోగ మేర్పరచు క్రియ అపక్షేపణము.

3. ఆకుంచన మనగా వంచుట. చెట్టుకొమ్మలు మొదలగువాటిని, తనదగ్గరగా లాగుట. ఈ క్రియవలన ఒక వస్తువు మన శరీరమునకు దగ్గరగా వచ్చును. ఈ క్రియ ఆకుంచనము.

4. ప్రసారణ మనగా చాచుట. దీనితో ఒక వస్తువునకు మనశరీరమున కన్న దూరదేశముతో సంయోగ మేర్పడును. ఈ క్రియ ప్రసారణము.

5. ఈ నాలుగింటికన్న వేరగు క్రియ సమస్తమూ గమనము. గమనము=నడక. అనగా ఒక వ్యక్తికి తానిదివరకున్న ప్రదేశము కన్న ముందటి దేశముతో సంయోగమును గలిగించు క్రియ. గిరగిర తిరుగుట, అడ్డముగా నడక, స్రవించుట, మొదలగు క్రియలన్నీ గమనములోనే చేరును. వస్తుతః క్రియవలన గలుగు సంయోగములే భిన్నములు గాని క్రియలు చలనాత్మకములు ఏకరూపములే.

కర్మ పృథివీజలతేజోవాయువులు మరియు మనస్సు అను ద్రవ్యములలోనే యుండును, ద్రవ్యములకన్న ఇతరపదార్థములలో నుండదు. గుణములు గానీ క్రియలుగానీ ద్రవ్యమునందే యుండును గాన అవి ద్రవ్యలక్షణములు.

గమనికః- కర్మలక్షణము లన్నిటిలో కర్మ ఏదో ఒక సంయోగమునకు కారణమని చెప్పబడినది. కర్మ=చలనము కలుగగానే వస్తువు ఇంతవరకున్న ప్రదేశముతో విడిపోవును. పూర్వసంయోగము నశించి మరొకదానితో సంయోగ మేర్పడును. 1. క్రియ, 2. విభాగము, 3. పూర్వసంయోగనాశము,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

4\. ఉత్తరసంయోగోత్పత్తి ఇది క్రమము. క్రియ పుట్టగానే ఈ క్రమము దానంతటదే కలిగితీరును. మధ్యలో ఆగుట జరుగదు.

41ఇవి అతిచిన్నకాలమును కొలుచుటకు ఉపాధిగా = కొలబద్దగా చెప్పబడినవి.

4. సామాన్యము.

నిత్యమేకమనేకానుగతం సామాన్యమ్, ద్రవ్యగుణకర్మవృత్తి.

సామాన్యమనగా జాతి. ఇది ఏకము, నిత్యము, అనేకవ్యక్తులయందు గాని, వస్తువులందు గాని సమముగా నుండును. నిత్యమై, ఏకమై అనేకములందు సమంగానుండునది సామాన్యమని జాతిలక్షణము. జాతి హెచ్చు తగ్గులు లేకుండా అన్నిటా సమానముగా నుండునది గాన సామాన్యమని చెప్పబడినది. పుట్టి పోయినవారు, పుట్టబోయేవారు, ఇప్పుడున్నవారు అను తేడా లేకుండా ప్రపంచములో ఏమూలనున్నా మానవు లందరిలో - స్త్రీలు, పురుషులు, పిల్లలు, పెద్దలు అనే భేదము లేకుండా అందరిలో - సమంగా ఉండునది మానవత్వజాతి. అలాగే గోత్వఘటత్వాదిజాతులు.

గమనిక:- 42 ఒకే ఒకదానియం దుండు ఆకాశత్వ కాలత్వాది ధర్మములు జాతులు కావు. అలాగే దండిత్వము దండధరు లందరిలోనూ సమంగానే ఉంటుంది. కాని వారు దండములను విడిచిపెడితే ఆ క్షణమే అది నశిస్తుంది. ఇలాంటి అనిత్యధర్మములు జాతులు గావు.

మరియు మానవత్వము మనుష్యత్వము నరత్వము మొదలైనవి అందరిలో సమంగా ఉండు పర్యాయధర్మములు; వేర్వేరు జాతులు కావు. అవన్నీ- మానవుడన్నా మనుష్యుడన్నా నరుడన్నా ఒకడే అయినట్లుగా - ఒకే జాతిగా పరిగణింపబడును. అలాగే జాతిత్వవిశేషత్వాభావత్వాధికరణత్వాధేయత్వాదిధర్మాలూ జాతులుకావు. వ్యక్తులు పుట్టి నశించుచుందురు గాని జాతిమాత్రము పుట్టదు నశించదు, నిత్యము.

ద్రవ్యాదిసప్తపదార్థములలో ద్రవ్యగుణకర్మలలోనే జాతులుండును గాని, మిగత నాలుగింటిలో నుండవు. అచట ఉండే ధర్మములు జాతులు కావు.

పరం సత్తా, అపరం ద్రవ్యత్వాది.

సామాన్యము పరము, అపరము అని రెండు విధములుగా మొదట చెప్పబడినది. వాటిలో సత్త అనుజాతి అన్నిటికన్న పరజాతి. ద్రవ్యత్వ పృథివీత్వాదిజాతులు అపరజాతులు. ఎక్కువ వ్యక్తులలో నుండునది పరజాతి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తక్కువ వ్యక్తులలో నుండునది అపరజాతి. ఈ పరత్వాపరత్వములు సాపేక్షములు.

ఉ:- ద్రవ్యత్వజాతి పృథివి మొదలు తొమ్మిది ద్రవ్యములం దుండును. పృథివీత్వజాతి కేవలము పృథివీద్రవ్యముననే యుండును. ఘటత్వపటత్వాదులు, పృథివిలో ఏకదేశములైన ఘటపటాదులలోనే యుండు జాతులు.

ఇచట ద్రవ్యత్వము కన్న పృథివీత్వము అపరజాతి, పృథివీత్వము కన్న ఘటత్వము అపరజాతి. అలాగే పృథివీత్వము, ఘటత్వము కన్న పరము=పెద్దది, ద్రవ్యత్వముకన్న అపరము=చిన్నదీ అగును. అందుకే పరత్వాపరత్వములు వేర్వేరు గుణములైనా విరుద్ధములు గావు. ద్రవ్యగుణకర్మలు మూడింటిలో నుండు సత్తాజాతి అన్నిటికన్న పరజాతి. దీనికన్నా ద్రవ్యత్వగుణత్వకర్మత్వ జాతులు అపరజాతులు. వీటికన్న పృథివీత్వాదులు అపరజాతులు.

ఇలా జాతులవలన అనంతములుగా నున్న భిన్న భిన్న వ్యక్తులను "మానవులు, గోవులు, పక్షులు" ఇలా వర్గములుగా పేర్కొని వ్యవహరించుటకు వీలు గలిగినది.

5. విశేషము.

నిత్యద్రవ్యవృత్తయో వ్యావర్తకా విశేషాః.

నిత్యద్రవ్యములలో నుండు వ్యావర్తకములు=ఇతరవైలక్షణ్యసంపాదకములు అయినవి విశేషములు. పృథివీజలతేజోవాయుపరమాణువులు, ఆకాశకాలదిగాత్మ మనస్సులు నిత్యద్రవ్యములు. వీటిలో ఒక్కొక్కదానిలో ఒక్కొక్క విశేషముండును. ఒకే జాతికి చెందిన పరమాణువులు ఈ విశేషమువలననే ఒక్కొక్కటి ఒకదాని కన్న మరొకటి వేరని నిర్ణయింపబడును. కావున విశేషములు వ్యావర్తకములు మరియు ఆశ్రయములైన పరమాణువు మొదలగునవి అనంతములైనందున ఇవి గూడ అనంతములే.

6. సమవాయము.

నిత్యసంబంధః సమవాయః అయుతసిద్ధవృత్తిః. యయోర్ద్వయోర్మధ్యే ఏకమవినశ్యదవస్థ మపరాశ్రితమేవావతిష్ఠతే తావయుతసిద్ధౌ. యథా అవయవావయవినౌ, గుణగుణినౌ, క్రియాక్రియావంతౌ, జాతివ్యక్తీ, విశేషనిత్యద్రవ్యే చేతి.

రెండు పదార్థముల నాశ్రయించి యుండునది, ఆరెండింటి కన్న వేరై

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఒకటై యుండునది సంబంధము. హస్తపుస్తకసంయోగము, హస్తపుస్తకముల నాశ్రయించి, వాటికన్న వేరై ఒకటై యుండును. అట్టి సంబంధములలో నిత్యమైన సంబంధము సమవాయము. అయుతసిద్ధములకు సంబంధించి నది సమవాయము. వేర్వేరుగా పుట్టుచున్న ఘటపటాదులు యుతసిద్ధములు. అలాకాక ఆదినుండి కలిసియుండునవి - కలుపబడినవికావు - అయుతసిద్ధ ములు."ఏ రెంటిలో ఒకటి తానున్నంతకాలము మరొకదాన్ని ఆశ్రయించే యుండునో, స్వతంత్రముగా నుండజాలదో, ఆ రెండు అయుతసిద్ధములు" అని అయుతసిద్ధలక్షణము.

1. అవయవములు - అవయవి, 2. గుణము - గుణి, 3. క్రియ - క్రియగలది, 4. జాతి - వ్యక్తి, 5. విశేషము - నిత్యద్రవ్యము" ఇవి అయుతసిద్ధములు.

వీటిలో అవయవి= పూర్ణవస్తువు తానున్నంతవరకూ తన అవయవముల నాశ్రయించియే యుండును, గాని అవయవములను విడిచి యుండజాలదు. దానికి స్వతంత్రసత్త లేదు.

అలాగే రూపాదిగుణములు, క్రియలు, జాతులు, విశేషములు, తమ తమ ఆశ్రయములను ఆశ్రయించే యుండును గాని, విడిగా స్వతంత్రముగా నుండ జాలవు. కావున అవి అయుతసిద్ధములు. వీటి సంబంధము సమవాయము నిత్యము.

7. అభావము.

అనాదిస్సాంతః ప్రాగభావః, ఉత్పత్తేః పూర్వం కార్యస్య. సాదిర నంతః ప్రధ్వంసాభావః, ఉత్పత్త్యనంతరం కార్యస్య. త్రైకాలికసంసర్గా భావోఽత్యంతాభావః. యథా భూతలే ఘటో నాస్తీతి.

అభావము1. ప్రాగభావము 2. ప్రధ్వంసాభావము 3. అత్యంతాభావము 4. అన్యోన్యాభావము అని నాలుగు విధములుగా మొదట చెప్పబడినది.

1. వాటిలో ఆదిలేక అంతముగల అభావము ప్రాగభావము. ప్రాక్=వస్తువు పుట్టకముం దుండు అభావము ప్రాగభావము. పుట్టే ప్రతి వస్తువునకూ పూర్వమున్న దాని అభావము ప్రాగభాగము. దానికి ఆది లేదు. వస్తువు పుట్టగానే ప్రాగభావము నశించును. కావున ఆదిలేనిది, అంతము గలది ప్రాగభావము.

2. ఆదియుండి అంతములేనిది ప్రధ్వంసాభావము. ఆ పుట్టిన వస్తువు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నశించగానే దాని ప్రధ్వంసాభావము మొదలగును. మరియు దానికి అంతము లేదు. కాగా పుట్టి నశించని అభావము ప్రధ్వంసాభావము.

ఏ వస్తువైనా అంతవరకూ లేనిదే క్రొత్తగా పుట్టుననీ, అది నశించిన తర్వాత ఇక మళ్లీ పుట్టదనీ తర్కశాస్త్రసిద్ధాంతము.

3. త్రైకాలికమైన=మూడు కాలములలో నుండు =నిత్యమైన సంసర్గాభావము అత్యంతాభావము. సంసర్గాభావ మనగా ఆ యా పదార్థముల సంబంధముయొక్క అభావము.

గమనిక:- సంసర్గాభావము ఆ యా పదార్థముల సంసర్గము= సంబంధముయొక్క అభావము, మూడు విధముల సంభవించును.

1. ముందు రాబోయే సంసర్గముయొక్క అభావము = ప్రాగభావము

2. పుట్టి నశించిన సంసర్గముయొక్క అభావము = ధ్వంసము

3. సర్వదా లేని సంసర్గముయొక్క అభావము = అత్యంతాభావము.

ఇలా సంసర్గాభావము మూడు విధముల సంభవించును.

వస్తుసంసర్గాభావము సార్వకాలికమైతే అది అత్యంతాభావము. ఇది నిత్యము. పృథివియందు జలత్వాభావము, వాయువున రూపాభావము మొదలగునవి త్రైకాలిక సంసర్గాభావములు నిత్యములు.

43 భూతలమున ఆ ఘటసంసర్గము ఎప్పుడూ కలుగనిచో దాని అభావము అత్యంతాభావము. ఆ సంసర్గము రాబోవున దైనచో దాని అభావము ప్రాగభావము. అది వచ్చిపోయినచో అది దాని ధ్వంసము. ఇలా ఇవి మూడు సంసర్గాభావములు. ఇవి "లేదు లేవు" అని వ్యవహరింపబడును.

తాదాత్మ్యసంబంధావచ్ఛిన్నప్రతియోగితాకోఽభావోఽన్యోన్యాభావః. యథాఘటః పటో నేతి.

4. "కాదు" అని వ్యవహరింపబడునది అన్యోన్యాభావము = భేదము. "ఘటము పటము గాదు" అనునది అన్యోన్యాభావము.

ఇది తాదాత్మ్యముతో అనగా ఘటము ఘటమైనందున పటము కాదని, పటాత్మకము కాదని మరియు "ఇది అది గానప్పుడు, అదీ ఇదిగాదనీ, పరస్పరము = అన్యోన్యము చెప్పబడును. ఇలా ఇది తాదాత్మ్యముతో అన్యోన్యముగా చెప్పబడు అభావము గాన అన్యోన్యాభావము. ఈ విధముగా అభావము నాలుగు విధములు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సర్వేషాం పదార్థానాం యథాయథముక్తేష్వంతర్భావాత్ సప్తైవ పదార్థా ఇతి సిద్ధమ్.

ప్రపంచములో ప్రతిపదార్థమూ పైన వివరింపబడిన ద్రవ్యాది సప్తపదార్థములలో ఏదో ఒక విభాగమున తప్పక చేరును. కావున పదార్థములు ఏడు విధములే యని సిద్ధించును.

సూచనిక:- వైశేషికదర్శనము ఇలా పదార్థములను ఏడు విధములుగా ప్రతిపాదించినది. న్యాయదర్శనము [44]ప్రమాణ ప్రమేయ సంశయ ప్రయోజన దృష్టాంత సిద్ధాంతా వయవ తర్క నిర్ణయ వాద జల్ప వితండా హేత్వాభాస చ్ఛలజాతి నిగ్రహ స్థానములని పదహారుపదార్థములను ప్రతిపాదించినది. కాని ఇవన్నీ పైఏడు విభాగములలో చేరును. కాగా పదార్థములు ఏడు విధములే యని సిద్ధాంతము.

కాణాదన్యాయమతయోర్బాలవ్యుత్పత్తిసిద్ధయే.
అన్నంభట్టేన విదుషా రచిత స్తర్కసంగ్రహః.

ఇత్యన్నంభట్టరచిత స్తర్కసంగ్రహస్సమాప్తః.

కణాదుని వైశేషికదర్శనము, గౌతముని న్యాయదర్శనము ఈ రెంటిలోనూ బాలురకు చక్కని, ప్రాథమిక పరిజ్ఞానము గలుగుటకొరకు విద్వాంసుడైన అన్నంభట్టు చేత తర్కసంగ్రహము రచింపబడినది.

ఇతి న్యాయవేదాన్తవిదుషః శ్రీనరసింహాచార్యస్య తనూభవేన
డా. వంగీపురం రామానుజాచార్యేణ విరచితాయాం తర్కసంగ్రహటీకాయాం
ఆంధ్రబాలప్రియాయాం ఉపమానపరిచ్ఛేదః

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తర్కసంగ్రహటీకా-
"పాదటిప్పణి"

1. దీ. పు. 8. తర్క్యంతే = ప్రతిపాద్యంతే ఇతి తర్కాః = ద్రవ్యాదిపదార్థాః, తేషాం సంగ్రహః సంక్షేపేణ స్వరూపకథనం క్రియత ఇత్యర్థః.
2. అదే. పు. 8. "గ్రహణధారణపటు ర్బాలో న తు స్తనంధయః".
3. అదే. పు. 9. పదస్య అర్థః పదార్థ ఇతి వ్యుత్పత్త్యా "అభిధేయత్వం" పదార్థసామాన్యలక్షణం లభ్యతే.
4. అదే. పు. 24. ఏతద్దూషణత్రయ - అతివ్యాప్త్యవ్యాప్త్యసంభవ-రహితధర్మో లక్షణమ్, స ఏవాసాధారణధర్మ ఇత్యుచ్యతే.
5. అదే పు. 6. "జాలసూర్యమరీచిస్థ"మిత్యాది.
6. వై. ద. ఉప. 2-1-3. రూపస్పర్శలలోని తేడాలచే తేజస్సు నాలుగు విధాలు.
   1. రూపము స్పర్శ రెండూ ప్రత్యక్షయోగ్యములైనది. సూర్యతేజస్సు.
   2. రూపము తెలిసి స్పర్శ తెలియనిది, వెన్నెల.
   3. రూపస్పర్శలు రెండూ తెలియనిది, చక్షురింద్రియము.
   4. స్పర్శ తెలిసి రూపము తెలియనిది, వేడినీటిలోని తేజోభాగము.
7. న్యా. బో.. పు. 8. "అతివ్యాప్తిర్నామేత్యాది".
   దీ. పు. 18. "లక్ష్యైకదేశేత్యాది".
8. అ.కో. పు. 95. "హృది ప్రాణ " ఇత్యాది.
9. వై. ద. 4-2-5. సూ. ఉప.
10. త. సం. పు . 65. కర్ణవివరవృత్త్యాకాశస్య శ్రోత్రత్వాత్.
11. న్యా. ద. 3-1-21 సూ. "ప్రేత్యాహారాభ్యాసకృతాత్ స్తన్యాభిలాషాత్"

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

12. వై. ద. 3.2.1 సూ. ఆత్మేంద్రియార్థసన్నికర్షే జ్ఞానస్యభావోఽభావశ్చ మనసో లింగమ్.
13. న్యా. బో. పు. 15. "పాకో నామ విజాతీయతేజస్సంయోగః".
దీ. పు. 86. "పాకస్తేజస్సంయోగః"
14. దీ. పు. 91. సంఖ్యాదిలక్షణే సర్వత్ర దిక్కాలాదావతివ్యాప్తివారణాయ "అసాధారణేతి" విశేషణీయమ్.
15. ప. కృ.పు.148. "ఏకం దశ శతం చైవ"ఇత్యాది.
16. కారి. 114 కారిక.
"అన్యోన్యాభావతో నాస్య చరితార్థత్వమిష్యతే".
ఇదమస్మాత్పృథఙ్నేతి ప్రతీతిర్హివిలక్షణా.
17. వై. ద. 5-1-18 సూ. ఉప.
18. దీ. పు. 96. శబ్ద స్త్రివిధ ఇత్యాది.
19. కారి 160. కారిక. "ఉపేక్షానాత్మకస్తస్య నిశ్చయః కారణం భవేత్"
20. న్యా. బో. పు. 25. అసాధారణత్వం చేత్యాది.
21. అదే. పు. 31. "వ్యాపారవత్త్వే సతీత్యపి పూరణీయమ్".
22. కారి. 54, 55. కారికలు. "ఉద్భూతరూపమిత్యాది".
23. అదే. 56. కారిక. "ఉద్భూతస్పర్శవ" దిత్యాది.
24. దీ. పు. 125. వీచీతరంగన్యాయేన కదంబముకుళన్యాయేన వా శబ్దాచ్ఛబ్దాంతరోత్పత్తిక్రమేణ శ్రోత్రదేశే జాతస్య శబ్దస్య శ్రోత్రేణ సంబంధాత్ ప్రత్యక్షసంభవః.
25. అదే. పు. 121. "ఆత్మా మనసేత్యాది".
26. అదే పు. 246. "ప్రమాసాధారణకారణం గుణః".
కారి. 131. కారిక. "ప్రమాయాస్తు గుణో భవేత్".
27. న్యా. భా. 1-1-3 "త్రివిధా చాస్య శాస్త్రస్య ప్రవృత్తిః" ఉద్దేశో లక్షణం పరీక్షా చేతి.
న్యా. వా. తాత్పర్యటీక. "లక్షణం నామ వ్యతిరేకిహేతువచనమ్".
28. ప. కృ. పు. 165. అన్వయవ్యతిరేకి తు పంచరూపోపపన్న మిత్యాది.
29. న్యా. బో. పు. 53. "ఏకజ్ఞానవిషయప్రకృతహేతుతావచ్ఛేదకవత్త్వసంబంధేన ఏతద్విశిష్టాః- దోషవిశిష్టాః - హేతవో దుష్టహేతవ ఇత్యర్థః."

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దీ. పు. 170. "అనుమితిప్రతిబంధకయథార్థజ్ఞానవిషయత్వం హేత్వాభాసత్వమ్"

30. ప. కృ. పు. 172. తచ్చోపమానం త్రివిధమిత్యాది.

31. ముక్తా. 81 కారికావ్యాఖ్య. "నవ్యాస్తు ఈశ్వరేచ్ఛా న శక్తిః కింత్విచ్ఛైవ. తేనాధునికసంకేతితేऽపి శక్తి రస్త్యేవే త్యాహుః.

32. దీ. పు. 225. "అకాంక్షేతి - ఆకాఙ్క్షాదిజ్ఞానమిత్యర్థః."

33. అదే పు. 215. "తాత్పర్యజ్ఞానం చ వాక్యార్థజ్ఞానహేతుః నానార్థానురోధాత్"

34. న్యా. బో. పు. 62. వస్తుతస్తు పదజ్ఞానం కరణం ఇత్యాది.

35. దీ. పు. 246. "అప్రమాసాధారణకారణం దోషః."

కారి. 131. కారిక. "దోషోऽప్రమాయా జనకః".

36. దీ. పు. 256. "యద్యపి తర్కో విపర్యయేऽన్తర్భవతి, తథాపి ప్రమాణానుగ్రాహకత్వాత్ భేదేన సంకీర్తనమ్".

37. అదే. పు. 256. స్వప్నస్య మానసవిపర్యయరూపత్వాన్న త్రైవిధ్యవిరోధః.

38. వై. సూ. 5-1-17 ఉప. నతు కర్మసంతానవత్ సంస్కార - వేగ - సంతానో ऽభ్యుపగంతు ముచితో గౌరవాత్. 8131

39. న్యా. బో. పు. 74 "నహి స్మృతిః స్మృతిహేతుః".

40. దీపి. పు. 257. స్మృతేరపి సంస్కారజనకత్వం నవీనైరుక్తమ్.

41. ముక్తా. 46. కారిక. క్షణాదిః స్యాదుపాధితః; కాలస్త్వేకోऽపి, ఉపాధిభేదాత్ క్షణాదివ్యవహారవిషయః. ఉపాధిస్తు ఇత్యాది.

42. అదే. పు. 57. ఏకవ్యక్తిమాత్రవృత్తిస్తు న జాతిః ఇత్యాది.

43. వై. ద. 9-1-10 సూ.

"నాస్తి ఘటో గేహే ఇతి ఘటస్య గేహసంసర్గప్రతిషేధః".

ఉప. గేహే ఘటస్య యస్సంసర్గః సంయోగః తస్య ప్రతిషేధః. న చ యది కదాచిదపి న ఘటః, తదా అత్యంతాభావ ఏవ, భవిష్యతః ప్రాగభావో భూతస్య ప్రధ్వంసాభావః".

44. న్యా. ద. 1-1-1 సూ. ప్రమాణప్రమేయేత్యాది".

* * *

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

టీకానుబంధము

1. మంగళము.

గ్రంథారంభమున మంగళ మాచరించుట సంప్రదాయము. [1]"తనుధిరవతు వస్త్రాధిరష్టాధిరీశః" అను విధముగ ఆశీర్వాదము గానీ, [2]"జగతః పితరౌ వందే" అను రీతిని గురుదేవతాదివందనము గానీ, [3]"అస్త్యుత్తరస్యాం దిశి దేవతాత్మా" అనునట్లు వస్తునిర్దేశముగానీ, గ్రంథాదిలో చేయవలసిన మంగళము.

గ్రంథము నిర్విఘ్నముగ సమాప్తి చెందుట, గ్రంథమును వ్రాసినవారికీ, చదివిన వారికీ శుభము లొనగూరుట మంగళాచరణకు ఫలము. ఈ విషయము చదువరులకు స్పష్టముగ తెలియజేయుటకై రచయితలు గ్రంథాదిలో మంగళమును వ్రాసి యుంచుట ఆచారము.

గ్రంథము నిర్విఘ్నముగ సమాప్తి జెందుట మంగళమునకు ఫలమని ప్రాచీనసంప్రదాయము. కాని మంగళమువలన విఘ్నములు తొలగునే గాని, గ్రంథసమాప్తి, రచయిత బుద్ధి ప్రతిభలు, మరియు సరైన కృషి వీటివలననే యగుననీ, అది కేవలమంగళాచరణతో కాజాలదనీ నవీనతార్కికుల సిద్ధాంతము.

2. పదార్థవిభాగము.

దార్శనికులు పదార్థములను పలువిధముల విభజించారు. ముఖ్యముగ సాంఖ్యులు "పురుషుడు, మూలప్రకృతి, మరియు దాని వికారములు=మహత్తు, అహంకారము, పంచతన్మాత్రలు= శబ్దస్పర్శరూపరసగంధములు, పంచభూతములు, పంచజ్ఞానేంద్రియములు, పంచకర్మేంద్రియములు, మనస్సు" వెరసి ఇరవైయయిదు తత్త్వములుగా పదార్థవిభజన చేశారు.

తర్వాతి దార్శనికులు ఎక్కువగా సాంఖ్యుల ననుమోదించారు. వైశేషికులు ద్రవ్యాదిసప్తపదార్థములను, నైయాయికులు ప్రమాణాదిపదార్థములను పదహారు ప్రతిపాదించారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

[4]గ్రీక్ దార్శనికులు ముఖ్యముగా అరిస్టాటిల్:-

1. వస్తువు 2. పరిమాణము 3. గుణము 4. సంబంధము 5. స్థానము 6. సమయము 7. స్థితి 8. విశిష్టత 9. చలనము 10. నిష్క్రియత అని పది పదార్థములు నిరూపించాడు. ఇందులో వస్తువు ఉద్దేశ్యము. మిగతావి విధేయములు =వస్తు ధర్మములు. వీటిలో వస్తువు, గుణము రెండూ వైశేషికుల ద్రవ్యగుణములే. సంబంధము సంయోగసమవాయాదులు, స్థానము:= దేశము దిక్కు, సమయము=కాలము, చలనము=కర్మ, నిష్క్రియత=కర్మయొక్క అభావము. ఇలా వైశేషికుల పదార్థములతో వీటికి ఎంతో సామ్యమున్నది.

3. శరీరము.

[5]ఆత్మనో భోగాయతనం శరీరమ్" అని శరీరలక్షణము. ఆత్మ నిత్యము, విభువు=సర్వవ్యాపి. ఆత్మల పూర్వజన్మపుణ్యపాపముల అనుభవముకొఱకు ప్రత్యేకముగా శరీరము లేర్పడును. విభువైన ఆత్మకు ఆ శరీరముద్వారా సుఖదుఃఖానుభవము గలుగును. కావున ఆత్మకు భోగ-సుఖదుఃఖానుభవ-మునకు స్థానమైనది శరీరమని శరీరలక్షణము.

వృక్షాదులకు కూడ భోగాయతనములైన శరీరములున్నవి. వాటికి గూడ వృద్ధి క్షయములు ప్రాణవాయుసంబంధము ఉండును. కాని తమకు హితమేదో అహితమేదో తెలుసుకొని అవి ప్రవర్తించజాలనందున వాటికి శరీరవ్యవహారము లేదు.

4. తర్కసంగ్రహమున శరీరేంద్రియవిషయవిభాగము.

[6]"పునస్త్రివిధా శరీరేంద్రియవిషయభేదాత్" అను విభాగము అనిత్యపృథివికి సంబంధించినదే. "తత్పునః పృథివ్యాదికార్యద్రవ్యం త్రివిధం శరీరేంద్రియవిషయసంజ్ఞకమ్" అను వైశేషికసూత్రము (4-2-1)· అనిత్యపృథివినే మూడు విధములుగా విభజించినది. దీన్ననుసరించి "సా పునస్త్రివిధా" అను పాఠ భేదముతో గాని, "అనిత్యా కార్యరూపా పునస్త్రివిధా" అని కలిపి గాని సమర్థించుకోవలె.

కాని "ప్రకారాంతరేణ విభజతే - పునరితి" అను దీపికావతరణమువలన మఱోరీతిగా ఇదీ పృథివీసామాన్యవిభాగమే యని నిశ్చయము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ విభాగమున పరమాణువులు విషయమున చేరును. "శరీరేంద్రియ భిన్నో విషయః = శరీరేంద్రియములు కానిదంతయూ విషయము" అని విషయలక్షణము.

5. వాయువు ప్రత్యక్షవిషయమా?

"రూపము గల ద్రవ్యములే ప్రత్యక్షమగును" అని ప్రాచీనతార్కికుల అభిప్రాయము. వాయువులో రూపము లేనందున [7]స్పర్శతో ఊహించుకొనవలసినదే యని వారి సిద్ధాంతము.

కాని రూపము గలవి చక్షురింద్రియముతో తెలిసినట్లు, స్పర్శగలవి త్వగింద్రియముతో తెలియును. కావున వాయువు త్వగింద్రియప్రత్యక్షవిషయమే యని నవీనసిద్ధాంతము.

6. సృష్టిప్రళయములు.

పృథివీజలతేజోవాయువుల పరమాణువులు నిత్యములు గదా. వాటిలో పృథ్వ్యాదుల ధర్మములన్నీ యుండును. మరియు దేనికదిగా వాటిలో విశేషము లుండును. కావున దేనికదేగా గాక పృథ్వ్యాదిభేదముచే నాలుగు విధములైనవి ఆ పరమాణువులు. పరమాణువు పరమాత్మశరీరమని కొందరి తార్కికుల సిద్ధాంతము.

[8]పరమాత్మకు ప్రపంచమును సృష్టించవలెనన్న సంకల్పము కలుగగానే తదనుసారముగా ఆ యా పరమాణువులలో క్రియ ఏర్పడును. అపుడు సజాతీయములైన రెండు పరమాణువులు కలిసి ద్వ్యణుకము, మూడు ద్వ్యణుకములు కలిసి త్ర్యణుకము, ఇలా చతురణుకాదిక్రమముతో మహత్తరములైన పృథివి, జలము, తేజస్సు, వాయువు అనునవి ఏర్పడును. ఈ విధంగా ఈ విచిత్రప్రపంచసృష్టి జరుగును.

ప్రపంచమునుపసంహరించవలయునను పరమాత్మ కోరికతో పరమాణువులు విడిపోయి ప్రళయ మేర్పడును.

జీవుల పుణ్యాపాపముల ననుసరించి జగత్తు నడుచును. అట్టి పుణ్యాపాపములకు మధ్యలో విచ్ఛేద ముండుటకు వీలులేదు. కావున జగత్తుగూడ వాటి ననుసరించి ఇలాగే అనాదిగా నడుచుచున్నది గాని మధ్యలో సృష్టి ప్రళయము లుండవని మీమాంసకులు సృష్టిప్రళయములను అంగీకరించరు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

7. శరీరాదులు పాంచభౌతికములా?

[9]ఇలా సృష్టిక్రమంలో ఏర్పడిన పృథివ్యాదివస్తువులుగాని, శరీరములు గాని సజాతీయ పృథివ్యాదిపరమాణువులతోటే క్రమంగా ఏర్పడును. అనగా ప్రతివ స్తువునకూ చిట్టచివరి మూలపదార్థములైన పరమాణువులు శుద్ధపార్థివములో, శుద్ధజలీయములో అగును. ఒక పృథివీపరమాణువు, ఒక జలపరమాణువు ఇలా విజాతీయపరమాణువులు సంయోగము చెంది ఏదీ ఏర్పడదని భావము. ఆభరణములకు స్వర్ణాదులు, అంకురమునకు బీజమూ, కుండకు మట్టి ఉపాదాన మైనట్లు పృథివీశరీరమునకు పృథివీ పరమాణువులే ఉపాదానము లని భావము.

పృథివీశరీరంలో జలతేజోవాయుధర్మములు ఉండుట, మరియు శరీరము పాంచభౌతిక మను వ్యవహారము, అవి సహాయకములై ఉపష్టంభకములుగా నున్నందుననే గాని, జలాదులు ఉపాదానము లైనందున గాదు. ఉడికిన అన్నమున వేడి, తేమ మొదలగు ధర్మము లున్ననూ బియ్యమే దానికి ఉపాదానము గాని జలాదులు కావు గదా. అందుకే పార్థివశరీరములో పృథివీత్వమే యుండును, జలత్వాదు లుండవు. అలాగే జలాదిశరీరములలో జలత్వాదులే యుండును. కావుననే పృథివ్యాదివిభాగములలో ప్రత్యేకముగా శరీరములు పరిగణింపబడినవి.

8. [10]పరమాణువులతో సృష్టి.

భారతీయతత్త్వశాస్త్రములలో మొట్టమొదట అణువులను, వాటితో సృష్టి క్రమాన్ని ప్రతిపాదించిన ఘనత కణాదుని వైశేషికదర్శనమునకే చెందుతుంది. క్రీ.పూ.300 ప్రాంతమున గ్రీక్‌దార్శనికుడు 'డెమోక్రిటస్' ప్రతిపాదించిన పరమాణువాదానికీ - దీనికీ చాల పోలికలూ వ్యత్యాసాలూ ఉన్నవి. [11]గ్రీక్ దార్శనికులు ప్రతిపాదించిన పరమాణువులు గుణరహితములు, ఆకారము, స్థితి క్రమములలో వ్యత్యాసము గలవి, స్వయంచోదితములు. అన్ని దిశలలో స్వయంగా తిరుగుతూ ఇతరపరమాణువులతో కలిసి సృష్టికార్యమును నిర్వహించును. అవి ఆత్మను గూడ సృజించును. వీటిలో రూపరసాదిగుణములు వ్యావహారికములే, కేవలపరమాణువులే సత్యము. కణాదుడు ప్రతిపాదించిన పరమాణువులు పృథివ్యాదుల గుణములు గలవి. దేనికదేగా విశేషములతో, వేర్వేరైననూ పృథివీత్వాదిధర్మములతో నాలుగు జాతులుగా విభిన్నములైనవి. వీటిలో జీవకోటి పుణ్యపాపానుసారముగ కలిగిన ఈశ్వరసంకల్పముతో చలనము గలుగును గాని స్వయంచోదితములు గావు. ఈశ్వరసంకల్పముతో అలా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సృష్టిప్రళయకార్యములను అవి నిర్వహించును.

[12]పరమాణువు అవిభాజ్యమన్న డాల్టన్ వాదము కణాదప్రతిపాదితమే.

9. ఇంద్రియములకన్న ఆత్మ వేరు.

ఇంద్రియములచే కలుగు జ్ఞానము వాటికన్నా వేరైన ఆత్మకే గాని వాటికే కాదు. ఇంద్రియములు జ్ఞానసాధనములే గాని జ్ఞానాశ్రయములు కావు. గులాబి సువాసన ఘ్రాణేంద్రియముతో ఇదివరకే తేలిన తర్వాత మరోసారి దూరం నుండే దాని చక్కని రంగును కండ్లతో చూడగానే అది ఎంతో సువాసన గల పువ్వని చాక్షుషనిశ్చయము గలుగును. "వాసన ముక్కుకే, రంగు కన్నుకే తెలిసినచో ఆ రెంటి జ్ఞానము ఏ ఒక్కదానికీ కలుగగూడదు గదా! అందువల్ల ఆరెంటి జ్ఞానము ముక్కు కన్నుల కన్న వేరే దానికని స్వీకరించవలె.

అలాగే పుల్లని మామిడికాయ రుచిచూచిన తర్వాత దాన్ని దూరంగా చెట్టు కొమ్మలపై చూడగనే నోట్లో నీరూరును. దీనితో రంగు రుచి జ్ఞానములు కన్ను, జిహ్వ వీటికన్న వేరైనదానికనీ అదియే ఆత్మయనీ నిశ్చయము. మరియు [13]ఆ యా ఇంద్రియములు నశించిననూ వాటివలన గలిగిన జ్ఞానము చెరిగిపోవుట లేదు. వాటి స్మరణ గలుగుతూనే యుండును. కాగా ఇంద్రియములు జ్ఞానాశ్రయములు కావు, అవి జ్ఞానకరణములు మాత్రమే. ఇలా ప్రత్యక్షాదిప్రమాణములతో కలుగు జ్ఞానము లన్నిటికీ కేంద్రస్థానము "ఆత్మయే" గాని శరీరముగానీ, ఇంద్రియములు గానీ కాజాలవు.

10. పూర్వజన్మసంస్కారము.

ఈ జన్మలో ఏమాత్రము అనుభవము లేని [14]పొత్తిళ్లలోని పాప ఏవేవో జ్ఞాపకము చేసుకొని బోసినవ్వులు చిందించును. ఆ నవ్వులకు కారణము ఏదో ఆనందము, సుఖానుభూతి, దానికి కారణము పూర్వజన్మస్మరణలే. ఎన్నడూ చూడని వారిని కలుసుకొన్నపుడు కొందరిపై అవ్యాజప్రేమ, కొందరిపై ద్వేషము గలుగును. దీనికి ఆత్మలలో ఎప్పడో ఎక్కడో కలిగి స్థిరములైన జన్మజన్మాంతరభావనలే కారణములు. అలాగే శిశువుల భయశోకాదులకు పూర్వజన్మల అనుభవములే కారణములు.

ఖడ్గమృగశిశువు పుడుతూనే తల్లిని విడిచి ఎంతోదూరంగా కనబడకుండా పారిపోవును. కొన్నిరోజుల తర్వాత తన శరీరము గట్టిపడగానే మళ్లీ వచ్చి తల్లిని చేరును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దానికి కారణ మేమంటే ఖడ్గమృగపు నాలుక జంతువు లన్నిటికన్నా తీక్ష్ణము. దానితో నాకితే పిల్లకు చర్మమే ఊడిపోవునంత బాధ గలుగును. దీనిని తప్పుకొనుటకు పిల్ల పుట్టగానే అలా పారిపోవును.

ఈ జ్ఞానము అపుడే పుట్టిన పిల్లకు పూర్వజన్మానుభవమువలననే గాని మరోవిధంగా కలుగుటకు వీలులేదు గద.

జంతువులలోని పిల్లి-ఎలుక, పులి-లేడి, సింహము-ఏనుగు మొదలగు వాటి సహజ వైరమునకు పూర్వజన్మసంస్కారమే కారణము. అలాగే స్త్రీపురుషజాతులలోని సహజాకర్షణ, ప్రేమభావనలకు గూడ, పూర్వజన్మానుభవములే కారణములు.

[15] శోభనం నాటి తొలిరేయి, అమ్మాయి సహజప్రవృత్తిని, అనుమానముతో చూస్తున్న ప్రియుని భావమును గ్రహించి, ఆవిడ మాట్లాడకుండా ఎదురుగా గోడపై "తల్లిగర్భము నుండే నేరుగా మదపుటేనుగ కుంభస్థలముపై దూకు సింహశాబకమును" చిత్రించి అతనిని ప్రసన్నుని గావించినదట. ఇలా ప్రాణికోటిలో సహజాకర్షణ, సహజవైరము పూర్వజన్మల సంస్కారముతోనే ఉపపన్నమగును.

11. పరమాత్మ.

అగాధములైన మహాసాగరములు అత్యున్నతపర్వతశ్రేణులు - ఘనారణ్యములు చిత్రవిచిత్రస్వరూపస్వభావములు గల ప్రాణికోటి, గ్రహములు, నక్షత్రములు ఇలా మన చుట్టూ ఉన్న క్రమబద్ధమూ, సువ్యవస్థితమూ అయిన ప్రపంచమునకు ప్రవర్తకము అయినది, సార్వభౌమబుద్ధిశక్త్యాదివిలసితమైనని చేతనవస్తువే గాని, చేతనరహితమైన కేవలజడప్రకృతి మాత్రమే కాదనుట న్యాయసంగతమూ తర్కసమ్మతమూ, ప్రామాణికమూ అయినది. అలాంటి చైతన్యమూ, శక్తీ కలదే పరమాత్మ.

విద్యుదయస్కాంతాది మహాశక్తులను నేటి విజ్ఞానమూ స్వీకరించినది. అయస్కాంతమహాశక్తితో గ్రహనక్షత్రాదిగణము వ్యవస్థితమై ప్రవర్తించుచున్నది.

[16] "మన పాలపుంతతో – గేలాక్సీతో – సహ వందపైగా ఇతర నక్షత్రకూటములను ఓ గొప్ప అద్భుతమైన మహాకర్షణశక్తి తనవైపు ఆకర్షిస్తున్నదని" ఖగోళశాస్త్రవేత్త ఎలాన్‌డ్రెస్లర్, అమెరికన్ ఆస్ట్రనామికల్ సోసాయిటీ సమావేశమున ప్రకటించెను.

అట్టి మహాశక్తులు తోడైన చైతన్యమే పరమాత్మస్వరూపము.

ఏ చిన్న కార్యమైనా కర్తలేనిదే కలుగుట లేదు. కార్యోత్పత్తికి కావ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లసిన కారణసామగ్రియొక్క పరిజ్ఞానము, ఆ పని చేయవలయునన్న కోరిక, తదనుకూల ప్రయత్నము, సామర్థ్యము ఉన్నవాడే దానికి కర్త. ప్రపంచమును గూర్చి ఇలాంటిదేదీ లేని అల్పజ్ఞానాదులు గల జీవులు నిర్మాతలు గాలేరు. అఖండజ్ఞానశక్త్యాదులు గల పరమాత్మయే జీవుల పుణ్యపాపానుసారము ఈ విచిత్రప్రపంచముయొక్క సృష్టిస్థితిలయములకు కారణమైనవాడని సిద్ధాంతము.

పంచభూతముల స్వరూపస్వభావాదులు -- ఘనద్రవాదిరూపములు పైకి, అడ్డంగా క్రిందుగా పయనించుస్వభావాలు--, ప్రాణికోటి ఆకారచేష్టాదులలో అనంతవిభేదాలు - - కేవలం మానవాకారములే అనంత కోటిరూపాలు--, వాటి ఆహారాభిలాషలలో అత్యద్భుతముగా కానవచ్చు లక్ష్మణరేఖ -- మానవులు ధాన్యాదులను, పశుపక్షిమృగాదులు కొన్ని గడ్డిని, కొన్ని ఆకులు అలములు, మరికొన్ని తరులతాదిశాఖలు ముళ్లు, కొన్ని తుంగముస్తలవంటి కందమూలాదు లను ఇలా హద్దులు-, వాటినివాసము, - కొన్ని భూమిపై, కొన్ని ఆకాశముపై, కొన్ని నీటిలో, కొన్ని బొరియల్లో, - ఇలాంటి అనంతములైన వ్యవస్థలు, ముఖ్యంగా విజ్ఞానశాస్త్ర మావిష్కరించు ప్రకృతిరహస్యాలు, నియమాలు, వైద్యులు కనుగొను గుణాలు ఓషధులలోవలె, ప్రకృతిలో సహజముగా నిహిత ములైయుండుట, ఇవన్నీ ఆ పరమాత్మని సార్వభౌమబుద్ధిశక్త్యాదివిలసితములే యని తార్కికసిద్ధాంతము.

12. తమస్సు.

[17]తమస్సు=చీకటి స్వతంత్రద్రవ్య మని కొందరిమతము. నల్లని రూపమూ, చలనమూ గల తమస్సు ద్రవ్యము. గుణము గానీ, చలనముగానీ గలది ద్రవ్యమే గదా.

మరియు గంధము లేనందున అది పృథివి కాదు. అలాగే, శీతస్పర్శాదిల క్షణములు దానిలో లేవు, నల్లని రూపము ఉన్నది కావున అది జలాదులలో చేరదు. కాగా తమస్సు పదవద్రవ్యమని వారి భావము.

కాని తేజోభావము=వెలుతురు లేకపోవుట, తమస్సు. అది అభావరూ పము. నల్లగా కన బడును గాని వస్తుతః నల్లరంగు అచటలేదు.

దీపముయొక్క కదలిక ననుసరించి చీకటి కదలున ట్లగపడును గాని స్వతః చలనక్రియ అచట లేదు. ఇచట తమస్సునే ద్రవ్యముగా స్వీకరించి తమోఽభావమే తేజస్సని అనుటకూ వీలుపడదు. వేడి, కాంతి వంటి ధర్మ ములతో తేజస్సును స్వతంత్రద్రవ్యముగా తప్పక స్వీకరించవలె. దానిని అభావమనుటకు వీలులేదు. కాగా తమస్సు తేజోభావమే గాని ద్రవ్యము కాదు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అని తర్కసిద్ధాంతము.

13. సంస్కారోద్బోధ.

అనుభవమువలన కలిగిన సంస్కారము స్మరణకు కారణము. కాని సంస్కారములన్నీ ఒకేసారి స్మృతులను కలిగించవు. ఉద్బోధకసహకారమున్నపుడే సంస్కార ముద్బుద్ధమై స్మృతిని కలిగించును.

18 1. సదృశవస్తువును చూచుట, 2 అదృష్టము 3. చింత=తదేకధ్యాస ఇలాంటివి స్మృతిబీజమైన సంస్కారమును- సుప్తప్రాయముగా నున్నదాన్ని - మేల్కొలిపి స్మృతిని కలిగించును.

మనమిదివరకు జూచిన వ్యక్తులుగాని వస్తువులు గాని వానితో సమానమైనవి కనబడినచో సంస్కార ముద్బుద్ధమై స్మరణకు వచ్చును.

2 ఒక్కొసారి పూర్తిగా మరిచిపోయినవనుకున్న విషయాలు ముఖ్యంగా పరీక్షలు రాసే సమయంలో చటుక్కున జ్ఞాపకము వచ్చును. అచట సంస్కారమును మేల్కొలుపునది అదృష్టము. అపుడే పుట్టిన శిశువు స్తన్యపానప్రవృత్తికి పూర్వజన్మ సంస్కారమును మేల్కొలుపునది జీవనాదృష్టమే.

3 ఒక వస్తువు ఎక్కడో పెట్టి మరచినప్పుడు, మనసు లగ్నము చేసి, దాన్ని గూర్చియే ఆలోచించుటవలన సంస్కార ముద్బుద్ధమై అది జ్ఞాపకము వచ్చును. పరీక్షలు వ్రాయు విద్యార్థులకు చదివిన విషయాలు చింతనాసహాయముతో సంస్కారము లుద్బుద్ధములైనప్పుడే స్మరణకు వచ్చును. మిగతసమయాలలో సంస్కారములన్నీ ఆత్మయందు సుప్తప్రాయములుగా నుండునని భావము.

14. అనన్యథాసిద్ధమైనదే కారణము.

"కార్యోత్పత్తికి పూర్వము తప్పక ఉండునది కారణ"మని కారణలక్షణము. కాని అలా కార్యోత్పత్తికి పూర్వముండే వన్నీ కారణములు కావు. "ఘటమునకు పూర్వముండునవి మట్టి, దండము, చక్రము, కుమ్మరి, వీటితో పాటు మట్టిని తెచ్చిన రాసభము, దండములో నున్న దండత్వజాతి దండరూపము, అలాగే కుమ్మరిని కన్న తల్లిదండ్రులు ఇలా మరెన్నో నియతంగా ఘటమునకు పూర్వముండును. నిజంగా అవి ఘటకారణములు గాజాలవు. అందువల్ల అలా కార్యమునకు పూర్వముంటూ, కార్యోత్పత్తికి ఉపయోగపడునవి, అనగా ఏవి లేకుంటే కార్యము గలుగదో అలాటివే కారణములు. అలా ఉపయోగపడనివి అన్యథాసిద్ధములు రాసభాదులు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

[19]అన్యథాసిద్ధముగాక కార్యోత్పత్తిలో భాగస్వామియై కార్యమునకు తప్పక పూర్వముండునది కారణమని కారణలక్షణపరిష్కారము.

15. కార్యలక్షణమున ప్రాగభావము.

కార్యకారణభావమును దార్శనికులు అనేకవిధాల ప్రతిపాదించారు. వాటిలో ముఖ్యమైనవి నాలుగు విధానములు:-

[20]1. శూన్యమునుండి ప్రపంచము పుట్టును = "అసత స్స జ్జాయతే" అని బౌద్ధులు ప్రతిపాదించారు.

2. కారణములలో అవ్యక్తముగా నున్న కార్యము నువ్వులలో నూనె వలె కార్యావస్థలో వ్యక్తమగును, అని సాంఖ్యుల సిద్ధాంతము.

3. అంతవరకు లేని కార్యమే కారణములతో క్రొత్తగా పుట్టును. కారణము యొక్క పేరు, ఆకారము, పని వీటికన్న కార్యమునకు అవి వేరుగ నుండును. మట్టిపేరు ఆకారము పని కన్న కుండపేరు, ఆకారము, పని వేరుగద. ఇది ఆరంభవాదము తార్కికులది.

4. 'సత్తునుండి అసత్తైన ప్రపంచము మిథ్యారూపముగ=రజ్జుసర్పభ్రాంతిలో పామువలె పుట్టును,' అని అద్వైతము ప్రతిపాదించిన వివర్తవాదము.

ఇచట మట్టిలో అంతవరకు లేని ఘటమే కారణసామగ్రితో పుట్టుచున్నది. అలాగే దారములలో లేనివస్త్రమే క్రొత్తగా పుట్టును. అలా కారణములలో నుండు కార్యాభావమే దాని ప్రాగభావము. దానికి పుట్టబోవు కార్యము ప్రతియోగి యగును. ఈ తర్కశాస్త్ర సిద్ధాంతము ననుసరించి కార్యలక్షణము ప్రాగభావగర్భితముగా ప్రతిపాదింపబడినది.

16. గురుత్వలక్షణసమన్వయము.

"ఆద్యపతనమునకు అసమవాయికారణము" అని గురుత్వలక్షణము చెప్ప బడినది. పతనక్రియ చెట్టునుండి పడుచున్న పండులో - క్రియ గావున - సమవాయసంబంధముతో పుట్టును. దానికి కారణమైన గురుత్వము - గుణము గావున - అక్కడ సమవాయసంబంధముతో నుండును. కాగా కార్యమైన పతనక్రియతోబాటు - కారణమైన గురుత్వము ఒకే పండునందు సమవాయములో నుండును, గాన ఆద్యపతనానికి గురుత్వము అసమవాయికారణము. స్యందనక్రియ జలాదులలో క్రియ గావున సమవాయముతో బుట్టును. దీనికి కారణమైన ద్రవత్వము - గుణ మైనందున - సమవాయముతోనే అచటనున్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కావున కార్యమైన స్యందనక్రియతో బాటు ఒకే జలమునందు సమవాయ సంబంధముతో నుంటూ కారణమైన ద్రవత్వము దానికి అసమవాయికారణమైనది.

17. [21]అరిస్టాటిల్ కారణవిభాగము.

1. ఫార్మల్ 2. మెటీరియల్. 3. ఏఫిషియంట్ లేక ఇన్‌స్ట్రుమెంటల్ 4. ఫైనల్ అని అరిస్టాటిల్ కారణమును నాలుగు విధాల విభజించెను. మొదటిది కర్తమనసులోని ఘటాదుల ఆకృతి, ఇంటికి బ్లూప్రింట్ లాంటిది. రెండవది సమవాయికారణము లేదా ఉపాదానకారణము. మూడవది నిమిత్త కారణము. నాల్గవది లక్ష్యము ప్రయోజనము. దేనికొఱకు ఇలా కారణసామగ్రి ప్రవర్తించుచున్నదో ఆ కార్యమైన వస్తువే - కుండయే - అంతిమ, సర్వప్రధాన కారణము.

18. సవికల్పకజ్ఞానము.

జ్ఞానేచ్ఛాదులు సవిషయములు గదా. విషయము విశేషణ విశేష్య సంబంధము లని మూడు విధములు. వికల్పము= విశేషణము, ఇదే ప్రకారము. ఒకధర్మముగానీ వస్తువుగానీ వేరొకచోట విశేషణమై యుండుట వస్తుస్థితి. విశేషణము గలది = విశేష్యము. ఆ రెంటి కొక సంబంధముండును.

శాస్త్రీయవ్యవహారమున ఆ సంబంధమును విధిగా తెలిసిచెప్పాలి. యజమాని డబ్బుల సంచి గుమాస్తా చేతిలో నున్నప్పుడు ఆ సంచికి వారిద్దరితో నున్న సంబంధము వలె వస్తువుల సంబంధాలు వేర్వేరుగా ఉండును. వాటిని తెలిసి వ్యవహరించాలి. ఆప్రకారము సంయోగసంబంధముతో ఘటము గలది భూతలము అని వ్యవహరించాలి. అలాగే జ్ఞానమున ఘటము విశేషణముగా, భూతలము విశేష్యముగా సంయోగము సంసర్గముగా భాసించును. కాగా ఆ జ్ఞానము ఘటప్రకారకము, సంయోగ సంసర్గకము, భూతలవిశేష్యకము అగును. ఇలా విశేషణ విశేష్య సంసర్గములను అవగాహించుజ్ఞానము సవికల్పకము.

19. మనోవేగము.

మనసు ఆ యా ఇంద్రియములతో కలియుట ప్రత్యక్షజ్ఞానకారణము: అయితే మనస్సు ఒకే నిమిషమున ఏరెండింద్రియములతోనూ కలసి రెండు ప్రత్యక్షములనూ కలిగించజాలదు. రంగు రుచి వాసన మొదలగువా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రత్యక్షములు క్రమముగానే గలుగును గాని ఒకే నిముషమున కలుగవని భావము.

కాని "గుమగుమలాడు కమ్మని చక్కిలమును చేతిలో పట్టుకొని కటకటా నమలుచూ తినుచున్నప్పుడు" అనేకజ్ఞానము లొకేసారి గలుగుచున్న ట్లనుపించును. [22]వస్తుతః అచట మనస్సు అమితవేగముతో ఆ యా ఇంద్రియములతో కలియునపుడు, నిప్పుపుల్లను వేగంతో త్రిప్పునపుడూ, విష్ణుచక్రము-టపాకాయ - మండుచూ గిరగిరా తిరుగుచున్నప్పుడూ కలుగు అగ్నిచక్రభ్రాంతిలో వలె క్రమము తెలియుట లేదు. ఇలా మనసు ఇంద్రియములతో కలియు వేగమే మనోవేగము.

శరీరమును వీడి మనస్సు దూరతీరాలకు ఎక్కడికో పయనించదు. "నా మన స్సిక్కడ లేదు, ఎక్కడెక్కడికో పోవుచున్న"దనుట ఇదివరకు తెలిసిన దూరంవాటిని స్మరించుటవలననే. అలా తెలియనివి దగ్గరలో నున్నవాటివైపు మనస్సు పోలేదు, పోదుగూడా.

20. అలౌకికసన్నికర్ష.

సామాన్యలక్షణ, జ్ఞానలక్షణ, యోగజలక్షణ అని అలౌకికసన్నికర్షలు మూడువిధములు.

1. సామాన్యలక్షణ.

సామాన్యము=జాతి మొదలగు సమానధర్మము, లక్షణము= స్వరూపముగా గల సన్నికర్ష సామాన్యలక్షణ.

ఒక గోవును జూచినప్పుడు మిగత గోవులన్నీ ప్రత్యక్షములే యగుచున్నవి. జంతు ప్రదర్శనశాల (జూ)లో మృగాదులు కనబడినవి కొన్నే అయినా తజ్జాతీయములన్నీ చూచినట్లుగానే అగుచున్నవి.

అచట కనబడినది ఒకే గోవైనా దానిలో నున్న గోత్వము - సామాన్యము - గలవి సామాన్యలక్షణతో అలౌకికప్రత్యక్షవిషయము లగుచున్నవి.

చక్షురింద్రియము + గోవు + గోత్వము + గోసామాన్యము=ప్రత్యక్షము. చక్షురింద్రియముతో గోసామాన్యమునకు, కనబడిన గోవునందున్న గోత్వజాతి సన్నికర్షగా పనిజేయును.

ఇలా ఒకటి కనబడితే దేశాంతరకాలాంతరపదార్థములు - దానివంటివి మిగతావి అన్నీ అలౌకికప్రత్యక్షము లగుచున్నవి. అందుకే అలాటివాటిని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జూచినప్పుడు, మొట్టమొదట చూచినవిగా గాక, ఇదివరకే చూచిన వాటివలెనే అవి కనబడుచున్నవి.

అందుకే లోకములోని వహ్నిధూమము లన్నిటినీ చూడకపోయినా "యత్ర ధూమస్తత్రాగ్నిః" అను నిశ్చయము గలుగుటకు వీలైనది.

2. జ్ఞానలక్షణ.

ఇందులో జ్ఞానమే సన్నికర్ష యగును. మామిడికాయ పులుపు అని తెలిసిన తర్వాత దూరంనుండే చెట్టుపై కాయని చూచి "పుల్లని మామిడికాయ" అను ప్రత్యక్షము కంటితోనే జరుగును.

చందనసౌరభము తెలిసిన తర్వాత దూరం నుండే "సురభి చందనం" అని చక్షురింద్రియముతోనే ప్రత్యక్షము గలుగును. కంటికి, మామిడిపులుపుతో గానీ చందన సౌరభముతోగానీ ఇదివరకటి జ్ఞానమే సంబంధము=సన్నికర్షయగుచున్నది.

3. యోగజలక్షణ

యోగాభ్యాసమువలన కలిగిన యోగశక్తితో దూరతీరాలలో నున్నవి భూత భవిష్యత్కాలములకు సంబంధించినవీ ప్రత్యక్షమగును. అచట యోగశక్తి ఇంద్రియములకూ వస్తువులకూ సన్నికర్షయగును.

గమనిక:-

వ్యాయామము, యోగాసనములు వంటివాటి నిరంతరాభ్యాసములతో శారీరిక శక్తివికాసము కలుగును. అలాగే యమనియమాదులతో ధ్యానధారణసమాధులతో సద్గురు సన్నిధానమున వారి ఉపదేశములతోనూ మానసికాధ్యాత్మికశక్తివికాసములు, అలౌకికశక్తులు సంభవమే యని భారతీయయోగవిద్య నిరూపించినది. దానికి చారిత్రిక నిదర్శనములు కోకొల్లలు.

కాని ఇవి విజ్ఞానశాస్త్ర పరిధికి అందనివి, కేవలాభ్యాసాదులతో మాత్రము సాధించుకొనుటకు వీలైనవి పరమసత్యాలు. సందేహము లేదు.

[23]వీటిని సాధించుటకు అనుసరించవలసిన నియమనిబంధనలు చాల జటిలములు క్లిష్టములు. వాటిని సాధించి సంరక్షించుకొనుట కత్తిమీద సాము వంటిది. మనసావాచా కర్మణా ఎంతో పరిశుద్ధవర్తన కలిగియుండాలి.

నిరంతరాభ్యాసముతో టైపిస్టు చేతివేళ్ళు వాటంతటవే కావలసిన సరైన అక్షరాలపైననే బడును. అలాగే నిరంతరసత్యమార్గమున నడుచు సాధకుడైన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యోగి ఇంద్రియములు వాటంతటవే సత్యవిషయములనే ప్రకాశింపజేయును.

అలాగే ఒక విషయాన్ని పరిశీలనకై తీసుకొని దానిపైననే సర్వవ్యాపారము లనుంచి పరిశోధన సాగించు విమర్శకుని మనస్సుకు సూక్ష్మాతిసూక్ష్మములూ మామూలుగా తెలుసుకోజాలని విషయాలూ చక్కగా ప్రకాశించును. అలాగే ధ్యానాదులతో ఏకాగ్రమైన సాధకుని మానసమున లౌకికప్రత్యక్షగోచరము గాజాలని అనేకవిషయాలు ప్రత్యక్షములుగా ప్రకాశించును. ఇది నిరంతరతపశ్శక్తి ఫలము.

ఇదేదీ తెలియక అట్టి యోగసిద్ధులైన మహాత్ముల సన్నిధానమే చేరలేక, కేవలం పొట్టకూటికై ధూర్తులూ, వంచకులూ అయిన శఠయోగుల ప్రదర్శన లను జూచి మానసిక శక్తివికాసాదులన్నీ అభూతకల్పనలే, మానసికరుగ్మతలే, పిచ్చివానిచేష్టలే యని నిర్ధారణ జేయుట సమంజసముగాదు.

ఇది క్రీడాదివిశేషములలో - ఒలంపిక్ క్రీడల్లో వలె - చిత్రవిచిత్రములైన అత్యద్భుత శారీరకవిన్యాసములను నిరంతరపరిశ్రమతో కళాకారులు సాధించి ప్రదర్శించువాటిని ఎన్నడూ చూడని పామరులు 'అవన్నీ కల్పించిన కథలే, అభూత కల్పనలే' యని వారిలోవారు నిర్ధారించుకొనుటవంటిదే.

అందువల్ల అజ్ఞానంతో తెలియనివా రలా అనుకొన్నా, శారీరికశక్తులవలె మానసికాధ్యాత్మికశక్తులూ సత్యములే యని తార్కికసిద్ధాంతము.

21. పక్షత.

అనుమానప్రక్రియలో హేతుసాధ్యములతర్వాత ప్రధానమైనది పక్షము. దీని యందే హేతువుచే సాధ్యము సాధింపబడును. పక్షమునం దుండవలసిన ధర్మము పక్షత. సాధ్యసందేహము గలది పక్షము. సాధ్యసందేహవ త్త్వము=సాధ్యసందేహము, పక్షలక్షణము= పక్షత.

దీనితో అనుమితికి పూర్వము పక్షమున సాధ్యసందేహము విధిగా గలుగవలె. కాని [24]అలా మొదట సందేహము గలుగకున్ననూ ఇంట్లో నున్నవారికి మేఘగర్జన వినబడగానే "ఆకాశము మేఘావృతమైన దను" అనుమితి గలుగుచున్నది. అచట ఆకాశము మేఘావృతమా అను సందేహము మొదట ఇంటిలోనివారికి లేదు గద.

మరియు ప్రత్యక్షాదిప్రమాణములచే తెలిసిన దానిని అనుమానప్రమాణము తోనూ నిర్ధారణ చేసుకొనునప్పుడు సందేహమే యుండదు గదా!

కాగా అనుమితికి పూర్వము నియమంగా సందేహ ముండాలన్న నిర్బంధం లేదు. అందుకే అనుమితికి ఉద్దేశ్యమైనది - 'ఎచట అనుమితి గలుగునో అది - పక్షము' అని పక్షలక్షణనిర్వచనము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

22. ఇతరదార్శనికుల న్యాయ ప్రయోగరీతులు:-

[25]మీమాంసకులు ప్రతిజ్ఞ, హేతువు, ఉదాహరణము ఇవి మూడే న్యాయ మన్నారు. ఈ మూడింటివలననే వ్యాప్తిపక్షధర్మతాదిజ్ఞానము గలిగి ఎదుటివారికి అనుమితి గలుగునని వారి భావము. వేదాంతులు గూడ ప్రతిజ్ఞాహేతూదాహరణములు గానీ, ఉదాహరణోపనయనిగమనములు గానీ చాలునన్నారు.

వ్యాప్తిని ప్రదర్శించుటకు ఉదాహరణ మనవసరమైనందున దాన్ని ఎవరూ కాదనలేదు.

పాశ్చాత్యదర్శనకారులు:-

1. [26]ఒక సాధారణసూత్రాన్ని చెప్పు వాక్యము,
2. విశేషమున హేతువును చెప్పువాక్యము,
3. ఆ విశేషమున సాధ్యమును తెల్పు ఫలవాక్యము.

ఇలా మూడు వాక్యముల పద్ధతినే ప్రతిపాదించారు. వారి పద్ధతితో పర్వతమున వహ్నిని సాధించు పద్ధతి ఇలా ఉండవచ్చును:-

1. లోకంలో ధూమము గలవన్నీ వహ్ని గలవే.
2. పర్వతము ధూమము గలది.
3. కావున పర్వతము వహ్ని గలది.

1. మానవులందరూ మర్త్యులే.
2. దేవదత్తుడుమానవుడు.
3. కావున దేవదత్తుడూ మర్త్యుడే.

ఇలా వారి న్యాయప్రయోగము మనవారి ఉదాహరణోపనయనిగమనముల పోలియుండును. ఇంచుమించుగా ఇతర దార్శనికు లందరూ వాక్యత్రయరూప మైన న్యాయ ప్రయోగమును ప్రతిపాదించారు.

తన నిర్ణయాన్ని ఏమీ తెలియని ఎదుటివానికి గూడ తెలియజేయుటకు మొదట ప్రతిజ్ఞావాక్యము, తర్వాత కలుగు ఎందుకు? ఎలా? అను సందేహ ముల నివారించుచూ క్రమంగా మిగత మూడు వాక్యములు చిట్టచివర అన్నిటి ఫలితాంశముగా నిగమన వాక్యము' ఇలా పంచావయవవాక్యములు అవసరమే యని, అచట ఉదాహరణముతోటి ప్రారంభించుటగానీ అంతవరకే సమాప్తి జేయుట గానీ అసంగతముగా నుండునని తార్కికులు పంచావయవపద్ధతినే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సహజపద్ధతిగా ప్రతిపాదించారు.

23. ఆగమనతర్కము.

ఒక సాధారణసూత్రాన్ని - కార్యకారణ నియమము మొదలగుదాన్ని - ఒక విశేషమున అన్వయించుకొని నిజనిర్ధారణచేసుకొను పద్ధతి నిగమనతర్కము. దీనికి తోడుగా "మాటిమాటికి ఒకే విధముగా గలుగు అనుభవాలను పరిశీలించి, విచారణ చేసి, వాటి సారముగ ఒక సాధారణసూత్రాన్ని, నియమాన్ని కనుగొనుపద్ధతి ఆగమనతర్కము.

"స్వయమేవ భూయోదర్శనేన యత్ర, ధూమస్తత్రాగ్నిరితి మహానసాదౌ వ్యాప్తిం గృహీత్వా=వంటిల్లు మొదలగు ప్రదేశములలో స్వయముగా మాటిమాటికి చూచి ఎచట ధూమముండునో అచ్చటచ్చట వహ్నియుండునని వహ్నిధూమముల వ్యాప్తిని తెలుసుకొని" యని అన్నంభట్టు చెప్పిన విధముగా వ్యాప్తినిర్ణయము ఆగమనపద్ధతితో జరిగినది.

ఆదిమమానవుడు "అగ్ని - దానితో పలుపనులు, విల్లమ్ములు, వ్యవసాయము - దాని పనిముట్లు" మొదలగునవి నిర్ధారించుకొనుటలో ఈ ఆగమనపద్ధతే ఉపయోగపడినది. దీనిని ఒకవిధముగా విశేషములతో సామాన్యానుమాన మనవచ్చును.

పాశ్చాత్యుల తర్కము = లాజిక్‌లో:-

[27]1.డిడక్టివ్=నిగమనము, 2. ఇండక్టివ్=ఆగమనను అని రెండువిభాగాలు.

మొట్టమొదట అరిస్టాటిల్ ఈ ఆగమనపద్ధతినిగురించి కొద్దిగా చెప్పాడు. 16, వ శతాబ్దమున లార్డ్‌ఫ్రాన్సిస్ బేకన్ "అనుభవానికీ, పరిశీలనకూ, ప్రయోగానికీ తద్వారా నూతనవిషయాలు - ప్రకృతిలో సహజంగా ఇమిడియున్న తత్త్వాలు తథ్యాలు - కనుగొనడానికీ ప్రాధాన్యమిచ్చాడు. ఆగమనపద్ధతికి సిద్ధాంతప్రాతిపదిక కల్పించి దాని వికాసానికీ విజ్ఞానాభివృద్ధికీ ఇతడు గట్టి పునాది వేసాడు.

ఆపిల్‌పండు చెట్టుమీదనుండి భూమిమీద పడుటతో న్యూటన్ మహాశయుడు కనుగొన్న విశ్వవ్యాప్తమైన గురుత్వాకర్షణసిద్ధాంతము, అలాగే కొన్ని జంతువులకూ, పక్షులకూ ఉన్న పోలికలను చూచి డార్విన్ పండితుడు కనుగొన్న విప్లవాత్మక పరిణామసిద్ధాంతమూ, ఇలా ఎన్నో మరెన్నెన్నో సిద్ధాంతాలు, సూత్రాలు ఆగమనపద్ధతితో ప్రయోగాత్మకంగా కనుగొనబడినవే.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇలా ఈ ఆగమనపద్ధతి మానవునికి అత్యద్భుతమైన విజ్ఞానశక్తిని ప్రసాదించింది, క్రొంగ్రొత్తలోకాలకు వెలుగుదారి చూపింది. దానితో మూఢాంధవిశ్వాసాల మహాంధకారమునుండి బయటపడి నేటి మానవుడు అచంచలమైన ఆత్మవిశ్వాసంతో అజేయంగా ముందుకు సాగుచున్నాడు.

24. శక్తిభేదములు.

1. రూఢిశక్తి 2. యోగశక్తి 3. యోగరూఢి అని పదశక్తి మూడు విధములు.

1. పదము మొత్తముమీద నుండు అఖండశక్తి=రూఢి.

ఉ:- కృష్ణ=కృష్ణుడు. ఇచట కృష్ణపదము రూఢిశక్తితో అర్థబోధకము.

2. అవయవశక్తి= యోగము.

ఉ:- నందనందనుడు = నందునికి నందనుడు అని నంద+నందన అను అవయవపదముల శక్తితో ఈ పదము పూర్ణార్థమును చెప్పును.

3. రూఢి+యోగశక్తులతో ఒకే విశిష్టార్థమును బోధించుశక్తి = యోగరూఢి.

ఉ:- పంకజము=బురదలో పుట్టు కమలము.

ఈ పదము "బురదలో పుట్టు" అని యోగశక్తితో, కమలము అని రూఢిశక్తితో "బురదలో పుట్టు కమలము" అను విశిష్టైకార్థమును యోగరూఢితో బోధించును. అది బురదలో పుట్టు ఇతరములనుగానీ, బురదలో పుట్టని మెట్టతామరనుగానీ బోధించదు.

25. శక్తిగ్రాహకములు.

[28]వహ్నికిసహజమైన దాహశక్తివలె పదముల అర్థబోధశక్తి ప్రత్యక్షముగ తెలియదు. ప్రయత్నముతోనే అది తెలియును. ఏ పదమునకు ఏఅర్థమునందు శక్తియో=ఏ పదము ఏ అర్థమును బోధించునో తెలియజేయునవి:-

1. నిఘంటువు 2. వ్యాకరణము 3. ఉపాధ్యాయులు మొదలగు పెద్దలబోధ 4. ఇతరుల సంభాషణలు 5. ఉపమానప్రమాణము 6. వివరణ మొదలగునవి. ఇవి శక్తిగ్రాహకములు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

26. లక్షణావృత్తి.

[29]శక్యసంబంధో లక్షణా=శక్యార్థముతోటి సంబంధము లక్షణ. శక్తిలక్షణలకు పొదువైన పేరు వృత్తి. పదము శక్తితో బోధించు అర్థము శక్యార్థము. ఇదే ముఖ్యార్థము. నిఘంటువు మొదలగునవి తెలియజేయు అర్థము ఇదే. దీనిని బోధించు కొఱకే ఆ పదము ఉపయోగింపబడును. కాని కొన్ని సందర్భాలలో ఏదో ప్రయోజన మపేక్షించి ఆ ముఖ్యార్థమునకు సంబంధించిన మరొక అర్థమును బోధించుటకై ఆ పదము వాడుట ప్రసిద్ధము. అచట శక్యార్థముతో మరొక అర్థమున కున్న సంబంధము లక్షణావృత్తి.

ఉ:- "గంగాయాం ఘోషః=గంగలో గొల్లపల్లె" అనునపుడు గంగాపదము గంగాతీరమును బోధించుకొరకు ప్రయోగింపబడినది. "గంగాతీరమున గొల్లపల్లె" అనిఅర్థము. చల్లదనము, పవిత్రత, ప్రశాంతత మొదలగు గంగా గుణములు పల్లెలో భాసించవలెనని అలా ప్రయోగింపబడినది.

గంగాపదమునకు ప్రవాహము ముఖ్యార్థము. దాని సంబంధముతో = లక్షణతో అది తీరమును బోధించును. ఈ అర్థము లక్ష్యార్థము. ఈపదము లక్షకము. అలాగే మా ఇల్లు రోడ్డుమీదే ఉన్నది అని - రోడ్డుకు దగ్గరగా వెతుక్కో వలసినపని లేదని తెలుపుటకు - అంటారు. "అతడు - సింహము, అగ్ని, పులి, గోవు" మొదలగు ప్రయోగాలు లాక్షణికములే. కాగా పదము శక్తితో శక్యార్థమును, లక్షణతో లక్ష్యార్థమును బోధించును. శక్తిని అభిధ అని, శక్యార్థమును వాచ్యార్థము, ముఖ్యార్థము, అభిధేయము అని, పదమును శక్తము, వాచకము, అభిధాయకము అనియు వ్యవహరింతురు.

వ్యంగ్యార్థబోధకై ఆలంకారికులు వ్యంజనావృత్తిని స్వీకరించారు. గంగా పదము వ్యంజనచే శైత్యపావనత్వాదిప్రతీతిని గలిగించును. కాగా ఆ అర్థము వ్యంగ్యార్థము దానికి గంగాపదము వ్యంజకమగును.

పదము	వృత్తి	అర్థము
శక్తము	శక్తి	శక్యము (ముఖ్యార్థము)
లక్షకము	లక్షణ	లక్ష్యార్థము
వ్యంజకము (ఆలంకారికుల మతప్రకారము)	వ్యంజన	వ్యంగ్యార్థము.

ఇలా శక్తితో అర్థమును బోధించు పదము శక్తము, అదే లక్షణతో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బోధించు మరొక లక్ష్యార్థమునకు లక్షకమూ, వ్యంజనతో బోధించు అర్థమునకు వ్యంజకమూ అగును.

27. శాబ్దబోధప్రకారము.

ఒక సంపూర్ణవాక్యము ద్వారా కలుగు జ్ఞానము శాబ్దబోధ. ఇచట మొదట పదజ్ఞానము, తర్వాత శక్తిజ్ఞానము = ఆపదము ఏ అర్థమును బోధించునో తెలియుట, దానితో ఆ యా పదముల అర్థములు స్మరణకు వచ్చును. ఇది పదార్థోపస్థితి. ఇలా వాక్యములోని అన్ని పదముల అర్థములు ఉపస్థితములై కర్తగా, కర్మగా ఇత్యాదిగా ఒక దానితో మరొకటి కలిసిన అఖండబోధ కలుగును.

ఇచట ఉపాధ్యాయుల బోధన, సంభాషణ మొదలగువాటిలో నేరుగా పదజ్ఞానము గలుగును. పుస్తకములు, పత్రికలు మొదలగు వాటిలోని లిపితో - షార్ట్‌హేండ్‌లో వలె - పదముల నూహించుకొనుటవలన పదజ్ఞానము గలుగును. కాగా ఎలాగైనా గలుగు పదజ్ఞానము కరణము, శక్తితో పదార్థోపస్థితి వ్యాపారము, శాబ్దబోధ ఫలితాంశము.

28. ప్రమాణములు.

1. చార్వాకులు ప్రత్యక్ష మొకటే ప్రమాణ మన్నారు.
2. వైశేషికులు, జైనులు, బౌద్ధులు ప్రత్యక్షానుమానములు రెండే ప్రమాణములుగా స్వీకరించారు.
3. సాంఖ్యయోగదర్శనాలు ప్రత్యక్షానుమానశబ్దములు మూడు ప్రమాణము లని ప్రతిపాదించినవి. కొందరు వేదాంతులుకూడ ఆ మూడే ప్రమాణము లన్నారు.
4. ఆ మూటితోబాటు ఉపమానమును ప్రత్యేకప్రమాణముగా అంగీకరించిన వారు నైయాయికులు.
5. [30]మీమాంసకులు మరికొందరు వేదాంతులు అర్థాపత్తి, అనుపలబ్ధి అను వాటిని గూడ ప్రమాణము లన్నారు.

అర్థాపత్తి యనగా - "ఒకడు పగటిపూట ఎన్నడూ భోజనము చేయడు, కాని ఎంతో ఆరోగ్యంగా బలంగా ఉన్నాడు" అనుటతో రాత్రిళ్ళు ఘనంగా భోంచేయునని తెలియును. అలా అతను బలంగా నుండుట రాత్రిభోజనం లేనిదే కుదరనందున అది (రాత్రిభోజనము) అర్థాత్‌సిద్ధమగును. ఇది అర్థాపత్తి ప్రమాణము. కాని "అతడు రాత్రిభోజనపరాయణుడు, పగలు తినకున్నా బలంగా ఉన్నందున" అని అనుమానమే ఇచట ప్రమాణము, కావున అర్థాపత్తి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వేరే ప్రమాణము కాదని తార్కిక సిద్ధాంతము.

అనుపలబ్ధిప్రమాణము:- కనబడకపోవుట, తెలియకపోవుట అనుపలబ్ధి. దీనితో అభావము ప్రత్యక్షమగును గాన వారు ఇది స్వతంత్రప్రమాణ మన్నారు. కాని అక్కడ ఘటము ఉంటే కనబడేది, అలా కనబడుట లేనందున ఘటాభావ మున్నదనునది ప్రత్యక్షప్రమాణసిద్ధ మని దానికై వేరే ప్రమాణ మనవసరమని తార్కికుల సిద్ధాంతము.

6. ఆ ఆరింటితోపాటు "సంభవము, ఐతిహ్యము" అని మరి రెంటినీ ప్రమాణము లన్నవారు పౌరాణికులు.

సంభవప్రమాణము:- నూరున్నవానివద్ద యాభై ఉండితీరును గదా. నూరుండుట యాభైఉన్నదనుటకు సంభవప్రమాణము.

కాని నూరుండుట యాభై ఉండుటకు హేతువైనందున అదీ అనుమాన మేయని తార్కికుల సిద్ధాంతము.

ఐతిహ్యము:- ఒక మఱ్ఱిచెట్టుపై దయ్యమున్నది, బ్రహ్మరాక్షసియున్నది" అని ఎప్పటినుండో కర్ణాకర్ణికగా వచ్చు విషయము ఐతిహ్యప్రమాణము, కాని ఇది అజ్ఞాతవక్తృకమైన=మొదట ఎవరుచెప్పారో తెలియని, శబ్దమేగాని వేరే ప్రమాణము గాదని తార్కికనిర్ణయము.

అభినయము= హస్తాదిచేష్టలు, ముద్రలు మొదలగువాటితో భావవ్య క్తీకరణము, స్వతంత్రప్రమాణమని నాట్యశాస్త్రకారుల మతము. చేష్ట స్వతంత్రప్రమాణమని తంత్రశాస్త్రసమ్మతము.

చేతితో చేసిన సూచనలతో 'రా' 'పో' 'వద్దు' అను శబ్దముల నూహిం చుకొనుచున్నందున - రమ్మంటున్నాడు, పొమ్మంటున్నాడు వద్దంటున్నాడనే యనుటవలన - శబ్దమే అచట గూడ ప్రమాణముగాని చేష్ట స్వతంత్రప్రమా ణము గాదని అలాగే అభినయాదులు గూడ యని తర్కశాస్త్రసిద్ధాంతము.

ఇలా మన దార్శనికులు వేరువేరుగా ప్రమాణములు స్వీకరించారు.

29. సంయోగ సమవాయ సంబంధములు.

సంయోగము	సమవాయము
1. యుతసిద్ధములకు=మొదట వేర్వే రుగా నున్న ద్రవ్యములకు మాత్రమే సంయోగసంబంధము.	1. అయుతసిద్ధములకు= కలిసి యేయుండునవి గుణ+గుణి మొద లగువాటి సంబంధము సమవా యము
2. ఇది విభాగముతో నశించును.	2. ఇది నిత్యము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

3. ఇది స్వతంత్రసత్తగల రెండు ద్రవ్యముల సంబంధము.	3. ఇది స్వతంత్రసత్త లేని జాతి గుణాదులకు ఆశ్రయములతోటి సంబంధము.
4. సంయుక్తములను వేరుచేసినా అవి స్వతంత్రములుగా నుండజాలును.	4. సమవేతములైన గోత్వాదులను వేరుచేయరాదు.
5. సంయోగము బాహ్యమైనది. మరియు క్రియతో బుట్టునది.	5. సమవాయము ఆంతరికమైనది, స్వాభావికమైనది, క్రియతో దీనికి పనిలేదు.
6. సంయోగసంబంధము అందరూ అంగీకరించినది.	6. సమవాయము న్యాయవైశేషికములు మాత్రము స్వీకరించినది. సమవాయ్యసమవాయికారణవిభాగము దీనిపై ఆధారపడినది.

30. సుఖదుఃఖములు.

సుఖకారణములు ఎవరివి వారికి వేర్వేరే అయినా సుఖము మాత్రము అందరూ కోరేదే. అందరూ కావాలని కోరుకునేది సుఖమైనట్లుగా, సుఖకారణములు గూడ అందరూ కోరుకునేవే. ఎన్నిచేసినా చిట్టచివరి ఫలితము సుఖమగును. అడవికి వెళ్ళి గడ్డి కోసుకొచ్చి, గేదెకు వేసి, పాలు పిండి, పెరుగు చేసి, భోజనము చేసి విశ్రమించిన సుఖము గలుగును. మొదటి పనికి రెండవది, దానికి తర్వాతది ఇలా ఒకదాని కొకటిగా ప్రయోజనము కాగా, చిట్టచివర కలుగు సుఖమునకు మరొక ప్రయోజన ముండదు. సుఖమెందుకన్న ప్రశ్నే లేదు. సుఖము సుఖమైనందుకే కావలె కాని మరొకదానికై గాదు.

[31]ఇలా ఏది మరొకదానికై గాక తనకు తానుగా కోరబడునో అది సుఖము. మిగతావి సుఖకారణములు, కారణ కారణములూను. అలాగే, శత్రువులు క్రూరజంతువులు మొదలగునవి ఎన్ని యున్నా, వాటిని దుఃఖకారణములనే గాని, దుఃఖాన్ని మాత్రం దుఃఖమైనందుననే ద్వేషించుదురు. కాగా ఇతరము కొరకు కాక, తనకు తానుగా ద్వేషింపబడునది మరియు అందరూద్వేషించేది దుఃఖము. దుఃఖకారణములు ఎవరివి వారికి వేరువేరుగా నున్నా - అందరూ వాటిని ద్వేషించకున్నా - దుఃఖాన్ని=బాధను అందరూ ద్వేషించుదురని భావము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

31. అదృష్టము=పుణ్యపాపములు.

ప్రాణికోటికి కలుగు సుఖదుఃఖానుభవము వారి వారి అదృష్టానుసారమే గలుగును. "ఐశ్వర్యము - దారిద్ర్యము, జ్ఞానము - అజ్ఞానము" ఇలా హెచ్చుతగ్గుల ప్రపంచానికి ప్రాణుల పుణ్యపాపములే కారణములు. [32]వాటంతట వేగా గలుగుచున్నట్లుండు తుఫానులు భూకంపాలు మొదలగువాటికి వాటితో కష్టసుఖాలనుభవించు ప్రాణులందరి సామూహికాదృష్టము కారణము.

[33]వాయువుకు తిర్యగ్గమనము, అగ్నికి ఊర్ధ్వజ్వలనము, అయస్కాంతము వైపు లోహపు ఆకర్షణ, ప్రాణికోటి అంతరంగములు మంచిచెడు పనులవైపు మొట్టమొదటిసారిగా ప్రవర్తించుట, సృష్ట్యాదిలో ఆ యా పరమాణువులలో మొట్టమొదటి స్పందము ఇలా అనేకవిషయాలు జీవకోటి అదృష్టము వలననే జరుగును.

"అదృష్టమనగా కనబడనిది తెలియనిది. కారణములేనిది ఏకార్యమూ కలుగదు. పుణ్యపాపములవలె, పరమాత్మనిగ్రహానుగ్రహములు మొ. తెలియ జాలని, మరియు తత్కాలమున తెలియని కారణములన్నీ అదృష్టములే. ఈ ఉద్దేశ్యముతోనేగావచ్చు కణాదుడు అనేకములను అదృష్టకారితము లంటాడు.

32. గుణములు వాటి విశేషాలు.

గుణములన్నీ ద్రవ్యములలోనే యుండును, ఇతరపదార్థములలో నుండవు. అయితే ఏ ఒక్క ద్రవ్యములోనూ అన్ని గుణములు ఉండవు.

1. పృథివిలో - 1. రూపము 2. రసము 3. గంధము 4. స్పర్శ 5. సంఖ్య 6. పరిమాణము 7. పృథక్త్వము 8. సంయోగము 9. విభాగము 10. పరత్వము 11. అపరత్వము 12. గురుత్వము 13. నైమిత్తికద్రవత్వము 14. సంస్కారము= వేగము స్థితిస్థాపకము అని మొత్తం పద్నాలుగు గుణము లుండును.

2. జలములో - 1. రూప 2.రస 3. స్పర్శ 4. సంఖ్యా 5. పరిమాణ 6. పృథక్త్వ 7. సంయోగ 8. విభాగ 9. పరత్వ 10. అపరత్వ 11. గురుత్వ 12. సాంసిద్ధికద్రవత్వ 13. స్నేహ 14. వేగము లను పద్నాలుగు గుణము లుండును.

3. తేజస్సులో:- 1. రూప 2. స్పర్శ 3. సంఖ్యా 4. పరిమాణ 5. పృథక్త్వ 6. సంయోగ 7. విభాగ 8. పరత్వ 9. అపరత్వ 10. నైమిత్తికద్రవత్వ 11 వేగములు పదకొండు ఉండును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

4. వాయువులో:- 1. స్పర్శ 2. సంఖ్యా 3. పరిమాణ 4. పృథక్త్వ 5. సంయోగ 6. విభాగ 7. పరత్వ 8. అపరత్వ 9. వేగములు తొమ్మిది ఉండును.

5. ఆకాశములో :- 1. సంఖ్యా 2. పరిమాణ 3. పృథక్త్వ 4.సంయోగ 5. విభాగ 6. శబ్దము లారు ఉండును.

6. కాలములో :- 1. సంఖ్యా 2. పరిమాణ 3. పృథక్త్వ 4. సంయోగ 5. విభాగములు అయిదు ఉండును.

7. దిక్కులో:- 1. సంఖ్యా 2. పరిమాణ 3. పృథక్త్వ 4. సంయోగ 5. విభాగము లైదు ఉండును.

8. జీవాత్మలో:- 1.సంఖ్యా 2. పరిమాణ 3. పృథక్త్వ 4. సంయోగ 5. విభాగ 6. బుద్ధి 7. సుఖ 8. దుఃఖ 9. ఇచ్ఛా 10. ద్వేష 11. ప్రయత్న 12. ధర్మ 13. అధర్మ 14.భావనాఖ్యసంస్కారములు పద్నాలుగు గుణము లుండును.

2. పరమాత్మలో:- 1. సంఖ్యా 2. పరిమాణ, 3. పృథక్త్వ 4. సంయోగ 5. విభాగ 6. బుద్ధి 7. ఇచ్ఛా 8. ప్రయత్నములుండును.

సంఖ్యా పరిమాణ పృథక్త్వ సంయోగ విభాగములు అయిదు గుణములు తొమ్మిది ద్రవ్యములలోనూ ఉండును.

దీనికి సంగ్రహముగ:-

[34]"వాయోర్నవైకాదశ తేజసోగుణాః జలక్షితి ప్రాణ భృతాం చతుర్దశ.
దిక్కాలయోః పంచ షడేవ చాంబరే మహేశ్వరేఽష్టౌ మనస స్తథైవ చ.

గుణములు వాయునకు తొమ్మిది, తేజస్సుకు పదకొండు, జలముః, పృథివి జీవులు వీటికి పద్నాలుగు, దిక్కాలములకు అయిదు, ఆకాశమున ఆరు, ఈశ్వరునిలో ఎనిమిది. మనస్సునకు ఎనిమిది.

[35]విశేషగుణములు:-

బుద్ధ్యాదిషట్కం స్పర్శాంతాః స్నేహ స్సాంసిద్ధికో ద్రవః,
అదృష్టభావనాశబ్దా అమీ వైశేషికా గుణాః.

బుద్ధి సుఖదుఃఖేచ్ఛా ద్వేషప్రయత్నములు రూపరసగంధ స్పర్శలు, స్నేహము, సాంసిద్ధిక ద్రవత్వము, ధర్మాధర్మభావనలు, శబ్దము, ఇవి విశేషగుణములు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సామాన్యగుణములు:-

[36]సంఖ్యాది రపరత్వాంతో ద్రవోఽసాంసిద్ధికస్తథా,,

గురుత్వవేగౌ సామాన్య గుణాఏతే ప్రకీర్తితాః.

సంఖ్యమొదలు అపరత్వము వరకు నైమిత్తిక ద్రవత్వము, గురుత్వము వేగము మరియు స్థితిస్థాపకము, ఇవి సామాన్య గుణములు.

33. అభావము.

భావముకానిది అభావము. ద్రవ్యాదులు ఆరు భావపదార్థములు. "ద్రవ్యము ఉన్నది" "గుణము ఉన్నది" అని "ఉన్నదని" వ్యవహరింపబడునది భావము, "లేదుకాదు" అని వ్యవహరింపబడునది అభావము.

ఇతర దార్శనికులు అభావమును స్వతంత్ర పదార్థముగా గుర్తించలేదు. కాని "అభావమున్నది" అని ద్రవ్యాదుల వలె వ్యవహరింపబడును, మరియు అభావపదమునకర్థమూ అయినది అభావము. కావున అది స్వతంత్రపదార్థమని తర్కశాస్త్ర సిద్ధాంతము.

భావపదార్థములవలె అభావము, వివిధ కార్యముల నిర్వహించును. తిండి, బుద్ధి, డబ్బు, ధర్మము, నీతి మొదలగునవి ఎన్నిపనులు చేయునో, అంత కన్నాఎక్కువే వాటి అభావములు = అవి లేకపోవుట చేయుచున్నవి. అందువలన అన్నిటివలె అభావమూ స్వతంత్ర పదార్థమే. ప్రతియోగి భేదముచే అభావములు భిన్నములు. ఏదిలేదో అది ఆ అభావమునకు ప్రతియోగి యగును. ధనాభావమునకు ధనము, ఘటా భావమునకు ఘటము ప్రతియోగి యగును. కావున ఆరెండు అభావములు వేర్వేరు. గణితమున సున్నాకు పై అంకెలతోవలె అభావమునకు ప్రతియోగితో ప్రాధాన్యము, ప్రత్యేకత ఏర్పడును. ఇలా తర్కశాస్త్రము అభావమును ప్రత్యేకముగా గుర్తించి వ్యవహరించును.

34. శక్తి.

అగ్నిలో కాల్చే శక్తివేరుగా నున్నది. [37]"అది, చంద్రకాంతమణి దగ్గరున్న నశించును. అది దగ్గర లేకుంటే అగ్ని మళ్లీ కాల్చును." అలాగే ప్రతి వస్తువులోనూ ఏదో ఒక శక్తి యుండును. అది ఆయా సందర్భాలలో, పుట్టి నశించుచుండును. కావున అది స్వతంత్రపదార్థమని మీమాంసకుల మతము.

కాని కారణములలో నున్న [38]కారణత్వమే శక్తి గాని వేరేగా శక్తి పదార్థము లేదని తార్కిక సిద్ధాంతము. కారణ సామాగ్రి మొత్తము సమకూడినచో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కార్యము పుట్టును. ప్రతి బంధకమున్నచో కార్యము పుట్టుటలేదు. కావున కారణ సామాగ్రిలో ప్రతి బంధకా భావము = ప్రతి బంధకము లేకుండుట గూడ ఒక కారణమే. అనగా కార్యము గలుగ వలెనంటే కారణములన్నీ ఉండాలి, ప్రతిబంధకము ఉండకూడదని భావము. ప్రకృతమున దాహమునకు = కాల్చుటకు అగ్ని కారణము మణి ప్రతిబంధకము. మణి దగ్గర ఉన్నపుడు ప్రతిబంధకమున్నందున దాహము కలుగదు, లేకుంటే కలుగును.

అంతేగాని అగ్నిలో వేరే శక్తి యున్నదనీ, అది మణి వలన నశించుననీ అదిలేకుంటే మళ్ళీ మళ్ళీ పుట్టుననీ అనుట సరిగాదు. మణి వలన అగ్నిలో శక్తి నశించినట్లైతే వేరేవారు ముట్టుకున్నా కాలకూడదు, కాని కాలుచున్నది. అందువల్ల అగ్నిలో నున్న దాహకారణత్వమే = శక్తిగాని, అంతకన్న అగ్నిలో వేరేగా శక్తి యుండదని భావము.

35. సాదృశ్యము.

"చంద్రుని వంటిది ముఖము" అనునపుడు చంద్రసామ్యము ముఖమున నున్నదని భావము.

సాదృశ్యమనగా:- [39]"తద్భిన్నత్వేసతి తద్గత భూయోధర్మవత్త్వం" = దాని - ఉపమానము - కన్న వేరై దాని గుణములు కొన్ని ఉపమేయమున నుండుట. అనగా ఆరెంటిలో పొదువుగా నున్న గుణములే సాదృశ్య పదార్థము. అట్టి ఆహ్లాదకత్వాది గుణములే సాదృశ్యము గాని వేరుగాదని, కాగా పదార్థములు ఏడు విధములే యని తర్కశాస్త్ర సిద్ధాంతము.

36. న్యాయవైశేషికములు - వాటి ప్రత్యేకత:-

వైశేషికము	న్యాయము న్యాయము
1. పదార్థములను ప్రధానముగా పరిశీలించును.	1. పదార్థ పరిశీలనకై ప్రమాణములను వాద చర్చా విధానములను పరిష్కరించును.
2. ప్రత్యక్షానుమానములు రెండే ప్రమాణములు.	2. ప్రత్యక్షానుమానోపమాన శబ్దములు నాలుగు ప్రమాణములు.
3. పరమాణువులలో పరస్పర భేదసిద్ధికై విశేషముల స్వీకరించును.	3. పరమాణువులే స్వతః వ్యావర్తకములు, వాటి వ్యావృత్తికై విశేషములు అవసరము లేదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

4. పాకమువలన రూపాదిపరివర్తనము పరమాణువులలో జరుగును.	4. పాకమువలన అవయవి = పూర్ణ వస్తువులోనే రూపాదులు మారును.
5. ప్రపంచమున నిశ్శ్రేయసమునకై తెలియదగిన పదార్థములు ఏడు విధములు.	5. నిశ్శ్రేయసప్రాప్తికి పరిశీలించవలసి నవి పదహారు పదార్థములు.
6. వాయువు, మరియు జీవాత్మ అను మానైకవేద్యములు.	6. స్పర్శతో వాయువు, సుఖదుఃఖాదులతో ఆత్మలు ప్రత్యక్షవిషయములు.

అలా కొద్దిపాటి విభేదములున్ననూ, పరిమాణ్వాదిరూపమున జడప్రకృతి, జీవాత్మ పరమాత్మలు నిత్య సత్యములని, పరమేశ్వరానుగ్రహముతో ఆత్మ తత్త్వ జ్ఞానము, దానితో మిథ్యాజ్ఞాన నాశము, తద్ద్వారా ఆత్యంతిక దుఃఖ నివృత్తి రూపమైన మోక్షము కలుగునని, ఇలా అనేక ప్రధాన విషయాలు ముఖ్యముగా పదార్థపరిశీలన వంటివి, రెంటికీ సమానముగా నున్నవి.

37. న్యాయశాస్త్రము పరిశీలించు షోడశపదార్థములు:-

ప్రమాణ ప్రమేయ సంశయ ప్రయోజన దృష్టాంత సిద్ధాంతావయవ తర్క నిర్ణయవాద జల్ప వితండాహేత్వాభాసచ్ఛల జాతి నిగ్రహస్థానానాం తత్త్వజ్ఞానా న్నిశ్శ్రేయసాధిగమః = న్యా.సూ. 1-1-1.

ప్రమాణాది షోడశ పదార్థముల తత్త్వజ్ఞానము వలన నిశ్శ్రేయసము = సాంసారికమైన అభ్యుదయము, మరియు మోక్షము గలుగును.

1. ప్రమాణము = యథార్థజ్ఞానమును కలిగించునది, ప్రత్యక్షానుమానో పమానశబ్ద రూపము. న్యా.సూ. 1-1-3.

2. ప్రమేయము = యథార్థ జ్ఞాన విషయమైన పదార్థము.

"ఆత్మ శరీరేంద్రియార్థ బుద్ధిమనః ప్రవృత్తి దోషప్రేత్యభావ ఫల దుఃఖాప వర్గాస్తు ప్రమేయమ్. 1-1-9 అని ప్రమేయము, 12 విధములుగా చెప్పబడినది. ప్రతి పదార్థమూ ప్రమేయమే గాని అపవర్గ సాధనము లైనవే ఇట ప్రమే యములుగా నిర్దిష్టములు. వేటి మిథ్యాజ్ఞానమువలన సంసారబంధమూ, తత్త్వ జ్ఞానము వలన మోక్షమూ సిద్ధించునో అవే న్యాయశాస్త్రప్రమేయములు.

I. ఆత్మ = నేను, నాది అను అహంప్రత్యయగోచరమైనది, ఆత్మ = జ్ఞానాశ్రయము. ఇచ్ఛాదులు ఆత్మకు లక్షణములు.

II. శరీరము = ఆత్మకు సుఖదుఃఖానుభవ సాధనమైనది శరీరము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

3. ఇంద్రియములు=ఆత్మకు జ్ఞానమును కలిగించు సాధనములు పంచ జ్ఞానేంద్రియములు ఘ్రాణాదులు.

4. అర్థములు =ఇంద్రియగోచరములైన రూపరసాదులు.

5. బుద్ధి=జ్ఞానము.

6. మనస్సు=సుఖదుఃఖాదిప్రత్యక్షసాధనమైన అంతరింద్రియము.

7. ప్రవృత్తి=మనోవాక్కాయకర్మ = ధర్మాధర్మరూపము

8. దోషములు= 1. రాగము=ఇచ్ఛ 2. ద్వేషము 3. మోహము =మిథ్యాజ్ఞానము, ఇవి మూడు దోషములు. వీటిలో మోహము చాలా నికృష్టమైనది. శరీరాదులలో ఆత్మబుద్ధి, సుఖము కానిదాన్ని సుఖ మనుకొనుట మొదలగునది మోహము. దీని నివృత్తికొరకే న్యాయశాస్త్రారంభము.

9. ప్రేత్యభావము=మరణమూ - పునర్జన్మ; ఉన్న శరీరము నశించి క్రొత్తశరీరము కలుగుట.

10. ఫలము=సుఖదుఃఖానుభవము.

11. దుఃఖము=1. సాంసారిక దుఃఖము=పీడ, ఆత్మకు గలుగు ముఖ్యదుఃఖము. మరియు దుఃఖజనకములైన 1 శరీరము, 6 ఇంద్రియములు, 6 ఇంద్రియార్థములు, 6 వాటి అనుభవములు 1 సుఖము మొత్తము 21 దుఃఖములు.

12. అపవర్గము=21 రకాలైన దుఃఖముల ఆత్యంతిక - మళ్లీ దుఃఖము కలుగకుండా - నివృత్తి అపవర్గము

ఇలా వైశేషికము వలె ప్రపంచములోని పదార్థము లన్నిటినీ గాక కేవలము నిశ్శ్రేయసకారణమైన తత్త్వజ్ఞానమునకు కావలసిన ఆత్మాదులనే ప్రమేయములుగా న్యాయము పరిశీలించినది.

3. **సంశయము:-** ఒకదాన్ని చూచినపుడు - సరిగా చూడనందున, కనబడనందున- కలుగు, 'అవునా కాదా' "ఇదా అదా" అను జ్ఞానము సంశయము.

4. **ప్రయోజనము:-** దేనిని పొందుటకు ప్రాణికోటి వివిధకర్మలలో ప్రవర్తించుచున్నదో అది ప్రయోజనము. సుఖప్రాప్తి, దుఃఖనివృత్తి పరమప్రయోజనము. దాని సాధనములు, ఉపాయములు గౌణప్రయోజనములు.

5. **దృష్టాంతము:-** ప్రతిపాదించ దలచుకొన్న విషయాన్ని సమర్థించుటకు దానివంటి ప్రసిద్ధమైనది దృష్టాంతముగా న్యాయప్రయోగములో చూపవలె. ఇది వాది ప్రతివాదు లిద్దరికీ సమ్మతమై యుండవలె. అలా ప్రసిద్ధమైనది దృష్టాంతము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

6. **సిద్ధాంతము:-** ఆ యా శాస్త్రములు ప్రామాణికముగా ప్రతిపాదించిన అర్థము సిద్ధాంతము. సిద్ధాంతములు కొన్ని అందరూ అంగీకరించినవి, "ప్రపంచము ఉన్నది. పృథివీజలాదు లున్నవి"ఇలాంటివి. కొన్ని ఆ యా శాస్త్రమాత్రసిద్ధాంతములు - "శబ్దము నిత్యము" (శబ్దశాస్త్రము) "శబ్దము అనిత్యము"(తర్కశాస్త్రము) వంటివి.

7. **అవయవము=** న్యాయమహావాక్యమున భాగమైన "ప్రతిజ్ఞ" మొదలగు చిన్నవాక్యము.

8. **తర్కము:-**అవిజ్ఞాతతత్త్వేఽర్థే కారణోపపత్తితస్తత్త్వజ్ఞానార్థమూహస్తర్కః. న్యా. సూ. 1-1-40.

సరిగ తెలియని విషయమున 'అవునా కాదా, ఇదా అదా, అలా చేయాలా ఇలాగా' అని ఇరువైపుల నున్న కారణములతో రెంటినీ తరిచి తరిచి మనస్సులో చర్చించుకొనుట ఊహించుకొనుట జరుగును. అట్టి ఊహ = తర్కము. ఇది కేవలము మానసికము.

ఆ ఎదురుగ నున్నది స్థాణువా పురుషుడా అని రెంటి ధర్మాలు సమంగా కనపడినప్పుడు - సందేహము గలిగినచో 'ఎత్తుగ కదలక ఉన్నందున స్థాణువే కావచ్చును, చేతులు కాళ్ళు ఉన్నట్లున్నందున పురుషుడే కావచ్చును' అను ఊహ తర్కము.

ఒక వైపు మొగ్గుతో 'పురుషుడే అనుపించుచున్న'దను సంభావనాత్మకజ్ఞానము తర్క మని కొంద రన్నారు.

[40]ఆచార్య ఉదయనుడు తాత్పర్యపరిశుద్ధిలో 'తస్య చ స్వరూప మనిష్టస్య ప్రసంగః' అని ఇంక కొంచెము ముందుకు వెళ్ళి తర్కస్వరూపాన్ని పరిష్కరించాడు.

"అది పురుషుడే. కాకుంటే ఆ తల, కాళ్ళు, చేతులు ఎలా కుదురును? అవి ఉండేవి కావు" అని నిజంగా ఉన్న తల మొదలగునవి ఉండేవి కావనుట అనిష్టప్రసంగము తర్కము. దీన్ననుసరించి 'తర్కోఽనిష్టప్రసంగస్స్యాత్' అని తార్కికరక్షలో వరదరాజు, అలాగే "తర్కోఽనిష్టప్రసంగః, స చ సిద్ధవ్యాప్తికయోః ధర్మయోః వ్యాప్యాంగికారేణ అనిష్టవ్యాపకప్రసంజనరూపః" అని తర్కభాషలో కేశవమిశ్రుడు తర్కస్వరూపమును విశదపరిచినారు..

పురుషుడు - తల చేతులు, వహ్ని- ధూమము, పంటలు- మంచివర్షము, పరీక్షలో ఉత్తీర్ణత పొందుట - శ్రద్ధగా చదువుట, ఇలా వ్యాప్తినిశ్చయముగల వాటిలో వ్యాప్యమున్నచో - తర్వాతిది ఉన్నచో - వ్యాపకమూ - మొదటిదీ - ఉండును. అలా ఉండుట ఇష్టాపత్తి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కాని రెండూ లేనిచోట "తర్వాతివి ఉంటే మొదటివీ ఉండేవి అనుట "వర్షం పడితే పంటలు పండేవి" "నేను బాగా చదివితే ప్యాసయ్యేవాడిని" ఇలా అనుకొనుట అనిష్టాపత్తి = తర్కము.

వృత్తికారుడు విశ్వనాథుడు తర్కసూత్రములోని "కారణోపపత్తి" అను పదానికి వ్యాప్యారోపము అని అర్థము చెప్పి నిజంగా వ్యాపకము- వహ్ని మొదలగునవి - లేనిచోట, "వ్యాప్యమును ధూమమును ఆరోపించి - ధూమమే ఉండి ఉంటే, అని చెప్పి, వహ్ని ఉండేది." అని వ్యాపకమును ఆరోపించుట తర్కమని నిరూపించాడు. ఆరోపమనగా ఆహార్యభ్రమ = లేదని తెలిసీ ఉన్నదనుట. కావున ఇది అయథార్థజ్ఞానమైనది.

కాని ఇది సరిగా ఉపయోగించినచో ప్రమాణములకు సహాయపడును. పర్వతమున ధూమముతో వహ్నినిశ్చయము అనుమానప్రమాణముతో జరుగును. అచట ధూమమున్నంతమాత్రాన వహ్ని ఎందుకుండాలి? లేకపోతే ఏమి? అను ఆక్షేపమును, 'వహ్ని ధూమమునకు జనకము, అది లేకుంటే ధూమమూ అచట ఉండేది కాదు,' అను తర్కము సమాధానపరుచును.

ఇలా తర్కము ప్రమాణములకు సహాయపడి పదార్థతత్త్వనిర్ణయమునకు సహాయపడుచున్నది. అందుకే దాని లక్షణమున "తత్త్వజ్ఞానార్థమైన ఊహ తర్కము"అని సూత్రకారుని నిర్వచనము.

తర్కభేదములు.

[41]ఆచార్య ఉదయనుడు ఆత్మతత్త్వవివేకమున 1. ఆత్మాశ్రయము 2. అన్యోన్యాశ్రయము 3. చక్రకము 4. అనవస్థ 5. అనిష్టప్రసంగము అని తర్కమును విభజించినాడు. వీటన్నింటిలోనూ బాధితమైన అనిష్టార్థముయొక్క ఆపత్తి యుండును.

1. ఆత్మాశ్రయము. తనకు - తన ఉత్పత్తి, స్థితి, జ్ఞానములకు - తాను కారణమగుట ఆత్మాశ్రయము.

తన జ్ఞానమునకు తన జ్ఞానమే కారణమగుట, ఆత్మాశ్రయము. ఇందులోని అనిష్టాపత్తియే తర్కము.

ఉ:- "గోవు" అనగా ఏది? అను ప్రశ్నకు "గోధర్మము కలది గోవు" అను జవాబులో ఆత్మాశ్రయదోష మున్నది.

2. అన్యోన్యాశ్రయము. దీని జ్ఞానమున కదీ, దాని జ్ఞానమున కిదీ కారణమగుట అన్యోన్యాశ్రయము.

ఉ:- గోవునకు గంగడోలు=సాస్న లక్షణము చెప్పినచో, - సాస్న యనగా గోవు మెడక్రింద వ్రేలాడు చర్మము కావున, - 'సాస్న తెలిస్తే గోవు, అది

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తెలిస్తేనే సాస్నతెలియును,' ఇలా అన్యోన్యాశ్రయ మేర్పడును.

"పెళ్ళి అయితే పిచ్చి పోవును, పిచ్చిపోతే పెళ్లియగును అనుటలో ఈ దోష మేయున్నది.

3. చక్రకము. ఒకదానికి మరొకటి, ఆ మరోదానికి ఇంకొకటి దానికి మొదటిది ఇలా చక్రాకారమున ఒకదాని జ్ఞానము మరోదానికి కారణమగుట చక్రకము.

ఉ:- గోవునకు గోత్వము లక్షణము చెప్పినచో, గోత్వమనగా గోవుల కన్న వేరు వాటిలో లేకుండ గోవులలోనే యుండు సాస్నాదిధర్మము లగును. సాస్న యనగా గోవు మెడ క్రింద చర్మమగును. ఇలా గోవు తెలియాలంటే గోత్వము, అది తెలియాలంటే సాస్న తెలియాలి, అది తెలియాలంటే మళ్ళీ గోవు తెలియవలసివచ్చును. ఇది చక్రకదోషము. ఇలా ఎంత దూరమన్నా వెళ్ళి మళ్లీ మొదటికి వచ్చుటలో ఈ దోషముండును.

4. అనవస్థ. విత్తుకు చెట్టు, చెట్టుకు విత్తు, ఇలా ఒకదాని కొకటిగా కారణపరంపరను కల్పించవలసిరావటములో అనవస్థ= హద్దులేని కల్పన అను దోష మున్నది. ఇది ప్రామాణికమైతే దోషము కాదు.

5 అనిష్టప్రసంగము, మొదట చూపబడినది.

వీటితో బాటు ప్రథమోపస్థితత్వము, వినిగమనావిరహము, లాఘవము, గౌరవము మొదలగునవి ప్రమాణానుగ్రాహకము లైనందున తర్కములే యని కొందరన్నారు.

ప్రథమోపస్థితత్వ మనగ మొట్టమొదట జ్ఞప్తికి వచ్చుట. రెండు పక్షము లలో సరైన ప్రమాణములు లేనప్పుడు నీవు చెప్పిందే ఎందుకు ఒప్పుకోవాలి? నేనన్నది ఎందుకు కాకూడదు? ప్రమాణమేమి? అనుట వినిగమనావిరహము.

సులువుబరువులే లాఘవగౌరవములు. నీవు చెప్పిన దానిలో గౌరవము న్నది, నేను చెప్పినదానిలో లాఘవ మున్నదని వాదములలో లాఘవగౌరవముల - సులువుబరువుల -ప్రదర్శన యుండును. కొన్ని వాదములు ఇక్కడికి వచ్చి ఆగిపోవుచుండును.

ఇలా తర్కము అనేకరూపములలో పలువిధములుగ ప్రమాణములకు సహా యపడుచూ తత్త్వజ్ఞానోపయోగి అయినది. ఇంత ప్రభావశాలీ ప్రధానమైనదీ కావుననే శాస్త్రమే దీనిపేర తర్కశాస్త్రముగా తర్కవిద్యగా ప్రసిద్ధి గాంచినది.

9. నిర్ణయము:- వాదప్రతివాదములు విన్న తర్వాత మధ్యస్థుడు - న్యాయ నిర్ణేత - రెంటిలో ఒకదానిని సమర్థించును. అదే నిర్ణయము. సంశయముతో మొదలైన వాదము దీనితో ముగియును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

10. వాదము:- వాదిప్రతివాదుల వాదనలోని పక్షప్రతిపక్ష వాక్యసందర్భము కథ. తత్త్వజ్ఞానముకొరకు శిష్యులకు గురువుగారితో జరుగు తత్త్వకథ వాదము. ఇది చాల పవిత్రమైనది. తత్త్వనిర్ణయాని కిది ప్రధానమైనది. 'వాదః ప్రవదతా మహమ్' అని తాను వాదస్వరూపుణ్ణిగా చెప్పుకున్నాడు భగవంతుడు.

ఇట్టి వాదముకొరకే ఈ న్యాయశాస్త్రప్రవృత్తి. న్యాయశాస్త్రమునకు ప్రాణస్వరూపమైనది వాదము.

11. జల్పము:- విజయేచ్ఛతో జరుగు వాదిప్రతివాదుల చర్చ జల్పము. దీనిలో పంచావయవవాక్యములు సక్రమముగ ఉండవలె. "ప్రతిజ్ఞ" నుండియే - జయాపజయములు నిర్ణయించు - నిగ్రహస్థానాదుల భయ ముండును. దీనిలో ఎలాగైనా ఎదుటివానిని ఓడించుటయే ప్రధానముగ ఉండును.

12. వితండ:- తన పక్షమంటూ ఒకటి లేకుండ ఎదుటివాడు చెప్పిన ప్రతిదానినీ ఖండించు వాదన వితండ.

13. హేత్వాభాసము:- దుష్టహేతువు హేత్వాభాసము. సద్ధేతులక్షణాల్లో ఏ ఒక్కటి లోపించినా అది హేత్వాభాసమగును.

14. ఛలము:- ఎదుటివాని మాటకు తన ఇష్టప్రకారము వేరే అర్థమును కల్పించి దూషించుట ఛలము. "నవకంబలవానయమ్" = "కొత్తగొంగళి కలవా డితడు" అను మాటలోని "నవ" పదానికి తొమ్మిది అని అర్థము కల్పించి, అతని దగ్గరున్న దొకటేగదా, తొమ్మిదంటా వేమిటి? అని ఖండించుట ఛలము.

అలాగే "గోవులు పాలు బాగా ఇచ్చును" అంటే "వట్టి పోయినవి, ముసలివి, లేగలు పాలిస్తాయా?" అనుట ఛలము

15. జాతి:-అసదుత్తరము జాతి. "వీరుడు పరాక్రమమున సింహము వంటివాడు అని అంటే 'సింహమువలె వీరునికి జూలు తోక ఉండాలి గదా' అనుటలో జాతి దోషమున్నది. జాతి 24 విధములు.

16. నిగ్రహస్థానము:- విప్రతిపత్తి అప్రతిపత్తి నిగ్రహస్థానము. ఇది పరాజయస్థానము, సరైన సమాధానము తోచకపోవుట, తోచినది ప్రకృతానికి సరిపోకుండుట. ఇది చదరంగము, పులిజూదము మొదలగు ఆటల్లోని పావులకు వలె ముందూ వెనకా కదలలేని స్థితి, ముందు నుయ్యి, వెనుక గొయ్యి లాటి పరిస్థితి. ప్రతీ వాదమున వాది ప్రతివాదుల ప్రతిజ్ఞావాక్యము లుండును. మధ్యలో వాదించలేక "నేను అలా అనలేదు, అది అనలేదు" అని ప్రతిజ్ఞలోని పక్షసాధ్యములను మార్చుకొనుట ప్రతిజ్ఞాహాని. ఇలా ఇది 22 విధాలు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ దోషములు దోషములుగా నిరూపించబడిన తర్వాతనే న్యాయనిర్ణేత జయపరాజయములు నిర్ణయించును. తత్త్వనిర్ణయమునకు వాదము ప్రధానమే అయినా జల్పము గూడ శాస్త్రీయమూ, ప్రామాణికమూ అయినది, తత్త్వజ్ఞానోపయోగి అయినది.

[42]వితండాదులు పంటచేలను కాపాడుకొనుటకు చుట్టూ వేసిన ముళ్ళకంచె వంటివనీ, వాటితో తత్త్వార్థములను రక్షించుకుంటూ ఉండాలనీ అవి నిరూపింపబడినవి. వాటిని తెలుసుకొన్నచో ఎదుటివాని వాదనల్లో ఆ దోషాలు గుర్తించుటకూ, మన వాదనల్లో ఆ దోషములు రాకుండా జాగ్రత్త పడుటకూ వీలగును.

[43]మిడి మిడి జ్ఞానంతో విర్రవీగు కుతార్కికుల వంచనలకు, కుయుక్తులకు లోకులు మోసపోకుండా ఉండాలనే ఛలాదులను మహర్షి గౌతముడు నిరూపించాడు.

ఈ విధంగా ఎదుటివాని వాదనను కాదను శక్తిలేక, అతనిలోని వేరే లోపాలు, దోషాలను ఎత్తి చూపి గానీ, మరే విధంగా గానీ చేయు పిడివాదనలు, మొండి వాదనలు, మొదలగువాటిని సూక్ష్మపరిశీలనతో సోదాహరణంగా నిరూపించి తత్త్వ నిర్ణయార్థమైన వాదస్వరూపాన్ని ఇలా తీర్చిదిద్ది వాదశక్తిని గొప్ప అజేయశక్తిగా సిద్ధింపజేసినది న్యాయశాస్త్రము.

ఈ పదహారింటిలో సంశయమునుండి నిగ్రహస్థానమువరకు వాదపూర్వోత్తరాంగములు. కాగా ప్రత్యక్షాదిప్రామాణములూ, ఆత్మనుండి అపవర్గము వరకు ప్రమేయములూ, వాదరీతులూ ఇవీ న్యాయశాస్త్రము పరిశీలనకు పూనుకొన్న పదార్థములు.

కాగా, సరైన ప్రమాణములతో శాస్త్రీయవాదపద్ధతులతో ఆత్మనుండి అపవర్గమువరకు ప్రమేయముల తత్త్వమును నిర్ధారణ చేయుటయే న్యాయశాస్త్ర ప్రధాన ఉద్దేశ్యము. దీనితో ఆత్మకు శరీరాదులతో గలుగుచున్న దుఃఖముల శాశ్వత నిరాకరణ కలుగునని న్యాయసిద్ధాంతము.

38. తర్కవిద్య ఆధ్యాత్మవిద్యయే.

ఇలా న్యాయవైశేషికములు పదార్థపరిశీలనతో తత్త్వజ్ఞానముతో కలుగునని చెప్పిన నిఃశ్రేయసము, సాంసారికసుఖము = కళ్యాణము, శాశ్వతదుఃఖనివృత్తి రూపమైన అపవర్గము అని రెండు విధాలు. సరైన పరిశీలనతో ప్రపంచపదార్థముల తెలుసుకొని దృష్టప్రయోజనము పొంది తద్వారా ఆత్మతత్త్వజ్ఞానముతో అపవర్గము పొందుట న్యాయవిద్య లక్ష్యము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

[44]పరమాత్మోపాసనతో అతని అనుగ్రహమువలన ఆత్మసాక్షాత్కారము, దానితో మిథ్యాజ్ఞాననాశము, దానితో శాశ్వతదుఃఖనివృత్తిరూపమైన అపవర్గము సిద్ధించునని, అదే మోక్షమని తర్కశాస్త్రసిద్ధాంతము.

ఉపనిషత్తులు ప్రతిపాదించిన ఆత్మయొక్క శ్రవణమననములలో మననరూపమైనదే న్యాయచర్చ యనీ, అట్టి ఉపాసననే నే నీ గ్రంథము- న్యాయకుసుమాంజలి - ద్వారా చేయుచున్నానని "న్యాయచర్చేయ మీశస్య మననవ్యపదేశభాక్ ఉపాసనైవ క్రియతే శ్రవణానంతరాగతా"అని ఆచార్య ఉదయనుడు ప్రతిపాదించెను.

[45]ఆత్మవిద్యారూపమైన తర్కవిద్యే రాజపుత్రులు అధ్యయనము చేయదగినదని మనువు శాసించాడు.

ఇలా స్వతంత్రపరిశీలనావిధానాన్ని పెంచి ఆత్మశక్తిని గలిగించి ఇహపరసాధనమైన తర్కవిద్య అధ్యాత్మవిద్యయే.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

టీకానుబంధము
పాదటిప్పణి

1. నాందీపద్యము. కాళిదాసుని శాకుంతలము.

"ప్రత్యక్షాభిః ప్రపన్నస్తనుభి రవతు వస్తాభిరష్టాభిరీశః"= అష్టమూర్తియగు ఈశ్వరుడు మిమ్ముల రక్షించుగాక.

2. మంగళశ్లోకము. కాలిదాసు రఘువంశము.

"జగతః పితరౌ వందే పార్వతీపరమేశ్వరౌ"= ప్రపంచమునకు తల్లిదండ్రులైన పార్వతీపరమేశ్వరులకు వందనము చేయుచున్నాను.

3. మొదటిపద్యము కాళిదాసకుమారసంభవము. "అస్త్యుత్తరస్యాం దిశి దేవతాత్మా హిమాలయో నామ నగాధిరాజః" = భారతమునకు ఉత్తరమున హిమాలయమను పర్వతరాజున్నాడు.

మను పర్వతరాజున్నాడు.

4. వి. ద. పృ. 144.

త.దీ.హిం.పృ.4.

5. దీ. పృ. 47.

6. త.సం. పృ. 15.

7. దీ. పృ. 58.

8. అదే. పృ. 62.

9. వై. సూ. 4-2-2. "ప్రత్యక్షాప్రత్యక్షాణాం సంయోగస్యాప్రత్యక్షత్వాత్ పంచాత్మకం న విద్యతే. ప్రత్యక్షములైన పృథివ్యాదులు, అప్రత్యక్షములైన వాయువు మొ. సంబంధము ప్రత్యక్షము గానందున ఏ వస్తువూ పాంచభౌతికము గాదు."

10. న్యాయకుసుమాంజలి. 5.స్తబకము. 3.కారికావ్యాఖ్య.

ఉదయనాచార్యుడు "సంబాహుభ్యాం ధమతి సంపతత్రైః ద్యావాభూమీ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జనయన్ దేవ ఏకః" అను మంత్రముతో భగవంతుని జీవకోటి పుణ్యపాపానుగుణమైన పరమాణువులతో జగత్తును సృజించు విధానమును వివరించెను. ఇట పతత్రములనగా -" తే హి పరమాణవః గతిశీలత్వాత్ పతత్రివ్యపదేశాః పతన్తీతి - పరమాణువులనీ, బాహువులనగా - "తౌ హి ధర్మాధర్మౌ లోకయాత్రావహనాత్ బాహూ - జీవాత్మల పుణ్యపాపములనీ, ఉదయనుని వివరణ."

11. వి. ద. పు. 69, 70..
12. స. ఆ. పు. 11.
13. కారి. 48. కారిక. "తథాత్వం చేదింద్రియాణా ముపఘాతే కథం స్మృతిః= ఇంద్రియములే జ్ఞానాశ్రయములు - ఆత్మలు - అయితే అవి నశించినను స్మరణ ఎలా కలుగుచున్నది?"
14. న్యా. సూ. 3-1-18 "పూర్వాభ్యస్తస్మృత్యనుబంధాజ్జాతస్య హర్షభయశోకసంప్రతిపత్తేః" పుట్టిన పాపకు పూర్వజన్మసంస్కారమువలననే సంతోషము, భయము, దుఃఖము కలుగుచున్నవి.

    న్యా. మం. పు. 470.

    "తస్మాన్ముఖవికాసస్య హర్షో హర్షస్య చ స్మృతిః
    స్మృతేరనుభవో హేతుస్స చ జన్మాంతరే శిశోః".

    శిశుముఖవికాసమునకు సంతోషము, దానికి స్మరణము, స్మరణకు అనుభవము క్రమముగా కారణములు. కాగా ఆ అనుభవము పూర్వజన్మలోనిదే యని నిశ్చయము.
15. చాటుపద్యము-

    బాలాయా నవసంగమే చతురతాం వీక్ష్యాన్యథా శంకినః
    పత్యుర్భావ మవేక్ష్య సాపి చతురా భిత్తౌ కిమప్యాలిఖత్,
    ఏకం మత్తమతంగజం తదుపరి క్రోధాత్పతంతం శిశుం
    సింహీగర్భవినిస్సృతార్ధవపుషం దృష్ట్వా ముమోద ప్రియః.
16. "ఈనాడు" దినపత్రిక 14-1-1990.
17. దీ. పు. 13. తస్మాత్ ప్రౌఢప్రకాశకతేజస్సామాన్యాభావస్తమః

    న్యా., బో. పు. 3. (తమసః) తేజోభావరూపత్వేనైవోపపత్తే రతిరిక్తతత్కల్పనాయాం ప్రామాణాభావాత్.
18. త. భా. పు. 299. "సదృశాదృష్టచింతాద్యాః స్మృతిబీజస్య బోధకాః".

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

19. దీ. పృ. 111. అనన్యథాసిద్ధత్వే సతీతి విశేషణాత్.
20. సర్వదర్శనసంగ్రహము. పృ. 320. "అసతస్సజ్జాయత ఇతి సౌగతాః" ఇత్యాది.
21. వి. ద. పృ. 137.
22. న్యా. సూ. 3.2.58. "అలాతచక్రదర్శనవత్తదుపలబ్ధి రాశుసంచారాత్."
23. భగవద్గీత. అ. 6. 10-17 -

యోగీ యుంజీత సతత మాత్మానం రహసి స్థితః,
ఏకాకీ యతచిత్తాత్మా నిరాశీరపరిగ్రహః.
... ...
ప్రశాంతాత్మా విగతభీః బ్రహ్మచారివ్రతే స్థితః,
... ...
నాత్యశ్నతస్తు యోగోఽస్తి నచైకాంత మనశ్నతః,
న చాతిస్వప్నశీలస్య జాగ్రతో నైవ చార్జున.
యుక్తాహారవిహారస్య యుక్తచేష్టస్య కర్మసు,
యుక్తస్వప్నావబోధస్య యోగో భవతి దుఃఖహా.

భగవద్గీత ఇలా యోగసాధకునికి సదాచారము, బ్రహ్మచర్యము మొదలగు ఎన్నో నియమములు బోధించును.

24. న్యా. బో. పృ. 51
25. న్యా పరి. పృ. 231.
26. స. అ. పృ. 59.
వి. ద. పృ. 142.
27. స. అ. పృ. 107.
వి. ద. పృ. 183.
28. ముక్తా. 81 కారికావ్యాఖ్య.
29. న్యా. బో. పృ. 63.
30. దీ. పృ. 236.
31. న్యా బో. పృ. 68.
32. వై. సూ. 5-2-2 ఉప. "తేన భూకంపేన యస్య దుఃఖం సుఖం వా భవతి, అదృష్టవత్తదాత్మసంయోగస్తత్సమవాయికారణమ్".

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

33. వై. సూ. 5-1-15. "మణిగమనం సూచ్యభిసర్పణ మదృష్టకారణకమ్"
5-2-13. "అగ్నేరూర్ధ్వజ్వలనం వాయోస్తిర్యక్పవనమణూనాం మనస శ్చాద్యం కర్మాదృష్టకారితమ్"

34. దిన. 30. కారికావ్యాఖ్య.

35. కారి. 90. కారిక.
దీ. పృ. 262.

36. కారి. 91. కారిక.
దీ. పృ. 261.

37. న్యా. బో. పృ. 2.

38. దీ. పృ. 301.

39. ముక్తా 2 కారికావ్యాఖ్య.

40. న్యా. పరి. పృ. 232 - 235.

41. అదే. పృ. 236 - 238.

42. న్యా. సూ. 4-2-47. "తత్త్వాధ్యవసాయసంరక్షణార్థం జల్పవితండే బీజప్రరోహసంరక్షణార్థం కంటకశాఖావరణవత్.

43. న్యా. మం. పృ. 11.

దుఃశిక్షితకుతర్కాంశలేశవాచాలితాననాః,
శక్యాః కిమన్యథా జేతుం వితండాటోపపండితాః.

గతానుగతికో లోకః కుమార్గం తత్ప్రతారితాః,
మాగాదితి ఛలాదీని ప్రాహ కారుణికో మునిః.

44. న్యా. పరి. పృ. 19.

45. మనుస్మృతి 7-43. "ఆన్వీక్షికీం చాత్మవిద్యామ్" = చార్వాకజైనబౌద్ధాది నాస్తికతర్కవిద్యలు చదువువారిని నాస్తికులను చేయును. కావున రాజకుమారులకు అధ్యాత్మవిద్యారూపమైన తర్కవిద్యయే నేర్పించవలెనని మనువు అనుశాసించెను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పరిశిష్టము

1. వస్తువు.

ఉండేది వస్తువు = పదార్థము, ప్రమేయము, అర్థము, విషయము, జ్ఞేయము ఇవి పర్యాయములు.

2. నిత్యము.

ఉత్పత్తివినాశరహితము = చావుపుట్టుకలు లేనిది నిత్యము.

3. మూర్తద్రవ్యము.

చలనము గల ద్రవ్యము మూర్తము. పృథివి, జలము, తేజస్సు, వాయువు, మనస్సు, ఇవి మూర్తములు.

4. విభువు.

మూర్తద్రవ్యము లన్నిటితో ఏకకాలమున సంబంధించి యుండునట్టి సర్వ వ్యాపి విభువు.

ఆకాశము, కాలము, దిక్కు, జీవాత్మపరమాత్మలు విభువులు.

5. పంచభూతములు.

పృథివి, జలము, తేజస్సు, వాయువు, ఆకాశము ఇవి ఐదు భూతములు.

6. బాహ్యేంద్రియములు.

ఘ్రాణము, జిహ్వ, చక్షువు, త్వక్కు, శ్రవణము ఇవి ఐదు బాహ్యేం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

్రియములు = శరీరము ఇవతలి భాగములలో నుండును.

7. అంతరింద్రియము.

మనస్సు అంతరింద్రియము. ఘ్రాణాదులు (అయిదు) - మరియు ఇది కలసి ఆరు జ్ఞానసాధకము లైన ఇంద్రియములు. మనస్సు సుఖదుఃఖాదిప్రత్యక్షమును కలిగించును, మరియు బాహ్యేంద్రియములతో కలసి బాహ్య ప్రత్యక్షములకు సహాయకారి యగుచుండును.

8. కర్మేంద్రియములు.

వాక్పాణిపాయూపస్థలు అయిదు కర్మేంద్రియములని కొందరు దార్శనికులు స్వీకరించారు. కాగా మొత్తము ఏకాదశేంద్రియము లగును.

[1]కాని వాటి వలె పనిచేసేవి శరీరమున శిరస్సు, కంఠము, జఠరము, పృష్ఠము, మొదలగున వెన్నియో యున్నవి. అవి ఇంద్రియములు కావు. వాటి వలె వాగాదులూ అవయవములే గావి జ్ఞానసాధకములు కానందున ఇంద్రియములు కావని తార్కికసిద్ధాంతము. వాటిని ఇంద్రియము లనుట గౌణవ్యవహారము.

9. పాకము.

తేజస్సంయోగము పాకము. ఆ యా వస్తువుల ననుసరించి తేజస్సంయోగములు వేర్వేరుగా నుండును. బియ్యం పప్పులు మొదలగువాటికి నిప్పుమంటలు, చెట్టుమీది కాయలకు సూర్యకిరణములు, మాగబెట్టిన కాయలకు గడ్డి మొదలగు వాటిలోని వేడి, ఇలా విభిన్నతేజస్సులతో ఆ యా వస్తువులకు గలుగు సంయోగము = పాకము. పాకమువలన పార్థివద్రవ్యములలో రూపరసాదులు మారును. జలతేజోవాయువులలో పాకమువలన రూపాదుల మార్పు జరుగదు. [2]నీరు వేడియగుట మొదలగునది, వేడిగల తేజోద్రవ్యముయొక్క త్ర్యణుకాదులు నీటితో కలిసినందుననే గాని, నీటిస్పర్శలో మార్పురాదు. వేడినీటిని ముట్టుకున్నప్పుడు కాల్చేది, అలా నీటిలో కలిసియున్న తేజస్సే అని సిద్ధాంతము. అందుకే కొద్ది సమయము తర్వాత- తేజోభాగములు ఎగిరిపోగా- నీరు మళ్ళీ చల్లగా నగును.

10. భావనాఖ్యసంస్కారము.

ఆ యా వస్తువులను చూచుట, ముట్టుకొనుట మొదలగువాటితో వాటి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జ్ఞానము కలుగును. మరియు దానితో ఆత్మయందు - ముద్రలా - సంస్కార గుణము పుట్టును. ఈ సంస్కారమే ముందు ముందు వాటి జ్ఞాపకమును కలిగించును. అసలే తెలియనిది, తెలిసినా సంస్కారము మాసినది జ్ఞాపకము రాదు.

11. యథార్థజ్ఞానము.

వస్తువు ఎలా ఉన్నదో, ఎక్కడ ఉన్నదో, అలాగే - అద్దంలో బింబమువలె - కలుగు జ్ఞానము యథార్థజ్ఞానము.

12. అయథార్థజ్ఞానము.

పదార్థము లున్న తీరులోగాక విపరీతముగా - ఓ విధముగా ఉండేది మరోవిధముగా, ఉన్నది లేనట్లు, లేనిది ఉన్నట్లుగా - కలుగు జ్ఞానము అయథార్థజ్ఞానము.

13. అనుభవము.

ఇంద్రియములు మనస్సు వీటితో మరియు, అనుమానాది ప్రమాణములతో గలుగు జ్ఞానము అనుభవము. ఇది సరైన ప్రమాణములతో ఉన్నదున్నట్లు కలిగినది యథార్థమగును. పటుత్వము తప్పినవీ, పిత్తాదిదోషములు గలవీ అగు ఇంద్రియములతో గలిగిన ప్రత్యక్షము అయథార్థమగును. అలాగే దుష్టహేతువులతో కలిగిన అనుమితి, దుష్టమైన ఉపమానముతో గలిగిన ఉపమితి, అసత్యములు, వంచకములైన శబ్దములతో గలిగిన శాబ్దబోధ అయథార్థమే యగును.

14. స్మృతి.

సంస్కారముతో గలుగు జ్ఞానము స్మృతి = స్మరణము. ఇదివరకు తెలిసిన దాని జ్ఞాపకము స్మృతి.

15. ప్రత్యభిజ్ఞ.

ఇదివరకు తెలిసినదానిని మళ్ళీ ప్రత్యక్షముగా చూచినపుడు కలుగు "వాడే వీడు", "అదే ఇది" అను జ్ఞానము ప్రత్యభిజ్ఞ. ఇందులో అనుభవము -

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

స్మృతి, ఈ రెంటి కలయిక యుండును.

16. కారణము.

కార్యోత్పత్తికై తప్పక కావలసినది కారణము. ఏది లేకుంటే కార్యము గలుగదో ఏది ఉంటేనే కార్యము గలుగునో అది కారణము.

17. సంగతి.

పూర్వోత్తరవాక్యములకు వలె, ప్రకరణాలు పరిచ్ఛేదాదులకూ పూర్వోత్తరసంబంధ ముండితీరాలని తర్కశాస్త్రమర్యాద. ఆ సంబంధమే సంగతి. సంగతిలేని - అసంగతమైన - విషయమును ప్రతిపాదించగూడదు. "నాసంగతం ప్రయుంజీత" అని సర్వసమ్మతము.

మొదట చెప్పిన విషయముతో శ్రోతలకూ, పాఠకులకూ తర్వాతి విషయమున జిజ్ఞాస, కుతూహలము స్వయముగా కలగాలి. అలా వారికి జిజ్ఞాసను కలిగించజాలిన విషయమునే రచయిత తర్వాతి ప్రకరణాదులలో చెప్పాలని భావము.

ఒకే కార్యమునకు కారణములైన వాటిలో ఒకదాన్ని వివరించిన తరువాత రెండవదాని విషయమున శ్రోతకు సహజముగ తెలుసుకోవాలన్న కోరిక=జిజ్ఞాస కలుగును. అనుమితికి కారణములైన వ్యాప్తిపక్షధర్మతలలో వ్యాప్తినిరూపణము కాగానే పక్షధర్మత నిరూపించబడును. ఈ రెండింటికి ఏకకార్యసంబంధము సంగతి.

సంగతి=ప్రసంగము, ఉపోద్ఘాతము, హేతుత్వము, అవసరము, కార్యైక్యము, కారణైక్యము అని ఆరు విధములు.

18. ప్రత్యక్షప్రమాణము.

ప్రత్యక్షజ్ఞానమునకు కారణములైన పంచ జ్ఞానేంద్రియములు మరియు మనస్సు ప్రత్యక్షప్రమాణములు.

19. ప్రత్యక్షజ్ఞానము.

ఇంద్రియములద్వారా గలుగు రంగు, రుచి, వాసన మొదలగు జ్ఞానములు ప్రత్యక్షములు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

20. అనుమానప్రమాణము.

ప్రత్యక్షాదులతో తెలిసినదాని వ్యాప్తిసహాయముతో దానికి సంబంధించిన - ప్రత్యక్షముగ తెలియని - మరొకదాని జ్ఞానమును గలిగించునది అనుమాన ప్రమాణము.

21. అనుమితి.

ప్రత్యక్షాదులతో గాక అలా వ్యాప్తిజ్ఞానముద్వారా గలిగిన జ్ఞానము అనుమితి.

22. సాధ్యము.

హేతువుతో వ్యాప్త్యాదులద్వారా దేని నిశ్చయము గలుగుచున్నదో, ఏది సాధించబడుచున్నతో అది సాధ్యము. పర్వతమున ధూమముతో తెలియు వహ్ని సాధ్యము.

23. వ్యాప్తి.

ప్రత్యక్షాదులతో తెలిసినదానికీ, దానితో తెలుసుకోబడు మరొకదానికీ ఉన్న అవినాభావసంబంధము వ్యాప్తి.

24. హేతువు.

ప్రత్యక్షాదులతో తెలిసి అలా తెలియని మరొకదాని జ్ఞానమునకు కారణము హేతువు.

గమనిక. హేతువు, కారణము ఇవి పర్యాయపదములు. కాని ఉత్పత్తిసాధనమును కారణముగా, జ్ఞానసాధనమును హేతువుగా వ్యవహరించుట శాస్త్రసంప్రదాయము. ధూమమునకు - ఉత్పత్తిసాధనము- వహ్ని కారణము. వహ్నికి - జ్ఞానసాధనమైన - ధూమము హేతువు.

25. పక్షము.

ఎచట హేతువుచే సాధ్యము సాధించబడునో అది పక్షము. ధూమముతో వహ్నిని సాధించునపుడు పర్వతము పక్షము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

26. సపక్షము.

సాధ్యనిశ్చయము గలది సపక్షము. వహ్నిని సాధించునపుడు మహానసము సపక్షము. అచట వహ్నియున్నదను నిశ్చయముండును.

27. విపక్షము.

సాధ్య ముండదను నిశ్చయము గలది విపక్షము. వహ్ని సాధ్యమైనపుడు హ్రదము =నీటికొలను విపక్షము. అచట వహ్నిలేదనునిశ్చయముఉండును.

28. న్యాయము.

ప్రతిజ్ఞాదివాక్యపంచకసముదాయము న్యాయము.

29. అవయవము.

న్యాయమహావాక్యమున భాగములైన చిన్న అయిదువాక్యములు అవయవములు.

30. సద్ధేతువు.

పక్షసపక్షములలో నుండునదీ, ఎచ్చటైనా సాధ్యముతోటే కలిసి యుండు నదీ సాధ్యము లేనిచోట ఉండనిదీ సద్ధేతువు.

31. హేత్వాభాసము.

దుష్టమైన హేతువు హేత్వాభాసము. సాధ్యముతో సరైనసంబంధము లేక, అందువలననే సాధ్యమును సాధించజాలనిది, అనుమితికి ప్రతిబంధకమైనది హేత్వాభాస మగును. " ఈ హేతువు సాధ్యము లేనిచోట గూడ నుండును." అని తెలిసినచో, దానితో సాధ్యానుమితి కలుగదు. ఇలా సద్ధేతువునకు ఉండవలసిన లక్షణాలలో ఏ ఒక్కటి లేకున్ననూ ఆ హేతువు హేత్వాభాసమై అనుమితిని కలిగించజాలదని తాత్పర్యము.

32. శబ్దప్రమాణము.

జరిగినది జరిగినట్లు, ఉన్నది ఉన్నట్లు కచ్చితముగ మాట్లాడే అప్తుని మాట ప్రమాణశబ్దము. అతని మాటతో ఉన్నదున్నట్లు తెలియునని భావము. వేదము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పరమాప్తుడైన ఈశ్వరుని వచనరూప మైనందున అంతయూ ప్రమాణమే. లౌకికవాక్యములలో ఆప్తుడు చెప్పినదే ప్రమాణము.

33. [3]స్వప్నము.

ఇంద్రియవ్యాపారము లేనప్పుడు నిద్రాదులలో కలుగు మానస జ్ఞానము స్వప్నము. దేనిని స్మరిస్తూ పడుకుంటే అదే స్వప్నమున భాసించును. ఇది అయథార్థజ్ఞానము.

34. [4]నిశ్చయము.

సంశయాత్మకముగాని నిర్ణయరూపమైన జ్ఞానము నిశ్చయము. ఇది యథార్థమూ కావచ్చును, అయథార్థమూ గావచ్చును. తాడును చూచి "ఇది తాడే" అనిగానీ, ఇది పామే అనిగానీ కలిగిన జ్ఞానము నిశ్చయము.

35. స్వత్వము.

ఇష్టము వచ్చినట్లు వాడుకొనుటకు యోగ్యత- హక్కు- స్వత్వము. ఓ పెన్ను గాని పుస్తకముగాని కొన్నపుడు వాటి పై అట్టి యోగ్యత = స్వత్వము ఏర్పడును. ఈ స్వత్వమే తెలుగులో సొత్తు.

36. దానము.

ఏ క్రియతో వస్తువునందున్న ఒకరి స్వత్వము మరొకనికి సంక్రమించునో ఆ క్రియ దానము. గోభూకన్యాదిదానములవలన వాటిపై దాత కింతవరకున్న స్వత్వము వాటిని గ్రహించిన వారికి సంక్రమించును.

37. ఆస్తికుడు.

వేదమును పరమప్రమాణముగా అంగీకరించి, 'ఈశ్వరుడు, జీవులు, పుణ్య పాపములు పునర్జన్మ ఇలాంటి వేదప్రతిపాదితవిషయములు "ఉన్నవి" అను విశ్వాసము గలవాడు ఆస్తికుడు. అస్తీతి మతిర్యస్య సః= ఉన్నది అను జ్ఞానము గలవాడు ఆస్తికుడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

38. నాస్తికుడు.

నాస్తి = లేదు అను జ్ఞానము గలవాడు నాస్తికుడు. వేదము ప్రమాణముగా అంగీకరించనివాడు వేదప్రతిపాదితములైన ఈశ్వరుదు మొదలైనవి లేవు అనువాడు నాస్తికుడు.

"కృషితో ధాన్యమూ, స్త్రీపురుషసమాగమంతో పిల్లలూ పుడుతున్నారు. [5]తమలపాకు సున్నం కాచు కలిస్తే ఎర్రదనంలా జడవస్తువుల కలయికతో చైతన్యము కలుగును కాని, వస్తుతః జీవుడే లేదు, ఇక ఈశ్వరుడు, పాపం, పుణ్యం ఎక్కడిది?" అను చార్వాకుడు శుద్ధనాస్తికుడు. అలాగే "నూనె అయిపోగానే దీపం వలె కర్మ అయిపోగానే జీవుడు నిర్వాణము చెందును." అని ఆత్మనిత్యత్వాదుల నంగీకరించని బౌద్ధులు, వేదప్రామాణ్యమును అంగీకరించని జైనులు మొదలగువారు కూడా నాస్తికులు.

39. అయుతసిద్ధములు.

యుతసిద్ధములు = ఒకదాన్ని విడిచి మరొకటి స్వతంత్రంగా నుండగలిగేవి. అలా కానివి అయుతసిద్ధములు. గుణములు, క్రియలు, జాతులు మొదలగునవి ఉన్నంతవరకూ మరొకదాన్ని అంటి పెట్టుకొనే యుండజాలునుగాని విడిచి యుండలేవు. అందువల్ల గుణము + గుణి, క్రియ + క్రియాపత్తు, ఇలాటి జంటలన్నీ అయుతసిద్ధములు. వీటి సంబంధమే సమవాయము.

40. విశేషము.

నిత్యద్రవ్యములు = పృథివీజలతేజోవాయువుల పరమాణువులు, ఆకాశకాల దిగాత్మమనస్సులు. వీటిలో ఒక్కొక్కదానిలో ఒక విశేష ముండును. అవి వాటిని ఇతరములనుండి వేరుచేయును. ఇలా విశేషమును ప్రత్యేకపదార్థముగా స్వీకరించినందుననే కణాదుని తర్కము వైశేషికమైనది. పరమాణ్వాదులే స్వతోవ్యావర్తకము లని న్యాయసిద్ధాంతము.

41. అత్యంతాభావము.

"వాయువులో రూపము లేదు. ఇలా బొత్తిగా లేకపోవుట" అత్యంతాభావము. నాస్తి=లేదు అని అభావము వ్యవహరింపబడును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

42. అన్యోన్యాభావము.

"ఘటము పటము కాదు, పటము ఘటము కాదు". ఇలా ఒకటి మరొకటి కాకపోవుట, అన్యోన్యాభావము = భేదము. ఇది న = కాదు అని వ్యవహరింపబడును.

43. సాదృశ్యము.

ఒక వస్తువునకు మరొకదానితో నుండు పోలిక సాదృశ్యము = సామ్యము. చందమామవంటిది ముఖము అనురీతిగా "వంటిది, వలె" అని సాదృశ్యము చెప్పబడును.

44. శక్తి.

ప్రపంచమున ప్రతివస్తువు ఏదో ఒక పనిచేయు సామర్థ్యము గలదిగా నున్నది. ఆ యా వస్తువులలో నుండు సామర్థ్యము= కారణత్వము శక్తిగా వ్యవహరించబడుచున్నది.

45. ధర్మధర్మిభావము.

ప్రతిపదార్థము ఓ ప్రత్యేకధర్మము కలదిగానే యుండును. ఆ ధర్మముతో కలిసియే అది పదమున కర్థమగును. అలా ఆ ధర్మముతోనే అది జ్ఞానమున భాసించును. ఆ ధర్మమునకు ఆ పదార్థము ధర్మి యగును. ఆ రెంటి బంధుత్వమే ధర్మధర్మిభావము.

మానవత్వము గలవాడు మానవుడు. ఘటత్వముగలది ఘటము. ఇలా ప్రతివస్తువూను. మానవపదమునకు మానవత్వము గలవాడు అర్థము. "ఇతడు మానవుడు" అను జ్ఞానముననూ మానవునిలో మానవత్వము ప్రకారముగా భాసించును.

అలాగే "దండి" అను పదమునకు దండము గలవాడని యర్థము. దండము ధర్మము. అది కలవాడు ధర్మి.

తర్కవిద్యార్థి ఇలా విశ్లేషణతో ప్రతిపదార్థమును తెలుసుకొని వ్యవహరించగలగాలి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

46. ఆధారాధేయభావము.

ఉండేది ఆధేయము. అది ఎచట నుండునో అది ఆధారము = అధికరణము. ఆ రెంటి బంధుత్వమే ఆధారాధేయభావము. "జ్ఞానాధికరణ మాత్మ" యనునప్పుడు జ్ఞానము ఆధేయము, ఆత్మ అధికరణము. ఆ రెంటి బంధుత్వమే ఆధారాధేయభావము.

47. కార్యకారణభావము.

ఘటమునకు దాని కారణములైన దండచక్రాదులకూ ఉన్న బంధుత్వమే కార్యకారణభావము. ఇలాంటిదే జన్యజనకభావము, తల్లిదండ్రులకు పిల్లలతో నుండును.

48. విశేషణవిశేష్యభావము.

"దండము గలవాడు పురుషుడు" అనునపుడు దండము విశేషణము, పురుషుడు విశేష్యము. ఆ రెంటిబంధుత్వము విశేషణవిశేష్యభావము. ధర్మ ములన్నింటికీ ఆశ్రయములతో విశేషణవిశేష్యభావ ముండును.

49. విషయవిషయిభావము.

జ్ఞానము, ఇచ్ఛ, ప్రయత్నము, ద్వేషము, భావనాఖ్యసంస్కారము సవిష యకములుగానే యుండును. విషయములేని జ్ఞానాదు లుండవు.

'ఇది రజతము' అను జ్ఞానమున రజతము విషయము. జ్ఞానము విషయి. రెంటికీ విషయవిషయిభావము బంధుత్వము. ఇలా జ్ఞానాదులకు విషయములకు విషయ విషయిభావ ముండును.

50. ప్రతిబధ్యప్రతిబంధకభావము.

"తద్వత్తాబుద్ధిం ప్రతి తదభావవత్తాబుద్ధిః ప్రతిబంధికా" = అది యున్న దను జ్ఞానమునకు అది లేదను జ్ఞానము ప్రతిబంధక మగును. ఆ రెండు జ్ఞానములకు ప్రతిబధ్య ప్రతిబంధకభావము బంధుత్వము.

ఇలా ప్రతివస్తువును దానియందుండు ధర్మముతోటీ, ఆ యా వస్తువులకు తోటి వస్తువుల తోటీ ఉండు బంధుత్వములను గమనించి వ్యవహరించుట శాస్త్రసమ్మతము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

51. నిరూప్యనిరూపకభావము.

పైన వివరించిన ఆధారము - ఆధేయము, కార్యము- కారణము మొదలగునవి అన్నీ పరస్పరసాపేక్షములు. అలా ఒకటి ఆధారమగుటకు మరొకటి ఆధేయముగా ఉండాలి. అది ఆధేయముగుటకు ఆధార మొకటి యుండాలి. అలాగే మిగతావీ. వాటిలో ఆధారాధేయములు మొదలగునవి ఒక దగ్గర కనబడును. కాని కార్యకారణములు జన్యజనకములు మొదలగునవి దూరంలో ఎక్కడో - తండ్రి ఒక చోట కొడుకు మరో చోట - ఉండవచ్చును. అవి ఎక్కడ ఉన్నా వాటికి బంధుత్వ ముండి తీరును.

వాటికి శాస్త్రీయపద్ధతిలో బంధుత్వాలు, వాటి ధర్మములకు - ఆధేయత, అధికరణత, జన్యత-జనకత మొదలగువాటికి, పరస్పరనిరూప్యనిరూపకభావముతో తెలియజేయబడును.

జ్ఞానము ఆధేయము, దానియందున్న ఆధేయతకూ అధికరణమైన ఆత్మయందున్న అధికరణతకూ నిరూప్యనిరూపకభావము.

జ్ఞానమునందున్న ఆధేయతతో నిరూపితమైన అధికరణత గలది ఆత్మ యగును. దీనిని "జ్ఞాననిష్ఠ (- ఉన్న-) ఆధేయతానిరూపితఅధికరణతావాన్ ఆత్మా" అని చెప్పవలె. అలాగే - జన్యతానిరూపితజనకత, కార్యతానిరూపిత కారణత, ఇలా అన్ని బంధుత్వాలను చెప్పవలె. ఇది లక్షణపరిష్కారాదులలో ఎక్కువగా అనుసరించదగు పద్ధతి.

52. అవచ్ఛేద్యావచ్ఛేదకభావము.

ఒక సాధారణధర్మమును అసాధారణముగా చేయుటకు దానిని అవచ్ఛేదకముతో కొలిచి చెప్పవలె. అవచ్ఛేదకము కొలిచేది, గిరి గీసేది. అవచ్ఛిన్నము, లేక అవచ్ఛేద్యము కొలువబడునది లేక కొలువదగినది.

చెరువులోని నీరు అందరిది, సర్వసాధారణము. కాని ఎవరి చెంబుతో ముంచుకొన్న నీరు వారిదే అగును. చెంబు - కలశము అవచ్ఛేదకము, నీరు అవచ్ఛిన్నము. కలశావచ్ఛిన్నజలము ఆ కలశమువానిదే యగును.

అలాగే ఆధేయత అను ధర్మము ఆధేయములైన ప్రతివాటిలోనూ ఉండు సాధారణధర్మము. ఘటమునందు మాత్రముండు ఆధేయతను చెప్పుటకు ఘటత్వధర్మమును దానికి అవచ్ఛేదకముగా చెప్పాలి. ఘటత్వముచేత అవచ్ఛిన్నమైన కొలువబడిన - ఆధేయత ఘటత్వ మున్నచోటనే, ఘటమునందే యుండును.

అలాగే ఘటమునందు మాత్రముండు కార్యత, కారణత, అధికరణత

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మొదలగు వాటికి ఘటత్వమే అవచ్ఛేదకమగును. ఘటత్వావచ్ఛిన్నకార్యత మొదలగునవి ఘటమునందే యుండును.

ఇలా పటాదులయం దుండు అధేయతాదిధర్మములకు పటత్వాదులు అవచ్ఛేదకములు, ఆ ఆధేయతాదులు పటత్వాద్యవచ్ఛిన్నములూ అగుచుండును.

1. పటత్వావచ్ఛిన్నఆధేయత పటమునందే యుండును.
2. వహ్నిత్వావచ్ఛిన్నసాధ్యత వహ్నియందే యుండును.
3. ధూమత్వావచ్ఛిన్న హేతుత ధూమమునందే యుండును.
4. పర్వతత్వావచ్ఛిన్నపక్షత పర్వతమాత్రవృత్తి యగును.

గమనిక:- ఒకే వస్తువు తనతోటి వస్తువుల ననుసరించి ఆధేయము, అధికరణము, కార్యము, కారణము ఇలా అనేకవిధములుగా వ్యవహరింపబడును. నీరు ఘటములో ఉన్నది, ఆ ఘటము భూతలమున నున్నది. అచట ఘటము నీటికి అధికరణము, భూతలమునకు ఆధేయమూ అయినది. అలాగే ఒకే వ్యక్తి తండ్రికి కొడుకు, కొడుక్కు తండ్రి, అన్నకు తమ్ముడు, తమ్మునికి అన్న యగును. సందర్భానుసారముగా, ఒకే వస్తువును, ఒకే వ్యక్తిని, అనేకవిధముల వ్యవహరించవలసి వచ్చును. ఘటము ఆధేయ మైనచో అచటి ఆధేయతను ఘటత్వావచ్ఛిన్నాధేయతగా వ్యవహరించాలి. అలాగే అచటి అధికరణతా కార్యతాదులనూ అలా వ్యహరించాల్సి యుండును.

నియమములు:-

1. ప్రతీతివ్యవహారాభ్యామర్థసిద్ధిః.

యథార్థప్రతీతి, అబాధితమైన వ్యవహారము, వీటితో పదార్థ మున్నదను నిశ్చయము గలుగును.

ప్రత్యక్షాదిప్రమాణములతో తెలియుట, దానితో లోకవ్యవహారము, మరియు పదిమంది దానినిగూర్చి వ్యవహరించుట, వీటితో పదార్థ మున్నదను నిశ్చయము గలుగును.

ఉ:- ఘటము కంటితో చూచినా, చేతితో ముట్టుకున్నా తెలియును. ఘటముతో నీరు తెచ్చుట, మరియు "ఘటమును తెమ్ము" అని దానిని గూర్చి వ్యవహరించుట వీటితో ఘటపదార్థము ఉన్న దను నిశ్చయము గలుగును.

2. న హి దృష్టాంతేనార్థసిద్ధిః.

"నిప్పు నీరు వలె చల్లగా నుండును" అని నీటిని దృష్టాంతముగ చెప్పినం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తమాత్రాన నిప్పు చల్లనై పోదు.

3. ప్రకృత్యర్థే ప్రకారీభూతధర్మో భావప్రత్యయార్థః.

ప్రకృత్యర్థములో విశేషణమైనదే భావప్రత్యయమునకు అర్థము. సంస్కృతమున త్వ, త, మొ. తెలుగులో తన, మొ. భావ ప్రత్యయాలు. బుద్ధిమత్త అనగ బుద్ధియే. ఇచ్చట బుద్ధిమత్ + త =బుద్ధిమత్త అనుచోట భావ-త- ప్రత్యయమునకు ప్రకృతి, = బుద్ధిమత్ శబ్దము, దాని అర్థము = బుద్ధిమంతుడు, వానికి విశేషణమైనది బుద్ధి. దానినే త ప్రత్యయము బోధించును. బుద్ధిమంతతనము అనగా బుద్ధియని అర్థము. పేదరికము= లేమి, పుల్లదనము =పులుపు, మగటిమి =పుంస్త్వము, గంధవత్త్వము=గంధము, ధూమవత్త్వము=ధూమము, విద్యావత్త్వము=విద్య, ధనవత్త్వము=ధనము అగును.

4. యో గుణో యదింద్రియగ్రాహ్యః తన్నిష్ఠా జాతిః, తదభావశ్చ తేనేంద్రియేణ గృహ్యేతే.

రూపరసాదిగుణముల గ్రహించు ఇంద్రియములే వాటి జాతులను, వాటి అభావములను తెలియజేయును. మరో ఇంద్రియము వాటిని తెలుపజాలదని భావము.

రంగులను తెలియజేయు చక్షురింద్రియమే వాటిలోని జాతులను, మరియు రంగు ఉన్నదా లేదా అను విషయమునూ తెలుపును. కూరల్లో ఉప్పు ఉన్నదీ లేనిదీ తెలిపేది నాలుకే గదా!

5. నానుపలబ్ధే న నిర్ణీతే న్యాయః ప్రవర్తతే, కింతు సంశయితే.

పూర్తిగా తెలియని విషయమున గానీ, పూర్తిగా తెలిసిన విషయమున గానీ న్యాయచర్చ జరుగదు. అది తెలియని విషయమున కుదరదు, తెలిసిన విషయములో అనవసరము. కాగా కేవలము సంశయాస్పదమైన విషయముననే న్యాయచర్చ జరుగును.

6. యద్ధర్మవిశిష్టం లక్ష్యం స ధర్మో లక్ష్యతావచ్ఛేదకః యో యస్యావచ్ఛేదకః స తద్ధర్మావచ్ఛిన్నః.

లక్ష్యమునందున్న ధర్మము లక్ష్యతకు అవచ్ఛేదకమగును. లక్ష్యత ఆ ధర్మముతో అవచ్ఛిన్నమగును.

లక్ష్యమైన పృథ్వివియందున్న పృథివీత్వధర్మము లక్ష్యతకు అవచ్ఛేదకమగును. పృథివీత్వధర్మముతో ఆ లక్ష్యత అవచ్ఛిన్న మగును. అచట లక్ష్యతావచ్ఛేదకము పృథివీత్వము, పృథివీత్వావచ్ఛిన్నము లక్ష్యత యగును. అది పృథివీమాత్రమున నున్న లక్ష్యత యగును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లక్ష్యము జలమైనచో లక్ష్యతావచ్ఛేదకము జలత్వము. లక్ష్యత జలత్వావచ్ఛిన్న మగును. ఇది జలమాత్రవృత్తి. అలాగే సాధ్యమునం దుండు ధర్మము సాధ్యతావచ్ఛేదకము. హేతువునందుండు ధర్మము హేతుతావచ్ఛేదకముఅగును. ఇలా కార్యతావచ్ఛేదకము కారణతావచ్ఛేదకము మొదలగువాటిని తెలుసుకోవాలి.

7. ఏకసత్త్వేపి ద్వయం నాస్తి.

ఒకటి ఉన్నా రెండు లేవు. లేనిది ఒకటే అయినా అలా అనాలి. ఇలా తొంబైతొమ్మిది ఉన్నా వంద లేవు అనియే వ్యవహారము.

8. ఏకదేశవికృత మనన్యవత్, ఛిన్నేపుచ్ఛే శ్వా శ్వైవ నాశ్వో న గర్దభః.

ఏదైనా ఒక వస్తువు కొంతభాగము వికారము చెందినంత మాత్రాన అది మరొక వస్తువుగాదు, ఆ వస్తువే యగును. తోక తెగినంత మాత్రాన కుక్క గుర్రమో గాడిదో అయిపోదు. అది కుక్కే యగును.

9. విశిష్టం శుద్ధాన్నాతిరిచ్యతే.

ఒక వస్తువు వేరే విశేషణాదులతో కూడుకున్నంతమాత్రాన అది శుద్ధమైన - విశేషణములు లేని - దానికన్న వేరు గాబోదు. పురుషుడు దండము ధరించినంత మాత్రాన పురుషుడు కాకపోడు.

10. విశేషణభావాత్, విశేష్యాభావాద్వా ఉభయాభావాద్వా విశిష్టాభావః.

విశేషణము లేకున్నా, విశేష్యము లేకున్నా, రెండూ లేకున్ననూ విశిష్టము = మొత్తము లేదని వ్యవహారము.

ఉ:- దండముగల పురుషుడు దండి - విశిష్టము, దండము= విశేషణము, పురుషుడు = విశేష్యము.

1. పురుషుడు ఉండి అతనివద్ద దండము లేకున్నా,
2. దండముండి పురుషుడు లేకున్నా,
3. పురుషుడూ దండమూ రెండూ లేకున్నా దండి లేడని వ్యవహారము.

11. తదభావం ప్రతి తత్ ప్రతియోగి.

దాని అభావమునకు అది ప్రతియోగి అగును. ఘటాభావమునకు ఘటము ప్రతియోగి, పటాభావమునకు పటము ప్రతియోగి అగును.

విషయముతోటే జ్ఞానమును "ఘటజ్ఞానము" "పటజ్ఞానము" అని చెప్పనట్లు; అభావమును ప్రతియోగితో ఘటాభావము పటాభావము అని చెప్పాలి.

సున్నాకు పైనుండు అంకెలతో వలె, అభావమునకు ప్రతియోగితోటే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రత్యేకత ఏర్పడును.

12 ఏకసంబంధిజ్ఞానం అపరసంబంధిస్మారకమ్.

ఎప్పుడూ కలిసియుండేవిగా, కలిసే తిరిగేవిగా, తెలిసినవాటిలో ఏ ఒక్కటి కనబడినా రెండవది జ్ఞాపకమునకు వచ్చును. ఒకదానిని చూచుట రెండవదాని స్మరణకు కారణమగుచున్నది.

ఎప్పుడూ కలిసి తిరిగే స్నేహితులలో ఒకడు కనబడితే మరొకడు జ్ఞాపకము వచ్చును.

13. సంబంధమాత్రస్య కించిత్ ప్రతియోగికత్వం కించిదనుయోగికత్వమ్.

ప్రతిసంబంధమునకు ఒక ప్రతియోగి, ఒక అనుయోగి ఉండును. ఒక వస్తువు యొక్క సంబంధము మరొకదానియం దుండును. ఆ సంబంధము దేనిదో అది ప్రతియోగి, సంబంధము ఎక్కడున్నదో అది అనుయోగి యగును.

ఘటసంయోగము భూతలమున నున్నది. ఇట సంయోగ సంబంధమునకు ఘటము ప్రతియోగి, భూతలము అనుయోగి అగును.

చంద్రసామ్యము ముఖమున నున్నది. సామ్యమునకు చంద్రుడు ప్రతియోగి, ముఖము అనుయోగి యగును.

"అల్లు డొచ్చాడు" అంటే ఎవరి అల్లుడు? ఎక్కడి కొచ్చాడు? అనీ, "అప్పు ఇచ్చాడు" అంటే ఎవడు ఎవని కిచ్చాడు? అనీ ఇలా మామూలు బంధుత్వాలనూ అవసరమైనప్పుడు విడమరచి తెలుసుకోవలసివచ్చును. అలాగే రెంటిలో నుండు సంబంధమును దేని సంబంధము ఎక్కడున్నదో వివరంగా తెలుసుకొని వ్యవహరించుట శాస్త్రపద్ధతిలో అత్యవసరమైనది.

ఇలా పదార్థములు, వాటి ధర్మములు, ఆ యా పదార్థములకూ మిగతావాటితో నుండు - కార్యకారణ ఆధారాధేయాది-సంబంధాలను సాధర్మ్యవైధర్మ్యాలను సరిగా తెలుసుకొనుటే పదార్థతత్త్వజ్ఞానము.

14. నహి విశేషాతిరిక్తం సామాన్యమ్.

విశేషము లన్నీ కలిసియే సామాన్యమగును. విశేషముల కన్న వేరుగ సామాన్యము ఉండదు.

తెల్లవి, నల్లవి, ఎర్రవి, ఇలా అన్నిరకాల గోవిశేషములే గోసామాన్యము. "గోవు" అని సామాన్యముగా చెప్పినది పై విశేషములలో ఏదో ఒకటి యగును గాని వాటికన్నా వేరుగా మరొకటి గాదు అని భావము.

15. సర్వాధారః కాలః

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రపంచములోని ప్రతివస్తువునకూ ప్రతిసంఘటనకూ కాలము ఆధారమైనది. "ఇది అప్పుడున్నది" "అది ఇప్పుడు జరిగినది" అని కాలము **అన్ని** పదార్థములకు, అన్ని సంఘటనలకూ ఆధారభూత మగును.

16. **ప్రత్యక్షపరికలితమప్యర్థ మనుమానేన బుభుత్సంతే తర్కరసికాః.**

కంటితో చూచినదాన్నైనా వేరే విధముగా తెలిసినదాన్నైనా సరే మళ్ళీ అనుమానప్రమాణముతో తెలుసుకోగోరుతారు తర్కరసికులు.

ఏదో విధంగా తెలిసినదని - చూచాము, విన్నాము, ఎవరో చెప్పారు, ఏదో గ్రంథంలో ఇలా ఉన్నది అని - సరిపెట్టుకోక అలా తెలిసిన దాన్ని, తన ఊహతో, ప్రజ్ఞతో, పరిశీలనతో అన్ని కోణాలనుంచి తరిచి చూచి, నిజనిర్ధారణ చేసుకోవా లన్నదే తర్కవిద్య పరమార్థము.

అలా నిర్ధారణ చేసుకొనుటలో మహానందమే యున్నది. దానిని బాగా ఎరిగిన తర్కరసికులు, చూచినదాన్ని **అంతటితో** తృప్తిపడి విడిచిపెట్టుదురా? ఇతర ప్రమాణములతోనూ దాన్ని తెలుసుకొనుటకు ప్రయత్నించుదురు. వారికి అలా పదార్థతత్త్వమును పరిశీలించుటలోనే బ్రహ్మానందము ఉండు నని తాత్పర్యము.

ఉపసంహారము:-

"[7]నిప్పును పొగ క్రమ్ముకొని యుండును, అద్దమును మాలిన్య మావరించును, గర్భస్థపిండమును మావి కప్పుకొని యుండును. అలాగే జ్ఞానమును అజ్ఞాన మావరించియున్నది."

"సరైన జ్ఞానముతో ఆ అజ్ఞానమును పారద్రోలినచో అర్జునా! ఆ జ్ఞానము సూర్యుని వలె ప్రకాశించును."

ఇది గీతాచార్యుడు మానవాళి కుపదేశించిన పరమసత్యము.

ఏమి మాట్లాడాలన్నా ఏ పని చేయాలన్నా "ప్రక్కవాన్ని తెలుసుకోవాలన్న" మానసికజాడ్యాన్ని విడనాడి, మనదైన జ్ఞానముతో స్వయంనిర్ణయశక్తితో వివేకవంతముగ వ్యవహరించుకోవాలన్నచో-

మిత్రమా! తర్కవిద్యను తప్పక ఆదరించాలి. అభ్యసించాలి.

ఇతి శమ్

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సహాయకగ్రంథములు

1. తర్కసంగ్రహ సర్వస్వమ్, శ్రీ కురుగంటి శ్రీరామశాస్త్రీ, శ్రీ శారదా భాండార ముద్రాశాలా, విజయవాడ, 1924.
2. దీపికాసర్వస్వమ్, శ్రీ కురుగంటి శ్రీరామశాస్త్రీ, హిందీ ప్రచార ముద్రాశాలా, మద్రాస్, 1928.
3. వైశేషిక సూత్రోపస్కారః, శ్రీ శంకర మిశ్రవిరచితః, చౌఖంబా సంస్కృత సీరీజ్ ఆఫీస్, వారాణసీ, 1969.
4. న్యాయభాష్యమ్, శ్రీ తారానాథ తర్కతీర్థ సంపాదితమ్, మెట్రోపాలిటన్ ప్రింటింగ్ అండ్ పబ్లిషింగ్ హౌస్ లిమిటెడ్, కలకత్తా, 1936.
5. తర్కసంగ్రహః, న్యాయబోధినీ కలాద్వయసంవలితః, పదకృత్యసహితశ్చ. ఆచార్య కేదారనాథ త్రిపాఠీ సంపాదితః, మోతీలాల్ బనారసీదాస్, వారణాసీ, 1985.
6. తర్కసంగ్రహః దీపికాసహితః, హిందీటీకోపేతః,టీకాకారః- శ్రీ దయానంద భార్గవః, మోతీలాల్ బనారసీదాస్, వారణాసీ, 1971.
7. తర్కసంగ్రహః నవవ్యాఖ్యాసహితః, శ్రీవంగీయ సత్కారిశర్మ సంపాదితః, చౌఖంబా సంస్కృత సంస్థాన్, వారణాసీ, 1976.
8. తర్కభాషా, శ్రీ కేశవమిశ్ర విరచితా, శ్రీ బదరీనాథశుక్ల హిందీవ్యాఖ్యా సహితా, మోతీలాల్ బనారసీదాస్, వారాణసీ, 1968.
9. అన్నంభట్టాస్ తర్కసంగ్రహ, శ్రీ కె.సి. మహెండలే సంపాదితః, భారత భారతీ ప్రకాశితః, వారణాసీ, 1980.
10. ఋగర్థదీపికా, శ్రీమాధవరచితా, శ్రీలక్ష్మణ సరూప సంపాదితా, మోతీలాల్ బనారసీదాస్, వారణాసీ. 1940.
11. కారికావళీ - ముక్తావళీ, దినకరీ రామరుద్రీయ సహితా, శ్రీ హరిరామకృష్ణ న్యాయాచార్య సంపాదితా, చౌఖంబా సంస్కృత సీరీజ్, వారణాసీ, వి.సం.2008.
12. న్యాయమంజరీ. శ్రీ జయంతభట్టరచితా, చౌఖంబా సంస్కృత సీరీజ్, వారణాసీ.
13. న్యాయ పరిచయ్, మ.మ. ఫణిభూషణ తర్కవాగీశ విరచితస్య హిందీరూపాన్తరమ్, రూపాంతరకారః - డా. కిశోరనాథ్ ఝా, చౌఖంబా విద్యాభవన్, వారణాసీ, 1968.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

14. **భారతీయ దర్శన్,** (హిందీ), ఆచార్య బలదేవ ఉపాధ్యాయ, చౌఖంబా విద్యాభవన్, వారణాసీ, 1976.
15. **సరిగా ఆలోచించడం,** (తెలుగు) శ్రీ వాసమూర్తి, తెలుగు వెలుగు ప్రచురణలు, సువర్ణ ముద్రాలయము, హైదరాబాదు, 1985.
16. **సంగ్రహ ఆంధ్ర విజ్ఞానకోశము,** (తెలుగు) ఆంధ్ర విజ్ఞాన కోశ సమితి ప్రకాశితము, హైదరాబాదు, 1958.
17. **విజ్ఞాన సర్వస్వము,** తెలుగు భాషా సమితి ప్రకాశితము, 4వ సంపుటము, మద్రాస్, 1961.
18. **విశ్వదర్శనం** (తెలుగు), శ్రీ నందూరి రామమోహనరావు, నవోదయ పబ్లిషింగ్ హౌస్, విజయవాడ, 1988.
19. **అమరకోశము,** (తెలుగులిపి), శ్రీ చ.వేం. శేషాచార్య సంపాదితము, శ్రీ జయలక్ష్మి పబ్లికేషన్సు, హైదరాబాదు, 1989.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తర్క సంగ్రహము

తప్పొప్పుల పట్టిక

పేజి	పంక్తి	తప్పు	ఒప్పు
8	17	గంగా	గదా
46	14	ఏవా	స ఏవా
47	16	అట్టి	[21]అట్టి
51	10	చక్షు	[22]చక్షు
51	18	త్వగి	[23]త్వగి
51	32	శబ్దో	[24]శబ్దో
53	31	°వేతవాయము	°వేతసమవాయము
54	26	ఆత్మా	[25]ఆత్మా
56	1	ప్రమ	[26]ప్రమ
58	20	నుండుట షక్షమున	నుండుట
60	31	మారు ఇట్టి	ఇట్టి
	31	వహ్నిగలదే. ఫెరా	వహ్నిగలదే.
64	16	[28]ఇలా	[27]ఇలా
65	18	షక్షసత్త్వము	[28]షక్షసత్త్వము
69	20	గమనిక	[29]గమనిక
76	12	కాగా	[31]కాగా
	21	వీటి	[32]వీటి
77	14	ఆకాంక్షా	[33]ఆకాంక్షా
78	11	పదజ్ఞానము	[34]పదజ్ఞానము
99	20	విలసితమైనవి.	విలసితమైన
107	7	మనవసర	మవసర
126	10	మను పర్వతరా జున్నాదు	-
131	8	వాక్యాణిపాయూ	వాక్యాణిపాదపాయూ

8131

पुस्तकालय

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

GURUKUL KANGRI LIBRARY
Accession 41513
Class on
Cat on
Tag etc.
Checked
Any Other

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వ్యాఖ్యాత పరిచయం

పేరు - వంగీపురం రామానుజాచార్యులు

జననం - 18 డిసెంబరు 1931

స్వగ్రామం - మొలుగు, గజవెల్లి తా. మెదక్ జి. ఆం.ప్ర.

తల్లిదండ్రులు - శ్రీమతి రామానుజమ్మ, శ్రీ నరసింహాచార్యులు గార్లు.

ఆచార్యులు - శ్రీమాన్ కోయిల్ కందాడై అప్పన్ శఠకోప రామానుజాచార్య స్వామివారు.

విద్యాభ్యాసము - ఉభయవేదాంతవర్ధినీ సంస్కృత కళాశాల, సీతారాంబాగ్, హైదరాబాదు.

యోగ్యత - 'న్యాయ,సాహిత్య,విద్యాప్రవీణ', 'సాహిత్యరత్న'. ఎమ్.ఏ. పిహెచ్.డి.

ఉద్యోగం - ప్రధానాచార్యుడు, శ్రీవేంకటేశ్వర వేదాంతవర్ధినీ సంస్కృత కళాశాల, హైదరాబాదు.

గ్రంథ పరిచయం

బాలలకు తర్కశాస్త్ర పరిచయమా? ఔను. తర్కశాస్త్రము నిజముగా కఠినమైనదే. సందేహం లేదు. కాని, ఊహ, ఆలోచన = తర్కము మానవ సహజాతమైనది. ఏ పనిలోనైనా ముఖ్యంగా సక్రమమూ, నిర్దిష్టమూ అయిన ఆలోచనా విధానమున కౌశలము చిన్నతనంనుండే - మనస్సు మేధస్సు గట్టిపడి ఏదో ఓ గారడీలో ఓ మూసలో స్థిరపడకముందే - అలవడాలి.

ఏ తర్కము, ఏ వాదము ఎందుకు సరైనదో, ఎందుకు కాదో వివరిస్తుంది తర్కశాస్త్రం. "ఏమయ్యా! నా బాకీ తీర్చవా?" అంటే, "ఏమిటే బలేవాడివే! నా దగ్గర లేదని నీ దగ్గర తీసుకున్నానా? తీసుకుంటే మాత్రం ఇన్ని రోజుల్నించి ఏందుకిచ్చేయను? నా దగ్గర లేకనా?" వంటి పిడివాదాలలో దోషమేమిటో గుర్తించగలుగుటకూ నిర్దుష్టంగా మనం ఎదుటివారితో వ్యవహరించగలుగుటకూ తర్కశాస్త్రం ఎంతగానో తోడ్పడుతుంది.

అలాంటి తర్కశాస్త్రంలో బాలలకు సుఖప్రవేశం కొఱకు అన్నంభట్టపండితుడు తర్కసంగ్రహము సంస్కృతమున వ్రాశాడు. దాని కిది తెలుగుసేత. అంతేగాదు, ఇంకా తప్పక తెలుసుకోవలసిన తర్కవిషయాల నెన్నిటినో సాధ్యమైనంతవరకు సులభరీతిలో ఇందులో వివరించుటకు ప్రయత్నం జరిగింది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar